# ఆధునిక భారతదేశ సాంఘిక చరిత్ర

## (క్రీ.శ. 1700 - 1950)

**యమ్.ఏ. - చరిత్ర**

**సెమిస్టర్ IV, పేపర్ - II**


రచయితలు

**డా॥ జె. కృష్ణ ప్రసాద్ బాబు**
అసోసియెట్ ప్రొఫెసర్
చరిత్ర శాఖ,
జవహర్ భారతి కాలేజీ, కావలి
నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.

**డా॥ వాణి బాలినేని**
అధ్యాపకులు,
చరిత్ర శాఖ,
శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీ, పొదిలి,
ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

**డా॥ జి. సురేంద్ర**
అసిస్టెంట్ ప్రొఫెసర్
చరిత్ర శాఖ,
యస్. కె. అర్. కాలేజీ, గూడురు
తిరుపతి జిల్లా, ఆం.ప్ర.

సంపాదకులు
**డా॥ డి. వేంకటేశ్వర రెడ్డి**
యం.ఏ., పి.హెచ్.డి.
అసోసియేట్ ప్రొఫెసర్, చరిత్ర శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
ఒంగోలు ప్రాంగణం, ఒంగోలు
ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

డైరెక్టర్
**డా॥ నాగరాజు బట్టు**
యంహెచ్ఆర్ఎమ్., ఎంబిఎ., ఎల్ఎల్ఎమ్., ఎం.ఎ (సై)., ఎం.ఎ (సో)., ఎం.ఇడి., ఎం.ఫిల్., పి.హెచ్.డి



**దూర విద్యా కేంద్రము**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.
ఫోన్ నెం: 0863 - 2346208, 0863 - 2346222,
0863 - 2346259 (స్టడీ మెటీరియల్)
వెబ్సైట్ : www.anucde.info
ఇమెయిల్ : anucdedirector@gmail.com

**M.A. History : Social History of Modern India (A.D.1700 TO 1950A.D)**

Edition: 2023

No. of Copies:

©Acharya Nagarjuna University

ISBN 978-93-87418-96-7

9 789387 418967

This book is exclusively prepared for the use of students of M.A (History) Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is meant for limited circulation only.

Published by:

**Dr. NAGARAJU BATTU**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

*Printed at:*

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయణిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2016 నాటికి NAAC చే A గ్రేడును సంపాదించుకొని, దేశంలోనే ఒక ప్రముఖ విశ్వ విద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు, ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి. మరియు పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా 'జీవన నైపుణ్యాలు' అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూరవిద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాల పై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి, మున్ముందు మరింత నిర్దిష్టంగా, అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే గాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది, ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో-ఆర్డినేటర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**
ఉప కులపతి
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం.

SEMESTER-IV

**ACHARYA NAGARJUNA UNNIVERSITY**

DEPARTMENT OF HISTORY ARCHAEOLOGY

M.A. HISTORY

PAPER – II (H4.2)

402HI21 - SOCIAL HISTORY OF MODERN INDIA (1700 A.D. to 1950 A.D.)

UNIT - I. India in Seventeenth Century Social Organization – Hindu Muslim relations – General Conditions.

UNIT - II. Factors for change - Christian missionaries – Western Education –emergence of new middle class

UNIT - III. Socio – religious reform movements – Fight against social evils – Brahma Samaj—Arya Samaj – Theosophical Society—Ramakrishna Mission – Socio religious developments among the Muslim Community – Aligarh Movement - Syed Ahmad Khan – The Wahabi Movement.

UNIT - IV. Self respect movement – Jyotiba Phule - Narayana Guru – B.R. Ambedkar – Progress of Women – Social legislation

UNIT - V : Caste System, Untouchability and liberation of women.

SUGGESTED READINGS


1.Kenneth W.Jones The New Cambridge History of India –vol-I Socio-religious reform movements in British India.
2.P.N.Chopra, BN Puri, MN Das A Social, Cultural, and Economic History of India Vol- III
3. A.R.Desai Social Background of Indian Nationalism
4. Sumit Sarkar Modern Indi 1885-1947
5.A.S. Altekar History of Village Communities in India
6. K.K.Datta Renaissance, Nationalism and Social changes in Modern India
7. B.R. Ambedkar Castes in India
8. W.C. Smith Islam in Modern History
9. P.Thomas Hindu religion, customs and manners

## విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | 17వ శతాబ్ధంలో భారతదేశపు సాంఘిక వ్యవస్థ | 1.1 - 1.5 |
| పాఠం | 2. | క్రీ.శ. 18వ శ. కాలం నాటి సాధారణ పరిస్థితులు | 2.1 - 2.7 |
| పాఠం | 3. | 18వ.శ.లో భారతదేశ సామాజిక వ్యవస్థ | 3.1 - 3.5 |
| పాఠం | 4. | హిందూ - ముస్లింల సంబంధాలు | 4.1 - 4.7 |
| పాఠం | 5. | ఆధునిక భారతదేశ సామాజిక మార్పులకు కారణాలు | 5.1 - 5.5 |
| పాఠం | 6. | భారతదేశంలో సామాజిక మార్పునకు క్రైస్తవ మిషనరీల పాత్ర | 6.1 - 6.6 |
| పాఠం | 7. | పాశ్చాత్య విద్యావిధానము | 7.1 - 7.7 |
| పాఠం | 8. | నూతన మధ్యతరగతి ఆవిర్భావము | 8.1 - 8.7 |
| పాఠం | 9. | సాంఘిక, మత సంస్కరణోద్యమాలు బ్రహ్మసమాజం - రాజా రామ్ మోహన్ రాయ్ | 9.1 - 9.8 |
| పాఠం | 10. | ఆర్య సమాజం - స్వామిదయానంద సరస్వతి | 10.1 - 10.5 |
| పాఠం | 11. | రామకృష్ణ పరమహంస - రామకృష్ణ మిషన్ - దివ్యజ్ఞాన సమాజం | 11.1 - 11.6 |
| పాఠం | 12. | మహమ్మదీయుల్లో సాంస్కృతిక పునర్వికాసం | 12.1 - 12.6 |
| పాఠం | 13. | సాంఘిక, మత సంస్కరణోద్యమాల ఫలితాలు | 13.1 - 13.6 |
| పాఠం | 14. | ఆత్మగౌరవ ఉద్యమాలు | 14.1 - 14.5 |
| పాఠం | 15. | మహాత్మా జ్యోతిరావు పూలే | 15.1 - 15.5 |
| పాఠం | 16. | శ్రీ నారాయణ గురు | 16.1 - 16.5 |
| పాఠం | 17. | డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ | 17.1 - 17.5 |
| పాఠం | 18. | స్త్రీ అభ్యుదయము | 18.1 - 18.5 |
| పాఠం | 19. | సామాజిక చట్టాలు | 19.1 - 19.6 |
| పాఠం | 20. | కుల వ్యవస్థ | 20.1 - 20.4 |
| పాఠం | 21. | అంటరానితనము మరియు స్త్రీ యొక్క స్వేచ్ఛ | 21.1 - 21.5 |


-----

పాఠము - 1

# 17వ శతాబ్ధంలో భారతదేశపు సాంఘిక వ్యవస్థ

విషయ సూచిక

1.1. ఉపోద్ఘాతము

1.2. ఆధారములు

1.3. 17వ శతాబ్ధం కాలం నాటి సాంఘిక పరిస్థితులు

1.3.1. సాంఘిక విభజన

1.3.2. వివిధ, వర్గాలు

1.3.3. బానిసత్వం

1.3.4. సాంఘిక ఆచారములు

1.3.5. కుటుంబ వ్యవస్థ

1.3.6. హిందూ - ముస్లిం సంబంధాలు

1.3.7. జనాభా

1.3.8. స్త్రీల పరిస్థితి

1.3.9. విద్య

1.4. సంగ్రహంగా

1.5. మాదిరి ప్రశ్నలు

1.6. ఉపయుక్త గ్రంథాలు

## 1. 1. ఉపోద్ఘాతము

భారతదేశ సమాజము తొలి నాగరికతలు సింధూ నాగరికత, ఆర్యుల నాగరికతా కాలం నుండి అనేక మార్పులు చెందుతూ వస్తున్నది. దీనికి కారణాలు: జైన, బౌద్ధ మత ప్రభావం, విదేశీ దండయాత్రలు. రెండవ కారణమైనవిదేశీ దండయాత్రల వల్ల భారత సమాజం విపరీతంగా మార్పునకు గురియైనది క్రీ.పూ. 2వ శ.లో భారతదేశానికి వచ్చిన ఇండో -గ్రీకులు, శకరాజులు, గుప్తుల కాలం తరువాత వచ్చిన హుణులు, క్రీ.శ. 7వ శ. లో వచ్చిన అరబ్బులు, తరువాతి కాలంలో వచ్చిన ఢిల్లీ సుల్తానులు, మొగలుల వల్ల భారతీయ సమాజం అనేక మార్పులకు గురియైనది. 17వ శ. నాటికి భారతీయ సమాజంలో మొఘుల ప్రభావం, మొగలుల సమాజంలో భారత ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ప్రభావాన్ని అర్థం చేసుకుంటే 18వ శ. సామాజిక వ్యవస్థను సులభంగా అర్థం చేసుకోవచ్చు.

## 1. 2. ఆధారములు

17వ శ. కాలం నాటి సాంఘిక పరిస్థితులు తెలుసుకొనుటకు లభ్యమయ్యే ఆధారములు: (1) అబుల్ ఫజుల్ రచనలు, (2) ఐరోపా యాత్రికులైన రాల్ఫ్‌ఫీచ్, జాన్ మిల్టన్‌హాల్, విలియం హాకిన్స్, ఎడ్వర్ట్‌ఫ్రెరా, సర్ థామస్‌రో మొదలగు ఆంగ్లేయుల రచనలు (3) ఇటలీ యాత్రికులైన పీటర్ ముండి, మానుస్సీల కథనములు (4) ఫ్రెంచి యాత్రికులైన థీవ్‌నాట్, బెర్నియర్ రచనలు ముఖ్యమైనవి.

### 1.3. 17వ శ. కాలం నాటి సాంఘిక పరిస్థితులు

17వ శ. కాలం నాటి సమాజం ఫ్యూడల్ సమాజంలా కనిపిస్తుందని ఆర్.సి. మజుందార్, రామ్ చౌదరి, కె.కె. దత్తాలు రాశారు. ఆనాటి సమాజంలో అత్యున్నత స్థానం పాలకునిది కాగా, సామంతులు, ప్రభావులు రెండవ స్థానం ఆక్రమించగా, తక్కువ సంఖ్యలో మధ్యతరగతి వర్గం మూడవ స్థానంలో కనిపిస్తారు. ఈ వర్గాలతో పోలిస్తే అధిక సంఖ్యాకులైన మిగిలిన వారు సామాజికంగా, ఆర్థికంగా హీనస్థితిలో కనిపిస్తారు. జీవన ప్రమాణాలలో ఈ వర్గాల మధ్య తీవ్రమైన తేడా వుంది. ప్రభువులు సంపన్నులై విలాసవంతమైన జీవితం గడపగా, మిగిలిన వారు నిండీనిండని కడుపులలో అతి నిరాడంబరంగా జీవించారు.

### 1.3.1. సాంఘిక విభజన

17వ శ. కాలం నాటి ప్రజల జీవన విధానమును బట్టి, వారి అంతస్థును బట్టి సమాజమును ధనిక, మధ్య తరగతి, క్రింది తరగతి గా మూడు వర్గాలుగా వర్గీకరించవచ్చు:

(ఎ) మొదటి వర్గం:

ఈ వర్గంలో ఉన్నత స్థానానికి చెందిన సర్దారులు, ఉన్నతాధికారులు, రాజబంధువులు, మొదలగునవారు. భోగాలాలస జీవితమును అనుభవించారు. వీరు అనేక వ్యసనాలతో, అలవాట్లతో రాజుతో సరిసమానంగా విలాసవంతమైన జీవితమును గడిపిరి.

(బి) రెండవ వర్గం:

మధ్యతరగతి వర్గీయులైన వ్యాపారులు, ఉద్యోగులు, నిరాడంబర జీవితం గడిపారు. అలాగని అత్యంత హీనస్థితిలో లేరు. సామాజిక వ్యవస్థలో వీరి సంఖ్య చాలా తక్కువ. వీరు దురలవాట్లకు అతీతులై, తమ అంతస్తుకు తగినట్లుగా జీవించసాగిరి. అనగా వీరు పొదుపరి తనమును పాటించి సామాజిక జీవనములో ప్రత్యేక స్థాయిని పొందిరి.

(సి) మూడవ వర్గం:

ఉన్నత, మధ్యతరగతి వర్గీయుల జీవన విధానముతో పోల్చిచుచిన వీరి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండినది. మురికివాడలలో నికృష్ట జీవనమును గడిపేవారు. వీరిపై భూస్వాముల, ప్రభుత్వాధికారాల పెత్తనము విశృంఖలముగా ఉండెను. వీరి ఆధాయము అతి స్వల్పము, కరువు కాలుకములందు వీరు అత్యంత దారిద్ర్యముతో బాధపడుచుండెడివారు.

### 1.3.2. వివిధ వర్గీయులు

ఈ కాలంలో హిందువులు అనేక కులములుగా ఉపకులములుగా విడిపోయిరి. జైనులు, బౌద్ధులు, శిక్కులు మొదలగు మతాల వారు కూడా హిందువులుగా పరిగణింపబడిరి. ముస్లింలలో స్వదేశీ, విదేశీ అనే రెండు వర్గాలు వుండేవి. విదేశీ ముస్లింలకు రాజదర్బారులో, ప్రభుత్వ యంత్రాంగం అధిక ప్రాబల్యము వుండేది. ముస్లింలు తమ ఆచార సాంప్రదాయాలను బట్టి భిన్న శాఖీయులుగా చీలిపోయిరి. సున్నీలు, షియాలు, బొహరాలు, భోజాలు, ముస్లింలతో గల ప్రధాన శాఖలు. వీరుకాక నాటి సమాజములో పార్సీ మతస్థులు, యూదులు, పోర్చుగీసు వారు, ఇంగ్లీషువారు మొదలగున ఐరోపా జాతీయులు కూడా కలరు.

### 1.3.3. బానిసత్వం

ఈనాటి కాలంలో బానిసత్వం వుండినది. బానిసత్వం రెండు విధాలుగా వుండేవి. (1) ఇంటిపని చేసే బానిసలు (2) పొలం చేసే బానిసలు.

(1) ఇంటిపని చేసే బానిసలు: ఆర్థిక ఇబ్బందులు, కరువు, ప్రకృతి వైపరీత్యాలు, పేదరికం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను కొంత ధరకు అమ్మేవారు. రాజపుత్రులు, ఖాత్రీలు, కాయస్థ కాలానికి చెందినవారు తమ ఇళ్ళలో బానిస స్త్రీలను వినియోగించుకునేవారు. అమెరికా, ఐరోపా దేశాలలోని బానిసతలతో పోలిస్తే భారతదేశంలో బానిసల పరిస్థితి మెరుగ్గా

ఉండేది. బానిసలను కుటుంబానికి చెందిన వారసత్వ సేవకులుగా పరిగణించేవారు. వారికి వివాహం చేసుకునే హక్కు ఉండేది.

(2) పొలంలో పనిచేసే బానిసలు: యజమాని భూమిని అమ్మినప్పుడు ఆ పొలాల్లో పనిచేసే బానిసలు కొత్త యజమాని క్రింద పనిచేయవలసి వచ్చింది.

బానిసల పిల్లలను స్వేచ్ఛా పౌరులుగా గుర్తించేవారు. ఐరోపావారి రాకతో బానిసత్వం, బానిసల వ్యాపారం కొత్త పుంతలు తొక్కింది. ఐరోపాకు చెందిన వర్తక కంపెనీలు 10సం॥ల బాలికను - 5 నుండి 15 రూపాయలకు

16 సం॥లు బాలుడిని - 16 రూపాయలకు

17 సం॥ల పై వయస్సు బానిసను - 15-20 రూపాయలకు

బెంగాల్, అస్సాం, బీహార్ మార్కెట్లలో కొని, వారిని ఐరోపా, అమెరికా మార్కెట్లలో అమ్మేవారు. ఐరోపావారు సూరత్, మద్రాసు, కొలకత్తాల్లో అబసీనియన్ బానిసలను కొని, ఇంటిపనికి వినియోగించినట్లు తెలుస్తుంది. క్రీ.శ. 1789లో బానిస రవాణాను నిషేధించారు.

### 1.3.4. సామాజిక ఆచారాలు

ఈకాలం నాటి సమాజములో పురుషులు గ్రామాలలో తమ నడుం చుట్టు మాత్రమే వస్త్రము ధరించేవారిని బాజర్ పేర్కొన్నారు. స్త్రీలు సాధరణంగా నేత చీరలు కట్టేవారు. రవికలు ధరించుటలో ప్రాంతీయమైన భేదాలు కనిపిస్తాయి. గ్రామాల్లో ధనవంతులు మాత్రమే పాదరక్షలు ధరించగా, సాధారణ ప్రజలు పాదరక్షలు ధరించటం ఎప్పుడో కాని కనిపించదు. గ్రామాలలోని ప్రజలు మట్టితో నిర్మింపబడి ఆకులతో కప్పబడిన ఒంటి గదిలో నివసించేవారు. ఇళ్ళల్లో వాడే వస్తువుల్లో ప్రాంతీయభేదాలున్నాయి. సాధారణంగా ఇంట్లో ఉపయోగించే పాత్రలన్ని మట్టివే, కాకపోతే పెన్నం మాత్రము ఇనుముతో చేయబడింది ఉపయోగించేవారు. సాధారణ ప్రజలు ధాన్యం, పప్పుదినుసులు కూరగాయలతో భోజనం చేసేవారు. మాంసం పండుగలకు మాత్రమే ఉపయోగించేవారు.

హిందూ - ముస్లిం సమాజముల మధ్య కొంత సయోధ్య అవగాహన పెంపొందినది. సమాజంలో ముస్లింలకు తాము పరిపాలకులమనే అహంభావం పెచ్చు పెరిగి హిందువులు పట్ల విరోధభావంతో మెలిగిరి. ముస్లింలు హిందువులను 'కాఫీర్లు' (అవిశ్వాసులు) పిలిచిరి. కాలక్రమేణ వారి మధ్య సమరస భావన పెరిగెను. హిందూ సమాజములో సతీసహగమనము, బాలవివాహాలు, వరకట్నములు, నరబలులు మొదలగునవి సాంఘిక దురాచారములు ఉండెను. జ్యోతిశాస్త్రము, మూఢనమ్మకాలు వుండేవి.

### 1.3.5. కుటుంబ వ్యవస్థ

భారతదేశంలోని అనేక ప్రాంతాలలోను, గ్రామాలలోను ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఒక ముఖ్యమైన వ్యవస్థగా ప్రచారంలో వుంది. సాధారణంగా పితృస్వామిక వ్యవస్థ కుటుంబాల్లో వ్యవస్థను నడిపించాలి. కుటుంబ ఆస్తిని కుమారులు మాత్రమే పంచుకున్నారు. అంతేకాక కుమారులు జన్మించటాన్ని సంతోషంగా పండుగలా జరుపుకొన్నారు. గ్రామాల్లో వివాహ వ్యవస్థ ఒక ప్రధాన వ్యవస్థగా గుర్తింపబడినది. బాల్య వివాహాలు, సర్వ సాధారణం. అబుల్ ఫజుల్ వ్రాతల వల్ల మగపిల్లవానికి 16 ఏళ్ళకు, ఆడపిల్లకు 14 ఏళ్ళకు వివాహం జరిపే వయస్సుగా అక్బర్ చేశాడని తెలుస్తుంది.

### 1.3.6. హిందూ - ముస్లిం సంబంధాలు

హిందువులు, మహమ్మదీయులు తమ పవిత్ర పండుగలను శ్రద్ధాభక్తులతో జరుపుకునేవారు. అయితే హిందువులు, మహమ్మదీయులు ఒకరి ప్రక్కన ఇంకొకరు కలిసిమెలసి ఉండుటచే ఒకరి పండుగ, మరొకరు కూడ ప్రభావితం చేసిందని,

ఆవిధంగానే హిందువులు శిరాత్రిని, మహమ్మదీయులు షబ్బెరాత్‌గా జరుపుకున్నారని కె.యం. అష్రాఫ్ అభి ప్రాయబడినాడు. హిందువులు, మహమ్మదీయులు కూడ పండుగ సమయంలో టపాసులు పేల్చి, దీపాలతో ఇళ్ళను, మసీదులను అలంకరించుకునేవారు. గ్రామీణులు నృత్యం చేసి, పాటలు పాడి తమ ఆనందమును పండుగల్లో వెలిబుచ్చారు.

### 1.3.7. జనాభా

17వ శ. కాలం నాటి సాంఘిక పరిస్థితులు పూర్తిగా అర్థంచేసుకోవలెనన్ని ఆనాటి జనాభా చిత్రణ కావలెను. 'ఐనే అక్బరీ'లో యివ్వబడిన సమాచారం ఆధారంగా మోర్‌లాండ్, ష్రీన్‌మూస్వీ, అశోక్ విశాయ్‌లు ఆనాటి జనాభా సంఖ్యను వివరించేందుకు ప్రయత్నించారు. 17వ శ. కాలం నాటి భారతదేశ జనాభా 145 మిలియన్లు అని ష్రీన్ మూస్వీ అభిప్రాయపడినాడు. అయితే ఇర్ఫాన్ హబీబ్ లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో 15 శాతం నగరాలలో, పట్టణాలలో జీవించారు. నగర, పట్టణ ప్రాంతాల జీవన ప్రమాణంలో వ్యత్యాసాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. కులీనులైన మహమ్మదీయ జనాభాలో 3 శాతం వుండేవారని మహమ్మదీయులు ఎక్కువగా వర్తక, వ్యాపారాలు చేస్తూ వుండేవారని తెలుస్తుంది. వ్యవసాయం, చేతివృత్తులు, పనివారుగా హిందువులు వుండేవారిన చరిత్రకారుల అభిప్రాయము.

### 1.3.8. స్త్రీల పరిస్థితి

స్త్రీలకు ఇళ్ళల్లో గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించిన సమానత్వాన్ని మాత్రం యివ్వలేకపోయారు. మలబార్ వంటి కొన్ని వెనుకబడిన ప్రాంతాలు మినహా మిగిలిన ప్రాంతాలలో పితృస్వామిక సమాజం అమలులో వుండేది. తండ్రి లేదా పెద్ద కుమారుడు కుటుంబ పెద్దగా వ్యవహరించేవారు. రాజకీయాలు, పరిపాలనా విషయాలలో కొందరు హిందూ, ముస్లిం స్త్రీలు ప్రముఖ పాత్ర వహించినప్పటికి సాధారణ స్త్రీలకు సమాజంలో సముచిత స్థానం లభించలేదు. బాల్య వివాహాలు సర్వసాధారణం. రాజకుమారులు, జమిందార్లు, ధనవంతులలో బహుభార్యత్వం ఉండేది. ఉత్తరప్రదేశ్, బెంగాల్‌కు చెందిన ధనిక వర్గాలలో ఈ ఆచారం ఎక్కువ. ధనిక వర్గాలలో వరకత్నం తీసుకోవడం సాంప్రదాయం. వితంతు పునర్వివాహాలు కొన్ని ప్రాంతాలలో మాత్రమే జరిగేవి. పీష్వాలు తమ భూభాగంలో సతీసహగమనాన్ని రూపు మాపటంలో కొంత విజయం సాధించారు.

కులీనులైన మహమ్మదీయ స్త్రీలు పరదా విధానం పాటించగా, జౌహార్ సాంప్రదాయమును రాజులైన స్త్రీలు పాటించారు. చందేరి పాలకుడైన మేదినిరావు కుటుంబ స్త్రీలు పాటించిన జౌహార్‌ను ఆనాటి చరిత్రకారులు విపులంగా వర్ణించారు. ఉన్నతవర్గలకు చెందిన హిందూ స్త్రీలు సహగమన సాంప్రదాయమును పాటించారు. వేశ్యవ్యక్తికి ఆదరణ ఎక్కువగా వుండేది.

### 1.3.9. విద్య

హిందూ, ముస్లింలు విద్య నేర్చుకోవడానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. వీరు విద్యను మతంతో అనుసంధానం చేశారు. నాడియా, బెనారస్, తీర్హుట్, ఉత్కలలు సంస్కృత విద్యకు పేరుపొందిన కేంద్రాలు. ఎంతోమంది సంస్కృతంలో ఉన్నత విద్యను అభ్యసించటానికి కాశీకి వచ్చేవారు. అరబిక్, పర్షియన్ భాషల్లో ఉన్నత విద్యాకేంద్రాలను మదరాసిలని పిలిచేవారు పర్షియన్ రాజభాష కావటంతో హిందూ, ముస్లింలు దీన్ని నేర్చుకున్నారు. ఖురాన్ అధ్యయనం చేయాలనుకునేవారు అరబిక్ భాషలో ప్రావీణ్యం సాధించేవారు. ప్రాథమిక విద్య ఎక్కువగా విస్తరించింది.. హిందువులు ప్రాథమిక విద్య కేంద్రాలను పాఠశాలలో, ముస్లిం ప్రాథమిక పాఠశాలలను మక్తబ్‌లని పిలిచేవారు. పాఠశాలలు, ముక్తబ్‌లు దేవాలయాలకు, మసీదులకు అనుబంధంగా వుండేవి. పాఠశాలలో విద్యార్థులు చదవడం, రాయడం, అంకగణితాలను నేర్చుకునేవారు. సత్యం, నిజాయితీ, తల్లిదండ్రులపై విధేయత, మతం పట్ల విశ్వాసం మొదలగు పాఠశాలలో నేర్పించే ముఖ్యమైన విషయాలు. ఉన్నత కులాలకు చెందినవారు ఎక్కువ చదువుకున్నప్పటికి, తక్కువ కులాలకు చెందిన వారి పిల్లలు కూడా పాఠశాలలో హాజరయ్యేవారు. అయితే బాలకుల

విద్యకు పెద్దగా ప్రాధాన్యత యివ్వలేదు. ఆనాటి సామాన్య ప్రజానీకానికి, స్త్రీలకు విద్య అందని ద్రాక్ష పండే కాని ఉన్నత వర్గాలకు మాత్రమే విద్య అందుబాటులో వుండేది.

## 1.4. సంగ్రహంగా

17వ శ. కాలం నాటి సాంఘిక వ్యవస్థను ఒకసారి పరిశీలిస్తే ఆనాటి సమాజము అసమానతలతో, సాంఘిక దురాచారాలతో, మూఢనమ్మకాలలో వర్గ, వర్ణ వ్యవస్థలతో వుండిపోయినది. స్త్రీల పరిస్థితి కూడ అధోగతిలో వుండిపోయినది. సమాజంలో వర్గ వ్యవస్థలో ధనికులు, మధ్యతరగతి, పేద వర్గంగా వుండినారు. వీరేకాక బానిస వ్యవస్థ కూడ వుండేది. అయితే బానిస వ్యవస్థ ఐరోపాలోని బానిస వ్యవస్థలాగా లేదు. సాంఘిక దురాచారాలలో బాల్య వివాహాలు, సతీసహగమనము, పరదా పద్ధతి, స్త్రీలకు విద్యావకాశాలు లేకపోవటం మొదలగునవి ఉండేవి. హిందూ - ముస్లిం సంబంధాలు ఒకరకంగా అసమానతలతో ఉండేవి. ముస్లింలు తాము అధికారంతో ఉన్నామనే గర్వంతో హిందువుల పట్ల దురుసుగా, హేళనగా ఉండేవారు. అందువల్లే తాము వ్యవసాయం, ఇతర సేవలు చేసేవారము కామని తాము కేవలం వర్తక, వ్యాపారాలు చేసేవారమనే భావంతో ఉండేవారు. విద్య మతపరంగా మతసంస్థలలో నిర్వహింపబడేవి. ఈ విద్య కూడ ఉన్నతవర్గాల వారికే వుండేది.

## 1.5. మాదిరి ప్రశ్నలు

(I) ఈ క్రింది ప్రశ్నలలో 2 కి సమాధానం వ్రాయుము

1. 17వ శ. కాలం నాటి సాంఘిక పరిస్థితులను వ్రాయుము
2. 17వ శ. కాలంలోని స్త్రీల పరిస్థితులను వివరించుము
3. 17వ శ. కాలంలో విద్యావ్యవస్థను తెలియచేయుము

(II) ఈ క్రింది వానిలో 2 ప్రశ్నలకు సమాధానము వ్రాయుము

1. బానిసత్వం
2. స్త్రీల పరిస్థితి
3. కుటుంబ వ్యవస్థ
4. 17వ శ. కాలం నాటి జనాభా

## 1. 6. ఉపయుక్త గ్రంథాలు

1. Satish chandra, The History of India, Vol. II NCERT
2. Eswari Prasad, A short History of Muslime Rule in India
3. Karim, Society and Culture in Medieval India
4. L.P. Sharma Mughal Rule in India.
5. ఝాన్సీలక్ష్మి, పాటిబండ్ల వైదేహి, భారతదేశ చరిత్ర, సంస్కృతి ద్వితీయభాగం, తెలుగు అకాడమి.

Dr.J. Krishna Prasad Babu

పాఠము - 2

# క్రీ.శ. 18వ శ. కాలం నాటి సాధారణ పరిస్థితులు

విషయ సూచిక

2.1. ఉపోద్ఘాతము

2.2. 18వ శ. కాలం నాటి సాధారణ పరిస్థితులు

a) రాజకీయ పరిస్థితులు

(i) మొగల్ సామ్రాజ్యపతనం

(ii) మహారాష్ట్ర సామ్రాజ్య పతనం

(iii) ఆంగ్ల సామ్రాజ్య విస్తరణ

(iv) ఆంగ్ల పాలకుల నిర్లక్ష్యం

(v) బెంటింక్ ధోరణి

(vi) తక్కిన గవర్నర్ జనరల్స్ వైఖరి

(vii) విక్టోరియా రాణి ప్రకటన

(viii) ఆంగ్ల ఉదారవాదుల కపటత్వం

(ix) కర్జన్ నిరంకుశత్వం

(b) సాంఘిక పరిస్థితులు

(i) సతీసహగమనం

(ii) బాల్య వివాహాలు, బహుభార్యాత్వం

(iii) శిశుహత్యలు, నరహత్యలు

(iv) మధ్యతరగతి

(vi) అస్పృశ్యత

(vii) నిమ్నజాతులు

(viii) బానిసత్వం

(c) ఆర్థిక పరిస్థితులు

(i) పాశ్చాత్య వర్తక సంస్థలు

(ii) కంపెనీ పాలన - ఆర్థిక పరిణామాలు

(iii) దిగుమతులు - కారణాలు

(iv) బ్రిటిష్ ఆర్థిక విధాన ఫలితాలు

(v) దారిద్ర్యం - ఆర్థిక ప్రగతి

(d) మత పరిస్థితులు

(i)హిందూమతం

(ii)ఇస్లాం

(iii)క్రైస్తవం

(iv) క్రైస్తవ మిషనరీల ధోరణి

(e) సాంస్కృతిక పరిస్థితులు

(i) పాశ్చాత్య సంస్కృతి

(ii) నిరక్ష్యరాస్యత - విద్యావ్యాప్తి

(iii) ఆంగ్లభాష

(iv) అచ్చుయంత్రాలు - వార్తాపత్రికలు

(v) హిందూ, ముస్లింల విద్య

2.3. సంగ్రహంగా

2.4. మాదిరి ప్రశ్నలు

2.5. ఉపయుక్త గ్రంథాలు

## 2.1. ఉపోద్ఘాతము

1757లో జరిగిన ప్లాసీ యుద్ధంతో భారతదేశ చరిత్రలో మధ్యయుగం ముగిసినట్లుగా భావించవచ్చు. ఈస్ట్ఇండియా కంపెనీ పాలన చేపట్టిన నుండి ఆధునిక యుగంగా చెప్పవచ్చు. 1857 నాటికి భారతదేశంలో హేతువాదం, మానవతా వాదం నెలకొని వారి ధృక్పధం విశాలం కాజోచ్చినది. పారిశ్రామిక విప్లవం వల్ల పాశ్చాత్య నాగరికత, సంస్కృతి ప్రభావం వల్ల భారతీయులలో సంఘ సంస్కరణాభిలాష పెల్లుబికింది. భారతీయులు కూడ తమ సనాతన సంస్కృతి గొప్పదనమును గుర్తింపగలిగారు. రవాణా సౌకర్యాలు, పత్రికలు మొదలుగునవి వల్ల దేశంలోని వివిధ ప్రాంతాల వారిలో పరస్పర అవగాహనకు అవకాశం ఏర్పడింది. ఈ యుగంలోని రాజకీయ, సాంఘిక, ఆర్థిక, మత, సాంస్కృతిక పరిస్థితులు గమనింపదగినవి.

## 2.2. 18వ శ. కాలం నాటి సాధారణ పరిస్థితులు

(a) రాజకీయ పరిస్థితులు

(i) మొగల్ సామ్రాజ్య పతనం

ఔరంగజేబు మరణానంతరం భారతదేశం రాజకీయాలలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. ప్రాంతీయ రాజ్యాలు బలంగా తయారై అంతఃకలహాలు, విభేదాలు, ఘర్షణలు ఎక్కువైనాయి. దీనిని ఆసరాగా తీసుకొని నాదిర్షా, అహమ్మద్‌షా అబ్దులీ వంటి విదేశీయులు భారతదేశ సంపదను కొల్లగొట్టినారు.

(ii) మహారాష్ట్ర సామ్రాజ్య పతనం

1761 మూడవ పానిపట్టు యుద్ధంలో మహరాష్ట్రులు ఘోర పరాజయం పొందినారు. మొదటి మాధవరావు తరువాత పిష్వాలు బలహీనులు కావడం వల్ల సింధియా, హోలబర్, భోన్స్లే, గైక్వాడ్ మొదలగు సర్దారులు వివిధా ప్రాంతాలో స్వతంత్రులై పరస్పరం కలహించుకొని క్రమంగా ఆంగ్లేయులకు వశులైనారు. 19వ శ. ప్రథమనాదం నాటికి మహారాష్ట్రులు ఆంగ్లేయుల సార్వభౌమత్వం అంగీకరించవలసి వచ్చింది.

(iii) ఆంగ్ల సామ్రాజ్య విస్తరణ

1764 బాక్సార్ యుద్ధం తరువాత మైసూరు సుల్తానైన టిప్పును వధించి దక్షిణ భారతమును చేజిక్కించుకున్నారు. సైన్య సహకార పద్ధతి ద్వారా నిజామ్, అయోధ్య నవాబులపై పెత్తనం చెలాయించారు. మహారాష్ట్ర సర్దారులను, పీష్వాలను ఓడించి తమ సార్వభౌమత్యమును చాటినారు. రంజితసింగ్ మరణానంతరం సిక్కులను ఓడించి పంజాబును కైవసమేసుకున్నారు. 1857 నాటికి యావద్భారతంపై తమ అధికారాన్ని హైదరాబాద్, కాశ్మీర్, మైసూర్, బరోడా, గ్వాలియర్, ఇండోర్, ఉదయపుర్,

జైపుర్, గ్వాలియర్, పాటియాలా, తిరువనూర్, కొచ్చిన్ మొదలగు స్వదేశీ సంస్థానాలన్ని ఆంగ్లేయుల సార్వభౌమత్వంలో అణిగిమణిగి వున్నాయి.

(iv) ఆంగ్ల పాలకుల నిర్లక్ష్యం

భారతదేశంలోని రాజకీయ పరిస్థితుల విషయంలో ఎవరెంత పోరాడినా ఈస్ట్ఇండియా గవర్నర్ జనరల్ కాని, డైరెక్టర్లు గాని వారి సామ్రాజ్య విధానాలను వదలలేదు. వెల్లస్లీ సైన్య సహకార పద్ధతిలో భారతదేశ రాజుల పట్ల వున్న నిర్లక్ష్యం వల్ల నిజాం తన కర్నూలు, కడప, అనంతపురం, బళ్ళారి ప్రాంతాలను దత్తత చేయవలసి వచ్చింది. అదేవిధంగా అయోధ్య నవాబు తప్పుడు పరిపాలన అనే నెపంతో రాజ్య భూభాగాలను యిచ్చివేయవలసి వచ్చింది. డల్హౌసి రాజ్య సంక్రమణ సిద్ధాంతంతో ఝాన్సీ, సతారా, నాగపూర్ మొదలగు రాజ్యలను ఆక్రమించారు. దీనికి తోడు భారతదేశ సాంఘిక దురాచారలను వీరు మొదట్లో ప్రాధాన్యత యివ్వలేదు. భారతీయులను మూఢవిశ్వాసాలలో అజ్ఞానాంధకారంలో వుంచడమే తమ స్వార్థ ప్రయోజనాలకు మేలు చేకూరుస్తుందని వీరి నమ్మకము.

(v) బెంటింక్ ధోరణి

ప్రభుత్వ పరంగా ఇండియాలో సాంఘిక దురాచారాలను రూపుమాపినవాడు అన్న ఖ్యాతి విలియం బెంటింక్‌కు ఆపాదింపబడుతూ వచ్చింది. సతీసహగమన నిషేధం, ఆంగ్ల విద్య అమలు, ఉన్నత ఉద్యోగాలలో భారతీయుల నియామకం మొదలగునవి అతని చర్యలు వేనోళ్ళ స్తుతింపబడినాయి. "ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా భావించిన ఉత్తమ పాలకుడు" అని మేకాలే వర్ణించాడు. కాని వాస్తవానికి బెంటింక్ సామ్రాజ్యవాది. భారతదేశ అభ్యున్నతిని అతడేనాడూ కాంక్షించలేదు. మైసూరు, కుర్గు, కచార్, జయంతియా ప్రాంతాలను ఆంగ్ల పాలన క్రిందకు తీసుకొని రావడమే యిందుకు నిదర్శనం. "భారతదేశంలో విజ్ఞానవ్యాప్తి, పత్రికా స్వాతంత్ర్యము ఈ ప్రజల దృష్టిలో ఆంగ్లేయుల పట్ల భయభక్తులను, ప్రతిష్ఠను దిగజార్చి గలరు. వారిలో విజ్ఞానం, ధైర్యం పెంపొందడం బ్రిటిష్ సామ్రాజ్యానికి చేటు తెస్తుంది" అని 1835లో పదవీ విరమణ సమయంలో వ్యాఖ్యానించాడు.

(vi) తక్కువ గవర్నర్ జనరల్స్ వైఖరి

ఒక్క లార్డ్ రిప్పన్ తప్ప మిగిలిన గవర్నర్ జనరల్స్ ఎవరూ భారతీయుల సాంఘిక పరిస్థితుల పట్ల నిజమైన సానుభూతి ప్రకటించలేదు. వారి మాటలకు, చేతలకు విపరీతమైన అంతరం ఉండేది. "భారతీయులను సైనిక, రాజకీయ రంగాల నుండి దూరం చేయడం పైనే ఆంగ్ల సామ్రాజ్యపు మనుగడ ఆధారపడి వుంది. ఖడ్గ ప్రయోగం ద్వారా సాధించిన సామ్రాజ్యాన్ని ఖడ్గ ప్రయోగం ద్వారానే నిలుపుకోవలసి వుంది" లార్డ్ ఎలింబరో పేర్కొన్నారు. లిట్టన్, ఉత్యాసి, డ్ఫ్రిన్ మొదలగు వారంతో ఇదే వైఖరిని అవలంబించారు. శాలిన్‌బరీ హిందువులను 'హటిన్‌టాట్' అనే అనాగరిక జాతితో పోల్చి వారు స్వయం పాలనకు తగరని ఈసడించినారు.

(vii) విక్టోరియారాణి ప్రకటన

1857 తిరుగుబాటు విఫలమైన తరువాత ఇంగ్లండ్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించింది. ఆంగ్లేయులు ఈ తిరుగుబాటును అణచివేయగల్గిన తాము తలపెట్టిన కొద్దిపాటి సంస్కరణలు కూడ ఈ తిరుగుబాటుకు కారణభూతం అయ్యామని ఆంగ్లపాలకులు భావించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభుత్వం రద్దు అయినది. విక్టోరియా రాణి భారతదేశానికి సామ్రాజ్ఞిగా ప్రకటింపబడింది. ఇకపై భారతీయుల మత విశ్వాసాలలోగాని, సాంఘిక ఆచార విషయాలలోగాని ఆంగ్ల ప్రభుత్వం చేసుకోబోదని విక్టోరియా రాణి ప్రకటన వెలువడింది.

(viii) ఆంగ్ల ఉదారవాదుల కపటత్వం

బ్రిటన్‌లో లిబరల్ పార్టీకి చెందిన ఉదారవాదులు భారతదేశం పట్ల ఉదారభారం ప్రకటించసాగినారు. హ్యూమ్‌వెడ్డర్‌బర్న్, కాటన్ మొదలగువారు భారతీయుల సమస్యలపై సానుభూతి ప్రకటించారు. వీరి ప్రోత్సాహంతోనే 1885 భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించబడినది. దాదాబాయ్ నౌరోజి బ్రిటిష్ పార్లమెంటుకు ఎన్నుకోబడినారు. కాని లిబరల్ పార్టీకి చెందినవారు కూడ

కరుడుగట్టిన సామ్రాజ్యవాదులే అని తెలిపోయింది. వీరిలో జాన్‌మోర్లే అగ్రగణ్యుడు. కాంగ్రెస్‌లోని మితవాదులు ఈ మోర్లేపై ఆశలు పెంచుకున్నారు. 1885లో ఇండియా స్థితిగతులపై రాయల్ కమీషన్ నియమించాలని ప్రతిపాదన వచ్చినప్పుడ జాన్‌మోర్లే ఆ ప్రతివాదనను ఖండించడమే కాక భారతీయులను ఆటవిక గుంపులుగా పేర్కొన్నారు.

(ix) కర్జన్ నిరంకుశత్వం

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి అచ్చమైన ప్రతీక కర్జన్. విద్యావంతులైన భారతీయుల రాజకీయ ఆశయాల పట్ల అతనికి అణుమాత్రమైనా సానుభూతి లేదు. అఖిల భారత జాతీయ కాంగ్రెస్‌ను అతడు కంటగించుకున్నాడు. భారతీయులకు ఉన్న ఉన్నతోద్యోగాలు యివ్వడానికి అతడు ససేమీరా అంగీకరించలేదు. గోఖలే మొదలగున కాంగ్రెస్ నాయకులు కర్జన్ వైఖరి పట్ల తమ అసమ్మతిని తెలియపరచినారు.

ఎ) సాంఘిక పరిస్థితులు

మధ్యయుగంలో నెలకొని వున్న సాంఘిక దురాచారాలు 18వ శ.లో మరింత పెరిగి, 19వ శ. ఆరంభంలో వెర్రితలలు వేశాయి. వీనిలో సతీసహగమనం, బాల్యవివాహాలు, శిశుహత్యలు, బహుభార్యాత్వం, అస్పృశ్యత, నిరక్షరాస్యత మొదలగునవి ముఖ్యమైనవి. ఈ దురాచారాలను సంఘ సంస్కర్తలు, ఆంగ్ల ప్రభుత్వ సహకారంతో చాలావరకు రూపుమాపగలిగారు.

i) సతీసహగమనం

మరణించిన భర్తశవంతో భార్యకూడ చితినెక్కి మరణించటం సతీసహగమనం అని అంటారు. వీనిలో కొన్ని స్వచ్ఛంద మరణాలు కాగా, మరికొన్ని నిర్బంధ మరణాలుగా వుండేవి. ఈ ఆచారం భారతదేశమంతటా వ్యాప్తిలో ఉన్నప్పటికి బెంగాల్‌లో మరీ వెర్రితలలు వేసింది. ఈ దురాచారాన్ని ఆపడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగులు కొందరు ప్రయత్నం చేశారు. రాజా రామ మోహన్‌రావు సహకారంతో విలియం బెంటింక్ 1829లో నిషేధచట్టం చేశాడు.

ii) బాల్య వివాహాలు, బహుభార్యాత్వం

ఆ రోజులలో రజస్వలానంతరం వివాహం దోషంగా భావించేవారు బాలికలకు 10 సం॥ల లోపే వివాహం చేసేవారు. స్త్రీకి తన భర్తను ఎందుకునే అవకాశం ఉండేది కాదు. దీనికితోడు బహుభార్యత్వం వల్ల స్త్రీల దుస్థితి మరింత శోచనీయంగా ఉండేది. బెంగాల్‌లో కులీనుల గృహాలలో 60, 70 మందిని వివాహం చేసుకునే అవకాశం వుండేది. వీటిని ఈశ్వర చంద్ర విద్యాసాగర్, విష్ణుశాస్త్రి, వీరేశలింగం వంటి సంస్కర్తల కృషి ఎంతగానో తోడ్పడింది.

iii) శిశుహత్యలు, నరబలులు

18వ శ. అంతమున కొన్ని ప్రాంతాలలో ఆడశిశువులను చంపి వేసే దురాచారం ఉండేది. అలాగే కొన్నిజాతులలో దేవతలకు నరబడి యిచ్చే దురాచారం కూడ ఉండేది.

iv) మధ్య తరగతి

18వ శ. తరువాత పారిశ్రామిక విప్లవ ప్రభావంతో ఈస్ట్ ఇండియా కంపెనీ ఒకవైపు రాజ్యవిస్తరణ గావిస్తూ మరొక ప్రక్క తన వర్తక వ్యాపారాలను అభివృద్ధి చేసుకున్నది. ఈ సమయంలో భారతీయ వాణిజ్యవర్గం కంపెనీ తరపున ఉత్పత్తిదారుల నుండి ముడిసరుకులను కొనుగోలు చేసేవారు. వీరినే 'బనియాలుగా' బ్రిటిష్‌వారు పిలిచేవారు. భారతీయ 'వణిజుల'మధ్యతరగతిగా ఏర్పడ్డారు.

v) అస్పృశ్యత

సమాజంలో అంటరానివారుగా పరిగణించే పద్ధతి 19వ శ. ప్రారంభంలో అధికంగా ఉండేది. వీరిని ఊరిలోనికిగాని, వీధులలోనికిగాని రావడం నేరంగా భావించేవారు. వారు ఊరి బయట జీవించవలసి వచ్చేది.

vi) నిమ్నజాతులు

హిందూ సమాజం వర్ణవ్యవస్థ ఆధారంగా ఏర్పడినట్టిది. బ్రాహ్మణ ఆధిక్యం కలిగి హిందూ సమాజంలో శూద్రులకు

అశ్రకులాల వారిని సేవించుట ధర్మంగా విధింపబడినది. కాలక్రమేణ శూద్రులలో కూడ అనేక ఉపకులాలు ఏర్పడ్డాయి. శూద్రుల వరకు సమాజంలో కలిసివుండే పరిస్థితి వుండినది. వీరు కాక హీనమైన పనులు చర్మకారులు, రహాయులు, మురుగునీటి పరిసరాలను, మానవ వ్యర్థాలను శుభ్రం చేసే వారిని ఊరికి దూరంగా పంచములు, నిమ్నజాతులు అని పరిగణించేవారు.

vii) బానిసత్వం

ఆధునిక భారతదేశంలో ఆర్థికంగా స్థిరంగా వుండలేని వారు తాము ధనవంతులకు అమ్ముడు పోయేవారు. వీరు గృహాలలో బానిసలుగా వ్యవసాయ బానిసలుగాఆ వుండిపోయేరు. మరీ ముఖ్యంగా పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఏర్పడిన పేదరికం టీ, కాఫీ, రబ్బరు, వస్త్ర, ఇనుప పరిశ్రమలలో బానిసల పద్ధతి వుండేది.

c) ఆర్థిక పరిస్థితులు

i) పాశ్చాత్య వర్తక సంస్థలు

18వ శ. ఆరంభానికంతా ఐరోపా నుండి పోర్చుగీసు, డచ్, ఫ్రాన్స్, బ్రిటన్ దేశాల నుండి వర్తక సంస్థలు భారతదేశంలో స్థావరాలను ఏర్పరచుకొని దేశీయ వ్యాపారాన్ని హస్తగతం చేసుకున్నారు.

ii) కంపెనీ పాలన - ఆర్థిక పరిణామాలు

తమ అధికారాన్ని విస్తృతం చేసుకొను తొలిదశలో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు దేశాన్ని దోపిడీ చేశారు. 1797లో శాలిస్‌బరీ అనట్లు భారతీయుల నుండి లభించేదేమిటి అనేది తెలుసుకోవడమే వారి ప్రయోజనం.

iii) దిగుమతులు - కారణాలు

18వ శ.లో ఏర్పడిన పారిశ్రామిక విప్లవంతో పెద్ద తరహా ఉత్పత్తి జరిగి ఉత్పత్తి ఖర్చులు, వస్తువుల ధరలు తగ్గినవి. యాంత్ర సహాయంతో ఉత్పత్తి అయిన వారి వస్తువులతో మన వస్తువులు పోటీ పడలేకపోయాయి. దీనితో ఇంగ్లండ్‌లో తయారైన వస్తువులను మనదేశం విస్తృత మార్కెట్టుగా ఏర్పడింది.

iv) బ్రిటిష్ ఆర్థిక విధానం - ఫలితాలు

బ్రిటిష్ వారు అనుసరించిన 'మర్కంటలిజం' విధానంతో మనదేశానికి ఇంగ్లండ్ నుండి పెట్టుబడులు లభించలేదు. పైగా భారతదేశం నుండి వెండి, బంగారాలను, ధనాన్ని కోల్పోయినది. ఫలితంగా భారతీయ పరిశ్రమలు అంతరించినవి.

v) దారిద్ర్యం - ఆర్థిక ప్రగతి

1750-1850 వరకు బ్రిటిష్ వారి ఆర్థిక విధానాలు, పారిశ్రామిక విప్లవం వల్ల మన వ్యవసాయ, చేతివృత్తులు, వర్తకంగాలు దెబ్బతిని దారిద్యం ఏర్పడింది. అయితే 1869లో సూయజ్ కాలువ రవాణాకు అనుకులంగా ఏర్పడటంతో బ్రిటిష్ వ్యాపారం పెరిగి రైల్వేల నిర్మాణం, ఆనకట్టలు నిర్మాణంతో భారతదేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది.

d) మత పరిస్థితులు

i) హిందూ మతము

ఆధునిక యుగకాలంలో కూడ భారతీయ సమాజంలో హిందూమతస్థులు అగ్రభాగాన వుండేవారు. వీరి జనాభా 92 శాతం ఉండేది. అయితే విదేశీదాడులు, ప్రచారం వల్ల కొంత యితర మతాలలోనికి వెళ్ళినారు.

ii) ఇస్లాం

ఆనాటి సమాజంలో హిందూమతం తరువాత ఇస్లాం మతస్థులు రెండవ స్థానాన్ని ఆక్రమించారు. దీనికి కారణం క్రీ.శ. 712 అరబ్బులు దండయాత్ర నుండి 1707 మొగల్ సామ్రాజ్య పతనం వరకు అనగా దాదాపు 1000 సం॥లు వీరు భారతదేశాన్ని పాలించటం వల్ల వీరి జనాభా ఎక్కువైంది పైగా అధికార మత మార్పిడులు జరిగాయి.

ii) క్రైస్తవం

పాశ్చాత్య వర్తక కంపెనీలతో పాటు భారతదేశంలో క్రైస్తవ ప్రచారం కూడ జరిగింది. విద్య, వైద్య సౌకర్యాల కల్పన

ద్వారా క్రైస్తవ మిషనరీలు తమ మత ప్రచారంతో మత మార్పిడిని చేశారు.

iii) క్రైస్తవ మిషనరీల ధోరణి

భారతదేశంలో పాశ్చాత్యీకరణ, మానవ విలువలు, వ్యక్తి స్వేచ్ఛ వ్యాపింపచేయటానికి క్రైస్తవులకు విద్య చాలావరకు ఉపకరించినది. క్రైస్తవ మిషనరీలు దేశమంతటా విద్యా సంస్థలను ప్రారంభించాయి. పాశ్చాత్య విద్య పట్ల గల మోజుతో భారతీయులు ఆంగ్ల విద్యా సంస్థలో చేరసాగారు. విద్యాసంస్థలలో మతబోధన చేయటం పరిపాటి అయినది. నీతి పేరిట బైబిల్‌లోని విషయాలు బోధించటం మిషనరీల ఎత్తుగడగా మారినది.

e) సాంస్కృతిక పరిస్థితులు

i) పాశ్చాత్య సంస్కృతి

ఆంగ్లపాలన, ఆంగ్ల భాష వల్ల పాశ్చాత్య సంస్కృతి భారతదేశాన్ని ముంచెత్తింది. పాశ్చాత్యుల వేషభాషలు, సరద్రాయాలు, జీవన పద్ధతులే మహత్తరమైన భావం దేశంలో వ్యాపించింది. ముఖ్యంగా వేషధారణలో, తలకట్టులో భారతీయులు ఆంగ్లేయులనుసరించినారు. స్త్రీ స్వాతంత్ర్యం కూడ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం వల్లనే వ్యాపించింది. విద్యావంతులైన స్త్రీలు అన్నిరంగాలలోను పురుషులతో బాటు ముందంజ వేశారు.

ii) నిరక్షరాస్యత - విద్యావ్యాప్తి

19వ శ. ఆరంభం నాటికి దేశంలో అక్షరాస్యత అల్పంగా ఉండేది. విద్యాభ్యాసం అగ్రవర్ణాల వారికి, వారిలో ఉన్నత వర్గీయులకు మాత్రమే పరిమితమై ఉండేది. శూద్రులు విద్యకు నోచుకోలేదు. అగ్రవర్ణాలలో కూడ స్త్రీలకు విద్య అందుబాటులో ఉండేది కాదు. విద్యాప్రణాళిక సాధారణంగా సంస్కృతం, ప్రాంతీయ భాష, సామాన్య గణితములకు పరిమితమై ఉండేది. మహమ్మదీయులు అరబ్బీ, ఫార్సీ భాషలు నేర్చుకునేవారు.

iii) ఆంగ్ల భాష

1835లో ఇండియాలో ఆంగ్ల విద్యను అధికారికంగా ప్రవేశపెట్టిన పిదప ఆంగ్లభాష దేశమంతటా శరవేగంతో వ్యాపించింది. అంతకుముందున్న సంస్కృతం, ఫార్సీ భాషల కంటె ఇంగ్లీషు ఈ దేశంలో అనుసంధానభాషగా చక్కగా ఉపకరించింది. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఆ భాష ద్వారా తమ భావాలను పరస్పరం వినిమయం చేసుకోగలిగారు. విద్యావంతుల భావైకృతకు, కేంద్ర సంఘాల స్థాపనకూ జాతీయ భావవ్యాప్తికి ఇంగ్లీషు భాషయే బాగా ఉపకరించినది.

iv) అచ్చుయంత్రాలు - వార్తాపత్రికలు

అచ్చుయంత్రాల ద్వారా పాశ్చాత్య విజ్ఞానమంతా గ్రంథస్థమై అక్షరాస్యులందరికి అందుబాటులో వచ్చింది. ఆంగ్ల విద్యావ్యాప్తి సత్వరంగా వ్యాపించడానికి అచ్చుయంత్రాలే ముఖ్య సాధనలైనాయి. పత్రికలు స్వదేశ, విదేశ వార్తలు ఎప్పటికప్పుడూ అందిస్తూ దేశంలో సామాజిక స్పృహను, రాజకీయ చైతన్యాన్ని పెంచినది.

v) హిందూ - ముస్లింల విద్య

సనాతన హిందూ, ముస్లింలు సంస్కృతం, అరబ్బీ, ఫార్సీ భాషలతో మతపరంగా వున్న విద్య ఆంగ్ల విద్య ప్రభావం వల్ల పాశ్చాత్య విద్యతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలలో ప్రవేశించి నూతన విద్యా విధానానికి అలవాటు పడినారు.

## 2.3. సంగ్రహంగా

18, 19 శ. లలో భారతదేశంలోని సాధారణ ప్రజల పరిస్థితిని ఒకసారి పరిశీలిస్తే అన్ని రంగాలలో అనేక మార్పులు సంభవించాయి. రాజకీయ రంగంలో 1750-1850 మధ్య ఈస్ట్ ఇండియా కంపెనీ బ్రిటీష్ సామ్రాజ్య విస్తరణ బాగా జరిగి దేశంలో తమ అధికారాన్ని ఏర్పరచుకున్నారు. 1850 తరువాత 1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావం వల్ల రాజకీయ విషయాలలో జోక్యం తగ్గించారు. ఆర్థిక రంగాలలో పరోక్షంగా దోపిడి జరిగింది. దీనినే దాదాబాయ్ నౌరోజి 'డ్రెయిన్ సిద్ధాంతం' ద్వారా

వివరించారు. మరొక వైపు రైల్వే, టెలిఫోన్, టెలిగ్రాఫ్, పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా భారత అభివృద్ధి జరిగింది. సాంఘిక రంగాలలో సంఘసంస్కరణలు, బ్రిటిష్ చట్టాల వల్ల స్త్రీల పరిస్థితి మెరుగైనది. మత విషయంలో క్రైస్తవ మిషనరీలకు బ్రిటిష్ ప్రభుత్వం సహకరించటం వల్ల క్రైస్తవ మత వ్యాప్తి, మత మార్పిడులకు దోహదపడినది. అయితే వార్తా పత్రికలు, సంఘాల స్థాపన వల్ల భారతీయులలో జాతీయత ప్రకృతికి దోహదపడి స్వాతంత్ర్య పోరాటానికి దారి తీసినది.

## 2.4. మాదిరి ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలలో 2 కి సమాధానాలు వ్రాయుము

1. భారతదేశ ఆర్థిక పరిస్థితులను వివరించుము
2. 19వ శ. నాటి సాంఘిక పరిస్థితులను తెలుపుము
3. బ్రిటిష్ ప్రభుత్వ కాలం నాటి మత పరిస్థితులను వివరించుము

II. ఈ క్రింది వానిలో 2 కి సమాధానములు వ్రాయుము

1. బెంటింక్ ధోరణి
2. కర్జన్ నిరంకుశత్వం
3. నిరక్షరాస్యత - విద్యావ్యాప్తి
4. హిందూ - ముస్లింల విద్య

## 2.5. ఉపయుక్త గ్రంథాలు


| | |
|---|---|
| 1. Bipin Chandra, | Modern India, NCERT |
| 2. R.C. Majundar, | Advanced Hisotry of India Vol. III & IV |
| 3. అల్లాడి వైదేహి, | ఆధునిక భారతదేశం |
| 4. బిపిన్ చంద్ర, | ఆధునిక భారతదేశం |
| 5. ఝాన్సీలక్ష్మి, అల్లాడి వైదేహి, | భారతదేశ చరిత్ర - ద్వితీయభాగం, తెలుగు అకాడమి. |


Dr.J. Krishna Prasad Babu

పాఠము - 3

# 18వ.శ.లో భారతదేశ సామాజిక వ్యవస్థ

3.1 ఉపోద్ఘాతము

3.2 సామాజిక పరిస్థితులు

3.2.1 స్త్రీల దుస్థితి

3.2.2 సతీసహగమనము

3.2.3 బాల్యవివాహాలు, బహుభార్యాత్వం

3.2.4 శిశుహత్యలు, నరహత్యలు

3.2.5 వర్ణవిభేదాలు

3.2.6 అస్పృశ్యత

3.2.7 మూఢాచారాలు

3.2.8 నీతి - నిజాయితీలు

3.3 వివిధ వర్గాల భిన్నధోరణులు

3.3.1 ఆంగ్లేయుల ఉదాసీనత

3.3.2 ఉన్నత వర్గీయుల ఉదాసీనత

3.4 సంగ్రహంగా

3.5 మాదిరి ప్రశ్నలు

3.6 ఉపయుక్త గ్రంధాలు

## 3.1 ఉపోద్ఘాతము :

18,19 శ.లలో భారతదేశ సమాజాన్ని పట్టిపీడించిన రుగ్మతలు రెండు : (1) స్త్రీల దుస్థితి (2) కుల సమస్య. ఈ సృష్టిలో సగభాగముగా వున్న స్త్రీలను వివక్షతతో చూడడం ఈ నాటికి పరాకాష్టకు చేరుకున్నాది. భారతీయ పురాతన సాహిత్యం స్త్రీలను ఉన్నతంగా పరిగణించడం, ప్రధమ స్థానాన్ని యివ్వడం, స్త్రీ దేవతలను ఆరాధించటం జరిగినా ఆచరణలో మాత్రము మలివేద కాలం నుండే స్త్రీ పురుషుని ఆధిక్యతతో వెనకకు తగ్గినది. తరువాత కాలంలో విదేశీదాడులు, సమాజంలో స్త్రీకి రక్షణ లేకపోవటం వల్ల కొన్ని ధర్మశాస్త్రాలు వారిని కాపాడాలనే పేరుతో వారిని గృహానికే పరిమితం చేసి భర్తకు లొంగివుండాలని, భర్త ఆధీనంలో ఉండాలి ప్రచారం చేసి 18,19 శలకు వారి మనుగడే సమస్య అయినది. వీటికి ఉదాహరణలు: సతీసహగమనము, బాల్య వివాహాలు మొ॥నవి.

ఇక సమాజంలో రెండవ సమస్య కుల వివక్షత దాదాపు మలివేదకాలంలో ఏర్పడిన వర్ణవ్యవస్థ తరువాతి కాలంలో వైధికమత ప్రభావం వల్ల అనేక మార్పులకు గురియై, వర్ణ విభేధాలు అగ్రవర్ణాలు, అధమ వర్ణాలు, పంచమ వర్ణాలు అని బేదాలు బాగా ఏర్పడి మనిషి మనిషిని దూరం వుంచి నీచంగా ప్రవర్తించి అమానవీయ సంఘటనలు ఏర్పడ్డాయి. ఇది తీవ్ర రూపం దాల్చి శిక్షలు, హత్యలకు దారి తీసి ఇటువంటి కరుడుగట్టిన సమాజం బ్రిటిష్ వారి విధనాల వల్ల, సంఘసంస్కర్తల బోధనల వల్ల కొంత సడలినాయి. దీనికి ప్రధాన కారణం మతం- నాటిని వివరించే సాహిత్యం అని అనేక మంది తప్పు పట్టారు. అందువల్ల సాహిత్యాన్ని ప్రత్యక్షంగా చదవాలి మధ్యవర్తులుగా వున్న బ్రాహ్మణ ఆధికత్యను తొలగించాలి. మతంలో

సంస్కరణలు చేపట్టాలి అప్పుడే స్త్రీలకు రక్షణ, కుల సమస్య పరిష్కారం జరుగుతుంది.

### 3.2 సామాజిక పరిస్థితులు :

భారతదేశంలో మధ్యయుగమంతటా నెలకొని వున్న సాంఘీక దురాచారములు 18వ.శ.లోని అరాచక పరిస్థితులఆధారంగా మరింత చెలరేగాయి. 19వ.శ ప్రారంభ దశలో ఇవి వెర్రితలలు వేశాయి. దీనిలో సతీసహగమనము, బాల్యవివాహాలు, బహుభార్యాత్వం, శిసుహత్యలు, నరబలులు మొ॥నవి. అయితే 19వ.శ లో సంఘ సంస్కర్తలు అనేకులు బయలుదేరి ఆంగ్ల ప్రభుత్వ సహకారంతో తమ అవిరళకృషి వల్ల దురాచారాలను చాలా వరకు రూపుమాపగలిగారు.

### 3.2.1 స్త్రీల దుస్థితి :

18, 19 శ.లలో జనాభాలో సగభాగముగా వున్న స్త్రీలు రెండవ వర్గంగా చూడబడినారు. సమాజంలో నెలకొని వున్న మూఢాచారాలు, నమ్మకాలు, సాంప్రదాయాలు వారి స్వేఛ్ఛా స్వాతంత్ర్యలను హరించి వేశాయి. స్త్రీలలో కూడా ఒక రకంగా పేద తరగతి స్త్రీలు కుటుంబ ఖర్చుల నిమిత్తము కనీసం వారు బయట ప్రపంచంతో, సామూహక జీవనంతో గడిపే అవకాశం వుండినది. కాని ఉన్నత, మధ్య తరగతి స్త్రీలు వారు ఇంటినుండి బయటకు వచ్చి సామూహిక వేడుకలలో పాల్గొనడం కాని, ప్రకృతిలో అనుబంధం కాని వారికి అవకశం లేదు పైగా వారు పరదాల చాటున జీవించాల్సివుంటుంది.

### 3.2.2 సతీసహగమనము :

అనాడు భారతదేశంలో నెలకొన్న వున్న అమానవీయ దురాచారాలలో ఒకటి సతీసహగమనము మరణించిన భర్త శవంతో పాటు భార్య కూడ చితిపై మరణించడం సతీసహగమనంగా వ్యవహరిస్తారు. వీనిలో కొన్ని స్వఛ్ఛంద మరణాలు కాగా, మరికొన్ని నిర్భంధ మరణాలుగా వుంచేవి. ఈ ఆచారం భారతదేశమంతటా వ్యాప్తిలో వున్నప్పటికి బెంగాల్‌లో మరీ వెర్రితలలు వేసింది. ఈ దురాచారాన్ని ఆపడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగాలు కొందరు విఫల ప్రయత్నం చేశారు. రాజారామమోహనరాయ్ సహగమన నిషేధానికై తీవ్ర ప్రయత్నం చేశాడు. గవర్నర్ జనరల్ విలియం బెంటంక్ 1829లో సనాతనవాదుల ఆక్షేపణలు లెక్క చేయకుండా సతీసహగమనాన్ని నిషేధించాడు.

### 3.2.3 బాల్య వివాహాలు, బహు భార్యాత్వం :

ఆ రోజుల్లో రజస్వలానంతర వివాహం దోషంగా భావించేవారు బాలికలకు ఐదేళ్ళ నుండి పదేళ్ళ లోపలే వివాహం చేసేవారు. స్త్రీకి తన భర్తను ఎంచుకునే అవకాశం ఉండేదికాదు. పైగా వయస్సు మళ్ళిన పురుషునితో వివాహం చెయ్యడం వల్ల స్త్రీకి యుక్తవయస్సు వచ్చేలోగా వైధ్యవ్యం ప్రాప్తించింది. బాల విధవల దురవస్థ చెప్పనలివి కాదు. దీనికితోడు బాహుభార్యాత్వం వల్ల స్త్రీల స్థితి మరింత శోచనీయంగా ఉండేది. బెంగాల్‌లో కూలీన పద్ధతి వల్ల ఒకే వ్యక్తి 60,70 మంది స్త్రీలను వివాహమాడే అవకాశం ఏర్పడింది. ఈశ్వరచంద్ర విద్యాసాగర్, విరేశలింగం లాంటి సంస్కర్తల కృషి ఫలితంగా బాల్యవివాహాలుభహుభార్యత్వం క్రమంగా నిషేధింపబడి, వితంతు వివాహాలు కూడ అమలులోనికి వచ్చాయి.

### 3.2.4 శిశు హత్యలు, నర హత్యలు :

18వ.శ అంతమున భారతదేశము నందలి కొన్ని ప్రాంతాలలో ఆడశిశువులను విషప్రయోగంతో కాని, గొంతునులిమిగాని లేక గంగలో పారవేసిగాని చంపివేసే దురాచారము వుండేది వారికి వివాహం చేస్తే భారం వహించలేక పోవడం అందుకు ఒక కారణం. అలాగే కొన్ని జాతులలో దేవతలకు నరబలి యిచ్చే ఆచారం కూడ ప్రబలంగా వుండేది. ధగ్గులను వారు నరబలులకు ప్రఖ్యాతి వహించారు. బ్రిటిష్ ప్రభుత్వం శిశు హత్యలను నిరోధించడమే కాక ధగ్గలను నిర్మూలించి నరబలులను రూపుమాపారు.

### 3.2.5 వర్ణ విభేదాలు :

అనాదిగా హిందూ సమాజంలో వర్ణవిభేధాలు నెలకొని వున్నాయి. కొన్ని వర్ణాలు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాలు ఉన్నతమైనయిగా, శూద్రులు క్రింది వర్ణంగా, దళితులు పంచమ వర్ణంగా, అస్పృశ్యలుగా పరిగణింపబడినారు.అగ్రవర్ణాల వారికి అన్ని రకాల సదుపాయాలు, గౌరవహక్కులు వుంటాయి. శూద్రవర్ణం అగ్రవర్ణాల వారికి సేవలు చేసే వారిగా ఉండేది. అయితే 18,19 శ.ల నాటి శూద్రుల పరిస్థితి కొంత మెరుగైన యింకా వీరికి అవమానాలు, అగ్రవర్ణాల వారితో పాటు సమాన హోదా, గౌరవములు లేవు.

### 3.2.6 అస్పృశ్యత :

వర్ణవిభేదాలున్న సమాజంలో కాలక్రమేణ వృత్తాలలోని అవాంతర భేదముల వల్ల అనేక కులాలు ఏర్పడినాయి. విద్యబ్రాహ్మణులు సొత్తు అయినది. బ్రాహ్మణ కూలలో పంచమకులాలు హీనంగా చూడబడినారు. వీరి పట్ల అంటరానితనం పాటింపబడుతూ వచ్చి వారు ఊరు వెలుపల నివసించవలసి వచ్చింది. ఈ వివక్షత వల్ల వారిలో సహజంగా ఏర్పడిన వైషమ్యలా ఆధారంగా చేసుకొని క్రైస్తవ మిషనరీలు వారిని క్రైస్తవులుగా మార్చివేశారు.

19వ.శ లో ఉత్తరార్థంలో హిందూమత సంస్కర్తలు ఈ అస్పృనిశ్యతను నిరసించారు. బ్రహ్మసమాజం, ఆర్యసమాజం మొIIనవి నిమ్మజాతి ఉద్ధరణకు పాటు పడినాయి. మహారాష్ట్రంలో జ్యోతిబాపూలే దళిత జనోద్ధరణకు పాటు పడినారు. ఈ ఉద్యమమే 20వ.శ.లో అంబేద్కర్‌తో ఉగ్రరూపం దల్చినది. గాంధీజీ హరిజనోద్ధరణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినాడు.

### 3.2.7 మూఢాచారాలు :

19వ.శలో విగ్రహారాధన, బహుదేవతారాధన, జంతుబలులు. నరబలులు, ఆడపిల్లలు పుట్టిన వెంటనే చంపుట, తాంత్రిక పూజలు, శకునములను నమ్ముట మొII మూఢాచారములు ఉండేవి. వీనిలో కొన్ని ఆంగ్లప్రభుత్వం కఠినంగా నిషేధించడం వల్ల చగ్గిపోయాయి. తక్కినవి ఆంగ్లవిద్యవల్ల నెలకొన్న హేతువాదం, మానవతావాదాల ప్రభావం వల్ల సన్నగిల్లినాయి. భారతదేశంలో హేతువాదానికి బీజం వేసిన వ్యక్తి డిరోజియా. ఇతడు 1826-1831 వరకు కలకత్తాలోని హిందూ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశాడు. తన విద్యార్థులలో శాస్త్రీయ ధృక్పధాన్ని రేకెత్తించినాడు. మూఢ విశ్వాసాలను ఖండిస్తూ హేతువాదం నూరిపోశాడు.

### 3.2.8 నీతి - నిజాయితీలు :

ఈ కాలంలో భారతీయులు రాజకీయ, సాంఘీక, ఆర్ధిక రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నప్పటికి నైతిక ప్రవర్తన విషయంలో ఎంతో ఉన్నత ప్రమాణాలను అవలంబించారు. హిందువులు తమ ధర్మశాస్త్రాలలో విధించిన నీతి సూత్రాలనుసరిచి జీవించేవారు. ఆడితప్పటం మహాపాపంగా భావించబడ్డారు. హిందువులలో ప్రబలియున్న దురాచారాలను బట్టి అవినీతిపరులుగా ఆంగ్లేయులు చిత్రీకరించారు. కాని వాస్తవానికి భారతీయుల నైతిక ప్రమాణాలు ఆంగ్లేయులు కంటే ఉన్నతస్థాయిలో ఉండేవి. వారి నీతి నిజాయితీలను నిష్పక్షపాతులైన ఆంగ్లేయులు ప్రశంసించారు.

## 3.3 వివిధ వర్గాల భిన్నధోరణులు :

### 3.3.1 ఆంగ్లేయుల ఉదాసీన వైఖరి

ఆంగ్లేయుల భారతదేశానికి వర్తకవ్యాపారాల కొరకు వచ్చిన 1757 ప్లాసీ యుద్ధం తరువాత భారత రాజకీయాలలో జోక్యం చేసుకొని యుద్ధాల ద్వారా, సైన్యసహాకార పద్ధత ద్వారా, రాజ్యసంక్రమణ సిద్ధాంతము ద్వారా భారతదేశంలో చాలా ప్రాంతాలను ఆక్రమించినారు. భారతదేశంలో సంపదను కొల్లగొట్టటానికి, శాశ్వతముగా భారత ప్రజలను అణచివేయడానికి భాతీయ సమాజం, సంస్కృతి పట్ల రెండు నాలుకల పద్ధతిని అవలంబించారు. దానిలో భాగమే క్రైస్తవ మత ప్రచారాలు మత

మార్పిడి చేసుకున్న హిందువులకు ఆస్తిలో భాగము ఉంటుందని హామీ యివ్వడం మరొక ప్రక్క భారతీయ హిందూ సమాజాన్ని సంస్కరిస్తున్నట్టు సతీసహగమన నిషేధ చట్టం తీసుకొనిరావటం.

విలియం కేరీ, థామస్ మర్ష్మన్, వార్డ్ మొ॥ వారి నాయకత్వంలో క్రైస్తవ మిషనరీలు 1799 నుండి భారతదేశంలో క్రైస్తవ ప్రచారం ముమ్మరం చేశాయి. వాకి దేశ భాషలలోనికి బైబిలును తర్జుమా చేశారు. హిందూమతంతో ముడిపచిన సాంఘిక ఆచారాలను నివారించసాగినారు. విద్యావ్యాప్తి ద్వారా మత ప్రచారం సాగించారు. వర్ణవ్యవస్థపై అస్పృశ్యతలను ఆధారం చేసుకొని నిమ్నజాతుల వారిని క్రైస్తవమతంలో కలుపుకున్నారు. ఈస్ట్ ఇండియా ప్రభుత్వం మిషనరీలకు పరోక్ష సహాయం అందించినది. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధుడైన థామస్ మన్రో.

" భారతీయుల మూఢ విశ్వాసాలను, సాంఘిక దురాచారాలను తొలగించవలసిన కర్తవ్యం ఆంగ్లేయులపై ఉన్నది"

- థామస్ మన్రో

బ్రూక్ అనే షాహబార్ కలెక్టర్ 1789లో లార్డ్‌కారన్‌వాలిస్‌కు లేఖ రాస్తూ " సతీసహగమన ఆచారాన్ని నిర్మూలించవలసిన ఆవశ్యకత" ఉన్నదని తెలిపారు. వీరికాక కర్ట్‌నీస్మిత్, అలెగ్జాండర్ రాస్, బీలే, కంబర్‌మోర్ అనే న్యాయాధీశులు, కంపెనీ ఉద్యోగుల ఈ విషయంలో చొరవ తీసుకున్నారు. కల్నల్‌స్లీమన్ సతీసహగమన నిషేధానికే కాక ధగ్గులను, నరబలులను రూపుమాపటానికి శ్రమించడం 19వ.శ.లో జూనేబ్లెట్, ఛార్లెస్ బ్రాడ్‌లా, శ్యాముల్‌స్మిత్ మొ॥ ఆంగ్ల ఉదారవాదులు భారతదేశపు సాంఘిక పరిస్థితులను బాగా పంచవలసిన ఆవశ్యకతను ప్రచారం చేశారు.

ప్రభుత్వపరంగా భారతదేశంలో సాంఘిక దురాతారములను రూపుమాపినవాడు విలియం బెంటింక్. ఈ విషయంలో యితనికి ఎనలేని పేరు ప్రఖ్యాతులు వచ్చాయి.

" ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలించిన ఉత్తమ పాలకుడు విలియం బెంటింక్"

- లార్డ్ మెకాలే

పైన పేర్కొన్న అంశములను బట్టి ఆంగ్లేయులు భారతీయుల సాంఘిక స్థితిని మెరుగుపరచటానికి స్వల్పమైన సంస్కరణలు చేపట్టినప్పటికి వారు మొత్తం మీద ఉదాసీన వైఖరిని ప్రదర్శించారని తెలుస్తుంది.

**3.3.2 ఉన్నత వర్గీయుల ఉదార వైఖరి :**

సాధారణముగా ఉన్నత కుటుంబాలలో జన్మించిన వారిని ఉన్నత వర్గీయులుగా పేర్కొంటారు. జమిందార్లు, పెద్ద భూస్వాములు, రాజాదరణ పొందిన పండితులు, ఉన్నత ఉద్యోగాలు, మఠాధిపతులు, ఆంగ్లవిద్యనభ్యసించి ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్న వారు. ఏ కులానికైనా వారి ప్రభావము తప్పనిసరిగా వుంటుంది. వీరినంతా ఉన్నత వర్గీయులుగా పేర్కొచవచ్చు. వీరు చిరకాలంగా భారతదేశంలో నెలకొన్ని సాంఘిక పరిస్థితుల పట్ల నిర్లక్ష్యం వహించారు. వీరికి సాంఘిక దురాచారాలను రూపుమాపగలిగిన తెలివితేటలు, అవకాశము ఉన్నప్పటికి వీరు ఉదాసీనంగా వ్యవహరించారు. సాంఘీక దురాచారాలతో, మూఢనమ్మకాలతో యిబ్బంది పడుతున్న సాధరణ ప్రజలను వెలుగుదారిలో నడిపించే నాయకులు కాకుపైనారు.

వీరి నిర్లక్ష్యనికి కారణాలు అన్యాంగా ఉన్నాయి. వివిధ జాతి, మత, భాషల మూలంగా ఏర్పడిన అధికృత, స్వార్థము, అజ్ఞానము, ఆంగ్లేయుల పట్ల ఆరాధన భావము, విద్యాధికుల బానిసభావం మొ॥నవి కారణాలు చాల కాలం తరువత దేశంలో రాజకీయ సుస్థిరత ఏర్పడినప్పటికి మతములు, భాషలు మొ॥ వాని వల్ల ఏర్పడిన అనైక్యత సంఘసంస్కరణలకు మార్గం సుగమం చేయలేకపోయినది. కంపెనీ పాలనలో ఏర్పడిన శాంతిభద్రతలు ఆసరాగా ఎవరి ఆధిక్యాన్ని వారు నిలబెట్టుకోవలసే తపన, నిరర్థం తప్ప మరొక తలంపు కలుగలేదు. ఒక వంక ఇండియాకు వర్తకులుగా వచ్చి వారు దేశాన్నంతా ఆక్రమిస్తున్న, వారిని మ్లేచ్ఛులుగా, అప్రాచక్యులుగా భావించి వారి కుటిలబుద్ధిని గ్రహింపజాలని మూర్ఖులుగా భారతీయులు ఉరిపోయినారు. ఉన్నత వర్గీయులమనే అహంభావమే దీనికి కారణం ద్వారాకానాధ్‌ఠాకూర్, ప్రసన్నకుమార్ ఠాకూర్ వంటి సంపన్నులు ఆంగ్లేయుల పాలన దైవదత్తంగా భావించినారు. మధుసూధనదత్తు లాంటి వారు పాశ్చాత్యల భాష, సారస్వతము, సంస్కృతి మతముల పట్ల

వ్యామోహంతో భారతీయ సంస్కృతిని తక్కువగా చూశారు. వీరు భారత దేశంలోని సాంఘిక పరిస్థితిని గూర్చి ఏహ్యాభావం ప్రకటించారే కాని ఆ స్థితిగతులను బాగుచేయడానికి ప్రయత్నించలేదు.

ఈ ఉన్నత వర్గీయులు పాశ్చాత్యవిద్య అభ్యసించిన ఫలితంగా హేతువాదం, మానవతావాదం, సంస్కరణాభిలాషలకు వ్యతిరేకంగా పూర్వచార పరాయణత తీవ్రరూపం దాల్చింది. సనాతనవాదులు సంఘంలో ఏలాంటి మార్పును అంగీకరియలేదు. విద్యాభ్యాసంలో కూడ హిందువులు మహమ్మదీయులు అరబ్బీ, పారసీలను మాత్రమే పాటించారు. కలకత్తా హిందూకళాశాలలో హేతువాదం బోధించిన డిరిజియా ఉద్యోగ విరమణ చేసేంత వరకు విశ్రమించలేదు. సతీసహగమనము మొ॥ దురాచారాలకు వ్యతిరేకంగా ఆందోళన జరిపినప్పుడు రాజారామ్‌మోహనరాయ్‌తో పాటు రాధాకాంతదేవ్, కళికృష్ణబహద్దూర్ నాయకత్వంలో పూర్వాచార పరాయణులు ఉద్యమం నడిపారు.

### 3.4 సంగ్రహంగా :

18,19వ.శ.లలో భారత సమాజము వర్ణవివక్షత, స్త్రీల పట్ల చిన్నచూపు అనే రుగ్మతలతో కొట్టుమిట్టాడుతూ వుండేది. ఈ వ్యవస్థకు ఆనాటి మూఢ నమ్మకాలు, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారములు ఒక కారణమైతే బ్రిటిష్ వారు తమ స్వార్థం కొరకు భారతసమాజం, సంస్కృతుల మీద దాడి చేసి వాటిని నిర్మూలించాలనే దృష్టితో పైపైకి మానవతాదృక్పథంతో చట్టాలు చేయటం వీటికి భారతదేశ సమాజంలో ఉన్నత వర్గాలుగా, పాశ్చాత్య సంస్కృతి మోజులో వుంటూ బ్రిటిష్ అధికారులకు వత్తాసు పలకటం అనేవి జరిగాయి. వాస్తవానికి సమాజం పట్ల సేవ ప్రజల అభివృద్ధి అనేవి రాజారామమోహనరాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, స్వామి దయానంద సరస్వతి వంటి సంఘసంస్కర్తలు పూనుకొన్నప్పుడే భారత సమాజం సంస్కరింపబడింది.

### 3.5 మాదిరి ప్రశ్నలు :

I. ఈ క్రింది ప్రశ్నలలో ఒక సమాధానము వ్రాయుము 15 X 2 = 30

1. 19వ.శ. నాటికి భారతదేశ సామాజిక స్థితిగతులను తెలియజేయండి.
2. 19వ.శ. భారత సమాజం పట్ల బ్రిటిష్ వారి వైఖరిని తెలియజేయండి.
3. 19వ.శ. నాటి భారత సమాజం పట్ల భారత ఉన్నతవర్గాల ఉదాసీనతను తెలియజేయండి.

II. ఈ క్రింది సూక్ష్మరూప ప్రశ్నలకు సమాధానము వ్రాయుము 5 X 4 = 20

1. సతీసహగమనము
2. అస్పృశ్యత
3. స్త్రీల దుస్థితి
4. నీతి - సిజాయితీ

### 3.6 ఉపయుక్త గ్రంథాలు :

1. Suchitra Malhotra, Social and cultural History of India: An indeptu study
2. P.N. Chopra, A Social cultural and Economic History of India, Vol.III
3. V. Pradeep, Indian Society and Culture
4. Bipin Chandra, History of India NCERT
5. Bipin Chandra, India's struggle for Independence
6. BiPin Chandra, Essays on Indian Nationalism
7. భారతదేశ చరిత్ర తెలుగు అకాడమి, ఆం.ప్ర.
8. భారతదేశ చరిత్ర డా॥బి.ఆర్. సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్

Dr.J. Krishna Prasad Babu

పాఠము - 4

# హిందూ - ముస్లింల సంబంధాలు

విషయ సూచిక


4.1 ఉపోద్ఘాతము

4.2 భారత సమాజంలో భేదాలు

4.3 హిందూ - ముస్లిం వైషమ్యాలు

 4.3.1 కారణాలు

 4.3.2 దోహదం చేసిన పరిస్థితులు

 4.3.3 ఫలితాలు

4.4 మతతత్త్వం

4.5 ముస్లిం మతత్త్వం

 4.5.1 మౌలిక విభేదం

 4.5.2 ముస్లింల విదేశీ సంబంధం

 4.5.3 బ్రిటిష్ పాలన పట్ల హిందూ - ముస్లింల వైఖరి

 4.5.4 ఉలేమాలు - దేవబంద్ ఉద్యమం

 4.5.5 సర్ సయ్యద్ అహమ్మద్ ఖాక్ పాత్ర

 4.5.6 ఆంగ్లేయుల పాత్ర

 4.5.7 గోవధ వివాదం

 4.5.8 ఉర్దూ, హిందీ వివాదం

4.6 ముస్లిం ఏర్పాటు ధోరణి

 4.6.1 ప్రత్యేక వర్గంగా రూపొందుట

 4.6.2 వ్యతిరేక రాజకీయ సంఘాల స్థాపన

 4.6.3 బెంగాల్ విభజన

 4.6.4 ముస్లిం లీగ్ అవతరణ

 4.6.5 ఇక్బాల్ పాకిస్తాన్ భావం

 4.5.6 జిన్నా నాయకత్వం - వేర్పాటు వాదం

4.7 సంగ్రహంగా

4.8 మాదిరి ప్రశ్నలు

4.9 ఉపయుక్త గ్రంధాలు


## 4.1 ఉపోద్ఘాతము

అఖండ భారతదేశంలో అనాదిగా ఎన్నో మతాలు, జాతులు, కులాలు, భాషలు మనుగడ కొనసాగిస్తువస్తున్నాయి. ఇంతటి వైవిధ్యం వున్నా ఆది నుండి సాంస్కృతిక ఏకత్వం భారతదేశ ప్రత్యేకత, గొప్పతనంగా వుంటుంది ప్రాచీన కాలంలో మౌర్యులు అఖండ భారతాన్ని, మధ్యయుగ కాలంలో అల్లావుద్దీన్‌ఖిల్జీ, అక్బర్ చక్రవర్తిలాంటివారు రాజకీయ ఐక్యాన్ని సాధించారు. ఆంగ్లేయులు 1857 నాటికి భారతదేశంలో అధిక భాగంపై తమ అధికారాన్ని నిలబెట్టారు. వీరు దేశమంతటా ఒకే విద్యావిధానాన్ని,

పరిపాలన విధానాన్ని ప్రవేశపెట్టారు. అనితర సాధ్యమైన రీతిలో జాతీయ భావం వ్యాపించడానికి పరోక్షంగా దోహదపడ్డారు. కాని వారులేని స్వార్థ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని పలువిధాలైనా వేర్పాటు ధోరణులకు బీజం వేశాయి మతము, జాతి, భాష ప్రాతిపదికలుగా వేర్పాటు ధోరణులు స్వాతంత్ర్యం వచ్చేనాటికి వెర్రితలలు వేశాయి. వీనిలో ప్రముఖమైనది హిందూ - ముస్లిం మత విభేధాలు.

## 4.2 భారత సమాజంలో భేదాలు

విశాల భారతదేశంలో మత వైషమ్యాలు, కులభేధాలు, భాషాభేదాలు, ప్రాంతీయభేదాలు అప్పుడప్పుడు ప్రజ్వరిల్లుతూ భారత సమాజంలో గల భేదాలను బహర్గితం చేస్తున్నాయి. హిందూ-ముస్లిం మత వైషమ్యం మధ్యముగంలోని, ఆధునిక యుగంలోను భారతదేశంలో సాంఘిక, రాజకీయ విభేదాలకు కారణమైనది. ఈ వైషమ్యము 19, 20శ.లలో రెండు మతాల వారి మధ్య కలహాలకు, రక్తపాతానికి దేశ విభజనకు కారణమైనది. హిందూ సమాజంలోని కులవ్యవస్థ కూడా సాంఘిక విభేదాలకు దోహదం చేసినది.

## 4.3 హిందూ-ముస్లిం మత వైషమ్యాలు

### 4.3.1 కారణాలు

ముస్లింలకు ముందు భారతదేశంలోని అనేక మంది విదేశీయులు వచ్చి స్థిరపడిన వారు భారత సమాజంలో కలిసిపోయారు. ముస్లింలు అలా కాక తమ మతం, సంస్కృతి అత్యున్నమైనదని భావించి తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు. ఇది వైషమ్యాలకు కారణభూతమైనది. హిందూవులు కూడ ముస్లింలను మ్లేచ్ఛులుగా భావించి వారితో కలిసిపోలేదు. బ్రిటిష్ పాలన ఏర్పడిన కూడ ముస్లింలు ఒకప్పుడు తాము హిందులు అధికారం చెలాయించినది మరచిపోలేదు. యిది యింకొక కారణం. 1820 నుండి హిందువులు ఆంగ్ల విద్యను విస్తృతంగా అభ్యసించి అన్నీరంగాలలోను పురోగమించారు. మత సంస్కరణ, సంఘసంస్కరణలకై శ్రద్ధ వహించి అభివృద్ధి మార్గంలో నడిచారు. ముస్లింలు చాలకాలం వరకు ఆంగ్లవిద్యపట్లకాని, సంఘుస్కరణల పట్ల గాని శ్రద్ధ వహించక సాంఘికంగా, అర్థికంగా వెనుకబడి పోయినారు. ఈ కారణాలన్ని హిందూ-ముస్లిం వైష్యమ్యలకు బీజం వేశాయి.

### 4.3.2 దోహదం చేసిన పరిస్థితులు

1860 తరువాత ముస్లింలలో కూడ రాజకీయ చైతన్యం ప్రారంభమైనది. కాని వారు హిందువులతో సంబంధంలేకుండా ప్రత్యేకంగా రాజకీయ సంఘాలను స్థాపించుకున్నారు. ఆంగ్ల ప్రభుత్వం నుండి ప్రత్యేక సదుపాయాలను కోరినారు. దీనిని అవకాశంగా భావించి ఆంగ్లేయులు 'విభజించి పాలించు' సూత్రాన్ని అవలంబించి రెండు మతాల వారి మధ్య విభేదాలను ప్రజ్వరిల్లు చేశారు. హిందువులు కోరుతున్న రాజకీయ సంస్కరణలన్నింటిని వారు వ్యతిరేకించ సాగినారు. 'అలీఘర్ ఉద్యమం' ప్రారంభించిన సర్ సయ్యద్ అహమ్మద్‌ఖాన్ ఆంగ్ల ప్రభుత్వం నుండి ప్రత్యేక సదుపాయాలను పొందటానికి అఖిల భారత కాంగ్రెస్‌ను వ్యతిరేకించాలని ముస్లింలు కాంగ్రెస్‌లో చేరవద్దని అహమ్మద్‌ఖాన్ ప్రభోదించినాడు. ద్విజాతి సిద్ధాంతాన్ని సమర్థించిన సర్‌సయ్యద్ అహమ్మద్‌ఖాన్ కాంగ్రెస్ తీర్మనాలను తీవ్రంగా ఖండించినాడు. ఆంగ్ల పాలకులు ముస్లింల కోరికలను,పరిస్థితులను ఆఆధారంగా చేసుకొని వారికి ప్రత్యేక సదుపాయాలను, విద్యాసదుపాయం, విద్య, ఉద్యోగ, శాసన సభలు మొ॥ వాటిలో అవకాశం కల్పించి రెండు మతాల వారి మధ్య చీలికలను పెంచారు.

### 4.3.3 ఫలితాలు

పై కారణాల ఫలితంగా రెండుమతాల మధ్య విభేధాలు బలపడి ద్విజాతి సిద్ధాంతం స్థిరపడింది. బెంగాల్ విభజన

ఉద్యమున్న ఆసరాగా తీసుకొని లార్డ్ మింటో ముస్లింల వేర్పాటు వాదాన్ని బలపరచినాడు. 1906లో ఏర్పడిన ముస్లింలీగ్ వేర్పాటుకు నాంది అయింది. ముస్లింలకు కేటాయింపులు, ప్రత్యేక సదుపాయలు కోరడం అధికరించింది. మహమ్మద్ అలీ జిన్నా నాయకత్వంలో వేర్పాటు ధోరణి వికృత రూపం ధరించింది. ప్రముఖ ఉర్దూకవి ఇక్బల్ ముస్లింలీగును ప్రోత్సహించినారు. అతను భారతదేశంలో ముస్లింలను పెద్ద అల్పసంఖ్యాక వర్గంగా పేర్కొన్నారు. 1940లో జరిగిన లాహోర్ సమావేశయో ముస్లింలు పాకిస్తాన్ ఏర్పాటుకై తీర్మానించారు. హిందువులు ప్రాబల్యం కలిగిన భారతదేశంలో ముస్లింలు ప్రయోజనం పొందలేరని జిన్నా వాదించాడు. దేశ విభజన తప్పనిసరి అయి స్వాతంత్ర్యనంతరం కూడ భారతదేశంలో హిందూ-ముస్లిం విభేదాలు కొనసాగుతు వున్నాయి.

## 4.4 మతతత్వం

తమ మతం గొప్పదని యితరమతాలు తక్కువ అని భావించడాన్ని మతత్త్వం అంటారు. ఈ మతతత్త్వం మితిమీరితే మతోన్మాదంగా మారుతుంది. ప్రాచీన కాలం నుండి మత విభేదాలున్న మతత్త్వం మధ్యయుగం నుండి ప్రారంభమైనది. ప్రసుత్తం అనేక చారిత్రిక, తాత్త్విక కారణాల వల్ల మతతత్త్వం పెరిగిపోతుంది.

## 4.5 ముస్లిం మతతత్త్వం

### 4.5.1 మౌలిక భేదం

ఇతర మతాలు ప్రాచీన కాలం నుండి భారతదేశంలో కొనసాగుతున్న జైన, బౌద్ధ, పారశీకు, గ్రీకు మొ॥ ముస్లిం మతాలలాగ తమ ప్రత్యేక సంస్కృతి, ఆధిక్యతను, స్వతంత్రను, ఉనికిని చాటుకోవాలి కాని ముస్లింలు దానిని నిలబెట్టుకుంటూ వచ్చారు. పైగా పరిపాలకులుగా వుండటం వల్ల హిందువులను చులకనగా చూశారు. హిందువులు కూడ ముస్లింలను మ్లేచ్ఛులుగా భావించి వారితో కలిసిమెలసి ఉండలేకపోయారు. హిందూ - ముస్లింలు రెండు ప్రత్యేక వర్గాలుగా రూపొందినారు. వీరి మధ్య స్పర్ధలకు, విభేదాలకు యిదే ప్రధాన కారణం.

### 4.5.2 విదేశీ సంబంధం

ముస్లింలు ప్రారంభంనుండి ప్రపంచవ్యాప్తమైన ముస్లిం సమాజంలో తాము సభ్యులమన్న భావం వీరిలో నాటుకుపోయింది. అందువల్ల వారి అభిమానం భారతదేశానికి మాత్రమే పరిమితం కాలేదు. దీనికి తోడు అరేబియా, ఇరాన్, టర్కీ మొ॥నవి శుద్ధమైన ముస్లిం దేశాలని, అక్కడి ముస్లింలు భారతదేశంలోని ముస్లింల కంటే అధికాలు అన్యోవం ఏర్పడింది. అందువల్లనే అక్కడి నుండి వచ్చే వారికి భారతదేశంలోని ముస్లిం రాజ్యాలలో గొప్ప పదవులు, గౌరవం లభించాయి. వీటన్నింటి ఫలితంగా భారతదేశంలోని ముస్లింలు, ఇతర ముస్లిం దేశాలతోను, అక్కడి ముస్లింలతోను సన్నిహిత సంబంధాలు కలవారైనారు. హిందువులతో అలాంటి సంబంధం ఏర్పడడానికి అవకాశం లేకపోయింది.

### 4.5.3 బ్రిటీష్ పాలనపట్ల హిందూ-ముస్లిం వైఖరి

భారతదేశంలో ఆంగ్లేయులు అధికారస్థాపన తొలినాళ్ళలో హిందువులు, ముస్లిం విమర్శించారు. తమ అధికారాన్ని నిర్మూలించి తమ స్థానంలో పాలకులైన ఆంగ్లేయుల పట్ల ముస్లింలు ద్వేష భావం వహించారు. ముస్లిం పాలన నుండి విముక్తి కలిగిందనే భావంతో హిందువులు సంతసించినారు. దీనితో హిందువులు ఆంగ్లవిధ్యను అభ్యసించి లాయర్లుగా, డాక్టర్లు, ఉపాధ్యయులు, పత్రికాసంపాదకులు, ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి పేరు ప్రఖ్యాతలు గడించారు. మత సంస్కరణ, సంఘసంస్కరణలతో అభివృద్ధి చెందసాగినారు. దాదాపు 50సం॥లు ఆంగ్లవిధ్య పట్ల శ్రద్ధ వహించలేక అన్ని రంగాలలో వెనుక బడిపోయినారు. తమ వెనుకబాటు తనానికి హిందువులే కారణమని భావించారు. రెండు మతాల మధ్య సత్సంబంధాలు నెలకొనపోవడానికి యిది కూడ ఆటంకమైనది.

### 4.5.4 ఉలేమాలు - దేవబంద్ ఉద్యమం

19వ.శ.లో ముస్లిం మతభోధకులు ఉలేమాలనే పేరిట ముస్లింలలో చైతన్యం కలిగించారు. వీరికి వహాబీ ఉద్యమ ప్రచారకుడైన షావలీయుల్లా నాయకుడు. ఆధునిక యుగంలో ముస్లింల పతనానికి వారి మతంలో ప్రవేశించిన లోపాలే ప్రధానకారణమని, మహమ్మద్ ప్రవక్త చేసిన బోధనలను సిద్ధాంచములను, ఆచారములను పూర్తిగా అనుసరిస్తేనే వారు తరించగలరని వీరు విశ్వసించారు. తొలినాటి పరిశుద్ధ మతమున గాఢభక్తి కలిగివారి జీవితాన్ని పునీతం చేసుకోనడం వారి ప్రధమ కర్తవ్యమని విశ్వసించారు. ఆంగ్లవిధ్య వల్ల ఇస్లాం మత విశ్వాసం తగ్గి క్రైస్తవులుగా మారే ప్రమాదంముంది కనుక ఇంగ్లీషు విద్యనభ్యసించరాదని ప్రబోధించినారు. తమ బోధకులకు సుస్థిరత్వం కలిగించటానికి వీరి దీనబంద్‌లోక విద్యాలయం స్థాపించారు. అందు సాంద్రాయమైన ముస్లిం విద్యను మాత్రమే బోధించి విద్యార్థులను మత ప్రచారకులుగా తయారుచేశారు. వీరు ఇతర ముస్లిం దేశాలలోని సంఘటన పట్ల ఎక్కువ శ్రద్ధ వహించారు. టర్కీ సామ్రాజ్యం విచ్ఛిన్నం కావడం విచారం కలిగించింది. పాశ్చాత్త్యుల ప్రాబల్యం అరికట్టటానికి ముస్లిం దేశాలలో 1875లో స్థాపింపబడిన 'అఖిల ముస్లిం ఉద్యమము' భారతదేశానికి కూడ వ్యాపించింది. ఉలేమాలు కాంగ్రెస్ పట్ల సానుభూతి ప్రకటించినప్పటికి, బ్రిటిష్ అధికారం స్థానంలో ఇండియాలో ముస్లిం అధికారం స్థాపించటయే వీరి లక్ష్యం హిందువులతో వీరి సామరస్యం హృదయపూర్వకమైనది కాదు.

### 4.5.5 సర్ సయ్యద్ అహమ్మద్‌ఖాన్ పాత్ర

ముస్లింలలో ఆధునిక వ్యాప్తికై 'అలీఘర్ ఉద్యమం' ద్వారా కృషి చేసినవాడు సర్‌సయ్యద్ అహమ్మద్‌ఖాన్, ముస్లిం జనోద్ధరణకు ఆంగ్లేయుల సానుభూతిని, సద్భావాన్ని సంపాదించుటయే ఏకైక మార్గం అతని విశ్వాసం. కనుకనే కాంగ్రెస్ వంటి సంఘాలలో చేరరాదని అచడు ముస్లింలకు బోధించినాడు. హిందువులు, ముస్లింలు వేరు వేరు జాతులకు చెందినవారని, కాంగ్రెస్ పేరుకు జాతీయసంస్థ అయినప్పటికి వాస్తవంగా అది హిందువుల సంస్థ అని వాదించాడు. కాంగ్రెస్ బలపడితే హిందువులే ఆధిపత్యం వహిస్తారని, ఒకప్పుడు హిందువులపై అధికారం సాగించిన ముస్లింలు ఈ పరిణామాన్ని ఎదుర్కొనగలరని హెచ్చరించాడు. అతడు ప్రతిపాదించిన ద్విజాతి సిద్ధాంతమే 1947లో దేశ విభజనకు దారితీసింది.

### 4.5.6 ఆంగ్లేయుల పాత్ర

భారతదేశంలోని హిందూ - ముస్లింల విషయములో ఆంగ్లయులు మొదటి నుండి 'విభజించి పాలించు' సూత్రాన్ని అనుసరిస్తూ వచ్చారు. 1880 పూర్వం వారు హిందువులను అభిమానించి ముస్లింలను తమ గర్భ శత్రువులుగా భావిస్తూ ఉండేవారు. 1885లో కాంగ్రెస్ స్థాపన తరువాత ముస్లింలను చేరదీయసాగినారు. సయ్యద్ అహమ్మద్‌ఖాన్ ధోరణి వారికి ఉపయోగపడింది. డఫ్రిన్, కర్జన్,మింటో ప్రభువులు ఈ విధానాన్ని అవలంబించి రెండు వర్గాల మధ్య విభేధాలను అధికం చేశారు. ముస్లింలకు ప్రత్యేక సదుపాయాలను విద్యా, ఉద్యోగ, పరిపాలన రంగాలలో కల్పించి చీలికలను పెంచారు. బెంగాల్ విభజన వల్ల ముస్లింలకు ప్రత్యేక రాష్ట్రం యిచ్చినట్లు అయినది. దీనివల్ల ఆంగ్లేయులు బెంగాలీ హిందువులు నుండి బెంగాలీ ముస్లింలను విడదీశారు. బెంగాలీ ముస్లింలు బెంగాల్ విభజనను సమర్ధించారు. 1905లో తూర్పుబెంగాల్ లోఫ్టినెంట్ గవర్నర్‌గా వున్న పుల్లర్ రెండు మతాల వారి మధ్య విభేధాలను వృద్ధి చేశాడు. ముస్లింలకు ప్రత్యేక సదుపాయాలు కల్పిచాడు. హిందువులపై ముస్లింలు అత్యాచారాలు చేసిన ప్రభుత్వం ఎలాంటి జోక్యం కలిగించోకోబోదన్న భావం ముస్లింలలో కలిగించాడు. దీనిఫలితంగా 1907లో తూర్పు బెంగాలోలోని అనేక ప్రాంతాలలో రెండు మతాల వారి మధ్య కలహాలు సంభవించినాయి. ఆంగ్లేయుల ప్రాభల్యంపై ముస్లిం ప్రముఖులు తమ వర్గ ప్రయోజనాల పరిరక్షణకై 1906లో అఖిలభారత ముస్లిం లీగును స్థాపించారు.

### 4.5.7 గోవధ వివాదం

బ్రిటిష్ ఆధిపత్యానికి పూర్వం పంజాబ్‌లో శిక్కు పాలకులు గోవధను పూర్తిగా నిషేధించారు. కాని 1949లో ఆంగ్లప్రభుత్వం ఆ నిషేధాన్ని తొలగించినది. ఇది ముస్లింలకు తృప్తిని, శిక్కులకు, హిందువులకు ఆగ్రహాన్ని కలిగించింది. ఆర్య సామాజికులు అనేక ప్రదేశాలలో రెండు మతాల వారి మధ్య కోట్లాటలు సంభవించాయి. ముల్తాన్, ఉత్తరప్రదేశ్, బీహర్, బొంబాయి, మధ్యప్రదేశ్‌లలో సంభవించిన కలహాలు రక్తపాతానికి దారితీశాయి.

### 4.5.8 ఉర్దూ హిందీ వివాదం

ఉర్దూ హిందీ భాషలను గురించి ఉత్పన్నమైన వాదోపవాదాలు రెండు మతాల నడుమ ఉదిక్తత పెరగడానికి కారణం అయినది. ఉర్దూ ముస్లింల భాష అని, హిందీ హిందువుల భాష అని భావించడం ఇందుకు దోహదం చేసినది. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూ అధికారభాషగా ఉన్నంతకాలం ముస్లింలకు ఎక్కువ లాభసాటిగా ఉండేది. కాని కాలక్రమేణ అధఇకారులు హిందీభాషను న్యాయస్థానాలలోను, అధికార స్థానాలలోను అధికార భాషగా ప్రవేషపెట్టారు. దీని ఫలితంగా ముస్లిం అనేకులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. హిందీ మాతృభాష అయినవాకు ఉద్యోగాలలో ప్రవేశంచగలిగారు. ఈ పరిణామాల మూలంగా బీహర్, ఉత్తరప్రదేశ్ మొ॥ రాష్ట్రాలలో హిందూ-ముస్లింల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడి రెండు వర్గాస సత్సంబంధాలకు ప్రతి బంధకాలుగా పరిణమించాయి.

## 4.6 ముస్లిం వేర్పాటు ధోరణి

### 4.6.1 ప్రత్యేక వర్గంగా రూపొందుట

భారతదేశంలో ముస్లింలు ఎనిమిది వందల సం॥లు నివసిస్తూ వస్తున్నప్పటికి వారు అధిక సంఖ్యాకులైన హిరుదువులతో కలిసిపోక ప్రత్యేక వర్గంగా రూపొందారు. తమ మతం హిందుమతం కంటె ఉత్తమమైనది వారు భావించడం, తాము పాలక వర్గం అని భావించడం దీనికి కారణాలు. విదేశాలలోని ముస్లంలతో వీరు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎక్కువ సంబంధాలు కలిగి వుండేవారు. దీనికి తోడు హిందువులు కూడ వారిని మ్లేచ్ఛాలుగా భావించి దూరంగా ఉంచారు. ఈ విధంగా ఆది నుండి భారతీయ ముస్లింలు ప్రత్యేక వర్గంగా రూపొందుటయే వారి వేర్పాటు వాదానికి మూలకారణమైంది.

### 4.6.2 వ్యతిరేక రాజకీయ సంఘాల స్థాపన

తమ ప్రత్యేక వర్గభావన కారణంగా ముస్లింలు, హిందువులు స్థాపించిన రాజకీయ సంఘాలలో చేరలేదు.1860తరువాత ముస్లింలలో రాజకీయ చైతన్యం కలగడంతో వారు హిందువులతో సంబంధం లేకుండ ప్రత్యేకంగా తమ సంఘాలను స్థాపించుకొన్నారు. ఇట్టి వానిలో 1863లో కలకత్తాలో అబ్దుల్‌లతీఫ్ స్థాపించిన మహమ్మదీయ సారస్వత సంఘం మొదటిది. బెంగాల్ ముస్లిం నాయకుడు హమీర్ ఆలీ ముస్లింల పురోభివృద్ధికై ఒక ప్రత్యేక 'భారతీయ మహమ్మదీయసంఘాన్ని' స్థాపించాడు. రిప్పన్ తలపెట్టిన ఇల్బర్ట్‌బిల్లును హిందువులు సమర్ధించగా అమీర్‌ఆలీ వ్యతిరేకించినాడు. స్థానిక పరిపాలన విషయంలో ముస్లిం నాయకులు తమకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఉండాలని కోరారు. అమీర్ ఆలీ తాను స్థాపించిన జాతీయ మహమ్మదీయ సంఘాన్ని అఖిలభారత ముస్లిం సంఘంగా మార్చదలచి అన్ని రాష్ట్రాలలో దాని శాఖలను నిర్మాణం చేసి 1884లో ఒక అఖిలభారత ముస్లిం సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాడు.

### 4.6.3 బెంగాల్ విభజన

1905లో లార్డ్‌కర్జన్ సువిశాలమైన బెంగాల్ రాష్ట్రాన్ని విభజించాడు. బెంగాల్ రాష్ట్రాన్ని విభజించాడు. బెంగాలీహిందువుల నుండి బెంగాలీ ముస్లింలను వేరుచేయదలచి బెంగాలీ జాతీయ ఐక్యతను భాంగం కలిగించుటయే అతని ప్రధాన ఉద్దేశ్యం. దీనికి వ్యతిరేకంగా వందేమాతర ఉద్యమం చెలరేగింది. బెంగాల్ విభజనకు తొలుత ముస్లింలు విముఖత వ్యక్తపరచినప్పటికి క్రమంగా ఆంగ్లేయుల ఉద్బోధనల మూలంగా సుముఖులైనారు. హిందువుల పెత్తనం నుండి బయటపడటానికి ప్రత్యేక రాష్ట్రమే మేలని వారు విశ్వసించారు. ఢాకా నవాబు రాష్ట్ర విభజనను సమర్ధించినాడు. దీనికి తోడు తూర్పుబెంగాల్ గవర్నర్ పుల్లర్ తన ముస్లిం పక్షపాతం బహిరంగపరచి హిందువులపై అణచివేత కార్యక్రమాలను చేపట్టినాడు. ముస్లింలను హిందువులపైకి ఉసికొల్పినాడు. ఫలితంగా 1907లో సంభవించిన మతకలహాలకో రక్తపాతం జరిగింది. మొత్తం మీద బెంగాల్ విభజన బెంగాలీ ముస్లింల వేర్పాటు ధోరణిని స్థిరపరచిందని చెప్పవచ్చు.

### 4.6.4 ముస్లింలీగ్ అవతరణ

1906 డిశంబర్ 30వ తేదీన ముస్లిం నాయకులు ఢాకాలో సమావేశమై, తమ వర్గ ప్రయోజనాలను పరిరక్షించుకునే నిమిత్తమై అఖితభారత ముస్లింలీగ్ అనే పేరుతో ఒక ప్రత్యేక రాజకీయ సంఘాన్ని స్థాపించుకున్నారు. కాలక్రమేణ ఈ లీగ్ పూర్తిగా వేర్పాటు వాదాల వశమైంది. తుదకు మహమ్మద్ ఆలీ జిన్నా నాయకత్వంలో దేశ విభజన ఉద్యమానికి ముందంజ వేసినది. ముస్లింలను జాతీయ ఉద్యమంలోనికి తీసుకొని వచ్చే ఉద్దేశ్యంతో గాంధీ ఖిలాఫత్ ఉద్యమానికి చేయూత నిచ్చాడు. టర్కీలో ఖలీఫా వ్యవస్థను అంతంచేసిన తరువాత ఖిలాఫత్ ఉద్యమంలో పాల్గొన్న ముస్లింల మళ్ళీ కాంగ్రెసుకు దూరమై వేర్పాటు ఉద్యమంలో పాల్గొనసాగినారు.

### 4.6.5 ఇక్బాల్ పాకిస్థాన్ భావం

భారతీయ ముస్లింలలో మహమ్మద్ ఇక్బాల్ మహాకవిగా పేరు పొందాడు. తొలుత హిందూ-ముస్లిం ఐక్యతను వాధించి 'హిందూస్థాన్ హమారా' అన్ని ప్రసిద్ధి గేయాన్ని రాసిన ఇక్బాల్ కాలక్రమేణ మతాన్ని, రాజకీయాలను మిళితం చేయాలని కోరాడు. భారత జాతీయ వాదంలో హిందువుల ఆధిపత్యంలో ముస్లింలు అల్పసంఖ్యాకులుగా బాధ్యతులేతారని భావించాడు ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్న రాష్ట్రాలతో 'పాకిస్తాన్' అనే ప్రత్యేక దేశం ఆవిర్భవించాలని అతడు ప్రతిపాదించాడు. అప్పటినుండి వేర్పాటువాదం మరింత పుంజుకున్నది.

### 4.6.6 జిన్నా నాయకత్వంలో వేర్పాటు వాదం

మహమ్మద్ ఆలీ జిన్నా నాయకత్వంలో ముస్లింల వేర్పాటు వాదా తారాస్థాయికి చేరుకుంది.1937 ఎన్నికల తరువాత ముస్లింలీగ్ తన వేర్పాటు ధోరణి ప్రదర్శించి కాంగ్రెస్‌కు సహకరించలేదు బ్రిటిష్ వారి సహజ ధోరణి ముస్లింలీగును, జిన్నాను ప్రోత్సహించినది. 1940లో లాహోర్‌లో జరిగిన సమావేశంలో ముస్లింలు పాకిస్థాన్ కావాలని తీర్మానించారు. ముస్లింలనుజాతీయ స్రవంతిలో కలవడాటకి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి జాతీయ ముస్లిం నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ప్రత్యేక పాకిస్థాన్ ఏర్పాటు కోరుతూ జిన్నా 'ప్రత్యక్ష చర్యకు' తలపడినాడు. తుదకు 1947లో దేశ విభజన తప్పనిసరి అయినది. లక్షలాది ముస్లింలు పాకిస్తాన్‌కు, హిందువులు ఇండియాకు కాందీశీకులుగా వచ్చారు. ఆ సందర్భంలో అపారమైన రక్తపాతం చోటుచేసుకున్నది. ఈ విధంగా ముస్లిం ఏర్పాటు వాదం దేశ విభజనతో ముగిసినది.

### 4.7 సంగ్రహంగా

అనాదిగా భారతదేశానికి అనేకమంది విదేశీయులు పర్షియా రాజైన డేరియస్ క్రీ.పూ 516 నుండి దండెత్తి వచ్చి ఆక్రమించి పరిపాలించారు. అయితే వారు తాత్కలికంగా వుండటమే వుండిపోయిన వారు భారతదేశ సంస్కృతిలో కలసిపోయి అంతర్ధానమైనారు. అందువల్ల ఎలాంటి సాంస్కతిక విభేదాలు లేవు. ముస్లింల రాకతో పరిస్థితులు మరిపోయిన ముస్లింలు భారతదేశాన్ని పాలించి భారతదేశంలోనే స్థిరపడిపోయిన తను సంస్కృతి, సాంప్రదాయాలు, మతమును ప్రత్యేకంగా నిలబెట్టుకోవడంతో హిందూ-ముస్లింల మధ్య సాంస్కతికంగా, మత పరంగా విభేదాలు, సమస్యలు ప్రారంభమైఅని రాజకీయాల ప్రవేశించి జాతుల వైరంగా మారిపోయినది. ఈ పరిస్థితి ముఖ్యంగా 19,20 శ.లలో పెరిగిపోయి స్వాతంత్ర్యపోరాట సమయంలో ఆంగ్లేయులు కుట్రలతో విబృంభించి దేశ విభజనకు కారణమైనది. హిందూ - ముస్లింల మధ్య సంబంధాలు ప్రారంభం మధ్య దశలో సుహలిద్ధావంగా ఉన్న 1857 తరువాత కొంత హిందువుల లోపం వల్ల అభద్రతా భావం పెరిగి వారి మధ్య వైషమ్యాలకు దారి తీసినది.

### 4.8 మాదిరి ప్రశ్నలు

I ఈ క్రింది ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు సమాధానము వ్రాయుము

1. భారతదేశంలో 19,20 శ.లో హిందూ - ముస్లింల మధ్య మత వైషమ్యాలకు కారణాలు,దోహదపడిన పర్థితులను వివరింపుము.
2. ముస్లిం మతతత్వం అభివృద్ధికి కారణాలను తెలుపుము.
3. ముస్లిం మత వేర్పాటు ధోరణిని వివరించుము.

II ఈ క్రింది వానిలో 2 ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.

1. దేవబంద్ ఉద్యమము
2. సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్
3. ముస్లిం లీగ్
4. మహమ్మద్ ఇక్బల్

### 4.9 ఉపయుక్త గ్రంథాలు


1. Suchitra Malhotra, Social and cultural History of India: An indeptu study
2. P.N. Chopra, A Social cultural and Economic History of India, Vol.III
3. V. Pradeep, Indian Society and Culture
4. Bipin Chandra, History of India NCERT
5. Bipin Chandra, India's struggle for Independence
6. BiPin Chandra, Essays on Indian Nationalism
7. భారతదేశ చరిత్ర తెలుగు అకాడమి, ఆం.ప్ర.
8. భారతదేశ చరిత్ర డా॥బి.ఆర్. సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్


Dr.J. Krishna Prasad Babu

పాఠము - 5

# ఆధునిక భారతదేశ సామాజిక మార్పులకు కారణాలు

**విషయ సూచిక**

5.1. ఉపోద్ఘాతము
5.2. ఆధునిక భారత సమాజ మార్పులకు కారణాలు
5.2.1. అనుకూల పరిస్థితులు
5.2.2. దేశ సమగ్రత
5.2.3. శాంతి భద్రతలు
5.2.4. ఉదారులైన కంపెనీ ఉద్యోగులు
5.2.5. ఛార్టర్ చట్టాలు - రాణి ప్రకటన
5.2.6. ఆంగ్ల విద్య
5.2.7. క్రైస్తవ మిషనరీల ప్రభావం
5.2.8. సిపాయిల తిరుగుబాటు
5.2.9. పత్రికల స్థాపన
5.2.10. సాంస్కృతిక పునర్జీవనం
5.2.11. భారతీయుల విదేశీయానం
5.2.12. ఆంగ్ల ఉదార అధికారుల వైఖరి
5.2.13. మత సామరస్యం
5.2.14. సంఘ సంస్కరణ
5.2.15. భారతీయుల ఆత్మ విశ్వాసం
5.3. సంగ్రహంగా
5.4. మాదిరి ప్రశ్నలు
5.5. ఉపయుక్త గ్రంథాలు

## 5.1. ఉపోద్ఘాతము

క్రీ.శ. 16-17 శ. లలోని భారత సమాజము 18,19 శ. ల సమాజాల మార్పు విపరీతంగా వుంది. దీనికి అనేక కారణాలు వున్నాయి. 19వ శ. ప్రథమ పాదంలో ఆంగ్లేయులు భారతీయులతో సాంఘికమైన సత్స బంధాలు కలిగి ఉండేవారు. భారతీయుల మతాచారాలను, సాంఘిక ఆచారాలను గౌరవించినారు. భారతీయ స్త్రీలను వివాహమాడినారు. హిందువులతో కలిసిమెలసి విందుల్లో పాల్గొనేవారు. కొందరు విగ్రహారాధనలో పాల్గొనేవారు. ద్వారకానాథ్‌ఠాగుర్ కలకత్తా సమీపంలోని తన భావనంలో ఆంగ్లేయ, భారతీయ ప్రముఖులకు తరచు విందులు చేసేవాడు. అతడు ఆక్లండ్‌తో విందులకు ఆహ్వానింపబడేవాడు. తరువాతి కాలంలో భారత సమాజములోని స్త్రీల పట్ల వున్న దురాచారాలను రూపుమాపటానికి కృషి చేశారు.

## 5.2. ఆధునిక భారత సమాజ మార్పులకు కారణాలు:

### 5.2.1. అనుకూల పరిస్థితులు

1818లో మహారాష్ట్ర రాజ్యాలు కూడ సంపూర్ణంగా లొంగిపోయిన పిదప ఇంగ్లీషు ఈస్ట్ ఇండియా కంపెనీ సార్వభౌమత్వం

దేశంలో అధికభాగంలో విస్తరించింది. బెంగాల్‌లో అంతకుముందు నెలకొన్న ఆంగ్ల సంస్కృతి ఇతర ప్రాంతాలకు కూడ ప్రాకింది. ఆంగ్లేయులు తమ రాజకీయ అధికారాన్ని ఆధారం చేసుకొని ఆర్థిక దోపిడీని విస్తృతం చేసినప్పటికి యాదృచ్ఛికంగా ఇండియాలో మార్పుకు అనుకూల పరిస్థితులు ఏర్పరచారు.

### 5.2.2. దేశ సమగ్రత

1857 నాటికి ఆంగ్లేయులు భారతదేశాన్నంతటిని తమ సార్వభౌమత్వంలోనికి తెచ్చుకున్నారు. వివిధ జాతులు,భాషలు, మతాలతో కూడిన ఇండియా అంతా ఒకే దేశం అన్న భావం ఆంగ్లపాలనలో స్థిరపడింది. పాశ్చాత్య విద్య వలన కలిగిన విశాల దృక్పథం, రవాణా సౌకర్యాలు, పత్రికలు దేశ సమగ్రతా భావాన్ని వ్యాపింపచేశాయి. ఇంగ్లీషు భాష అనుసంధాన భాషగా రూపొందిన పిమ్మట ఈ సమైక్యభావం మరింత విస్తరించింది.

### 5.2.3. శాంతి భద్రతలు

18వ శ. లో రాజకీయ అస్థిరత వల్ల దేశమంతటా శాంతిభద్రతలు కరువైనాయి. దోపిడీలు, దండయాత్రలు సర్వసాధారణంగా ఉండేవి. 18వ శ. ప్రారంభంలో దేశములో ఆంగ్లపాలన స్థిరపడిన తరువాత శాంతిభద్రతలు కూడ నెలకొన్నాయి. ఆంగ్లేయులు పిండారీలను రూపుమాపారు. ధగ్గులను నిర్మూలించారు. పటిష్టమైన పోలీసు వ్యవస్థను నెలకొల్పారు. స్వదేశ రాజులనణచి వారిలో వారు పోరాడకుండ చేశారు. ఆంగ్లపాలనలో లభించిన ఆధునిక యుగంలోనికి అడుగుపెట్టారు. ప్రగతి పథంలో పయనించారు.

### 5.2.4. ఉదారులైన కంపెనీ ఉద్యోగులు

ఇంగ్లీషు ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభుత్వానికి తన వర్తక వ్యాపారముల పరిరక్షణే ప్రధాన ధ్యేయం. తనకు లభించిన రాజకీయ అధికారాన్ని ఈ లక్ష్యసాధనకై ఉపయోగించుకున్నది. కాని వారిలో కొంతమంది ఉద్యోగులు ఉదార విధానం అవలంబించారు. థామస్ మన్రో వంటి వారు భారతీయుల సంక్షేమమే తమ జీవిత లక్ష్యంగా పరిశ్రమించారు. సర్ ఆర్థర్ కాటన్ కూడ ఈ కోవకు చెందినవాడే. కొందరు ఉద్యోగలు సంస్కృతం నేర్చి సనాతన భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. బెంటింగ్ వంటి గవర్నర్ జనరల్స్ ఇండియాలోని సాంఘిక దురాచార నిర్మూలనకు ఆజ్ఞలు జారీ చేశారు.

### 5.2.5. ఛార్టర్ చట్టాలు - రాణి ప్రకటన

బ్రిటిష్ పార్లమెంట్ 1813, 1833, 1853లలో చేసిన ఛార్టర్ చట్టల ద్వారా పాలతులైన భారతీయుల స్థితిగతులను బాగుపరచటానికి కొన్ని పథకాలు సిద్ధం చేయబడ్డాయి. విద్య మొదలగు వానికి స్వల్ప మొత్తంలో సహాయం ప్రకటించబడింది. ఆంగ్లేయులతో సమానంగా భారతీయులకు కూడ ఉద్యోగ అవకాశాలు కల్పింపబడతాయని ప్రకటించారు. 1858లో వెలువడిన విక్టోరియా రాణి ప్రకటనలో కూడ జాతి, మత, వర్ణ వివక్షత లేకుండా భారతీయులకు ఉద్యోగాలు లభింపగలవని వాగ్దానం చేయబడింది. ఈ వాగ్దానాలు, ప్రకటనలు పూర్తిగా కార్యరూపం ధరించకపోయినప్పటికి, భారతీయులలో ఎప్పటికప్పుడు ఆశలు, ఆశయాలు రేకెత్తిస్తూ వారిని అధ్యయనం వైపు అర్రులు చాచేటట్లు చేశాయి. బ్రిటిష్ తరహా పాలన యంత్రాంగలో భాగస్వామ్యం వహించగలమనే ఆత్మవిశ్వాసం ఏర్పడింది.

### 5.2.6. ఆంగ్ల విద్య

1835 వరకూ భారతదేశంలో కంపెనీ ప్రభుత్వంలో కూడ పాఠశాలల్లో ప్రధానంగా సంస్కృతం, అరబ్బీ, పార్సీ భాషలో బోధించబడుతూ ఉండేవి. ఆధునిక విజ్ఞానం విద్యార్థులకు అందుబాటులో ఉండేది కాదు. 19వ శ. ప్రారంభం నుండి ఆంగ్లేయులు, పాశ్చాత్య విద్యను ఆధునిక విజ్ఞానాన్ని ప్రవేశపెట్టాలని ఆందోళన సాగించారు. అట్టివారిలో డిరోజియా, రామమోహనరాయ్ ప్రముఖులు. సాంప్రదాయ వాదులు వీరి వాదాన్ని ప్రతిఘటించారు. 1835 శ. మెకాలే విద్యావిధానంపై తన నివేదికను గవర్నర్ జనరల్ బెంటింగ్‌కు సమర్పించాడు. భారతీయులను ఆధునిక మేధావులుగా తీర్చిదిద్దడానికి ఆంగ్లభాషలో బోధన ఉత్తమమని అతడు అభిప్రాయపడ్డాడు. బెంటింక్ మెకాలే సిఫారస్సును ఆమోదించి ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టారు. ఇండియాలో పాశ్చాత్య సాహిత్యం, శాస్త్రీయ విజ్ఞానము పెంపొందించడమే. బ్రిటిష్ ప్రభుత్వ ధ్యేయంగా గుర్తింపబడినది. ఈ నిర్ణయద్వారా భారతీయులు

పొందిన ప్రయోజనం గొప్పది. హేతువాదం, మానవతావాదం భారతదేశంలో ప్రచారం చేయబడ్డాయి. భారతీయులుమేధావులుగా, శాస్త్రజ్ఞులుగా, జాతీయవాదులుగా, దేశభక్తులుగా, స్వాతంత్ర్య యోధులుగా జాతి నిర్మాతలుగా రూపొందారు. ఆంగ్ల విద్య వల్ల పాశ్చాత్య భావదాస్యం కూడ పెంపొందినది. కాని భారతీయుల్లో అధిక సంఖ్యాకులు ఈ భావ దాస్యం నుండి విముక్తులై ప్రగతి పథాన్ని అనుసరించారు. సాంస్కృతిక పునర్జీవనానికి, సంఘ సంస్కరణలకు జాతీయోధ్యమానికి కారణ భూతమైనది ఆంగ్ల విద్యయే. క్రైస్తవ మిషనరీలు తమ మత ప్రచార నిమిత్తమే అయినప్పటికి ఆంగ్ల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు.

### 5.2.7. క్రైస్తవ మిషనరీల ప్రభావం

1813 తరువాత క్రైస్తవ మిషనరీలు ప్రభుత్వ సహకారంతో తమ మత ప్రచారాన్ని ఉధృతం చేశారు. వారు విద్య, వైద్య రంగాలలో ఎనలేని సేవ చేశారు. కాని వారి సేవలు ప్రధానంగా మతం మార్పిడికి వినియోగించుకోవడం గమనార్హం. తమ పాఠశాలలోను, ప్రచార గ్రంథాలలోను హిందూమతంపై దుమ్మెత్తి పోసేవారు. బలవంతంగాను, మోసంతోను, ధనాశ ఎరచూపి హిందువులను తమ మతంలోనికి మార్చడం జరిగింది. ఇది కూడ ఆంగ్లేయులకు, భారతీయులకు నడుమ వైషమ్యంఏర్పడానికి దారి తీసింది. స్త్రీవిద్య నెపంతో మిషనరీలు తమ విద్యాలయాలలో మత ప్రచారం చేయడం, హిందూ దేవతలను నిందించడం జరిగింది. ఈ పద్ధతులను హిందూ ప్రముఖులు, పత్రికలు తీవ్రంగా విమర్శించసాగారు.

### 5.2.8. సిపాయిల తిరుగుబాటు ప్రభావం

1857లో సిపాయిల తిరుగుబాటు ఫలితంగా ఆంగ్లేయులకు, భారతీయులకు గల సామాజిక సంబంధాలు మరింత దిగజారిపోయాయి. తిరుగుబాటు కాలంలో సిపాయిలు ఆంగ్లేయులను చంపివేశారు. తరువాత ఈ తిరుగుబాటును అణచివేసిన ఆంగ్లేయులు అనుమానితులైన భారతీయులను అసంఖ్యాకంగా నిర్ధాక్షిణ్యంగా హతమార్చారు. పిమ్మట చిరకాలం వరకు ఆంగ్లేయులు భారతీయుల పట్ల కక్ష వహించి వారిని చీటికి మాటికి హింసిస్తూ వారిలో ద్వేషాగ్నిని రగుల్పొల్పుతూనే వచ్చారు. విక్టోరియా రాణి ప్రకటన కూడ ఆంగ్లేయుల ప్రతీకార వాంఛనుగాని, భారతీయుల స్వాతంత్ర్య పిపాసనుగాని అణచివేకపోయినది. 1864 నాటి ది ఇండియన్ విప్పింగ్ యాక్ట్ ననుసరించి తప్పుచేసిన సిపాయిలను కొరడాదెబ్బలు కొట్టి అధికారం సంక్రమించినది. 1878 సంIIలో 75,223 సార్లు ఈ శిక్ష విధింపబడిందంటే ఆంగ్లేయులు ధోరణిని ఊహించుకోవచ్చు. ఇట్టి బాధ్యతల ద్వారా భారతీయుల విద్వేషం పెచ్చు పెరిగింది. తిరుగుబాటు సమయంలో జనరల్ వీల్ చేసిన అమానుష కృత్యాలు ఆంగ్లేయులకు ఆనందాన్ని కలిగించాయి.

### 5.2.9. పత్రికల స్థాపన

భారతదేశంలో పత్రికలు, పత్రికాస్వేచ్ఛ 1784 నుండే ప్రారంభమైనది. బెంగాల్ గెజెట్, బాంబే గెజెటో, ఇండియా గెజెట్ మొదలగున ఇంగ్లీషు పత్రికలు ప్రకటింపబడుతూ ఉండేవి. పత్రికాస్థాపనలో ముందంజవేసిన వారిలో అగ్రగణ్యుడు రాజరామమోహనరాయ్. ఆయన ప్రోత్సాహంతో దిగ్దర్శన్, సమాచార దర్పణ్, మిరాల్-ఉర్-అక్బర్ అనే పత్రికలు స్థాపించబడి క్రమంగా బొంబాయి, మద్రాసు రాజధానులలో కూడ ఆంగ్ల పత్రికలు, ప్రాంతీయ పత్రికలు వెలువడం ప్రారంభించాయి. భారతీయులు స్థాపించిన పత్రికలపై బ్రిటిష్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ వచ్చింది. జాతీయోధ్యమాన్ని సమర్ధించిన పత్రికలు ఎన్నో యిబ్బందులు ఎదుర్కొన్నాయి.

### 5.2.10. సాంస్కృతిక పునర్జీవనం

ఆంగ్లేయుల పరిచయం వల్ల భారతదేశంలో పునర్జీవనం ప్రారంభమైంది. హేతువాదానికి, మానవతావాదానికి వ్యతిరేకంగా వున్న మతాచారాలను, సంప్రదాయాలను పరిశీలించి ప్రారంభించడం ప్రారంభమైంది. మతగ్రంథాల ఆధరణతోనే దురాచారాలను నిర్మూలించాలని కొందరు ప్రాచీన సంప్రదాయాలను తృణీకరించాలని మరికొందరు భావించారు. ఇది బెంగాల్, బొంబాయిలో ప్రారంభమైంది. భారతీయ పునర్వికాసానికి రాజారామమోహన్‌రాయ్, డిరోజియో ఆద్యులు. 1817లో స్థాపించబడిన కలకత్తా హిందూ కళాశాలలో ఉపాధ్యాయుడై విద్యార్థులకు హేతువాదము మానవతావాదము నూరిపోశాడు. రాజారామమోహన్‌రాయ్ విగ్రహారాధనకు వ్యతిరేకంగా ధ్వజమెత్తి బ్రహ్మసమాజం స్థాపించారు. బొంబాయిలో ప్రార్థనా సమాజం ఆ ప్రాంత ప్రజలను

జాగృతం చేసింది. వేద ప్రామాణ్యమును మాత్రమే అంగీకరించే ఆర్యసమాజం హిందూమతంలోని అనేక దురాచారాలను దుయ్యబట్టింది. దివ్యజ్ఞానం సమాజం సనాతన హిందూ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. రామకృష్ణవివేకానందులు 'మానవ సేవయే మాధవసేవ' అనే సందేశాన్ని అందించారు.

### 5.2.11. భారతీయుల విదేశీయానం

హిందువులు చాలాకాలము పాటు సముద్రయానం మతాచారాలకు విరుద్ధమని విశ్వసించేవారు. అందువల్ల 19వ శ. ప్రథమార్ధంలో భారతీయుల విదేశీయానం సుసాధ్యం కాలేదు. ఆ కాలంలో యూరప్‌ను సందర్శించిన భారతీయ ప్రముఖులలో రాజరామమోహనరాయ్, ద్వారకానాథ్‌ఠాగుర్ పేర్కొన దగినవారు. 19వ శ. ఉత్తరార్ధంలో విద్యావంతులైన భారతీయులు, రాజులు, జమిందార్లు విరివిగా పాశ్చాత్య దేశాలను సందర్శింపనారంభించారు. కేశవ చంద్రసేన్ ఇంగ్లండ్ సందర్శించినపుడు అతనికి ఘనస్వాగతం లభించింది. దాదాబాయ్ నౌరోజి ప్లామెంట్ సభ్యుడైనారు. భారతీయ విద్యార్థులు ఉన్నత విద్యకై, ఇంగ్లండ్‌కు వెళ్ళడం అధికమైనది. వివేకానందుడు ఐరోపా, అమెరికాలలో పర్యటించి హిందూ మత ప్రాశస్త్యాన్ని చాటాడు. విస్తృత విదేశీయానం వల్ల భారతీయుల దృష్టి విశాలం కాజొచ్చింది. వారు అంతర్జాతీయ పరిణామాలు గుర్తెరిగి ఇండియా దురవస్థను గ్రహించి దేశాభ్యున్నతికి కృషి చేయాలని సంకల్పించారు. వారిలో జాతీయభావం రగుల్కొనడానికి విదేశీయానం కూడ కారణమే అని చెప్పవచ్చు.

### 5.2.12. ఆంగ్ల ఉదార అధికారుల వైఖరి

1868 తరువాత ఆంగ్ల ఉదారవాదులు భారతదేశ సమస్యలను సానుభూతితో పరిశీలింపనారంభించారు. వీరిలో కొందరి సానుభూతి మంటలకు మాత్రమే పరిమితమైనది. భారతీయులకు రాజకీయమైన హక్కులు కల్పించాలని, ఆర్థిక దోపిడీని నిలువు చేయాలని వారు ఆందోళన సాగించారు. వీరిలో జార్జిథాంప్సన్, జాన్‌బ్రైట్, ఛార్లెస్‌బ్రాడ్ల, శ్యామ్యుయల్‌స్మిత్, హైండమన్, ఫాసెట్ మొదలగునవారు ముఖ్యులు. 19 వ శ. ఉత్తరార్థంలో వీరు భారతీయులకు స్థైర్యం కలిగించినారు. వారిలో ఆశలు రేకెత్తించినారు. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావానికి కూడ హ్యూమ్, వెడ్డర్ బర్న్ వంటి ఉదారవాదుల తోడ్పడటానికి ప్రధాన కారణం. ముఖ్యంగా కాంగ్రెసులోని మితవాదులు ఆంగ్ల ఉదారవాదులపై అమిత విశ్వాసం కలిగి ఉండేవారుఆంగ్లేయులు, భారతీయుల పరస్పర అవగాహనకు ఉదారవాదులు బాగా తోడ్పడ్డారు.

### 5.2.13. మత సామరస్యం

ఆంగ్లపాలన నెలకొన్న ప్రారంభ దశలో హిందువులు సంతోషాన్ని, మహమ్మదీయులు విచారాన్ని పొందారు. హిందువులు చొరవ తీసుకొని ఆంగ్ల విద్యనభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించారు. సంఘ సంస్కరణలో కూడ హిందువులే ముందంజ వేశారు. ముస్లింలు పుర్వాచార పరాయాణులుగా ఉండిపోయారు. వారిలో జరిగిన సంఘ సంస్కరణ నామ మాత్రమే. ఇట్టి వైరుధ్యాలు ఉన్నప్పటికి 19వ శ. లో హిందూ - ముస్లింల నడుమ చెప్పుకోదగిన వైషమ్యం ఏర్పడలేదు. పైగా జాతీయభావంలో రెండు వర్గాలు ఐకమత్యాన్ని ప్రదర్శించాయి. ప్రథమ స్వాతంత్ర్య సమరంలో మత సామరస్యం ప్రస్ఫుటమైంది. హిందూ సిపాయిలు బహుద్దురుషానే ఇండియా పాదుషాగా ప్రకటించారు. ఒకరి మత విశ్వాసాలను ఒకరు గౌరవించుకున్నారు.

### 5.2.14. సంఘ సంస్కరణ

పాశ్చాత్య విద్య వలన కలిగిన పునర్వికాసం ఫలితంగా భారతీయులలో ముఖ్యంగా హిందువులు తమ మతాచారాలలోను, సాంఘిక ఆచారాలలోను గల లోపాలను, తద్వారా కలుగుతున్న నష్టాలను గ్రహించారు. రాజా రామమోహనరాయ్, దయానందసరస్వతి, రనడె మొదలగు సంస్కర్తలు మతాన్ని సంఘాన్ని సంస్కరించటానికి ప్రయత్నించారు. వారు స్థాపించిన బ్రహ్మసమాజం, ప్రార్థనా సమాజము, ఆర్య సమాజము మొదలగునవి సంఘంలోని దురాచారాలను తొలగించటానికి సర్వవిధాల పాటు పడ్డారు. సతీసహగమనం, బాల్య వివాహాలు, బహుభార్యాత్వం నిషేధింపబడ్డాయి. ఈశ్వరచంద్ర విద్యాసాగర్, వీరేశలింగం పంతులు, వితంతు వివాహాలు, స్త్రీవిద్య మొదలగునవి వాటి కొరకు కృషి చేశారు. జ్యోతిబాపులే వంటి వారు నిమ్నజాతుల ఉద్ధరణకు ప్రయత్నించారు. భారతదేశానికి ఆధునికత సంతరించినది సంఘ సంస్కరణయే.

### 5.2.15. భారతీయుల ఆత్మవిశ్వాసం

ఆంగ్లవిద్య భారతీయులను విజ్ఞానరంగంలో తీర్చిదిద్దింది. భారతీయ సిపాయిలు ఆంగ్లేయుల శిక్షణలో యుద్ధ నిర్వాణలో ఆరితేరినారు. ఈ రెండు కారణాల వల్ల భారతీయులలో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, ఆత్మాభిమానం పెంపొందాయి. తాము ఏ విషయంలోనూ ఆంగ్లేయులతో తీసిపోమన్న నమ్మకం వారికి కలిగింది. ఈ నమ్మకమే వారిని ప్రథమ స్వాతంత్ర్యానికి పురికొల్పింది. ఈ ఆత్మ గౌరవమే కాంగ్రెస్ స్థాపనకు దారి తీసింది. ఆత్మాభిమానమే వారిని జాతీయ వాదం వైపుకు నడిపించింది.

### 5.3. సంగ్రహంగా

భారత సమాజంలో 1700-1900 మధ్య ఎన్నోమార్పులు వచ్చాయి. వాటిలో సమాజరంగంలో వచ్చిన మార్పులు అధికం. దీనికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉదారవాద బ్రిటిష్ అధికారులు, ఉద్యోగులు, ఆంగ్లవిద్య, క్రైస్తవ మిషనరీల కృషి, పత్రికలు, సాంస్కృతిక పునర్జీవన ప్రభావం, భారతీయుల విదేశీయానం, మతసామరస్యం మొదలగునవి నవాబును ప్రభావితం చేశాయి.

### 5.4. మాదిరి ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలలో (2) రెండింటికి సమాధానములు వ్రాయుము

1. ఆధునిక భారత సమాజ మార్పులకు కారణాలను వ్రాయుము.
2. 19వ శ. లో సమాజంపై బ్రిటీష్‌వాది ఉదారవాద ప్రభావమును తెలుపుము.
3. బ్రిటిష్ వాని కాలంలో భారతీయుల వైఖరిని తెలుపుము.

II. ఈ క్రింది ప్రశ్నలలో (2) రెండింటికి సమాధానములు వ్రాయుము

1. పత్రికల పాత్ర
2. భారతీయుల విదేశీయానం
3. సిపాయిల తిరుగుబాటు ప్రభావం

### 5.5. ఉపయుక్త గ్రంథాలు

1. Bipin Chandra, Modern India
2. Bipin Chandra, Tripathi & Barun De Freedom Strugle
3. Sumit Sarkar, Modern India
4. అల్లాడి వైదేహి భారత స్వాతంత్రోధ్యమ చరిత్ర (1885-1947)
5. ఝాన్సీ లక్ష్మి, అల్లాడి వైదేహి భారతదేశ చరిత్ర - సంస్కృతి ద్వితీయ భాగం

Dr.J. Krishna Prasad Babu

పాఠము - 6

# భారతదేశంలో సామాజిక మార్పునకు క్రైస్తవ మిషనరీల పాత్ర

**విషయ సూచిక**

6.1. ఉపోద్ఘాతము
6.2. భారతదేశంలోనికి క్రైస్తవమత ప్రదేశం
6.3. బ్రిటిష్ వారి వైఖరి
6.4. సమాజ మార్పులో క్రైస్తవ మిషనరీల పాత్ర
 6.4.1. క్రైస్తవులు ప్రోత్సహించిన సంస్కరణలు
 6.4.2. విద్యావ్యాప్తిలో మిషనరీల కృషి
 6.4.3. మతం మార్పిడి
 6.4.4. స్త్రీ విద్యా వ్యాప్తిలో మిషనరీల కృషి
 6.4.5. ఆంగ్ల విశ్వవ్యాప్తికి కృషి
 6.4.6. మిషనరీల ధోరణి
 6.4.7. రాజకీయాలలో మిషనరీలు
 6.4.8. భారతీయ క్రైస్తవులపై హిందూమత ప్రభావం
 6.4.9. మిషనరీల పత్రికలు
6.5. స్వాతంత్ర్యానంతరం క్రైస్తవ మిషనరీలు
6.6. సంగ్రహంగా
6.7. మాదిరి ప్రశ్నలు
6.8. ఉపయుక్త గ్రంథాలు

## 6.1. ఉపోద్ఘాతము

19వ శ. లో భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో రోమన్ కాథలిక్, ప్రాటెస్టంట్ శాఖలకు చెందిన క్రైస్తవ మిషనరీలు తమ మత ప్రచారము కొరకు సంఘ సేవను కూడ ఆలంబన చేసుకున్నారు. ఈ సంఘసేవలో భాగంగా వారుమెక్కు పాఠశాలలను స్థాపించారు. ఆసుపత్రులు నెలకొల్పి ఉచిత వైద్యసేవలు అందించారు. మిషనరీ స్కూళ్ళల్లో ఆంగ్ల విద్య ద్వారా హిదూమతాన్ని, సమాజాన్ని వారి దురాచారాలను దుయ్యబట్టారు. ఆ విధంగా వారు విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలను క్రైస్తవ మతంలోనికి ఆకర్షించారు. కాని క్రైస్తవుల తీవ్ర విమర్శలు నిద్రాణమై వున్న హిందువులు కుదిపి మేల్కొల్పాయి.

## 6.2. భారతదేశంలోనికి క్రైస్తవ మత ప్రవేశం

క్రీ.శ. మొదటి శతాబ్దిలోనే క్రైస్తవమతం భారతదేశంలో అడుగు పెట్టిందని ప్రతీతి. క్రీస్తు శిష్యుడైన సెయింట్ థామస్ మద్రాసు వచ్చాడని ప్రచారం. కాని క్రైస్తవ మతం ఐరోపా అంతటా వ్యాపించకముందే సిరియన్ క్రైస్తవులు కేరళలో అడుగుపెట్టినారు. అయితే పోర్చుగీసు వారు భారతదేశానికి వచ్చే వరకు ఈ మతం కేరళలో కొద్ది ప్రాంతానికి పరిమితమై ఉండేది. 1546 నుండి పోర్చుగీసువారు గోవా కేంద్రంగా చేసుకొని భారతదేశంలో కొన్ని తీర ప్రాంతాలలో కాథలిక్ శాఖను బలవంతంగా రుద్దారు. దేశీయ మతాచారములపై ఆంక్షలు విధించారు. ఇటాలియన్, ఫ్రెంచి మతబోధకులు కూడ కాథలిక్ మతానికి పాటుపడ్డారు.

### 6.3. బ్రిటిష్ వారి వైఖరి

17వ శ. లో భారతదేశానికి వర్తకులై వచ్చిన డచ్చివారు, ఆంగ్లేయులు ప్రొటిస్టెంటు శాఖకు చెందినవారు. వీరు క్రైస్తవ మత వ్యాప్తికి పెద్ద ఉత్సాహం ప్రదర్శించలేదు. వాస్తవానికి ప్రొటిస్టెంటులలో మిషనరీలుగా ఇండియాలో అడుగుపెట్టిన వారిలో డేనిష్ జాతీయులు ప్రధములు కాని బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో తమ వ్యాపారం సాఫీగా కొనసాగాలంటే మతం జోలికి పోరాదన్న లౌకిక విధానం అవలంబించింది. అయినప్పటికి కంపెనీ అధికారులు కొందరు తమ తటస్థ వైఖరిని ప్రోత్సహించినప్పటికి తక్కినవారు క్రైస్తవమత ప్రచారాన్ని కాదనలేదు. ఈ దేశంలో ప్రోటిస్టెంట్ మతాన్ని ప్రచారం చేసే ఉద్దేశ్యంతో 1698లో దేశీయ భాషలు నేర్చుకోవాలని పార్లమెంట్ చట్టం చేసింది. కనుక మత ప్రచారకులు 1705 నుండి తమ కార్యకలాపాలు పరిమితంగా సాగించారు. మత ప్రచారకులలో అగ్రగణ్యుడైన విలియంకేరీ 1793లో కలకత్తాకు వచ్చాడు. అతని కృసి ఫలితంగానే సెరమ్‌పూర్ మిషన్ విఖ్యాతి పొందింది. భారతదేశంలో మత ప్రచారాన్ని ప్రభుత్వపరం చేయాలనే ప్రయత్నాన్ని 1793లో బ్రిటిష్ పార్లమెంట్ నిరాకరించింది. 1813 నాటికి దేశంలో క్రైస్తవ మత ప్రచారకులకు అధికారిక స్థానం కల్పిస్తూ బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది.

### 6.4. సమాజ మార్పులో క్రైస్తవ మిషనరీల పాత్ర

#### 6.4.1. క్రైస్తవులు ప్రోత్సహించిన సంస్కరణలు

క్రైస్తవ మిషనరీలు కొన్ని హిందూ ఆచారాలను అమానుషమైనవిగా భావించి వానిని తొలగించాలని పట్టుబట్టారు. ఇట్టివానిలో సతీ సహగమనం, అస్పృశ్యత చెప్పదగినవి. విలియం బెంటింక్ గవర్నర్ జనరల్ సతీసహగమనాన్ని నిషేధించడానికి భారతీయుల సహాయం కోరాడు. రాజా రామమోహనరాయ్ వంటి వారు నిషేధానికి అనుకూలించేవారు. సనాతన హిందువుల వ్యతిరేకించారు.

#### 6.4.2. విద్యావ్యాప్తికి క్రైస్తవ మిషనరీల కృషి

తమ మత ప్రచారానికి అనువుగా అనుమతిస్తూ క్రైస్తవ మిషనరీలు దేశమంతటా విద్యాసంస్థలను ప్రారంభించింది. పాశ్చాత్య విద్య పట్ల గల మోజుతో భారతీయులు ఆ విద్యాసంస్థలలో చేరి చదవసాగారు. ఆ విధంగా దేశంలో విద్యావ్యాప్తికి మిషనరీలు చేసిన సేవ గణనీయమైనదనే చెప్పాలి. విద్యాసంస్థలలో మత బోధ చేయడం పరిపాటి అయింది. ఈ ధోరణి పట్ల హిందువులలో నిరసన వ్యక్తమౌతూ వుండేది. మతం అని సూటిగా అనకుండా నీతిపేరిట బైబిల్‌లోని విషయాలు బోధించటం మిషనరీల ఎత్తుగడగా మారింది.

#### 6.4.3. మతం మార్పిడి

విద్యాబోధన, పేదరికం క్రైస్తవమత వ్యాప్తికి బాగా తోడ్పడింది. వైద్యం, ఆహారం, అస్త్రాలుగా ఉపయోగించి మిషనరీలు మారుమూల ప్రదేశాల్లోని పేదల్ని ఆకట్టుకొన్నారు. చాలా చోట్ల హరిజనులను అధికంగా మతమార్పిడి చేయగలిగారు. హిందువులలో ఆస్తి సంక్రమణ మొదలగు హక్కులు మతం మార్చిన వారి కోల్పోరని 1832 బెంగాల్ నిబంధన క్రింద ప్రభుత్వవారు శాసించారు. మతం మార్చుకున్నప్పటికి పౌర హక్కులు, ఆస్తి హక్కులు కోల్పోరని 1850లో బ్రిటిష్‌వారు శాసనం చేశారు. తమ మత విషయంలో బ్రిటిష్ పాలకులు జోక్యం కలిగించుకున్నారంటూ సనాతనులు ఆందోళన చేస్తూనే వచ్చారు. దేవేంద్రనాథటాగూర్ వంటి బ్రహ్మ సమాజకులు కూడ మతం మార్పిడిని వ్యతిరేకించారు. 1857 సిపాయిల తిరుగుబాటు అనంతరం విక్టోరియారాణి చేసిన ప్రకటనలో క్రైస్తవమతాన్ని బలవంతంగా రుద్దబోమని, హిందూమత విషయాలలో జోక్యం చేసుకోబోమని హామీ యిచ్చారు.

కాని అనతికాలంలోనే బ్రిటిష్‌వారు మత విషయాలలో తటస్థంగా వుంటామన్న తమ హామీని ఉల్లంఘించారు. బ్రిటిష్ ప్రభుత్వం బిషప్పులను నియమించడం ప్రారంభించింది. క్రైస్తవమతంలోనికి హిందువులను మార్చడం కొనసాగించింది. బిషప్పులు ఇందులో ప్రముఖ పాత్రను ప్రోత్షహించారు. ప్రభుత్వ అజమాయిషీ తమపై ఉండరాదని బిషప్పులు క్రైస్తవ మతాధిపతులు పట్టుబట్టారు. క్రమేణ ప్రభుత్వంము పట్టుపడటంతో క్రైస్తవ సంస్థలు తమ మనుగడ కొనసాగించాయి. 1927లో క్రైస్తవ మతంపై

బ్రిటిష్ ప్రభుత్వపు పెత్తనం వదలివేసి ఇండియాలో కార్యకలాపాలకు స్వేచ్ఛనిచ్చింది. మతాధిపతులు చట్టరీత్యాస్వతంత్రులైనప్పటికి బ్రిటిష్ ప్రభుత్వంతో సన్నిహితంగానే ఉంటూ వచ్చారు. ఏదో ఒక రూపేణ ప్రభుత్వం నుండి వారికి నిధులు లభించేవి. ఇంగ్లండ్ చర్చికి ప్రభుత్వ ఆదరణ పుష్కలంగా ఉండేది. రోమన్ కాథలిక్, ప్రెస్బేటోరియన్ శాఖలకు ప్రభుత్వ ఆదరణలేకపోయినప్పటికి, వారికి విదేశీ సహాయం అందేది. 1909లో బ్రిటిష్ పాలకులు ఇండియాలో క్రైస్తవులకు కూడ ప్రత్యేక ఓటు హక్కు ఇచ్చారు. దీని ప్రకారం క్రైస్తవులకు తమ మతపరమైన అభ్యర్థులను ఎంపిక చేసుకునే హక్కు వచ్చింది. ఆ విధంగా శాసనసభలలో మత ప్రాతినిధ్యం ఉండేది. బ్రిటిష్ పాలకులు సెక్యులర్ వ్యతిరేక ధోరణిలో మతాన్ని ప్రోత్సహించగా, క్రైస్తవులు ఆ ఆసరాతో మత వ్యాప్తికి కృషిచేశారు.

### 6.4.4. స్త్రీ విద్యా వ్యాప్తిలో మిషనరీల కృషి

#### (ఎ) బెంగాల్

1813 ఛార్టర్ చట్టం ద్వారా భారతదేశంలో మిషనరీల కార్యకలాపాలపై గల అవరోధాలను తొలగించిన పిమ్మట వారి మత ప్రచారము, విద్యావ్యాప్తి ముమ్మరమైనాయి. బాలికలకై పాఠశాలలు తొలుత స్థాపించారు. మొదటిదశలో క్రైస్తవ మతం స్వీకరించిన బాలికలు మాత్రమే ఈ పాఠశాలల్లో చదువుకు ఉండేవారు. అనగా నిమ్నజాతులకు చెందిన బాలికలే మిషనరీ విద్య పొందారు. బెంగాల్‌లో తొలి బాలికా విశ్వవిద్యాలయం 1819లో కలకత్తా స్థాపించబడింది. మొదటి సం॥ ఇందులో 80 మంది బాలికలు చదివేవారు. 1834 నాటికి కలకత్తాలోను, పరిసర ప్రాంతాలలోను 300 మంది బాలికలు విద్యాభ్యాసం చేసే మూడు పాఠశాలలు ఏర్పడ్డాయి. అగ్రవర్ణాలకు చెందినవారు తమ కుమార్తెలను ఈ పాఠశాలకు పంపడానికి ముందుకురాలేదు. 1821లో బ్రిటిష్ మిషనరీలు ఇండియాలో స్త్రీ విద్యాభివృద్ధికై మిస్‌కుక్‌ను పంపారు. ఈమెయే తరువాత శ్రీమతి విల్సన్ అయింది. ఈ కృషి వల్ల మిషనరీ పాఠశాలల సంఖ్య 30 దాకా పెరిగింది. ఆ పాఠశాలల్లో 600 మంది బాలికలు చదువుతూ ఉండేవారు. రాజవైద్యనాథ్‌రాయ్ భూవిరాళం వల్ల శ్రీమతి విల్సన్ కృషి వల్ల కలకత్తాలో సెంట్రల్ స్కూల్ స్థాపించబడింది. 1834 నాటికి బెంగాల్‌లో 50 బాలికా పాఠశాలలు స్థాపింపబడినప్పటికి అవి అగ్రవర్ణాల స్త్రీలను అంతగా ఆకర్షింపలేకపోయాయి. పండిత గౌరవ మోహన విద్యాలంకార్ 1822లో 'స్త్రీ శిక్షా విధాయుక' అనే గ్రంథంలో అగ్రవర్ణ స్త్రీల విద్యావశ్యకతను గూర్చి నొక్కి వక్కాణించాడు. ధనవంతులైన వారు ఉపాధ్యాయులను తమ గృహాలకే రప్పించి స్త్రీలకు విద్య చెప్పించసాగారు.

#### (బి) బొంబాయి రాజధాని

బొంబాయి రాజధానిలో స్త్రీ విద్యకై అమెరికన్ మిషన్ సంఘం వారు విశేషంగా పాటుపడ్డారు. వారు 1824లో బొంబాయిలో బాలికా పాఠశాలను స్థాపించారు. 1829 నాటికి ఆ పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య 400 అయింది. వీరే అహమ్మద్‌నగర్ 1831లో బాలికా విద్యాలయాలు స్థాపించారు. విల్సన్ దంపతులు 1830లో బొంబాయిలో ఆరు బాలికా పాఠశాలలు నెలకొల్పారు. 1826లో తాను మొదటి బాలికా పాఠశాలను స్థాపించిన చర్చి మిషనరీ సంఘం వారు మరో పది సం॥లో థానా, బాసన్, నాసిక్‌లలో వేరు వేరు ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పారు.

#### (సి) మద్రాసు రాజధాని

మద్రాసు చర్చి మిషన్ వారు 1821లో మొదటిసారిగా శ్రీమతి విల్సన్ ప్రభావం వల్ల బాలికా పాఠశాలలను స్థాపించారు. మద్రాసు రాజధానిలో స్త్రీ విద్య క్రమంగా పుంజుకుంది. వివిధ చర్చి సంఘాల వారు తిరునల్వేలి, చెంగల్ పట్టుకంచి, మద్రాసులోని బ్లాక్ టౌన్, రాయపేటలలో 1849 పూర్వమే బాలికలకై పాఠశాలలు.

### 6.4.5. ఆంగ్ల విద్యావ్యాప్తికి కృషి

1813 పూర్వమే బ్రిటిష్ మిషనరీలు కొందరు బెంగాలుకు వచ్చారు కంపెనీ అధికార్లు మత ప్రచారానికి విముఖత చూపడం వల్ల వారు డేనిష్ స్థావరమైన సెరాంపూర్‌లో నివసిస్తూ అక్కడి నుండి ప్రచారం సాగించారు. వారిలో విలయం కేరీ, జాన్ మార్షమన్, విలియం అనువారు ముఖ్యులు. వీరు క్రైస్తవమత ప్రచారంతో బాటు పాశ్చాత్య విజ్ఞానం పట్ల బెంగాలీ ప్రముఖులకు గౌరవాభిమానాలు కలగించడానికి అమోఘ కృషి చేశారు. రామమోహనరాయ్ వంటి వారిని ప్రభావితులను చేశారు. మిషనరీలు

విజ్ఞానవ్యాప్తికి కొన్ని పాఠశాలలు స్థాపించారు. స్త్రీ విద్యకు పునాదులు వేశారు. తొలిదశలో వీరు బెంగాలీ భాషకు మాత్రమే ప్రాధాన్యం కల్పించారు. కాని కాలక్రమేణ అగ్రవర్ణాల వారు క్రైస్తవులైన గాని తమ మతాంతీకరణ ఆశయం నెరవేరదని గ్రహించారు. వాటిని క్రైస్తవ మతం వైపు ఆకర్షించుటకు ఆంగ్ల విద్యయే ఉత్తమ సాధనమని నిర్ణయించారు.

**(ఎ) ఛార్లెస్ గ్రాంట్**

ఇతడు ఈస్ట్ ఇండియా కంపెనీ డైరెక్టర్ల సభకు అధ్యక్షుడుగా ఉన్నాడు. ఇతడు 1792లో భారతదేశ నాగరికత పైన, భారతీయ ప్రజల పైన దోషారోపణ చేస్తూ ఒక అభియోగ పత్రాన్ని ప్రకటించియున్నాడు. ఇతడు 1813లో ప్రకటింపబడిన శాసన పత్రంలో భారతదేశమందు ఆంగ్ల విద్యావ్యాప్తికి అనుకూలమైన నూతన వినిమయం చేర్చించే ప్రయత్నంలో సఫలుడైనాడు. భారతీయులకు ఉపయోగకరమైన ఆంగ్ల విద్యావిధానాన్ని ఏర్పరచి నిర్వహించడంలోను వారి నైతిక జీవితాన్ని పెంపొందించడంలోను ఆసక్తి కలిగిన ఆంగ్లేయులు ఇండియాలో నివాసమేర్పరచుకొని ఈ ఉదార ఆశయాలను నిర్వహించడానికి తగిన సదవకాశాలను ప్రభుత్వం ఏర్పరస్తుంది. ఈ నూతన వినిమయం తద్వారా క్రైస్తవ మిషనరీలు ఇండియాలో విద్యావ్యాప్తి చేయడానికి వీలు చిక్కింది. విద్యకై కంపెనీవారు ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు ఖర్చు పెట్టుటకు కూడ ఆదేశమివ్వడమైంది.

**(బి) అలెగ్జాండర్ డఫ్**

ఇతడు క్రైస్తవ మత ప్రచారకుడైన గొప్ప విద్యావేత్త. పలుకుబడి ప్రాబల్యము వున్న అగ్రవర్ణముల వారిని క్రైస్తవ మతంలోనికి ఆకర్షించడానికి ఆంగ్ల విద్యాబోధన ఒక్కటి సమర్ధసాధనమని అతడు భావించాడు. ఆనాటికి బెంగాల్‌లోని మధ్యతరగతి వారిలో ఇంగ్లీషు భాష పట్ల, ఇంగ్లీషు విద్యపట్ల వ్యామోహం ఏర్పడింది. ధనము, ప్రాబల్యము, లౌకిక సౌఖ్యము ఆంగ్లభాష ద్వారా పొందవచ్చునని వారు గ్రహించారు. అలెగ్జాండర్ డఫ్ ఈ ధోరణిని గమనించి 1830లో ఒక ఇంగ్లీషు విద్యాలయాన్నిస్థాపించాడు. పాశ్చాత్య విజ్ఞానంతో బాటు క్రైస్తవమత భోదనను ఒక పాఠ్యవిషయముగా చేర్చాడు. అతని ప్రభావం వల్ల దేశంలో మిషనరీల ఉన్నత విద్యాలయాల సంఖ్య పెరిగింది. 1835లో బెంటింక్ ఇండియాలో ఆంగ్ల విద్య అధికారికంగా ప్రవేశపెట్టడానికి డఫ ప్రోత్సాహం కూడ కారణమైంది.

**6.4.6. మిషనరీల ధోరణి**

విలియం కేరీ, థామస్ మార్ష్‌మన్, వార్డ్ మొదలగున వారి నాయకత్వంలో క్రైస్తవ మిషనరీలు 1799 నుండి భారతదేశంలో క్రైస్తవమత ప్రచారం ముమ్మరం చేశారు. వారి దేశ భాషలలోనికి బైబిల్‌ను తర్జుమా చేశారు. హిందూమతంలో ముడిపడి వున్న సాంఘిక ఆచారాలను వారు విమర్శించసాగారు. విద్యావ్యాప్తి ద్వారా మత ప్రచారం సాగించారు. వర్ణవ్యవస్థ, అస్పృశ్యతలను ఆధారం చేసుకొని నిమ్నజాతుల వారిని క్రైస్తవ మతంలో కలుపుకున్నారు. ఈస్ట్‌ఇండియా ప్రభుత్వం మిషనరీలకు పరోక్ష సహాయం అందించినప్పటికి ప్రత్యక్షంగా ప్రోత్సాహం ఇవ్వలేదు. మొత్తం మీద క్రైస్తవ మిషనరీలుగా వచ్చిన పాశ్చాత్యులు భారతదేశంలోని సాంఘిక స్థితిగతులను బాగుపరుస్తూనే, విమర్శిస్తు వచ్చారని చెప్పాలి.

**6.4.7. రాజకీయాలలో మిషనరీలు**

కేరళలో కమ్యూనిస్టు మద్దతుదారులైన క్రైస్తవులను వెలి వేస్తామని బిషప్పులు బెదిరించారు. 1960లో కమ్యూనిస్టులను బలపరచిన కేరళ కాథలిక్కులను త్రివేండ్రం ఆర్చబిషప్ వెలివేశాడు. కాథలిక్ చర్చిని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకుండా ఆపాలని కమ్యూనిస్టులు లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టారు. తమ ఆధ్యాత్మిక ధోరణికి వ్యతిరేకంగా వున్న రాజకీయ పార్టీలకు ఓటు వేయవద్దని చెప్పేహక్కు కాథలిక్కులకు ఉందని హోంమంత్రి వాధించారు. ప్రార్ధనా ప్రదేశాలు, యాత్రా స్థలాలు రాజకీయ ప్రచారానికి వినియోగించరాదన్న మరొక తీర్మనం కూడ వీగిపోయింది.

**6.4.8. భారతీయ క్రైస్తవులపై హిందూమత ప్రభావం**

భారతదేశంలో పాశ్చాత్యీకరణ, మానవ విలువలు, వ్యక్తిస్వేచ్ఛ వ్యాపించడానికి క్రైస్తవుల విద్య చాలవరకు ఉపకరించింది. కాని హిందూ సమాజంలో అనేక ఆచార వ్యవహారాల ప్రభావం భారతీయ క్రైస్తవులపై పడింది. కుల వ్యవస్థ, అస్పృశ్యత

వారిలో కూడ ఉన్నాయి కులాంతర వివాహాలు అరుదుగా జరుగుతుండేవి. ఎన్నికలలో తమ కులం అభ్యర్థికి ఓట్లు వేయడం క్రైస్తవులలో కూడ ఉన్నది. సిద్ధాంతరీత్యా మతం మారిన వారికి కులం ఉండరాదు. ఈ దృష్టితోనే మతం మారిన హరిజనాలు ప్రభుత్వం యిచ్చే సౌకర్యాలకు అనర్హులని తీర్మానించారు. క్రైస్తవ హరిజనులను, హిందూ హరిజనులతో సమానంగా చూడడం లేదు. ఆందోళనల ఫలితంగా వీరిని ''ఇతర వెనుకబడిన తరగతులు''గా పరిగణిస్తున్నారు.

### 6.4.9. మిషనరీల పత్రికలు

మత ప్రచారమునకు పత్రికలను సాధనంగా చేసుకున్నవారిలో తొలుత పేర్కొనదగినవారు క్రైస్తవ మిషనరీలు. వీరిలోనే 1818 నుండి పత్రికలు ప్రారంభమైనదని చెప్పవచ్చు. కలకత్తా సమీపాన వున్న సిరాంపుర్‌లోని క్రైస్తవ మిషనరీలు 1818లో ఏప్రిల్‌లో తమ మతప్రచార నిమిత్తమై 'దిగ్దర్శన్' అనే మాసపత్రికను స్థాపించారు. ఇందులో బెంగాలీ, ఇంగ్లీషు భాషలు రెండూ వాడబడ్డాయి. ఇది ఎక్కువ కాలం నిలువలేదు. 1818 మే నెలలో మిషనరీలే 'సమాచార దర్శనం' అనే బెంగాలీ వారి పత్రికను స్థాపించారు. అది అప్పుడప్పుడు అంతరాయాలకు లోబడినా 1851 వరకు సాగింది. వారు వ్యవహారిక బెంగాలీ భాషనువాడి దాని అభివృద్ధికి పునాదులు వేశారు. 1818లోనే వారు స్థాపించిన 'ఫ్రండ్ ఆఫ్ ఇండియా' అనే ఇంగ్లీషు పత్రికకు కూడ క్రైస్తవమత వ్యాప్తియే లక్ష్యం. ఈ పత్రికలు ఒరవడిగా తరువాత కాలంలో అనేక మిషనరీ పత్రికలు వెలువడ్డాయి.

## 6.5. స్వాతంత్ర్యానంతరం క్రైస్తవ మిషనరీలు

భారతదేశం స్వతంత్ర రాగానే బ్రిటిష్ వారి క్రైస్తవ మత విధానానికి 1948 మార్చి 31న స్వస్తి పలికారు. అంతవరకు వున్న భారత క్రైస్తవ మత చట్టాన్ని రద్దు గావించారు. మతం మారితే విద్యాసంస్థలలో హరిజనులకు యిచ్చే ప్రభుత్వ సౌకర్యాలు వుండవని బొంబాయి ప్రభుత్వం శాసనం చేసింది. దీనిని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించాయి. మతమార్పిడి చేస్తే హిందుమతాచారములు భాష, వేషం అన్ని మారిపోతాయని, మతమార్పిడిని చట్టరీత్యా ఆపాలని గాంధీ మహాత్ముడు అభిప్రాయ పడ్డారు. అయినా క్రైస్తవ మిషనరీలు 1953లో నాగపూర్‌లో సమావేశమై మతపరమైన విషయాలన్నీ వ్యక్తుల స్వేచ్ఛకు వదలివేయాలన్నారు. వారు తమ మతంలోనికి పేదవారిని మార్చే పద్ధతులను కొనసాగించారు.

## 6.6. సంగ్రహంగా

వ్యాపార నిమిత్తమై భారతదేశానికి వచ్చిన ఆంగ్లేయులు ప్రధమంగా వ్యాపారాభివృద్ధి గావించి దానిని సుస్థిరం చేసుకోవటానికి రాజకీయంగా అధికారం సాధించి తమతో పాటు తమ సంస్కృతిని, మతాన్ని ఈ దేశంలో వ్యాపింపచేయాలని క్రైస్తవ మిషనరీలను ప్రవేశించేశారు. క్రైస్తవ మిషనరీలు విద్య వైద్య అనే రంగాలను సాధనాలుగా చేసుకొని క్రైస్తవ మత ప్రచారకులు మత మార్పిడులు, హిందూమత దూషణ చేయసాగారు. పైగా క్రైస్తవ మతం గొప్పదని హిందూమతం నుండి మతమార్పిడి చేసుకున్నవారికి ఆస్తిలో భాగం పరిరక్షింపబడుతుందని, క్రైస్తవులకు 1909 చట్ట ప్రకారంగా ఓటుహక్కు ప్రాతినిధ్యం కల్పించబడటం మొదలగున వారి క్రైస్తవ మిషనరీల యొక్క కృషి ఫలితం.

## 6.7. మాదిరి ప్రశ్నలు

(I) ఈ క్రింది ప్రశ్నలలో 2 ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము

1. భారతదేశ సమాజ మార్పునకు క్రైస్తవ మిషనరీలు చేపట్టిన కార్యక్రమములను వివరింపుము.
2. క్రైస్తవ మిషనరీలు విద్యారంగంలో చేపట్టిన మతప్రచార కార్యక్రమమును వివరింపుము.
3. క్రైస్తవ మిషనరీలకు ఆంగ్ల ప్రభుత్వం చేసిన సహాయ సహకారాలను వివరించుము.

(II) ఈ క్రింది వానిలో 2 ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

1. క్రైస్తవ మిషనరీల విద్యావ్యాప్తి.

2. మిషనరీలు - స్త్రీ విద్య

3. క్రైస్తవ మిషనరీలు - హిందూమత ప్రభావం

6.8. ఉపయుక్త గ్రంధాలు


| | |
|---|---|
| 1. Bhatia, B.M; | History and Social Development |
| 2. Ramakrishna V; | Social Reform in Aadhra |
| 3. Perceival Spear, | History of India, Vol. II |
| 4. Mitra Sisir Kumar, | Resurgent India |
| 5. Bipin Chandra, | Modern India |


Dr.J. Krishna Prasad Babu

పాఠము - 7

# పాశ్చాత్య విద్యావిధానము

విషయసూచిక


7.1 ఉపోద్ఘాతము

7.2 ఆంగ్లేయులకు పూర్వం భారతీయ విద్య

7.2.1 పాఠశాలలు

7.2.2 రాజపోషణ

7.2.3 విద్యార్థులు, ఉపాధ్యాయులు

7.2.4 హిందూ విద్యావిధానము

7.2.5 ముస్లిం విద్య

7.2.6 నిరర్థాక విద్య

7.3 ఆంగ్లేయుల విద్యావైఖరి

7.3.1. ఆంగ్లప్రభుత్వ విద్యావిధానం

7.3.1.1 ఈస్ట్ ఇండియా కంపెనీ నిర్లక్ష్యం

7.3.1.2 ఛార్టర్ చట్టాలు

7.3.1.3 ప్రాచ్య - పాశ్చాత్యా విధ్యవిధాన వివాదం

7.3.1.4 కంపెనీ డైరెక్టర్ల వైఖరి

7.3.1.5 బెంటింక్ వైఖరి

7.3.1.6 మెకాలే వైఖరి

7.3.1.7 వివాదం

7.3.2 విద్యావ్యాప్తిలో క్రైస్తవ మిషనరీల పాత్ర

7.3.2.1 ఛార్లెస్ గ్రాంట్

7.3.2.2 అలెగ్జాండర్ ఢప్

7.3.2.3 అధికారేతరాల విద్యా కార్యక్రమం

7.3.2.4 1823 విద్యా కమిటి

7.3.2.5 స్త్రీ విద్యావ్యాప్తికి క్రైస్తవ మిషనరీల కృషి

7.3 మధ్యతరగతి విద్యావ్యామోహం

7.4 అనధికారుల ప్రోత్సాహం

ఆంగ్ల విద్య ఫలితాలు

7.4.1 ఆధునిక విజ్ఞాన ప్రగతి

7.4.2 దేశీయ భావదాస్యం

7.4.3 దేశభాషల యెడల నిర్లక్ష్యం

7.5 ముగింపు

7.6 మాదిరి ప్రశ్నలు

7.7 ఉపయుక్త గ్రంధాలు

### 7.1 ఉపోద్ఘాతము :

ఆధునిక యుగ ఆరంభంలో అనగా 19వ.శ ప్రారంభంలో దేశమంతటా మధ్యయుగం నాటి విద్యావిధానమే అమలలో వుండేది. హిందూ, ముస్లింలు సమాజాభ్యుదయానికి ఉపకరింపని ప్రాచీన విద్యావిధానాన్ని అనుసరిస్తూ వుండేవారు. పాశ్చాత్య దేశాలలో జరిగిన విజ్ఞాన శాస్త్ర అభివృద్ధి పరిశీలన, ప్రయోగం, విమర్శ అనే పద్ధతులు వీరు పట్టించుకొనక అజ్ఞానాంధకారములో మునిగి తేలుతూవుండేవారు. ఒకప్పుడు విశేష, శాస్త్రజ్ఞానం, మేధాశక్తి కలిగివుండిన భారతీయ విధ్యా ఆధునిక యుగ ఆరాభంలో స్తబ్దుగా వుండేది. ఈ పరిస్థితులలో ఆంగ్లేయులు తమ వర్తక, పరిశ్రమ అభివృద్ధికి భారతదేశాన్ని మార్కెట్టుగాభావించిన సమయంలో దేశీయ ప్రజలను తమకు ఉపయోగించుకోవాలన్న భాష నూతన శాస్త్రవిజ్ఞానం యిబ్బందిగా వుండేవి. వీటిని స్థానిక ప్రజలకు నేర్పించి తమ ప్రయోజనాలకు ఉపయోగించుకోవలనే ముఖ్య ఉద్ధేశ్యముతో బ్రిటిష్ వారు తమ పాశ్చాత్య విద్యను ప్రవేశపెట్టిరి.

### 7.2 ఆంగ్లేయులకు పూర్వం భారతీయ విద్య :

#### 7.2.1 పాఠశాలలు

వాస్తవానికి దేశంలో పాఠశాలలు సమృద్ధిగానే ఉన్నాయి. బెంగాల్, బీహర్ ప్రాంతాలలో 1835 నాటికి నూటా యాభైవేల గ్రామాలకు లక్షపాఠశాలలున్నయని ఆడమ్ సమర్పించిన నివేదికలో పేర్కొనబడినది. జనాభా లెక్కల ప్రకారం 400 మంది ప్రజలకు ఒక పాఠశాల ఉందని అతడు ఉటంకించాడు. ఉన్నత తరగతి విద్యావిషయంలో బెంగాల్‌లోని ప్రతి జిల్లాలోను సరాసరి 100 పాఠశాలలుండేవి. మద్రాసు రాజధానిలో సంస్థానాధీశులు, ప్రజలు నిర్వహిస్తూవున్న విద్యాలయాల మొత్తం సంఖ్య 12,500. మహమ్మదీయుల ప్రాధమిక పాఠశాలలను 'మక్తబ్' అని, ఉన్నత విద్యాలయాన్ని 'మదరసా' అని పిలిచేవారు.

#### 7.2.2 రాజపోషణ

ఆనాటి పాఠశాలల్లో అధికభాగా రాజుల చేత, జమీందర్లచేత ఉదారవాదులైన ధనికుల చేత పోషింపబడుతూ ఉండేవి. బెంగాల్‌లో విద్యాపోషణ గావించిన సంస్థానాధీశులలో రాణి భవాని, రాజా కృష్ణచంద్ర పేర్కొనదగినవాకు. దర్భంగా మహారాజు బ్రహ్మణుల వేదాధ్యయానికి భారి దానాలా చేసేవాడు. మహారాష్ట్ర పీష్యాలు సంస్కృత పండితులకు దక్షిణ లిచ్చేవారు. బెనారస్, జైపూర్‌లలో కూడ పేదవారికి విద్యాపోషణ జరుగుతూ వుండేది.

#### 7.2.3 విద్యార్థులు - ఉపాద్యాయులు

పాఠశాలల్లో అన్ని కులాలకు చెందిన విద్యార్థులుండేవారు. ముర్షిదాబాద్ జిల్లాలోని ప్రాధమిక పాఠశాలలోని 998 మంది విద్యార్థులో 181 మంది బ్రాహ్మణులు, 129 మంది కాయస్థులు, 82 మంది ముస్లింలు ఉండేవారు. దక్షిణ బీహరు ప్రాంతంలో 2918 విద్యార్థులో 48 వేర్వేరు కులాల వారు ఉండేవారు. ఈ పాఠశాలలోని ఉపాధ్యయులు చాలభాగం వ్రాయస కులాలకు చెందినవారు. ముర్షిదాబాద్‌లోని 67మంది ఉపాధ్యాయులలో 39మంది కాయస్థులు, 14 మంధి బ్రహ్మణులు 14మంది ఇతర కులాలవారు. ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడ చాల వరకు బ్రహ్మణులే. చదువుట, వ్రాయుట, సామాన్యగణితము అనేవి ప్రాధమిక పాఠశాల్లో నేర్పేవారు. ఉన్నత పాఠశాలల్లో మత ధర్మ శాస్త్రవిద్య నేర్పేవారు. తాటాకులపై, గంటంతోను, కాగితంపై కలంతోను వ్రాసేవారు. సాధరణంగా ప్రాంతీయ భాషలతో పాటు ఎక్కాలు, గుణింతాలు, తూకాలు, కొలతాలు, భిన్నాంకాలు నేర్పేవారు.

#### 7.2.4 హిందూ విద్యావిధానము

ఉన్నత విధ్యనభ్యసించే హిందూ విద్యార్థులు వ్యాకరణము సారస్వతము, తర్క, వేదాంత, జ్యోతిష్య, న్యాయ, వైద్య శాస్త్రాలను అభ్యసించేవారు. సాధారణంగా ఈ వివిధ విషయాల అధ్యయనం ఆయా పరిస్థితులను బట్టి 12 లేక 22 సం॥ల పాటు జరిగేది అంతటికి సంస్కృత భాషాధ్యయనం ప్రధానమైనది. అందులో అమరకోశము వ్యాకరణము వల్లెచేసేవారు. ప్రత్యేకంగా ఒక శాస్త్రాన్ని కుణ్ణంగా చదవటం వల్ల బుద్దినైశిత్యం, సూక్ష్మ పరిశీలన సామర్ధ్యం ఏర్పడేది.

### 7.2.5 ముస్లిం విద్యావిధానము

ముస్లిం పాఠశాలల్లో, పర్షియన్ బోధనాభాషగా ఉండేది. ఖురాన్ కంఠస్థం చేయించేవారు. పారసీ వ్యాకరణం, సారస్వతం బోధించేవారు. సాదీ వ్రాసిన గుల్‌స్తాన్, బోస్తాన్ వల్లించేవారు. అబుల్‌ఫజుల్, ఆలంగీర్ మొ॥ వారి లేఖారచన ధ్రువడి చేసుకునేవారు. ఫార్సీ నేర్చిన పిదప అరబ్బీ చదివేవారు. అరబ్బీలో పాండిత్యం సంపాదించాక శాస్త్రాలు అభ్యసించేవారు.

### 7.2.6 నిరర్థక విద్య

ఆ నాటి భారతీయులు ఇట్టి విద్య ఎంత నేర్చినప్పటికి పాశ్చాత్య విజ్ఞానంతో పోల్చినప్పుడు నిరర్థకంగా గోచరించేది. ప్రపంచ చరిత్ర, భూగోళము, ఆధునిక భౌతిక, రసాయన శాస్త్రాలు మొ॥నవి భారతీయ విద్యార్థులకు అందుబాటులో ఉండేవి కావు.

## 7.3 ఆంగ్లేయుల విద్యావైఖరి

18వ.శ చివరిభాగంలో ఆంగ్లేయులలో కొందరు సంస్కృత భాషపై ఆసక్తిని, అభిమానాన్ని పెంచుకున్నారు. వీరిలో వీరిలో విలియంజోన్స్, హారీస్ హేమన్ విల్సన్, థామస్ కోల్‌బ్రాంక్ చెప్పదగినవారు. ఛార్లెస్ విల్కిన్స్ భగవద్గీతను ఇంగ్లీషు భాషలోనికి అనువదించారు. వీరి ఆస్తకికి అనుగుణంగా గవర్నర్ జనరల్ వరన్ హేస్టింగ్స్ 1781లో కలకత్తా ముస్లిం విద్యకై మదరసాను నెలకొల్పాడు. విలియం జోన్స్ మొ॥ వారు ప్రాచ్యవిద్యాసక్తితో 1784లో ఏసియాటిక్ సొసైటినీ స్థాపించారు. ఈస్ట్ ఇండియా కంపెనీవారు 1765-1813 వరకు దేశంలో సాధరణ విద్యావ్యాప్కి విషయమై ఎట్టి చర్యలకు పూనుకోలేదు.ఐనప్పటికి దేశీయ ప్రభువుల పరిపాలన బాధ్యతలన్ని తమకు సంక్రమించటం వల్ల పూర్వపు రాజుల ధర్మములు పాటించవలసిన కర్తవ్యం ఏర్పడింది. పాఠశాలలను, మదరసాలను పోషించవలసిన బాధ్యత వారిపై పడింది. పైగా న్యాయ శాస్త్రవివరణ, న్యాయ నిర్ణయం మొ॥ పరిపాలన నిర్వాహణ కార్యాలలో హిందూ- ముస్లిం న్యాయశాస్త్ర పండితుల అవసరం ఏర్పడింది.ఆ ప్రయత్నంలోనే 1781లో కలకత్తా మదరసాలను, 1791లో కాశీ సంస్కృత కళాశాలలను కంపెనీ ప్రభుత్వం స్థాపించింది. "భారతీయ ప్రభుత్వ పూర్వపు రాజులు, సర్దారులు, సంపన్నులు విద్యకు యిచ్చిన ప్రోత్సాంగం లోపించింది". అని మిటో విచారం వ్యక్తం చేశారు.

### 7.3.1 ఆంగ్లేయుల విద్యావిధానం

#### 7.3.1.1 ఈస్ట్ ఇండియా కంపెనీ నిర్లక్ష్యం

ఇంగ్లీషు ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి భారతదేశం వ్యాపారము, ఆ వ్యాపార పరిరక్షణకై రాజకీయ అధికారము మాత్రమే ప్రధాన లక్ష్యలుగా వుండేవి. భారతీయుల మతాచార విషయాలో కాని, విద్యావిధాన విషయంలో కాని జోక్యం కలిగించుకొని వారిని ఏ విధంగాను వ్యతిరేకం చేసుకొనడం వారికి యిష్టంలేదు. అందుకే వారు ఇండియాలో క్రైస్తవమత పచారాన్ని గానీ, విద్యావ్యాప్తిని గాని ప్రోత్సహించలేదు. పైపెచ్చు కంపెనీ ప్రభుత్వం ప్రాచ్యభాషాధ్యయాన్నా ప్రోత్సహించింది. న్యాయస్థానాలలో హిందూ, ముస్లిం పండితుల అవసరం ఏర్పడింది. దీనిని బట్టి హేస్టింగ్స్ 1781లో ముస్లింలు, అరబ్బీ, ఫార్సీ చదవటానికై కలకత్తా 'మదర్‌సాను' స్థాపించారు. 1791లో జోనాధన్ డంకన్ వారణాసిలో సంస్కృత పాఠశాలను స్థాపించాడు. 1801లో వెల్లస్లీ కంపెనీ వారి ఇంగ్లీషు సివిల్ సర్వీసు ఉద్యోగుల తర్ఫీదుకై, ఫోర్ట్ విలియం కళాశాలను స్థాపించారు. కాని భారతీయ భాషల్లో పాఠ్య గ్రంథాలను, అనువాదం చెయ్యడానికి ఆ కళాశాల అధ్యపకులను ఉపయోగించుకున్నారు. భారతీయ వచన సారస్వతాన్ని అభివృద్ధి చేయడం ఆ కళాశాలల ప్రధాన ధ్యేయం.

#### 7.3.1.2 ఛార్టర్ చట్టాలు

1813, 1833లో చేయబడిన ఛార్టర్ చట్టాలు భారతదేశంలో ఆంగ్లవిద్యకు తోడ్పడినాయి. 1813 ఛార్టర్ చట్టఇండియాలో విద్యాభివృద్ధికై ప్రతి సం॥ లక్షరూపాయలు ఖర్చు చేయాలని శాసించింది. అయితే 1813-1823 వరతు ప్రాచ్య పాశ్చాత్య విద్యా విధానాల వివరం వల్ల ఆ లక్షరూపాయలను పూర్తిగా ఖర్చు పెట్టలేదు. 1833 ఛార్టర్ చట్టంలోను అధికరణం వల్ల ఇడియాలోని విద్యావిధానాన్ని నిర్ణయించడానికి మెకాలే నియమింపబడినాడు. 1833 సం॥లో ఇంగ్లండులో వున్న రాజరామమోహన్‌రాయ్ ఇండియాలో పాశ్చాత్య విద్య ప్రవేశ పెట్టవలసిన ఆవశ్యకతను గూర్చి ప్రచారం చేశారు. బెంటంక్, మెకాలేలు బలపరచినారు.

### 7.3.1.3 ప్రాచ్య - ప్రాశ్చాత్య విద్యావిధన వివాదం

1823లో కంపెనీ ప్రభుత్వం విద్యావిషయాలను గురించి చర్య తీసుకొనుటకై ఒక విద్యా కమిటిని నియమించింది. ప్రాచీన శాస్త్రాభిమానులైన భారతీయులు ఇంగ్లీషు విద్యను యిష్టపడక అసంతృప్తిని పెంచుకొంటారని కొందరు, ఇంగ్లీషు విద్య ప్రభావం వల్ల భారతీయులు రాజకీయ స్వాతంత్ర్యం కొరకు ఆందోళన చేయుదురని మరికొందరు భయాన్ని వెలిబుచ్చారు. మరికొందరు వీరితో ఏకీభవించక ఇంగ్లీషు విద్యవల్ల ఆంగ్ల సంస్కృతి పట్ల భారతీయులకు అభిమానం ఏర్పడుతుందని వాదించారు. ఈ వాదోపవాదాలు 1835 వరకు కొనసాగాయి. మొత్తం మీద కమిటి సాంప్రదాయ విద్యనే సమర్ధించింది.

### 7.3.1.4 కంపెనీ డైరెక్టర్ల వైఖరి

కంపెనీ డైరెక్టర్లైన బెంథామ్, జేయస్‌మీల్ మొ॥వారు "ఉపయోగితావాదాన్ని" జీర్ణించుకున్నవారు. ప్రత్యేవస్థ గుణదోషాలను దాని ఉపయోగమును బట్టి నిర్ణయించాలని ఈ తత్త్వ సారాంశం. 1830 నాటికి కంపెనీ పరిపాలన ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. భారతీయులు అధికంగా ఉపయోగించనిచో ఖర్చు పెరిగిపోతుందని, ఖర్చు తగ్గించుకోవాలనన్ని అధికజీతాలు తీసుకున్నే ఆంగ్ల ఉద్యోగుల బదులు తక్కువ జీతాలు తీసుకునే భారతీయులు మేలని భావించారు. ఉద్యోగాలలో ప్రవేశింపదలచిన భారతీయులకు ఇంగ్లీషు భాష తెలిసి ఉండటం వల్ల క్రమంగా కంపెనీ ప్రభుత్వం పాశ్చాత్య విద్యకు అనుకాలంగా మారింది.

### 7.3.1.5 బెంటింక్ నిర్ణయం

1829లో గవర్నర్ జనరల్ పదవిలోనికి వచ్చిన బెంటింక్ బెంథాముకు సన్నిహితుడు. బెంటింక్ భారతీయులకుపాశ్చాత్య విద్య నేర్పుటయో ప్రయోజనకరమని విశ్వసించినాడు. విద్యకు ప్రభుత్వం ప్రత్యేకించిన ధనం ప్రయోజనకరమైన విద్యాభివృద్ధి పనికివస్తున్న భారతీయులలో పాశ్చాత్య విజ్ఞానాన్ని వ్యాపింపచేయడమే ప్రభుత్వ ఆశయం అని అంగీకరించారు.

### 7.3.1.6 మెకాలే వైఖరి

1835లో మోకాలే విద్యాకమిటీకి అధ్యక్షుడిగా నియమింపబడినాడు. 1833లో ఛార్టర్ చట్టంపై జరిగిన చర్చలలో పాల్గొని భారతీయలకు పాశ్చాత్య విధ్య నేర్పవలసిన అవసరాన్ని గూర్చి ఉపన్యసించాడు. ఆంగ్ల విద్య వల్ల బ్రిటిష్‌సామ్రాజ్యానికి ఉపయోగమని వాదించాడు. ఇతని సిఫారసుపై భారతదేశంలో 1835లో పాశ్చాత్య విద్య అధికారికంగా ప్రవేశ పెట్టాలని నిర్ణయింపబడినది. భారతీయ విద్యాబోధన భాషలను, విద్య విధానాన్ని తీవ్రంగా విమర్శించాడు. ఆంగ్లవిద్య భాపతదేశానికి రాజకీయ, సాంస్కృతిక ఐక్యతలను సమకూర్చుతుందని అభిప్రాయపడినారు.

### 7.3.1.7 వివాదాంశములు

పాశ్చాత్య విద్యావ్యాప్తి గురించిన వాదనలలో మూడు అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.

a) ప్రభుత్వ ఆద్వర్యంలో బోధింపదగినవి ప్రాచ్యవిద్య (లేదా) పాశ్చాత్యవిద్య

b) పాశ్చాత్య విద్యాబోధనకు అనుకాలమైనది ఏ భాష

c) విద్య నేర్పవలసినది ప్రముఖ వర్గాలకేనా లేక ప్రజలందరికా

పై సందేహాలకు లేక వాదనలు సమాధానాల అధికారులు ఈ క్రింది విధంగా సూచించారు.

a) మోకాలే సిఫారసు మేరకు 1835 చట్ట ప్రకారంగా ప్రభుత్వ నిర్ణయం పాశ్చాత్య విద్యకే

b) పాశ్చాత్య విద్య నేర్చుకోవడానికి అనువైనది ఆంగ్లభాషే కాని అరబ్బీ, సంస్కృతాలు కావు. ఆంగ్లము బోధనాభాషగా ఉండాలి.

c) ప్రజలందరికి విద్య నేర్పటం వ్యయంతో కూడుకొన్నది కావున విద్య ప్రముఖులకు పరిమితం చేయాలని నిర్ణయించారు.

విద్యావంతులైన భారతీయ ప్రముఖ వర్గం వారు తమ విజ్ఞానాన్ని క్రింది వర్గాల వారికి అందచేస్తారని భావించారు. దీనికే ''వడపోత సిద్ధాంతం'' అని పేరు.

### 7.3.2 క్రైస్తవ మిషనరీలచే ఆంగ్ల విద్యావ్యాప్తి

1813కు పూర్వమే క్రైస్తవ మిషనరీలు బెంగాల్‌కు వచ్చారు. కంపెనీ అధికారులు మత ప్రచారానికి విముఖత చూపడం వల్ల సెరాంపూర్‌లో నివసిస్తూ అక్కడి నుండే ప్రచారం సాగించారు. వీరిలో విలియం కేరీ, జాన్ మార్ష్‌మన్, విలియం వార్డ్ మొ॥వారు క్రైస్తవ మత ప్రచారంతో పాటు పాశ్చాత్య విజ్ఞానం పట్ల బెంగాలీలకు గౌరవభిమానాల కలిగించటానికి కృషి చేసినారు. రాజారామమోహనరాయ్ వంటి వారిని ప్రభావితం చేశారు. మిషనరీలు విజ్ఞానవ్యాప్తికి కొన్ని పాఠశాలలు స్థాపించారు. స్త్రీవిద్యకు పునాదులు వేశారు. భారతీయులను క్రైస్తవ మతం వైపు ఆకర్షించుటకు ఆంగ్ల విద్యయే ఉత్తమ సాధనమని నిర్ణయించారు.

#### 7.3.2.1 ఛార్లెస్ గ్రాంట్

ఇతను 1792లో భారతదేశ నాగరికతపైన, ప్రజలపైన దోషారోపణ చేస్తూ ఒక అభియోగ పత్రాన్ని ప్రకటించివున్నాడు. 1823లో ప్రకటింపబడిన ఛార్టర్ చట్టములో భారతదేశములో ఆంగ్లవిద్యావ్యాప్తికి అనుకూలమైన నూతన విషయం చేర్పించే ప్రయత్నంలో సఫలుడైనాడు. ఈ నూతన విషయం ద్వారా క్రైస్తవ మిషనరీలు ఇండియాలో విద్య వ్యాప్తి చేయడానికి వీలు చిక్కింది.

#### 7.3.2.2 అలెగ్జాండర్ డఫ్

ఇతడు క్రైస్తవ మత ప్రచారకుడైన గొప్పవిద్యావేత్త పలుకుబడి, ప్రాబల్యము వున్న అగ్రవర్ణముల వారిని క్రైస్తవమతంలోనికి ఆకర్షించటానికి ఆంగ్లవిద్యబోధన ఒక్కటి సాధనమని భావించారు. బెంగాల్‌లోని మధ్యతరగతి వారిలో ఇంగ్లీషుభాష పట్ల, ఇంగ్లీషు విద్య పట్ల వ్యామోహం ఏర్పడింది. ధనము, ప్రాబల్యము, సుఖము ఆంగ్లభాష ద్వారా పొందవచ్చని వారు గ్రహించారు. ఈ ధోరణిని గమనించిన అలెగ్జాండర్ డఫ్ 1830లో ఒక ఇంగ్లీషు విద్యాలయాన్ని స్థాపించారు. పాశ్చాత్య విజ్ఞానంతో పాటు క్రైస్తవ మత బోధన ఒక పాఠ్య విషయముగా చేర్చినారు.

#### 7.3.2.3 అధికారేతరుల విద్యాకార్యక్రమం

ఇండియాలో విద్యావ్యాప్తికై కంపెనీ ప్రభుత్వం ఆసక్తి ప్రదర్శించకపోయినప్పటికి అధికారేతరులు కొందరుఈ విషయమై శ్రద్ధ వహించారు. మిషనరీలు మాత్రమే కాక ఆధునిక విద్యావ్యాప్తికి గల అవసరాన్ని గూర్చి భారతీయులు కూడ ఆసక్తిని ప్రదర్శించారు. వీరికి ధనము, అవకాశము స్వల్పమే అయినప్పటికి బాలబాలికలకు పాశ్చాత్య విద్యావకాశాలను ఏర్పరచటంలో కొందరు ప్రభుత్వఅధికారులు, ప్రభుత్వ సంస్థకు చెందని ఇతర ఆంగ్లేయులు వీరికి సహాయపడినారు కాశీలో ప్రముఖ పౌరుడైన జయనారయణ గోపాల్ ప్రభుత్వ అనుమతితో 1814లో ఒక ఆంగ్ల విద్యాలయాన్ని స్థాపించాడు. రాజారామమోహన్‌రాయ్ ఆంగ్ల విద్యా విదానముతో ఒక ఆంగ్ల విద్యాలయాన్ని స్థాపించారు. 1819లో ఏర్పడిన కలకత్తా పాఠశాల సమితి విద్యావిషయములో కృషి చేసిన మరొక అనధికార సంస్థ. ప్రాథమిక విద్యావ్యాప్తికై పాఠశఆలలను స్థాపించడం, ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వడం ఆ సంస్థ కార్యక్రమాలు. 1823లో ప్రభుత్వం ఈ సంస్థకు ధనసహాయం చేసినది. ఇంకా బారిసాల్, బర్ద్వాన్, ఢాకా, హుగ్లీ, పాట్నాపూర్, ముర్షిదాబాద్, అలహాబాద్, ఆగ్రా, ఢిల్లీ మొ॥ ప్రదేశాలలో కూడ ఆంగ్ల పాఠశాలలు స్థాపించబడాయి. అధికారేతరులు స్థాపించిన ఆంగ్ల విదాయలయాలన్నింటిలో కలకత్తా హిందూ కళాశాల ప్రముఖమైనది. ఈ విద్యాలయంలో పని చేసిన డేవిడ్ హేర్, డిరోజియాలు ముఖ్యులు.

#### 7.3.2.4 1823 విద్యా కమిటి

కంపెనీ అధికారులు విద్యావిషయాలను గురించ చర్యలు తీసుకొనుటకు ఒక విద్యాకమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ప్రాచ్యవిద్యాభిమానం కలిగిన వారు ఎక్కువగా ఉండేవారు. ఇంగ్లీషు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తే భారతీయులలో అసంతృప్తి కలుగుతుందని, వారిలో జాతీయభావం అంకురిస్తుందని వారి భయం మరికొందరు ఇంగ్లీషు విద్యవల్లభారతీయులకు ఆంగ్ల సంస్కృతి పట్ల గౌరవాభిమానాలు ఏర్పడతాయని, ఫలితంగా వారు ఆంగ్ల సామ్రాజ్యం నుండి విడిపోవడానికి ఇష్టపడరని వాదించారు.

### 7.3.2 స్త్రీ విద్య వ్యాప్తికి మిషనరీ కృషి

a) **బెంగాల్**

1813కు ఛార్టర్ చట్టం ద్వారా భారతదేశంలో మిషనరీల కార్యకలాపాలపై గల అవరోధాలను తొలగించిన పిమ్మట వారి మత ప్రచరాలు, విద్యావ్యాప్తి ముమ్మరమైనాయి. బాలికల కొరకు తొలుత పాఠశాలలా స్థాపించిన వారు వీరే. మొదటి దశలో క్రైస్తవమతం స్వీకరించిన బాలికలు మాత్రమే ఈ పాఠశాలలో చదువుతూ ఉండేవారు. అనగా నిమ్న జాతులకు చెందిన బాలికలే మిషనరీ విద్యపొందారు. బెంగాల్‌లోని బాలికా విద్యాలయం 1918లో కలకత్తాలో స్థాపించబడింది. 1834 నాటికి కలకత్తా పరిసర ప్రాంతాలలో 300 మంది బాలికలు విద్యాధానం చేయుటకు మూడు పాఠశాలలు ఏర్పడ్డాయి. అగ్ర వర్ణాల వారు ఈ పాఠశాలలకు తమ కుమార్తెలను పంపలేదు. 1821లో బ్రిటిష్ మిషనరీలు ఇండియాలో స్త్రీ విద్యభివృద్ధి చేయుటకైమిస్‌కుర్ 30 పాఠశాలల్లో 600 మంది బాలికలకు చుదువుకునే అవకాశం కల్పించింది. 1834 నాటికి యివి 50 పాఠశాలలైనాయి.

b) **బొంబాయి**

స్త్రీ విద్యకై అమెరికన్ మిషన్ వారు విశేషంగా పాటు పడ్డారు. 1824లో బొంబాయిలో బాలికా పాఠశాల స్థాపించుబడినది. 1826లో తమ మొదటి బాలికా పాఠశాలను స్థాపించిన చర్చిమిషనరీ సంఘం వారు థానా, బాసన్, నాసిక్‌లలో ప్రాథమిక పాఠశఆలలు నెలకొల్పాయి.

c) **మద్రాసు**

మద్రాసు చర్చి మిషన్‌వారు 1821లో మొదటి సారిగా తీరునల్వేలి, చెంగల్ పట్టు, కంచి, బ్లాక్‌టౌన్, రాయపేటలో బాలికలకై పాఠశాలలు స్థాపించారు.

### 7.3.3 మధ్యతరగతి విద్యావ్యామోహము

19వ.శ. నాటికే భారతదేశంలో బెంగాల్‌లోని మధ్యతరగతికి చెందిన వారిలో ఇంగ్లీషు భాష పట్ల, పాశ్చాత్య విద్య పట్ల వ్యామోహం ఏర్పడింది. ఇంగ్లీషు నేర్చుకుంటే ఆంగ్ల వర్తకులతో సులభంగా వ్యవహారాలు జరపచ్చని వీరు భావించారు. అంతేకాక ఉద్యోగాలు లభించాయి. దీనికి తోడు ఇంగ్లీషు భాష నేర్చుకొన్న బెంగాలీలు కొందరు ఇంగ్లీషు సాహిత్యంతోను, శాస్త్ర గ్రంథాలతోను పరిచయం సాధించి ఆధునిక విజ్ఞాన సముపార్జనకు ఇంగ్లీషు భాషయే ఉత్తమ సాధనం అని భావించారు.

### 7.3.4 అనధికార ఆంగ్లేయుల ప్రోత్సాహం

భారతదేశంలోని అనధికారులైన ఆంగ్లేయులు కూడ పాశ్చాత్య విద్యావిధానాన్ని ప్రోత్సహించారు. వీరిలో డేవిడ్ హేర్ ప్రముఖ్యం ఇతకు కలకత్తాలో ఒక ఆంగ్ల పాఠశాల నెలకొల్పడానికి ఫరప్రముఖులతో ఒక సంఘాన్ని ఏర్పరచి షిని ప్రోగుచేశాడు. తరువాత 1817లో హిందూ కళాశాలను స్థాపించారు. ఆ కళాశాలలో ఉపాధ్యాయుడైన డిరిజియా పాశ్చాత్య విజ్ఞానం పట్ల విపరీతమైన అసక్తిని రేకెత్తించారు.

## 7.4 ఆంగ్ల విద్య ఫలితాలు

a) ఆధునిక ప్రగతి

ఆంగ్ల విద్యావ్యాప్తి వల్ల భారతీయులలో ఆధునిక విజ్ఞానం త్వరితగతిన విస్తరించింది. హేతువాదం, మానవతావాదం స్థిరపడింది. దేశమంతటా ఇంగ్లీషు అనుసంధాన భాషగా రూపొందడంతో దేశ సమగ్రత భావం వ్యాపించింది.

b) దేశీయుల భావదాస్యం

ఆంగ్ల విద్యావంతం జీవనోపాధికి కారణమైన బ్రిటిష్ పాలన పట్ల అభిమానం పెరిగింది. ఉద్యోగంలో చేరని విద్యావంతుల్లో కూడ ఇట్టి మనోభావమే వ్యాపించింది. వారి దృష్టిలో సంస్కృతి అత్యుత్తమైనది.

**c) దేశ భాషల పట్ల నిర్లక్ష్యం**

బ్రిటిష్ పాలనకు పూర్వం మన గ్రామీణ వ్యవస్థలో ప్రతి గ్రామంలోను ఒక బడి వుండేది. మాతృభాషలో విద్యాబోధన, సులభతరంగా నేర్చుకునేవారు. ఇవి సామాన్య ప్రజల అవసరాన్ని కొంతవరకు తీర్చగలిగినది. కలకత్తాలోని ప్రభుత్వం ఇంగ్లీషు విద్యావ్యాప్తి పట్ల పక్షపాతం వహించిన కారణంగా గ్రామీణ ప్రాంతాలల్లో దేశఈయ విద్యావ్యాప్తి కుంటుపడింది.

**7.5 ముగింపు**

భారతదేశంలో పాశ్చాత్య విద్యావిధానము రావడంతో ఆధునిక విద్య ప్రారంభమైనదని పండితుల అభిప్రాయము. బ్రిటిష్ వారు భారతదేశానికి రాకమునుపే భారతదేశంలో ప్రతి 400 మందికి ఒక బడి దాదాపు భారతదేశంలో 150 వేల గ్రామాలలో లక్ష పాఠశాలలున్నయని బ్రిటిష్ వారి సర్వేలో వెల్లడి అయినది. అయితే ఈ పాఠశాలల్లో సంస్కృతం, అరబ్బీ బోధనా భాషలుగా, వ్యాకరణం, న్యాయ, గణితము, మత గ్రంధాలు అధ్యయన అంశాలుగా వుంటూ దాదాపు విద్య కొన్ని వర్గాల వారికే పరిమితమై ఉండేది. ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకొన్న బ్రిటిష్ పాలకులు ఒక వైపు సమాజ ఉద్ధరణ విద్యావ్యాప్తి అనే పేరుతో ఆంగ్ల బోధనభాషలో ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని 1835 ఛార్టర్ చట్టము ద్వారా అమలులోనికి తెచ్చారు. మరొక వైపు ఈ విద్యావ్యాప్తిలో క్రైస్తవమత వ్యాప్తి, క్రైస్తవ మత బోధనాలు పాఠ్యంశాలుగా చేర్చారు. ప్రారంభంలో ఈ ఆంగ్ల విద్య కొన్ని వర్గాల వారికే పరిమితం చేసిన కాలక్రమేణ సామాన్య ప్రజలకు ఇందుబాటులోకి తెచ్చాయి. మెకాలే, బెంటింక్ మొ॥ ప్రముఖులు ఆంగ్ల విద్యకారకులైనారు. అయితే పాశ్చాత్య విద్యా విధానము ప్రవేశపెట్టటానికి భారతదేశంలో వారి వర్తకవ్యాపారాలు, పరిపాలన తక్కువ ఖర్చుతో స్థానిక ప్రజలవల్ల జరుగుతుందనే ఉపయోగితా సిద్ధాంతం ప్రకారంగానే ప్రవేశపెట్టారు. దీనిని కంపెనీ అధికార, అనధికార సభ్యులు సహకరించగా భారతదేశంలోని రాజారామమోహన్‌రాయ్ వంటి సంస్కర్తలు, క్రమేపి మద్య తరగతి ప్రజలు కూడ మక్కువ చూపటంతో పాశ్చాత్య విద్యా విధానము ఫలించింది.

**7.6 మాదిరి ప్రశ్నలు :**

I. ఈ క్రింది వానిలో 2 ప్రశ్నలకు సమాధానము వ్రాయుము

1. భారతదేశములో పాశ్చాత్య విద్యావిధానము రావటానికి కారణాలు తెలుపుము.
2. పాశ్చాత్య విధానమనగానేమి ? భారతదేశంలో పాశ్చాత్య విద్యావిధానమును వివరించుము.
3. పాశ్చాత్య విద్యా విధానములో ఈస్ట్ ఇండియా కంపెనీ, క్రైస్తవ మిషనరీల పాత్రను వివరింపుము.

II. ఈ క్రింది వానిలో 2 ప్రశ్నలకు సమాధానము వ్రాయుము

1. 1835 ఛార్టర్ చట్టము
2. భారతీయ విద్యావిధానము
3. స్త్రీ విద్యలో క్రైస్తవ మిషనరీల పాత్ర

**7.7 ఉపయుక్త గ్రంధాలు :**


1. Sumit Sarkar, Modern India 1885-1947
2. Bipin Chandra, Modern india NCERT
3. A.S. Altekar, History of village commu in India
4. A.R. Desai, Socail Background of India Nationdiran
5. Dr.B.R.A Open University, B.A II year
6. భారతదేశ చరిత్ర Vol - III తెలుగు అకాడమి.
7. భారతదేశ చరిత్ర తెలుగు అకాడమి, ఆం.ప్ర.
8. భారతదేశ చరిత్ర డా॥బి.ఆర్. సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్


Dr.J. Krishna Prasad Babu

పాఠము - 8

# నూతన మధ్యతరగతి ఆవిర్భావము

విషయసూచిక

8.1 ఉపోద్ఘాతము

8.2 మధ్యతరగతి - అర్ధవివరణ

8.3 పూర్వ భారత సమాజం

8.4 బ్రిటన్‌లో మధ్యతరగతి

8.5 నూతన మధ్య తరగతి ఆవిర్భవ కారణాలు

8.5.1. ఆంగ్లేయుల దృక్పథం

8.5.2 భారతీయుల దృక్పథం

8.5.3 సమాజ ఆధునికీకరణ

8.5.4 విద్యారంగంలో ఆధునికీకరణ

8.5.5 మతదృక్పథంలో ఆధునికత

8.5.6 ఆర్థిక రంగంలో ఆధునికీకరణ

8.5.7 రాజకీయ ఆధునికీకరణ

8.6 మధ్యతరగతి ఆవిర్భవానికి సాధనాలు

8.6.1 ఆంగ్ల భాష

8.6.2 పాశ్చాత్య సంస్కృతి

8.6.3 అచ్చుయంత్రాలు - వార్తా పత్రికలు

8.6.4 రవాణా సౌకర్యాలు

8.7 ఇండియాలో మధ్య తరగతి

8.7.1 వాణిజ్య రంగంలో

8.7.2 ఏజంట్లు, బ్రోకర్లు

8.7.3 వాణిజ్య శక్తి యుక్తులు

8.7.4 పారిశ్రామిక రంగం

8.7.5 పారిశ్రామికీకరణలో కంపెనీ ఉద్యోగుల పాత్ర

8.7.6 భారతీయుల పెట్టుబడులు

8.7.7 యాజమాన్యపు ఏజన్సీ

8.7.8 పరిపాలన మధ్యతరగతి

8.7.9 సాంఘిక మార్పులో మధ్యతరగతి

8.8 సంగ్రహంగా

8.9 మాదిరి ప్రశ్నలు

8.10 ఉపయుక్త గ్రంథాలు

## 8.1 ఉపోద్ఘాతము

భారతదేశములో మధ్యయుగంలో అనగా మొగలుల పాలనలో పరిశ్రమలు తద్వారా ఆర్ధిక పరిస్థితి ఉన్నత స్థాయిలో వుండేవి. ఈ వైభవమే పాశ్చాత్య వర్తకులను ఆకర్షించినది. ఆనాడు వర్తకులు, జగీర్దార్లు, సర్దార్లతో సమానమైన ప్రతిష్ట కలిగి ఉండేవారు. కళాజీవులు, బుద్ధి జీవులు కూడా గౌరవాస్పదంగా జీవించేవారు. ఆవిధంగా చూస్తే ఇండియాలో మధ్య మధ్యయుగంలోనే మధ్యతరతి మనుగడ సాగించిందని చెప్పవచ్చు. కానీ మొగల్ ప్రభుత్వ విధానంలో జాగీర్ధు జాగీర్లు వంశపారం పర్యంగా వచ్చేవి కావు. ఈ విధానం బ్రిటిష్ తరహా మధ్యతరతి ఏర్పడటానికి అవరోధమైనది. అందువల్ల ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభుత్వం నెలకొన్న తరువాతనే బ్రిటిష్ తరహా మధ్య తరగతి ఇండియాలో కూడ ఏర్పడటానికి అవకాశం కలిగింది. తొలుత వాణిజ్యరంగంలో ఆవిర్భవించిన మధ్యతరగతి తరువాత ప్రభుత్వ యంత్రాంగంలోను, పరిశ్రమల్లోను విస్తరిల్లింది.

## 8.2 మధ్య తరగతి - అర్ధవివరణ

'మధ్యతరగతి' అనే పదం సమాజమునందలి భౌతికవాద దృష్టిని బట్టి ఏర్పడినది. పారిశ్రామిక విప్లవం తరువాతపాశ్చాత్య సమాజంలో ఆర్ధికస్థితిని అనుసరించి ఉన్నత వర్గం, మధ్యతరగతి, పేదవర్గం అనే మూడు అంతవాలు ఏర్పడి స్థిరపడ్డాయి. ఈ భౌతిక ప్రపంచంలో ఆర్ధిక అసమానతలే సాంఘిక సంబంధాలకు మూలకాలైనాయి. ఉత్పత్తి సాధనాలు, ఆస్తులుకలిగిఉండుట అన్నే అంశం మాత్రమే ఒక వర్గం స్థాయిని నిర్ణయిస్తూ వుండేది. అటువంటి ఆధునిక సమాజంలో అగ్రవర్ణం లేదా ఉన్నత వంశం అనే విషయాలను బట్టి కాక సంపన్నత మాత్రమే ఒక వ్యక్తియొక్క సాంఘిక హోదాను తెలుపుతుంది. ఒక ధనవంతుని యాజమాన్యంలో పనిచేసే ఒక వ్యక్తి స్థాయి ఆ ధనవంతుని స్థాయి కంటె సహజంగానే తక్కువ వుంటుంది. కనుక ఆధునిక సమాజంలో సమాన ఆర్ధిక ప్రయోజనాలు కలిగిన వారంతా ఒక వర్గంగా ఏర్పడడం జరుగుతుంది. ఆయా వర్గాల జీవన ప్రమాణము, వృత్తి స్వభావం, సంపదలన్నీ బట్టి ఆ వర్గ ప్రజల సాంఘీక ప్రతిష్ఠ, అధికారము ఆధారపడి వుంటుంది.

## 8.3 పూర్వ భారత సమాజం

మధ్యయుగం వరకు హిందూ వర్ణవ్యవస్థలో సాధారణంగా క్షత్రియుల రాజ్యాధికారము యుద్ధ ప్రక్రియ,బ్రహ్మణులకు పౌరోహిత్యము, వైశ్యలకు వ్యాపారం, శూద్రులకు తక్కువ వృత్తులు కేటాయింపబడుతూ వచ్చాయి. శూద్రులలో చతుర్ధులు, పంచములు అనే రెండు తెగలున్నాయి. వీరిలో కూడ కాలక్రమేణ అనేక కులాలు ఏర్పడ్డాయి. ఆయా కులాలకు ప్రత్యేక వృత్తులు నిర్ణయింపబడినాయి. ఎవరి కులవృత్తులు వారు తప్పక చేయవలసి వచ్చేది. పారిశ్రామిక ప్రగతి వలనమార్పు చెందుతున్న పరిస్థితిలో కూడ ఈ పారిశ్రామిక రంగంలోను దానికి అనుబంధమైన ఇతర రంగాలలోను పెద్ద ఎత్తున ఉన్నత పదవులను, ఉద్యోగాలను అగ్రవర్ణాల వారే చేజిక్కించుకున్నారు. శూద్రులు కార్మికులుగా, బంట్రోతులుగా మిగిలిపోయారు.

## 8.4 బ్రిటన్‌లో మధ్యతరగతి

ఆంగ్లేయ ప్రభావం వల్లనే ఇండియాలో మధ్యతరగతి ఆవిర్భవించింది. బ్రిటన్‌లో కూడ ఆధునికయుగ ఆరంభం నుండే మధ్యతరగతి రూపొందింది. ఇంగ్లండుకు చెందిన వర్తకుల సంఘం ఈస్ట్ఇండియా కంపెనీగా రూపొంది పరిస్థితుల ప్రభావం వలన ఇండియాపై సార్వభౌమత్వం సాధించింది. ఈ రాజకీయాధికారంతో బాటు ఇండియా నుండి ఎడతేగక వచ్చే ధనరాసులు కంపెనీ వర్తకుల, ఉద్యోగుల జేబులు నింపాయి. వీరు ప్రత్యేక వర్గంగా తయారై భాగస్వామ్య కులీన వర్గాల గుత్తాధిపత్యాన్ని తొలగించారు. వాణిజ్య ప్రగతి వల్ల కలిగిన సంపద పారిశ్రామిక ప్రగతికి దోహదం చేసి ఇంగ్లండు సర్వతోముఖాభివృద్ధి చెందింది. వర్తకులు, కంపెనీ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు మొ॥ వారు మధ్యతరగతి వారుగా పరిగణింపబడినారు. క్రమంగా బ్రిటన్, దానితో పాటు బ్రిటిష్ సామ్రాజ్యంపై రాజకీయాధికారం ఈ 'బూర్జువా' ల చేతిలోనికి వెళ్ళిపోయింది.

## 8.5 నూతన మధ్యతరగతి ఆవిర్భావానికి కారణాలు

### 8.5.1 ఆంగ్లేయుల దృక్పథం

మానవతావారులైన కొందరు ఆంగ్లేయ మేధావులు, అధికారులు మరియు క్రైస్తవ మిషనరీలు కొంత వరకు భారతీయులను అభివృద్ధిపరచుట కొరకు తమ పాశ్చాత్య విజ్ఞానాన్ని, ఆంగ్ల విద్యను ప్రవేశ పెట్టారు. ఆధునికత జీర్ణించుకున్న భారతీయులు పాశ్చాత్య వ్యామోహంతో పరిపాలనలో తమకు తోడ్పడగలరని ఆంగ్లవిద్యను ప్రవేశపెట్టారు. దీనిని అందిపుచ్చుకున్న భారతీయులు ఉద్యోగులుగా, వర్తకులు, ఏజెంట్లుగా మారి మధ్యతరగతి వర్గంగాఏర్పడ్డాయి.

### 8.5.2 భారతీయుల దృక్పథం

విద్యావంతులైన భారతీయులు ఆంగ్లేయుల మేధాసంపదపై శక్తి సామర్ధ్యాలపై న్యాయదృష్టిపై విపరీతమైన ఆరాధనా భావం పెంచుకొని వారి వేషభాషలను అనుకరించి, వారి సంస్కృతిని ఆహ్వానించి, వారి విజ్ఞానాన్ని అలవచుకున్నారు. ఈ అవకాశాన్ని ఏర్పరచుకొన్ని వాని  మధ్యతరగతి వర్గంగా రూపొందారు.

### 8.5.3 సమాజ ఆధునికీకరణ

ఎవాంజికల్ ఉద్యమకారులు, రాజారామమోహనరాయ్ వంటి సంఘ సంస్కర్తలు బెంటింక్ సంస్కరణలను సమర్ధించారు. స్త్రీల పట్లవున్న దురాగతాలు, అన్యవిశ్వత మొ॥ ఆధునిక భావాలు కలిగించి వీటి నిషేధానికి పాటుపడ్డారు. ఆంగ్ల పాలనలో మార్పు చెందిన పరిస్థితుల వల్ల క్రొత్తగా సమాజంలో మధ్యతరగతి ఏర్పడింది.

### 8.5.4 విద్యారంగంలో ఆధునికీకరణ

మధ్యయుగములో చదువులు, వ్రాయుట, సులభగణితములకు మాత్రమే పరిమితమై వున్న విద్యావిధానం ఆధునికీకరణ వలన మార్పుచెంది, వివిధ శాస్త్రాలపై శాస్త్రీయ పద్ధతిలో రూపొందింపబడిన పాఠ్యగ్రంధాలు విద్యార్థులకు అందుబాటులోనికి వచ్చాయి. చరిత్ర, భూగోళం, ఆంగ్లభాష, భౌతిక, రసాయన శాస్త్రాలు పాశ్చాత్య విజ్ఞానాన్ని వెదజల్లాయి. ఈ ఆధునికతను మధ్యతరగతి వర్గం ఆయువుపట్టుగా ఉపయోగించుకున్నది.

### 8.5.5 మతదృక్పథంలో ఆధునికత

భారతదేశంలో నెలకొనివున్న అన్ని మతాలలోను మూఢవిశ్వాసాలు, ఆచారాలు వుండటం వల్ల, వీటిని సరిదిద్దటానికై హిందూ, ముస్లిం మత సంల్కరణలకై బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం, అలీఘర్ ఉద్యమం మొ॥నవి ప్రయత్నించాయి.క్రైస్తవ మిషనరీల ప్రచారమే హిందూమత పునరుద్ధరణకు దారి తీసింది. వీరు అన్ని మతాల సారాంశం ఒక్కటే అని 'మానవసేవయే మాధవసేవ' అన్ని ఆశయాన్ని ప్రకటించి ఈ లౌకిక విధానాన్ని జీర్ణించుకున్న నూతన వర్గమే మధ్యతరగతి వర్గీయం.

### 8.5.6 అర్థిక రంగంలో ఆధునికీకరణ

అర్థికరంగంలో ఆధునికీకరణ బ్రిటిష్ వారికి అనుకూలంగా రూపొందింపబడినది. రైతువారి విధానం ద్వారా రైతులకు వారిభూములపై ఆస్తి హక్కు కల్పించబడినది. కాని మితిమీరిన భూమిశిస్తుల మూలంగా ఋణ భారంతోను రైతులువ్యవసాయ కూలీలుగా మారినారు. పారిశ్రామిక విప్లవం తరువాత ఆంగ్లేయులు అవలంబించిన వాణిజ్య విధానం భారతీయ చేతి పరిశ్రమలను దెబ్బతీశాయి. భారతీయులు బ్రిటిష్ వారి తేయాకు, కాఫీ, నీలిమందు తోటలలో కూలీలుగా, బానిసలుగా మారినారు. అయితే 19వ.శ. ఉత్తరార్థంలో కొందరు భారతీయులు బ్రిటిష్‌వారి పరిశ్రమల్లో ప్రవేశించి మధ్యతరగతి వర్గంగా రూపొందారు.

### 8.5.7 రాజకీయ రంగంలో ఆధునికీరణ

బ్రిటిష్ ప్రభుత్వం పట్ల తమ అసంతృప్తిని, ద్వేషాన్ని 1857 తిరిగుబాటులో వ్యక్తం చేయటం, తరువాత కాలంలో చట్టబద్ధమైన కార్యక్రమైల ద్వారా మార్పు తేవటానికి అందోళనలు చేయటం మొ॥నవి ఆంగ్ల సంస్కృతి నుండి వచ్చినవే. దీనికై రాజకీయ సంఘాలను, సభలను, మహజిర్లను, వార్తపత్రికలను సాధనాలుగా వాడినారు. దీనికి బాగా స్పందించినవారు మధ్యతరగతి వర్గంవారు.

## 8.6 మధ్యతరగతి ఆవిర్భవానికి సాధనాలు

### (ఎ) ఆంగ్లభాష

1835 ఇండియాలో ఆంగ్లవిద్యను అధికారికంగా ప్రవేశపెట్టిన పిదప ఆంగ్లభాష దేశమంతటా శరవేగంతో వ్యామించినది. మధ్యతరగతి ప్రజలు దీనిని సాధనంగా ఉపయోగించుకొని తమ భావాలు పరస్పరం పంచుకోగలిగినారు. విద్యావంతుల భావఐక్యతకు, సంఘాల స్థాపనకు ఇంగ్లీషు భాష బాగా ఉపకరించినది.

### (బి) పాశ్చాత్య సంస్కృతి

ఆంగ్ల పాలన వల్ల, భాష వల్ల పాశ్చాత్య సంస్కృతి భారతదేశ మంతటా వ్యాపించింది. పాశ్చాత్యుల వేశ భాషలు, సాంప్రదాయలు, జీవన పర్ధితులు గొప్పవని మధ్యతరగతి ప్రజలు భావించినా ముఖ్యంగా వేషధారణలో, తలకట్టులో భారతీయ మధ్యతరగతి ప్రజలు ఆంగ్లేయులను అనుకరించినారు. హోటళ్ళు, క్లబ్బులు పాశ్చాత్య జీవన విధానాన్ని ప్రవేశపెట్టాయి. స్త్రీలు పాశ్చాత్య సంస్కృతిని అవలంబించారు.

### (సి) అచ్చుయంత్రాలు - వార్తాపత్రికలు

అచ్చుయంత్రాల ద్వారా పాశ్చాత్య విజ్ఞానమంతా గ్రంథస్థమై మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోనికి వచ్చింది. అచ్చుయంత్రాల విస్తృతి వల్ల వార్తాపత్రికలు వెలువడినాయి. పత్రికలు స్వదేశీ, విదేశీ వార్తలను ఎప్పటికప్పుడుఅందిస్తూ మధ్యతరగతి ప్రజల సామాజిక సృహ, రాజకీయ చైతన్యాన్ని పెంచినది.

### (డి) రవాణా సౌకర్యాలు

అంగ్లేయులు తమ స్వార్ధం కొరకే ప్రవేశపెట్టినప్పటికి రైళ్ళు, బస్సులు, తంతితపాలా సౌకర్యాలు దేశంలో ఆధునిక నాగరికతను వేగంగా, పటిష్టంగా నెలకొల్పింది. అధునాతంగా కనిపెట్టబడిన యంత్రాలు, సాధనాలు వెనువెంటనేఇండియాలోనికి ప్రవేశించాయి.

## 8.7. ఇండియాలో మధ్యతరగతి

### 8.7.1 వాణిజ్య రంగంలో మధ్యతరగతి

1713లో మొగల్ చక్రవర్తి అయిన షాఆలమ్ ఆంగ్ల వాణిజ్య వస్తువులన్నింటిపై సుంకాలను రద్దు చేశాడు. ఈ చర్య భారత వాణిజ్య వర్గాన్ని దెబ్బతీసింది. 1757 తరువాత ఈస్ట్ఇండియా కంపెనీ రాజ్యాధికారమును కూడ కైవసం చేసుకోవడం ప్రారంభించిన వెనుక భారతీయ వాణిజ్య వర్గం క్రమేపి కైవసం చేసుకోవడం ప్రారంభించిన వెనుక భారతీయ వాణిజ్య వర్గం క్రమేపి ఏజంట్ల స్థాయికి దిగజారిపోయినది. వీరు కంపెనీ తరపున ఉత్పత్తిదారుల నుండి ముడిసరుకులప కొనుగోలు చేయసాగారు. ఆంగ్లేయులు వీరినే 'బనియాలు' అని పిలువసాగినారు. వీరే గుమాస్తాలుగాను, దుబాసీలుగాను వ్యవహరించేవారు. 1833లో బ్రిటిష్ ప్రభుత్వం ఈస్ట్ ఇండియా కంపెనీకి భారత వాణిజ్యంపై గల గుత్తాధిపత్యాన్ని తొలగించిన తరువాత వీరికి సొంతంగా వాణిజ్యం చేయగల వెసులుబాటు లభించింది. ఆనాటికి దేశంలో చట్టస్వామ్య పద్ధతి నెలకొని, అన్ని వర్గాలవారి ఆస్తిపాస్తులకు రక్షణ ఏర్పడింది. విద్యవకాశాలు మెరుగై సంఘసంస్కరణ ప్రారంభమైనది. భారతీయ వణిజులు మధ్యతరగతి వారుగా స్థిరపడ్డారు.

### 8.7.2 ఏజంట్లు, బ్రోకర్లు, మధ్యవర్తులు

కంపెనీ గుత్తాధిపత్యకాలంలో ఏర్పడిన భారతీయ ఏజంట్లు బ్రోకర్లు మధ్యవర్తులు వాణిజ్య కార్యకలాపాలాల్లోదోపిడీకి, అవినీతికి బాగా దోహదం చేశారు. అవినీతిపరులు, లంచగొండులు అయిన కంపెనీ ఉద్యోగులు తమ అవినీతికి ఏజంట్లను, మధ్యవర్తులుగా చేసుకున్నారు. ఏజంట్లు తమ తెలివితేటలు ద్వారా కంపెనీ ఉద్యోగుల జీతాలు నింపుతూ పనిలో పనిగా తీయకుండ ధనార్జన చేస్తుండేవారు. స్వయంగా అవినీతిపరులైన ఆంగ్ల ఉద్యోగులు భారతీయ మధ్యతరగతిఅవినీతిని గురించి తెలిసినప్పటికి విధిని ఖండించగల నైతికబలం కోల్పోయారు. ఈ విధంగా ఇండియాలో వాణిజ్య మధ్య తరగతి బలపడింది. వీరు తమ సంపాదనతో భూములు కొని వెనకటి కులీన వర్గాన్ని త్రోసివేశాయి.

### 8.7.3 వాణిజ్య వర్గం శక్తియుక్తులు

వాణిజ్య వర్గ సంపద పెరగటంతో బాటు వారి పలుకుబడి కూడ హెచ్చి, నిన్నుస్థాయి ప్రభుత్వఉద్యోగాలను కూడ వారీకైవసం చేసుకున్నారు. ఉదా. 1935లో కలకత్తా సుప్రీంకోర్టు బ్యారీలో 99 భారతీయులు ఉంటే వారిలో 96 మంది బెంగాలీ హిందువులు. ఈ 96 మందిలో 54 మంది వాణిజ్యవర్గం వారు. 28 మంది రైటర్లు, 10 మంది జమీందార్లు, 4 గుమాస్తాలు, 3 బ్యాంకర్లు. ఇదే స్థాయిలో బొంబాయి రాజధానిలో పార్సీలు, మద్రాసు రాజధానిలో బ్రాహ్మణులు ప్రాబల్యం వహించారు. వీరు తమ శక్తి యుక్తులను, పలుకుబడిని తమ వాణిజ్య హక్కులను పరిరక్షించుకోవడానికి, స్వేచ్ఛా వ్యాపాం అమలుచేశాయి.ఈ ఉద్దేశ్యాలతోనే ఇండియా కూడ ఇంగ్లండు మాదిరిగానే వర్తక సంఘల స్థాపన జరిగింది. కొన్ని రంగాలు పూర్తిగా ఆంగ్లేయుల చేతిలోనే ఉండేవి. ఉదా! నీలిమందు తోటలు పూర్తిగావారి ఆధిపత్యంలో ఉండేవి. ఇట్టి వారంతా తమ ఆర్థిక ప్రగతి భారతీ. వర్తక సముదాయ ప్రగతితో ముడిపడివుందని గ్రహించి వారి హక్కులను కూడ పరిరక్షిస్తూ వుండేవారు. వర్తకసంఘం ఒత్తిడిపైన దేశంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయి. బ్రిటిష్ పెట్టుబడి దారులే ఇండియాలో ఆధునిక పారిశ్రామికీకరణకు వున్నది వేశారు. భారతీయ వర్తక వర్గమే మధ్యతరగతి వర్గంగామారినది.

## 8.4. పారిశ్రామిక మధ్యతరగతి

పారిశ్రామిక విప్లవం వల్ల భారతదేశంలో కుటీర, చేతి పరిశ్రమలన్ని మూతపడ్డాయి. చేతివృత్తుల వారు గత్యంతరం లేక వ్యవసాయాన్ని ఆశ్రయించవలసి వచ్చింది. ఈ అవకాశం కూడ లేనివారు దొరల ఇళ్ళల్లలోను, ధనికుల ఇళ్ళల్లలోను పనివారు కుదిరాయి. తత్ఫలితంగా పాశ్చాత్య పద్ధతిలో ఇండియాలో పారిశ్రామిక మధ్య తరగతి వర్గం ఏర్పడినది. ఆంగ్లేరులు పారిశ్రామిక వృత్తి గౌరవం పెంచినారు.

## 8.5. పారిశ్రామికీకరణలో కంపెనీ ఉద్యోగుల పాత్ర

బ్రిటిష్ ప్రజలకు ఉపయోగపడే పరిశ్రమల్లో, తమ పెట్టుబడి పెట్టుటకు కంపెనీ యాజమాన్యం తన ఉద్యోగులకు అనుమతిని యిచ్చింది. కంపెనీ ఉద్యోగాలు నీలిమందు తోటలు మొదలగున పరిశ్రమలలో తమ ధనాన్ని పెట్టుబడిగా పెట్టారు. 1833లో ఈస్ట్ఇండియా కంపెనీ వారి గుత్తాధిపత్యం తొలగింపబడిన పిమ్మట బ్రిటిష్ పెట్టుబడిదారులు నీలిమందు, జనుము, పంచదార, తేయాకు, కాఫీ, పరిశ్రమలను నెలకొల్పడానికి ముందుకు వచ్చారు. క్రిమియా యుద్ధం తరువాత రష్యా నుండి జనుము దిగుమతి తగ్గిన ఫలితంగా ఇండియా జనుపనార పరిశ్రమ అభివృద్ధి పొందింది. ప్రైవేటు కంపెనీ పెట్టుబడుల ద్వారా రైల్వే నిర్మాణాన్ని ప్రోత్సహించింది. రవాణా సౌకర్యాల పెంపు వల్ల పారిశ్రామికీకరణ అభివృద్ధి చెందినది. దీనివల్ల దేశంలో దోపిడి విధానం పెరిగినప్పటికి భారతీయులకు ఉద్యోగావకాశాలు పెరిగాయి. సాంఘిక చలనం ప్రారంభమైనది.

**8.6. భారతీయుల పెట్టుబడులు**

ఆంగ్ల ప్రభుత్వం వారి వ్యతిరేక ధోరణికి కూడ తట్టుకుని కొంతమంది బెంగాలీలు, పార్సీలు తమ ధనాన్ని వివిధ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టటానికి సాహసించినారు. వీరు వస్త్ర పరిశ్రమను చేపట్టినారు. వీరి పెట్టుబడులే పారిశ్రామిక మధ్యతరగతి రూపొందటానికి నాంది అయినది. క్రమంగా భారతీయ పారిశ్రామికులు తయారైనారు. వీరి శక్తివంతమైన మధ్యతరగతిగా మారారు. ఆంగ్ల మధ్యతరగతి, వాణిజ్య మధ్యతరగతి వారితో కలిసి వీరు ఇండియా అంతరంగిక, విదేశీవిధానాలపై తమ ప్రభావాన్ని ప్రదర్శించసాగారు.

**8.7. యాజమాన్యపు ఏజన్సీ - మధ్యతరగతి**

వాణిజ్యం, పరిశ్రమలు పెరిగిన కొద్దీ ఇండియాలో ఆంగ్లేయుల పెట్టుబడులు కూడా అధికమైనాయి. ఈ పెట్టుబడిదారులు ఇండియాలోని వ్యతిరేక పరిస్థితులను తట్టుకొని విజయవంతంగా తమ వాణిజ్యాన్నీ, పరిశ్రమల నిర్వహింపగల యాజమాన్యపు ఏజన్సీల అవసరం ఏర్పడింది. ఫలితంగా ఇండియాలో కూడ జాయింట్ స్టాక్ కంపెనీలు స్థాపించబడ్డాయి. ఈ కంపెనీలకు సంబంధించి షేర్‌హోల్డర్లు, డైరెక్టర్లు మొదలగున వారు ప్రాబల్యం పొందారు. ఇలా ఇండియాలో క్రొత్తరకం వృత్తులు, ఉద్యోగాలు, వ్యాపారాలకు, అవకాశం లభించింది. కంపెనీ పాలనలో వాణిజ్య మధ్యతరగతిగా విదేశీ పెట్టుబడులకు ఏజంట్లుగా వ్యవహరించారు. ఈ విధానం ద్వారా సంపన్నులైన వారు తమ స్వంత కంపెనీలు పెట్టుకొని మరింత ప్రాబల్యం సంపాదిచారు. వీరే ఇండియాలో మధ్యతరగతి వారు అని చెప్పవచ్చు. బ్రిటిష్ మధ్య తరగతి వలనే వీరు కూడ రాజకీయు పలుకుబడి, ప్రతిష్ఠ సంపాదించారు. వీరు కాక మధ్యతరగతి భూస్వాములు, న్యాయవాదులు, వైద్యులు, ఉపాధ్యాయులు మొదలగునవి మేధావులు మరొక విధమైన మధ్యతరగతి వారు బలపడ్డారు.

**8.8. పరిపాలన - మధ్యతరగతి**

మధ్యతరగతి ఏర్పడటానికి వాణిజ్యాభివృద్ధి మాత్రమే కాక, బ్రిటిష్ న్యాయపాలన వ్యవస్థ, దేశ పరిపాలన వ్యవస్థ మొదలగునవి కూడ కారణాలు ఇవికూడ మధ్యతరగతి వారి సంఖ్యను అభివృద్ధి పరిచాయి. 1833 క్రింది ఉద్యోగాలలోభారతీయ ఉద్యోగుల సంఖ్యను అధికం చేశారు. ఆ విధ్య నేర్చినవారందరూ వకీళ్ళుగా వ్యవహరించటానికి అర్హులైనారు. క్రమంగా దేశంలో రాజకీయోధ్యమానికి న్యాయవాదాన్నీ అగ్రగాములైనారు.

**8.9. సాంఘిక మార్పులో మధ్యతరగతి**

నూతన వర్గం వారైన మధ్యతరగతి వారు సామాజిక వ్యవస్థ దృష్ట్యా కులమతాల విషయంలో అధునాతన దృక్పధాన్ని అలవరచుకున్నారు. కేవలం సాంఘిక వ్యవస్థకు చెందిన కులధర్మాలను, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన వ్యవహారాలను వేరు పరచి ప్రవర్తించటమే వీరు తెచ్చిన గొప్ప సాంఘిక మార్పు అన్ని కులాల వారు వర్తక సంస్థలలోను, పరిపాలన, ఉద్యోగాలలోను చేరసాగారు. దీనివల్ల కులతత్త్వాల ప్రాబల్యానికి లోనైన సమాజ వ్యవస్థలో గొప్ప సంచలనం బయలుదేరింది. సహపంక్తి భోజనాలు కులాంతర వివాహాలు చాలాకాలం జరగకపోయినా, ఇతర విషయాల పట్ల పట్టణ ప్రాంతాల్లోకులభేదాలు క్రమంగా సమిసిపోయాయి. మధ్యతరగతి వారి ప్రాబల్యం వల్ల ప్రాచీన కులీనవర్గము, భూస్వాములు తమ అధికారాలను, రాజకీయ హక్కులను పోగొట్టుకున్నారు.

మధ్యతరగతి ఆవిర్భావం వల్ల జీవన సౌకర్యాలలోను, జీవన విధానాలలోను గమనింపదగ్గ మార్పులు కలిగాయి. ఆంగ్లేయుల సహచర్యం కలిగినవారు గృహనిర్మాణంలోను, పరికరాల విషయంలోను వారి అభిరుచులను, పద్ధతులను అనుసరించసాగారు. కళ్ళజోళ్ళు, బల్లలు, కుర్చీలు, పింగాణీ సామాగ్రి, టీపాయిలు మొదలగునవి భారతీయులకు

పరిచయమయ్యాయి. పల్లకీలలో తిరగడం, కోచిబళ్ళను, గుర్రపు బళ్ళను పోషించడం, పలువురు పనివారిచే సేవ చేయించుకోవడం సాగించారు. వాణిజ్య వర్గానికి చెందిన మధ్యతరగతి వారు ధన సంపాదనయే తమ లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యాపారాన్ని, వృత్తిని ఎన్నుకోవడంలో వారు ఏ విధమైన సాంప్రదాయాలను పాటించలేదు. త్వరగా అధిక లాభాన్ని తెచ్చే వ్యాపారాలలో చురుగ్గా ప్రవేశించారు.

## 7.8. సంగ్రహంగా

'మధ్యతరగతి' అనే పదం ప్రముఖంగా ఆర్థికపరమైన భావన తరువాత దానిని సామాజికపరంగా భావించారు. ఈ మధ్య తరగతి అనే వర్గము భారతదేశానికి బ్రిటిష్‌వారు రాకమునుపే ప్రాచీనకాలం, మధ్యయుగంలో కూడ వుండినది. అయితే బ్రిటిష్‌వారి కాలంలో వచ్చిన ఆర్థిక, సామాజిక, రాజకీయ, పరిపాలన మార్పుల వల్ల క్రొత్త క్రొత్త ఉద్యోగ, ఉపాధి రంగాలు ఆవిర్భవించటం వల్ల నూతనంగా మరికొన్ని సమూహాలు మధ్యతరగతి వర్గంగా ఏర్పడ్డారు. వాస్తవానికి బ్రిటిష్ తరహా ముఖ్య తరగతి ఏర్పడిందని చెప్పవచ్చు. ఈ మధ్య తరగతి ఆవిర్భావానికి సమాజ ఆధునికీకరణకు వెంబడిగా వుందని చెప్పవచ్చు. ఇవే మధ్యతరగతి ఆవిర్భావానికి కారణాలు: ఆర్థికరంగ, విద్య అధునికత, సమాజ ఆధునీకత, మత దృక్పధ ఆధునీకత, రాజకీయ ఆధునికతలు కారణాలు కాగా, ఆంగ్లభాష, పాశ్చాత్య సంస్కృతి, అచ్చుయంత్రాలు, వార్తాపత్రికలు, రవాణా సౌఖ్యాలు మధ్యతరగతి ఏర్పడ్డానికి సాధనాలుగా సహకరించాయి. భారతదేశంలో బ్రిటిష్ వారి కాలంలో సాంప్రదాయకులుగా వచ్చి న్యాయవాదులు, ఉపాధ్యయులు, వైద్యులు, కవులు, వ్యాపారులు, వ్యాపారరంగంలో వచ్చిన ఏజంట్లు, బ్రోకర్లు, పారిశ్రామిక కార్మికులు, స్టాక్ ఎక్స్ఛంజ్ రంగాల వారు, పరిపాలనలో, సాంఘిక మార్పులో, మధ్యతరగతి వారు ఆవిర్భవించి సహజ అభివృద్ధికి తోడ్పడినారు.

## 7.9. మాదిరి ప్రశ్నలు

(I) ఈ క్రింది వానిలో 2 ప్రశ్నలకు సమాధనములు వ్రాయుము

1. 'మధ్యతరగతి'ని వివరించి మధ్యతరగతి ఆవిర్భవానికి కారణాలు తెలుపుము.
2. భారతదేశంలో బ్రిటిష్ వారి కాలంలో నూతనంగా ఆవిర్భవించిన మధ్యతరగతిని గూర్చి తెలుపుము
3. వివిధ నూతన రంగాలలో మధ్యతరగతి పాత్రను వివరించుము.

(II) ఈ క్రింది వానిలో 2 ప్రశ్నలకు సమాధానము వ్రాయుము

1. మత దృక్పధంలో మధ్యతరగతి ఆధునికత
2. పారిశ్రామిక మధ్యతరగతి.
3. సాంఘిక మార్పు - మధ్యతరగతి

## 7.10. ఉపయుక్త గ్రంథాలు


(1) A.R. Desai — Social Background of Indian Nationalism
(2) Sumit Sarkar — Modern India, 1885-1947
(3) A.S. Altekar — Hisotry & Village Communities in India
(4) Bipin Chandra — Modern India, NCERT
(5) Dr. B.R. Ambedkar Open University Text book.


Dr.J. Krishna Prasad Babu

పాఠం 9

# సాంఘిక, మత సంస్కరణోద్యమాలు

# బ్రహ్మసమాజం - రాజా రామ్ మోహన్ రాయ్

విషయ సూచిక

9.1. లక్ష్యాలు

9.2. ఉపోద్ఘాతము

9.3. సాంఘిక, మత సంస్కరణోద్యమాలకు కారణాలు

9.4. మతసంస్కరణోద్యమాలు

9.5. బ్రహ్మ సమాజం : రాజా రామ్మోహన్ రాయ్

9.5.1. బ్రహ్మసమాజ సిద్ధాంతాలు

9.5.2. సంఘ సంస్కరణలు

9.5.3. బ్రహ్మసమాజంలో చీలిక

9.5.4. ఆంధ్రలో బ్రహ్మసమాజం

9.6. సారాంశం

9.7. ప్రశ్నలు

9.8. ఉపయుక్త గ్రంథాలు

## 9.1. లక్ష్యాలు

ఈపాఠం అభ్యసించిన తరువాత విద్యార్థి క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

బ్రహ్మ సమాజంసిద్ధాంతాలను,భారతదేశసమాజానికిసమాజం చేసిన సేవలను తెలుసుకోగలగాలి.

సాంఘిక, మత రంగాల్లో సంస్కరణల కోసం బ్రహ్మ సమాజం చేసిన కృషిని వివరించగలగాలి.

సాంఘిక, మత రంగాల్లో రాజా రామ్ మోహన్ రాయ్ కృషిని విశ్లేషణ చేయగలగాలి.

## 9.2. ఉపోద్ఘాతము

19వ శతాబ్దిలో భారతదేశంలో అనేక సాంఘిక, మత సంస్కరణోద్యమాలు జరిగాయి. వాటివల్ల భారతదేశంలోసాంఘిక, మత, సాంస్కృతిక రంగాల్లో గొప్ప మార్పులు వచ్చాయి. ఆ ఉద్యమాలు భారతదేశంలోఆధునిక పరిస్థితులు నెలకొనడానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి, భారత స్వాతంత్రోద్యమానికి కూడా తోడ్పడ్డాయి. బ్రిటిష్ వారి పరిపాలన, క్రైస్తవ మిషనరీల మత ప్రచారం, ఆంగ్ల విద్య ఈ ఉద్యమాలకు ముఖ్యకారణాలు.

## 9.3. సాంఘిక, మత సంస్కరణోద్యమాలకు కారణాలు

బ్రిటిష్ పరిపాలన ఫలితంగా భారత సంస్కృతిపై పాశ్చాత్యభావాల ప్రభావం పడింది. క్రైస్తవ మత ప్రచారంచేయడానికి భారతదేశానికి వచ్చిన క్రైస్తవ మతప్రచారకులు పరోక్షంగా ఈ సంస్కరణోద్యమాలకు కారణమయ్యారు. వారునాటి సమాజంలో ఉన్న సాంఘిక, మత రంగాల్లో ఉన్న దురాచారాలను తీవ్రంగా విమర్శించారు. ఆ విమర్శలు దేశంలోని విద్యావంతులకు కనువిప్పు కలిగించాయి. ఆంగ్ల విద్య ద్వారా విద్యావంతులైన భారతీయులు పాశ్చాత్య దేశాల్లోని పరిస్థితులు తెలుసుకొని,

ఇక్కడ కూడా అటువంటి పరిస్థితులను నెలకొల్పాలని సంకల్పించారు.

అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందడానికి కొన్ని సంస్కరణలు తప్పకుండా అవసరమని ఆ రోజుల్లో మేధావులు కొందరు భావించారు. అందువల్ల సంస్కరణ ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. క్రమంగా పెంపొందుతున్న జాతీయఅభిమానం కూడా ఈ సంస్కరణలు రావడానికి తోడ్పడింది. దేశాన్ని గౌరవించేవారందరు, దేశంలో సాంఘిక, మత రంగాల్లోఉన్న దురాచారాలు అభివృద్ధినిరోధకాలని భావించి వారు సంస్కరణలను ప్రోత్సహించారు.

ఆంగ్లేయులవల్ల, తమ రాజకీయ స్వేచ్ఛను పోగొట్టుకొన్న భారతీయులు, కాలక్రమాన ప్రోత్సాహం లభించకపోవడయల్ల, అడ్డంకులు ఎదురవడం వల్ల, రానురాను తమ సంస్కృతీ ప్రాభవాలను విస్మరించసాగారు. ఈ పరిస్తితికి తోడు నాడు దేశంలో ప్రవేశించి విస్తరిస్తున్న పాశ్చాత్య సంస్కృతి, విద్య, నాగరకతలు, ముఖ్యంగా ఆంగ్ల భాష భారతీయతను మరుగున వేసింది. ఆంగ్ల విద్యాభ్యాసం చేసిన కొందరు భారతీయులు ఆంగ్ల మానస పుత్రులలాగా వ్యవహరించారు.

నాటికి 800 సంవత్సరాల క్రితంముస్లీం విద్వాంసుడైన అల్బెరూని, భారతీయుల అహంభావాన్ని, ఇతరుల నాగరికతా, సంస్కృతుల పట్ల వారికి గల అయిష్టతలను గురించి చేసిన ప్రస్తావన, 19వ శతాబ్దంలో కూడా భారతదేశంలో కొనసాగింది. కానీ ఆ శతాబ్దంలోనే లో ప్రవేశ పెట్టిన ఆంగ్ల విద్యావిధానం, భారతీయుల మనస్సులను వికసింపజేసి, యదార్థానికిప్రపంచ పోకడలకు సన్నిహితంగా తీసుకొని వచ్చింది. కొంత కాలం వరకు భారతీయులు పాశ్చాత్య విద్యతో బాటు ఫ్రాన్స్ దేశంలో వెల్లివిరిసిన హేతువాద ప్రభావాలలో ఉండిపోయారు. నాటి భారతీయ పునరుజ్జీవనోద్యమంనిజమైందనీ, కాన్ స్టాంటినోపిల్ నగర పతనం తర్వాత, ఐరోపాలో జరిగిన విప్లవాత్మకమైన ఉద్యమం కంటే తీవ్రమైందనీ, విస్తృతమైందనీసర్.జె.యన్. సర్కార్అభిప్రాయపడ్డాడు. కానీ 19 వ శతాబ్ది మధ్య సంవత్సరాల్లోవిదేశీ సంస్కృతీ, సాంప్రదాయాలను ఏవగించుకొనే, సనాతన పరుల ప్రచారం అధికమై, భారతీయులు నవీనతను శ్వీకరించక, మధ్యయుగానికి చెందిన మూఢ, అంధ విశ్వాసాలను నమ్మి కొనసాగించడానికిఇష్టపడ్డారు. ఆంగ్లేయులు భారతీయులను నమ్మించడానికి, మార్చడానికి చేసిన ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. అందుకుముఖ్య కారణం, ఆంగ్లేయులు తమ క్రైస్తవ మతాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టి, హిందూ మతాన్ని ధ్వంసం చేస్తారనే అనుమానం. ఆ రోజుల్లో ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన ఆధునిక రవాణా, వార్తా సౌకర్యాలుభారతీయులలో అనుమానాలను ఎక్కువచేశాయి.

కానీ కాలం గడిచి, 19వ శతాబ్ది ద్వితీయార్థ భాగం నాటికి, ఆంగ్ల విద్యాధికుల ప్రభావంతో సమసమాజం, స్త్రీ పురుషుల సమానత్వం, సమాన హక్కులకై భారత ప్రజలు ఆరాటపడ్డారు. ఫ్రెంచి తత్వవేత్తల హేతువాద ప్రభావాలవల్ల, సర్వమానవ సమానత్వం, వర్గరహిత ఆంగ్ల విద్య అధ్యయనం చేయడంవల్ల, వారికితత్వవేత్తలు, రాజనీతి పండితులైన వ్టోలే, రూనో, పాయినే, జేమ్స్ మిల్, జాన్ స్టువర్ట్మిల్ సిద్ధాంతాలు అవగాహన అయ్యాయి.

వెనక్కు ఒక సారి తిరిగి చూస్తే, హిందూ సమాజంతరతరాలుగా, తమలో కొనసాగుతున్న సాంఘిక దురాచారాలు, ఆనాటి యుగధర్మానికి ఎంత వ్యతిరేకమో తెలుసుకొని ఆరాటపడి, వాటి నుంచి బయట పడాలని ప్రయత్నించినట్లు తెలుస్తుంది. వారి ప్రయత్నాలకు ఛాందసుల నుంచి అడ్డంకులు ఎదురైనా, ఆంగ్ల విద్యాధ్యయనం చేసిన మేధావి వర్గం, ఆంగ్ల ప్రభుత్వం ప్రోత్సాహకాలు, రక్షణలూ లభించడంవల్ల 19వ శతాబ్దిలో భారతీయులు మేధావికాసం పొంది తమ జాతి పునరుజ్జీవితం కోసం, సంఘ సంస్కరణకు ప్రాధాన్యమిచ్చారు. నాటి సంఘంలో అతి హీనమైన సతీసహగమనం, ఆడ శిశువులను చంపడం, ప్రథమ సంతానాన్ని గంగానదిపాలు చేయడం, భ్రూణహత్య, కన్యాశుల్కాలు, వితంతువులపై ఆంక్షలు, స్త్రీ అవిద్య, బాల్య వివాహాలు, అంటరానితనం అనే దురాచారాలు విరివిగా ఆచరణలో ఉండేవి. వివేకంతో మేల్కొన్న భారతీయులు, సంఘ దురాచారాలను తొలగించడానికి, సాంఘిక సంస్కరణలను చేపట్టారు. గోపాలకృష్ణ గోఖలే"బెంగాల్ ఈనాడు ఏమి ఆలోచించి, ఆచరిస్తుందో, దేశంలోని మిగత ప్రాంతాలు రేపటి రోజున అవలంబిస్తారు"అన్నట్లు సాంఘిక, మత సంస్కరణరంగాల్లో ఆనాడు - బెంగాల్ దేశం ముందంజ వేసింది.

భారతీయుల్లో ఈ విధమైన పరిపక్వత, వికాసం కలగడానికి కారణం వారిలో ప్రధానంగానే జనించిన జాతీయతాభామ,

దేశభక్తి,జాతీయతా భావం నిజంగా అర్థవంతం కావాలంటే, అన్ని వర్గాల సహకారం పొందాలంటే మతంలో గానీ, సంఘంలోగానీ విభేదాలుండరాదని భారతీయ మేధావులు గ్రహించి, సాంఘిక, మత సంస్కరణోద్యమాలు చేపట్టారు. మతం,సంఘం, పద్ధతులు, అలవాట్లు, కాలాన్ని బట్టి మారాల్సి ఉంటుందని ప్రజలు గ్రహించారు.


మత సంస్కరణ అనే విషయం హిందువులకు కొత్తవిషయమేమికాదు.భారతదేశ చరిత్ర పరిశీలించినట్లయితే వేదకాలం నుంచి హిందూమతం సంస్కరణలకు లోనయినట్లు మనకు తెలుసు. వేదమతం నుంచి ఉపనిషత్తుల మతానికి, బౌద్ధ జైన మతాలకు మార్పులుగమనించడమైంది.తర్వాతకాలంలో ఇస్లాం మత ప్రభావంల్ల, హిందూమతంలో జ్ఞాన కర్మ మార్గాల స్థానంలో, అందరికీ అందుబాటైన, సులభ మార్గమైన భక్తి మార్గం ద్వారా మోక్షాన్ని పొందవచ్చుననే భావన కల్గి, మధ్యయుగ, శతాబ్దాల్లో, చైతన్యుడు, వల్లభాచార్యుడు, కబీర్, తుకారాం, గురునానక్, రామదాస్ వంటి భక్తులుప్రచారం చేశారు. ఆ రోజుల్లో ఇస్లాం మతం దాడి నుంచి రక్షించుకోవడం కోసం సరళమై, సంస్కరించిన హిందూ మత పద్ధతులు, 19వ శతాబ్దంలో క్రైస్తవ మత వ్యాప్తి అరికట్టడం కోసం, తమ మతస్తులకు మతంలో విశ్వాసం సన్నగిల్లకుండా ఉండటంకోసం హిందూ మత సంస్కరణోద్యమానికి పూనుకొన్నారు. వీరు మత పద్ధతుల్లోని ఛాందన పురాతన పద్ధతులను తొలగించి, మతం మానవుడికి అందుబాటులో ఉండి, అతని ఆధ్యాత్మిక ఔన్నత్యానికి దోహదం చేసే విధంగా, ధానాలను రూపొందించి ప్రచారం చేశారు. ఎవరి మతంపై వారికి విశ్వాసం, సడలకుండా ఉండాలనీ, మతం మానవత్వాన్ని కలిగి, మానవ సేవ ద్వారా, మాధవ సేవ చేయించాలనీ, మతంద్వారా మానవుడు రాజకీయ ప్రయోజనాలను కూడా పొందాలనీ, నాటి మతకర్తలు ప్రబోధించారు. అనీబిసెంట్, భారతదేశఉద్యమాలను గురించి ప్రస్తావిస్తూ, 'భారతదేశంలో ఏ ఉద్యమమైనా, చకచకగా జరగాలంటే మతంతో ముడి పెట్టాలి' అని పేర్కొన్నది. జాతీయతా భావన ధ్యేయం స్వరాజ్య సాధన కాబట్టి, తమలో లోపాలను, విభేదాలను తొలగించుకొని, సంఘటితంగా కృషి చేయడానికి భారతీయులు, మత-సాంఘికసంస్కరణలు అమలు జరిపారు. సూక్ష్మంగా పరిశీలిస్తే, పునరుజ్జీవనోద్యమానికి, ప్రాచీన భారతీయ సాహిత్య అధ్యయనం, ఆంగ్ల విద్య, సాహిత్య ప్రభావం, జాతీయతాభావాలు, విదేశీయులు భారతీయ సంస్కృతినిఅణచివేయడానికి పాటించిన విధానాలకు వ్యతిరేకత, ముఖ్య కారణాలుగా కన్పిస్తాయి. క్రైస్తవ మత ప్రచార, ప్రలోభాల్లో భారతీయులు పడకుండా చేయడానికి వారికి మతంపై విశ్వాసంఅధికమయ్యేటట్లు చేయడానికి పురుజ్జీవనోద్యమ కాలంలోభారతీయులు,క్రైస్తవుల మతప్రచార విధానాలనుఅనుకరించారు. మత ప్రచారం మతాభివృద్ధికి ఆవశ్యకమని హిందువులు గ్రహించి, ఆచరణలో పెట్టారు.

## 9.4. మతసంస్కరణోద్యమాలు

## 9.5. బ్రహ్మ సమాజం : రాజా రామ్మోహన్ రాయ్ (1772-1833)

19 శతాబ్దినాటి సంఘ సంస్కర్తలలో రాజా రామమోహన్ రాయ్ అగ్రగణ్యుడు. 19వ శతాబ్ది భారత పునర్జీవనోద్యమానికి రామ్మోహన్ పితామహుడు, యుగకర్త,ప్రవక్త. ఇతడు సంస్కృతం, పర్షియన్, అరబ్బీ, ఆంగ్లంతోసహా 12భాషలు అభ్యసించాడు. వేదాలు, ఉపనిషత్తులు, ఖురాన్, బైబిల్, బౌద్ధ, జైన మత గ్రంధాలు చదివి, అందులోని మత సిద్ధాంతాలను ఆకళింపు చేసుకొన్నాడు. ఆధ్యాత్మిక విజ్ఞానం పొందడానికి, కాశీలో హిందూ వేదాంతాన్ని, పాట్నాలో ఖురాన్ గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. బైబిల్ లోని యూదు, క్రైస్తవ మత సిద్ధాంతాలను చక్కగా ఆకళింపు చేసుకొన్నాడు. ఈ విధంగా సాధించిన విజ్ఞానంవల్ల ఆయన 'ప్రాక్పశ్చిమ, ఆలోచనా విధానాల సమ్మేళనానికి ప్రతినిధి' అనే పేరు పొందాడు. రాయ్ ఆనాటి సమాజంలో ఉన్న దురాచారాలను సంస్కరించాలని కోరుకొన్నాడు. ప్రజలలో హేతుబద్ధమైన శాస్త్రీయ దృక్పథాన్ని, స్త్రీ పురుషుల సమానత్వాన్ని, మానవతా విలువలను పెంచడానికి నిరంతరం కృషి చేశాడు.విద్వాంసుడు, బహుభాషా కోవిదుడేగాక, ఆంగ్ల విద్యాపారంగతుడైన రాయ్, వివిధ మతాలను గురించి క్షుణ్ణమైన పరిజ్ఞానం కలవాడు. తులనాత్మకంగా మతాలను గూర్చి పరిశోధించిన వ్యక్తి. భారతీయ సంస్కృతిపైప్రభావంపాశ్చాత్య ప్రసరించగా, ఉద్భవించిన నవయుగ వైతాళికుడుగా, రామమోహన్‌రాయ్ కీర్తిగడించాడు. అప్పటికే దేశంలో క్రైస్తవ మత ప్రచారకుల కార్యకలాపాలు విరివిగా సాగుతున్నాయి. మిషనరీలతో సంభాషణలు జరిపి, క్రైస్తవ

మతాన్ని గురించి తెలుసుకొన్నాడు. అన్ని మతాల బోధనలను పోల్చి చూడగా, అతడి సునిశిత మేధాశక్తికి, హిందూ మతం వేటికీ తక్కువ కాదనే భావన కల్గింది. హిందూ మతం కాదని, ఇతర మతాలను స్వీకరించవలసిన అగత్యం లేదని తీర్మానించాడు. కాని ఒక విషయంలో అతడికి హిందూమతం పట్ల అసంతృప్తి, బాధ కల్గించాయి. అనాటి హిందూ మత పద్ధతులు, సనాతనుల ఆధ్వర్యంలో పరమ ఛాందసంగానూ, మూఢ, ఆంధ విశ్వాసాలతోనూ కూడుకొని ఉండేవి. తమ నిజమైన సంస్కృతిని హిందూ మతస్తులుగుర్తించలేకున్నట్లు గ్రహించాడు. హిందూ మతతత్వాన్ని అర్థం చేసుకోవలెనన్న వేదాలనే గాక ఉపనిషత్తులను పఠించాలన్నాడు.




### 9.5.1. బ్రహ్మ సమాజం

1814లో కలకత్తాలో స్థిరపడిన రామ మోహన్ రాయ్ విద్యావంతులైన యువకుల సహకారంతో ఆత్మీయ సభను స్థాపించాడు. అభివృద్ధి నిరోధకాలుగా ఉన్నసనాతనుల నుండి హిందూమతాన్ని బయటకు లాగి, సంస్కరించి, నిర్జీవంగా ఉన్న మతాన్ని సజీవంగా చేయాలని సంకల్పించి, అందుకోసం 1815 లో మొదటిగా 'ఆత్మీయ సభ'ను స్థాపించి, 1828 నాటికిదానిని'బ్రహ్మ సమాజం'గా మార్చాడు.తరవాత 1828లో ఇది బ్రహ్మ సభగా మారింది. అన్ని మతాల వారు ఎట్లాంటి పూజ పురస్కారాలలేకుండా ప్రార్థనలు జరుపుకోవడానికి, బ్రహ్మ మందిరాన్ని నిర్మించాడు. బ్రహ్మ సమాజం పరిశుద్ధమైన అస్థిత్వాన్ని బోధించే, హిందూ సంఘ సంస్కరణలకు వేదికగా, పునాదిగా రూపుదిద్దుకొంది.

క్రైస్తవ మత ప్రచారకుల హిందూ మత వ్యతిరేక ఉద్యమము చేసిన కొన్ని విమర్శలను సహృదయంతో స్వీకరించాడు. ఏ మత పద్ధతి అయినాబాగుంటే,ఆచరణ యోగ్యమైతే దాన్ని ఆచరించవచ్చు అనే భావన కల్గినరాయ్, కొన్ని క్రైస్తవ మత పద్ధతులను బ్రహ్మ సమాజంలో ప్రవేశ పెట్టాడు. ఎవరి విమర్శలనూ లక్ష్య పెట్టలేదు. బ్రహ్మ సమాజ స్వచ్ఛమైన అస్తిత్వాన్ని ప్రచారం చేసింది.

### 9.5.2. బ్రహ్మసమాజ సిద్ధాంతాలు

1. ఏకేశ్వరోపాసన - సర్వ ప్రపంచానికి మూలం దేవుడొక్కడేననీ, బహుదేవతారాధన అర్థరహితమని అన్నాడు. అట్లాంటి భగవంతుని ఆరాధించడానికి యజ్ఞయాగాదుల వంటి కర్మకాండలు అవసరంలేదనీ, బ్రహ్మ అనే ఈశ్వరుని మానసికంగా ఆరాధిస్తే చాలనీ చాటాడు.

2. విగ్రహారాధన అవసరం లేదన్నాడు. భగవంతుడు నిరాకారుడు కాబట్టి విగ్రహాలను ఆరాధించరాదు అని ప్రబోధించాడు. విగ్రహారాధన మూలంగా అనవసరమైన జగడాలుజరుగుతాయన్నాడు.

3. భగవంతుని ధ్యానించడం భక్తి మార్గంగా, భజనలు చేయడం, వారాంతపు ప్రార్థనలు ప్రోత్సహించాడు.మధ్య యుగం భక్తి ఉద్యమ మహాపురుషులైన కబీర్, నానక్, తులసీదాస్, తుకారాంల మాదిరి ఇతడు కూడాఅతి తేలికైన ఆరాధనా పద్ధతిని బోధించాడు.

4. కుల వివక్షత లేదా వర్ణ బేధాలను ఖండించాడు.

5. పరమత సహనం, విశ్వ మానవ సౌభ్రాతృత్వాలను బోధించాడు.

6. కర్మకాండ, మూఢ విశ్వాసాలు మత భేదాలకు మూలమన్నాడు.

7. పాస్తృత్య విద్య, విజ్ఞానాన్ని స్వీకరించాలన్నాడు.

రామమోహనరాయ్ సిద్ధాంతం,నిర్మలమైన మనస్సుతో,భక్తితత్పరతలతో చేసిన ధ్యానం సత్ఫలితాలను,మోక్షాన్ని ప్రసాదించగలదు. గాయత్రీ మంత్రోపాసన వీరికి ప్రీతి పాత్రమైంది. బ్రహ్మ సమాజ పద్ధతుల ప్రచారం కోసం ఒక వేదాంత కళాశాలను స్థాపించి, 'సంవాద కౌముది' అనే పత్రిక ద్వారా ప్రచారం సాగించాడు. దీనికి పోటీగా సనాతన హిందూ ధర్మ సభ కార్యదర్శి రాధాకాంతదేవ్ 'సమాచార చంద్రిక'స్తాపించాడు. రామమోహన్ రాయ్ ఉద్దేశ్యంలో మతం ధ్యేయం, మానవుని ఉన్నతితో బాటు, సంఘం, దేశం ప్రగతిని కాంక్షించాలి. బ్రహ్మ సమాజ సభ్యులుగా ఉన్న ఆనందమోహన్ బోస్, సురేంద్రనాధ్ బెనర్జీలు జాతీయతా భావంతో ప్రముఖ నాయకులైనారు.

'రాజా' బిరుదు

ఢిల్లీ పాదుషా రెండో అక్బర్ వల్ల రాయ్'రాజా' బిరుదును పొందాడు. పాదుషా రాయబారిగా ఆంగ్ల చక్రవర్తిని కలిశాడు. 1833 లో బ్రిస్టల్ నగరంలో మరణించాడు.

### 9.5.3. సంఘ సంస్కరణలు

నూతన ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రవేశపెట్టడానికి, సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి, స్త్రీ జనోద్ధరణకు,ఆధునిక విద్యావ్యాప్తికి అవిరళంగా కృషిచేశాడు.రాజారామ్ మోహన్ రాయ్, మత సంస్కరణతో బాటు సంఘ సంస్కరణలు చేపట్టాడు. సంఘంలో ఘోర దురాచారమైన సతీసహగమనాన్ని మాన్పించడానికి, ఆంగ్ల గవర్నర్ జనరల్ విలియం బెంటిక్ తో సహకరించి, 1829 లో చట్ట పరంగా, సతీ సహగమనాన్ని నిషేధించజేశాడు. బహుభార్యత్వాన్ని, బాల్య వివాహాలను, శిశుహత్యలను కూడా నిరసించాడు. 1835లో విలియం బెంటింక్, ఆధునిక ఆంగ్ల విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడంలో రాజా రామ మోహన్ రాయ్ అందించిన సహకారం ప్రశంసనీయమైంది. భారతీయులలో మధ్య ఛాందస భావాలు పోయి, ప్రపంచపు పోకడలు, వృద్ధి చెందుతున్న విజ్ఞానాన్ని తెలుసుకోడానికి ఆంగ్ల భాషాధ్యయనం అవసరమని గ్రహించి, విలియం బెంటింగ్, మెకోలేతో సహకరించి, ఆంగ్ల విద్యను భారతదేశంలో ప్రవేశ పెట్టించాడు. రామ మోహన్ రాయ్ మత, సాంఘిక కార్యకలాపాల్లో అతడికి, ద్వారకానాధ టాగూర్,దేవేంద్రనాథ్ టాగూర్ వంటి మేధావులు సహకరించారు.బ్రహ్మ సమాజం పైన, రామమోహన్ రాయ్ పైన విమర్శలు లేకపోలేదు. ముఖ్యంగా ప్రాచీన సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను వదలివేయడం, క్రైస్తవ మత పద్ధతిలో వారాంత ప్రార్థనలు, వేషధారణలో పాశ్చాత్యులను అనుకరించడంఆ విమర్శలలో ముఖ్యమైనవి.

రామమోహన్ రాయ్ హిందూ మతానికి చేసిన ముఖ్యమైన సేవ మత ఔన్నత్యాన్ని గురించిన ప్రచారం. ఈ విషయంలో అతడు మిషనరీల పద్ధతిని అవలంబించాడు. నిర్జీవమైపోతున్న హిందూ మతాన్ని సంస్కరించి, విశ్వాసాన్ని, బలాన్ని చేకూర్చాడు. రాయ్ గొప్ప రచయిత, పత్రికా సంపాదకుడు. సంబంధకౌముది, 'మిరాత్-ఉల్-అక్బార్' (Mirat-ul- Akhbar) అనే పత్రికలను స్థాపించడంతోపాటు 1825లో ఒక వైదిక కళాశాలను స్థాపించాడు. ఇంగ్లీష్, బెంగాలీలోను సరళమైన భాషలో అనేక గ్రంధాలను, వ్యాసాలను ప్రచురించాడు. అలాగే 1820లో 'జీసస్ బోధలు' (Precepts of Jesus),శాంతి సంతోషాలకు మార్గం (Guide to

peace and Happiness) అనే గ్రంథాలను ప్రచురించాడు రాయ్. విలియమ్ ఆడమ్ అనే బాప్టిస్ట్ మతాచార్యుడు రాయ్ ఏకేశ్వరవాదాన్ని స్వీకరించాడు.

రాయ్ ఉద్యమాన్ని అరికట్టడానికి సనాతనులు రాధాకాంత దేవ్ నాయకత్వంలో 'ధర్మసభ'అనే సంస్థను నెలకొల్పారు. 'సమాచార చంద్రిక'అనే దినపత్రికను ఆరంభించి బ్రహ్మసమాజాన్ని విమర్శించే వ్యాసాలు అందులో ప్రచురించసాగారు. ఆ వ్యాసాలను ఖండిస్తూ సంవాదకౌముదిలో ప్రతి విమర్శలు వచ్చేవి. ఈవిధంగా బ్రహ్మసమాజం - ధర్మసభల వాదవివాదాలు బెంగాల్ రాష్ట్రమంతటా ప్రచారమయ్యాయి. వివిధ వర్గాలవారు,కులాలవారు,ఈ వివాదంలో పాలుపంచుకున్నారు.రాయ్ స్వయంగా విమర్శలతోపాటు బెదిరింపులను ఎదుర్కొన్నాడు.

ఇంగ్లాండ్ లోని బ్రిస్టల్ నగరంలో 1833 లో రాయ్ మరణంతో కలకత్తాలోని బ్రహ్మసమాజం కొంత స్తబ్ధమైనా, ద్వారకానాధ టాగూర్ సమకూర్చిన కొద్ది నిధులతో కొనసాగింది. రామచంద్ర విద్యానాగీశుడనే పండితుడు సమాజం ప్రార్థనాసమావేశాలను నిర్వహించేవాడు. అయితే తొలి స్ఫూర్తిని సమాజం కొంతవరకు కోల్పోయింది. ప్రార్థనామందిర వేదిక నుంచి అవతారమూర్తులను గురించి ప్రసంగాలు చేయడం కూడా మొదలైంది. సమాజానికి ఒక నియమావళిగానీ, సభ్యత్వ నమోదు గానీ లేకపోవడంఒక లోపమైంది.

### 9.5.4. బ్రహ్మసమాజంలో చీలిక

1838లో దేవేంద్రనాథ్ టాగూర్ బ్రహ్మసమాజాన్ని స్వీకరించి సమాజానికొక నూతన చైతన్యాన్ని సమకూర్చాడు. రామ్మోహన్ రాయ్ తర్వాత 1839 నాటి నుంచి బ్రహ్మ సమాజం దేవేంద్రనాథ్ టాగూర్ అద్వర్యం కింద నడిచింది. 1839లో ఆయన నెలకొల్పిన తత్వ బోధిని సభ ప్రముఖులను ఆకర్షించింది. ఆయన 'తత్వబోధనసభ'ను ఏర్పరచి, 'తత్త్వ బోధిని'అనే వేదాంత పత్రికను ప్రారంభించాడు. సమాజ సూత్రాలను క్రోడీకరించి 'బ్రహ్మధర్మం'అనే గ్రంధాన్ని వెలువరించాడు. దేవేంద్రనాథ్ నాయకత్వంలో, బ్రహ్మ సమాజం శాఖలు బెంగాల్లో చాలా చోట్ల ఏర్పడ్డాయి. అందులో చాలా మంది యువకులు సభ్యులయ్యారు. దేవేంద్రనాథ్, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. వితంతు వివాహాల నిషేధాన్ని వ్యతిరేకించాడు. కుల నియమాలను సడలించాలని వాదించాడు. దేవేంద్రనాథ్ మత విషయాలకు ప్రాముఖ్యత ఇవ్వగా బ్రహ్మ సమాజంలోని యువకులు కేశవ చంద్రసేన్ నాయకత్వంలో సంఘ సంస్కరణలకోసం కృషి చేశారు. వీరు సంఘ సంస్కరణలు లేనిదే మత సంస్కరణలు, సాధ్యం కాదని నమ్మారు.

సత్ప్రవర్తన, జ్ఞాన సముపార్జన, ప్రార్థనలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చి, ప్రచారాన్ని పట్టించుకోలేదని,సంఘసంస్కరణ అంశాన్ని కూడా పట్టించుకోలేదని,సమాజాన్ని సనాతన పద్ధతిలో నడిపాడని ఆయనపై విమర్శలు వచ్చాయి. ఫలితంగా సమాజం, దేవేంద్రనాథుని అధ్వర్యాన అది బ్రహ్మ సమాజంగానూ, ఆయన ప్రధాన శిష్యుడు కేశవ చంద్రసేన్ నాయకత్వాన అఖిల భారత భారత వర్షీయబ్రహ్మ సమాజంగా చీలింది.

కేశవ చంద్రసేన్ క్రీ.శ. 1838లో బెంగాల్లో కాయస్త కుటుంబంలో జన్మించాడు. యువకుడు, ఉత్సాహవంతుడు, మంచి వక్త అయిన కేశవ చంద్రుడు బ్రహ్మధర్మాన్ని దేశ వ్యాప్తం చేయడంలో మంచి కృషి చేశాడు. ఇతడి ప్రోత్సాహంవల్ల, మహారాష్ట్రలో డాక్టర్ ఆత్మారాం పాండురంగ 'ప్రార్థనా సమాజాన్ని' స్థాపించాడు. ఇతడు స్థాపించిన నవ విధాన్ బ్రహ్మసమాజ్, క్రైస్తవ, బౌద్ధ, ఇస్లాం పవిత్ర మత గ్రంథాలను జీర్ణించుకొని, సమాజ్ ప్రార్థనా గీతాలతో 'శ్లోక' అనే గ్రంథాన్ని వెలవరించాడు. 1861లో 'ఇండియన్ మిర్రర్'అనే పత్రికను స్థాపించాడు. సంఘ సంస్కరణలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి, 1872 లో ప్రభుత్వంతో చట్టం చేయించి, బాల్య వివాహాలపై ఆంక్షలు విధింపజేశాడు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాడు. మద్యపాన నిషేధానికి అవిరళ కృషి. చేశాడు. దేశంలో విస్తృతంగా సంచరించి, మత ప్రచారంతోబాటు, సంఘ సంస్కరణ ఆవశ్యకత గుర్తింపజేశాడు. 1872లో జరిగిన ఒక సంఘటన బ్రహ్మసమాజంలో మరొక చీలికకు కారణమైంది. ఆ సంవత్సరం జరిగిన తన కుమార్తె వివాహాన్ని హిందూ సంప్రదాయానుసారం జరిపించాడు కేశచంద్రసేన్. వదువుకుగానీ, వరునికిగానీ వివాహవయస్సు రాకుండానే జరిగిన

ఈ వివాహం బ్రహ్మసమాజం ఉద్యమించి తెచ్చిన దేశీయ వివాహ చట్టాన్ని ఉల్లంఘించింది. దీనిపై విమర్శలు వచ్చింది. వైదికసంప్రదాయంగా వివాహం జరిపి, తన ప్రచారానికి, ఆదర్శాలకు విరుద్ధంగా వ్యవహరించివిమర్శకు లోనయ్యాడు ఫలితంగా సమాజంలో చీలిక వచ్చి, పండిత శివనాథ శాస్త్రి ఆధ్వర్యాన సాధారణ బ్రహ్మసమాజ మేర్పడింది. ప్రార్థనా సమాజ్ మహిళా విభాగంలో పండిత రమాబాయి విశేష కృషి చేసింది.అయితే ప్రార్థనా సమాజం విస్తృతంగా వ్యాపించలేదు. మద్రాసు రాష్ట్రంలోని బ్రహ్మసమాజ శాఖలు కొన్ని ప్రార్థనా సమాజ్ పేరుతో వ్యవస్థీకృతమైనాయి. ఆంధ్రదేశం కోస్తా ప్రాంతంలో ప్రార్థనా సమాజ్ కొంతవరకుప్రాచుర్యం పొందింది.శివనాథశాస్త్రి ప్రచారం ఫలితంగా, ఆంధ్ర ప్రాంతంలోబ్రహ్మసమాజము రాజాదరణ, ప్రజాదరణ పొందింది. పిఠాపురం రాజు సమాజ పోషకుడయ్యాడు.

### 9.5.5. ఆంధ్రలో బ్రహ్మసమాజం

1878 మన్నవ బుచ్చయ్య పంతులు అనే ఆంధ్రుడు మద్రాస్ లో బ్రహ్మ సమాజం చేరడమే గాక, చాలా మందిని సభ్యులుగా చేర్పించాడు. బుచ్చయ్య పంతులు శిష్యుడైనరఘుపతి వేంకట రత్నం నాయుడు, బ్రహ్మసమాజాన్ని ఆంధ్రలో ముమ్మరంగా ప్రచారం చేశారు. బ్రహ్మధర్మాన్ని బోధించడమే గాక, దేశంలోని యువత, తమ మత ధర్మాన్నిభారతీయ సంస్కృతిని గౌరవించే విధంగా చేశాడు. నిమ్న జాతుల ఉద్ధరణకు ఎంతో కృషి చేశాడు. ఈయన పై గల ఇష్టత వల్ల పిఠాపురం రాజా అనేక సంస్థలకు భారీ విరాళాలివ్వడమేగాక, కాకివాడలో బ్రహ్మ మందిరం, అనాధ శరణాలయాలు ఏర్పరచేందుకు సహకరించాడు. వీరి నిస్వార్థ సేవానిరత, ధర్మనిష్ట, భక్తిపూరిత కర్మయోగాన్ని గుర్తించి ఆయనను 'బ్రహ్మర్షి' అని పిలిచేవారు.

బ్రహ్మ సమాజ సిద్ధాంతం కోసం కృషి చేసిన మరొక ఆంధ్రుడు, కందుకూరి వీరేశలింగం పంతులు. వీరి కృషిరాజమండ్రి ప్రాంతాల్లో విస్తృతంగా జరిగింది. వీరేశలింగం గారు తమ కృషిని ముఖ్యంగా స్త్రీ విద్యను ప్రోత్సహించడం వితంతుపునర్వివాహాలకు, అనాథలను ఆదుకోవడం, అస్పృశ్యతా నివారణకు కేంద్రీకరించాడు. అందుకై ఆయన 'వివేకవర్ధిని' మాస పత్రికనుఉపయోగించాడు. హితకారిణి సభ, బ్రహ్మసమాజ సభలను తన కార్యక్రమాలకు కేంద్రంగా ఉపయోగించాడు. మత సంస్కరణలతో బాటు, దేశభక్తి ప్రోత్సహించి సర్వతామాన్యత చెందారు.

సమాజంలో పాతుకొనిపోయిన దురాచారాన్ని వ్యతిరేకించే ఉద్యమాన్ని బ్రహ్మసమాజం చేపట్టింది. బాలికలకు విద్య, వితంతు వివాహం, బహుభార్యత్వ నిషేధం, వ్యసనాల నిర్మూలన మొదలైన అంశాల్ని చేపట్టి సమాజాన్ని సంస్కరించేప్రయత్నం చేసింది.

### 9.6.సారాంశం

భారతీయులు బయటి ప్రపంచంతో సంపర్కం లేకుండా ఏకాంత వాసంలోజీవిస్తున్నారని 11వ శతాబ్ది చరిత్రకారుడు ఆల్బెరూని రాశాడు. 19వ శతాబ్ది వరకుఇంచుమించు అదే పరిస్థితి భారతదేశంలో కొనసాగింది. 19వ శతాబ్దిలో ఆధునిక - ఆంగ్ల విద్యావ్యాప్తితో పాశ్చాత్య దేశీయుల తత్త్వసూత్రాలు, జీవన విధానం తెలిసిరావడంతో భారతీయుల వైఖరిలో మౌలికమైన మార్పు రాసాగింది. బ్రిటిష్వారి సాంగత్యం మూలంగా హేతువాదం, వ్యక్తి శ్రేయోవాదం, భౌద్ధిక స్వేచ్ఛ వంటి తాత్విక మార్గాలను ఒంటబట్టించుకున్న భారతీయులు తమ సామాజిక, మతపరమైన వ్యవస్థలు, ఆచారాలను ఆ కోణాల్లో పరిశీలించసాగారు. ఈ నూతన దృక్పథం కారణంగా శతాబ్దాలుగా మనుగడలో ఉన్న సిద్ధాంతాలు, సంప్రదాయాలు, సమాజంలో ప్రబలి ఉన్న ఆచార వ్యవహారాలు, వాటిలోని సహేతుకత గురించి పునరాలోచన చేయసాగారు. ఈ పునరాలోచన ఫలితంగా మతసంస్కరణకోసం ప్రయత్నాలు, సాంఘిక సంస్కరణోద్యమాలు వచ్చాయి. మొదట బెంగాల్లోను, తరవాత పశ్చిమ భారతదేశంలోను, తదితర ప్రాంతాల్లోను వచ్చిన ఈ సంస్కరణోద్యమాలు భారతీయుల జీవన విధానాన్ని మార్చివేశాయి. భారతీయ పునరుజ్జీవనోద్యమంగా అభివర్ణితమయ్యే ఈ పరిణామాలకు ఆద్యుడు రామమోహన్ రాయ్. రాయ్ బ్రహ్మసమాజమును స్థాపించి భగవంతుడు

ఒకడే,ఆయన విశ్వమంతటా వ్యాపించి ఉన్న బ్రహ్మ స్వరూపుడు,భగవంతుడు నిర్గుణుడు, నిరాకారుడు,అందువల్ల ఆయనను విగ్రహరూపంలో ఆరాధించరాదు,భగవంతుని దృష్టిలో మానవులందరు సమానులే అని బ్రహ్మసమాజం ముఖ్య సూత్రాలను ప్రకటించాడు.

### 9.7. ప్రశ్నలు

1. రాజా రామ్ మోహన్ రాయ్ జీవితాన్ని, సంఘ సంస్కరణకు ఆయన చేసిన సేవలను గణుతి చేయండి.

2. బ్రహ్మ సమాజం సిద్ధాంతాలను వివరించి, సమాజానికి అది చేసిన సేవలను తెలియజేయండి.

3. ప్రార్ధనా సమాజ్ ప్రధానఆశయాలేమిటి?

4. ఆంధ్రప్రాంతంలో జరిగిన సంస్కరణోద్యమానికి వీరేశలింగం పంతులు, రఘుపతి వెంకటరత్నం నాయుడు చేసిన కృషిని అంచనా వేయండి.

### 9.8.ఉపయుక్త గ్రంధాలు

1.A.S.Altekar : History of Village Communities in India
2 A.R.Desai :Social Background of Indian Nationalism
3 B.R.Ambedkar : Castes in India
4.Bipan Chandra : Modern India
5.Majumdar, R.C : Advanced History of India, Vols. III IV
6.Majumdar, R.C :Three Phases of India%µ%s Struggle for Freedom
7.Percival Spear :History of India, Vol. II
8. P.Thomas : Hindu Religion, Customs and Manners
9. Sumit Sarkar : Modern India 1885-1947
10. PN.Chopra, BN Puri, MN Das :A Social, Cultural and Economic History of India
11. K.K.Datta :Renaissance, Nationalism and Social Changes in Modern India
12. W.C.Smith : Islam in Modern History
13. Kenneth W.Jones : The Cambridge History of India Vol III SocialBackground of Indian Nationalism
14. ఝాన్సీలక్ష్మి పాటిబండ, : భారతదేశ చరిత్ర - సంస్కృతి, ద్వితీయ భాగం, వైదేహి. అల్లాడి తెలుగు అకాడమీ ప్రచురణ
15. వైదేహి. అల్లాడి : భారతదేశ స్వాతంత్రోద్యమ చరిత్ర (1885-1947)

Dr. B. వాణి

పాఠం 10

# ఆర్య సమాజం - స్వామిదయానంద సరస్వతి

విషయ క్రమం


10.1. లక్ష్యాలు

10.2. ఉపోద్ఘాతము

10.3. ఆర్య సమాజం

10.4. దయానందుని ముఖ్య బోధనలు

10.4.1. శుద్ధి ఉద్యమం

10.4.2. గోరక్షఉద్యమం

10.4.3. ఆర్య సమాజంలో చీలికలు

10.5. సారాంశం

10.6. ప్రశ్నలు

10.7. ఉపయుక్త గ్రంథాలు


## 10.1. లక్ష్యాలు

ఈ పాఠం అభ్యసించిన తరువాత విద్యార్థి క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

బ్రహ్మసమాజ సూత్రాలను అవగాహన చేసుకోవాలి.

దయానంద సరస్వతి ముఖ్య బోధనలు విశ్లేషణ చేయగలగాలి.

శుద్ధి ఉద్యమం, గోరక్ష ఉద్యమం ఉద్దేశాలను అర్థం చేసుకోగలగాలి.

## 10.2. ఉపోద్ఘాతము

బ్రహ్మసమాజం కల్గించిన ఉత్తేజంవల్ల, దేశంలో వివిధ ప్రాంతాల్లో, బహు సంస్కరణోద్యమాలు ప్రారంభమయ్యాయి. వాటిలో బహుళ ప్రజాదరణ పొంది, అధిక ప్రభావము కనబరచిందిగా ఆర్యసమాజాన్ని పేర్కోవచ్చు. ఈ సమాజ స్థాపకుడు స్వామి దయానంద సరస్వతి అనే గుజరాతీ బ్రహ్మణుడు.

స్వామి దయానందుని తొలిపేరు మూలశంకర్. ఈయన గుజరాత్లోని మోర్వి దగ్గర టంకారా గ్రామంలో1824లో జన్మించాడు. చిన్నప్పటి నుంచి విగ్రహారాధనపై అతనికి నమ్మకం లేదు. చిన్ననాటినుంచి ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండేవాడు. భగవంతుని ఉనికిని గురించి తెలుసుకోవాలనే తపన ఉండేది. ఫలితంగా భౌతిక దృష్టి తగ్గి ఆధ్యాత్మిక చింతన వృద్ధి చెందింది. వివాహంతలపెట్టిన తల్లిదండ్రుల మాట మన్నించక, తన 22వ ఏట ఇల్లు వదలి ముక్తి మార్గాన్వేషకుడై వెళ్ళాడు. అనేక పుణ్యతీర్థాలు సందర్శించి, ఎంతో మంది పండితులను, సన్యాసులను కలిసి, సత్యశోధన కోసం ప్రయత్నించి చివరకు పుర్ణానంద సరస్వతీ స్వామి వద్ద సన్యాసాశ్రమం స్వీకరించి, యోగాభ్యాసన ద్వారా ప్రయత్నించాడు. 1860-63 మధ్య, మధురలోని విరజానందుడు అనే అంధ సన్యాసివద్ద, వేదాంగాలు, ధర్మశాస్త్రాలు, స్మృతులు అభ్యసించాడు. ఈ దశలో మతం గురించి కొన్ని నిశ్చితమైన విశ్వాసాలను ఏర్పరుచుకొన్నాడు.విరజానందుడు వద్ద శిష్యరికం చేసి సత్యాన్వేషణలో కృతకృత్యుడయ్యాడు.ఆర్యధర్మం ద్వారా ప్రజాసంక్షేమానికి, దేశ శ్రేయస్సుకు పాటుపడాలని నిశ్చయించాడు.

ఆర్య సమాజం ద్వారా హిందూ మతాన్ని, సంఘాన్ని ఉద్ధరించి, సేవచేయాలని ఆశించిన దయానందుడు, తాను

కనుగొన్న సత్యాలను వివరించి, 'సత్యార్థ ప్రకాశ'అనే గ్రంథం వెలువరించాడు. ఆర్య సమాజకులకుఈ గ్రంథం వేము ప్రామాణికం. ఆర్య సామాజికులు పాటించవలసిన ధర్మాలన్నింటిని దయానందుడు సత్యార్థ ప్రకాశికలో ప్రచురించాడు. ఈ గ్రంథాన్ని అనేకభాషల్లోకి అనువదించారు.దయానందుడు ఇంకా వేద భాష్య భూమిక, వేదభాష్యఅనే గ్రంథాలను రచించాడు.

### 10.3. ఆర్య సమాజం

1875లో దయానంద సరస్వతిఆర్యసమాజ్ ని స్థాపించాడు. 1876లో లాహెరీర్లో ఈ సమాజం తన కార్యక్రమాలను ప్రారంభించింది. తన భావాలను ప్రచారం చేయడానికి అతడు విస్తృతంగా పర్యటించాడు. బ్రహ్మసమాజం విదేశీ పాశ్చాత్య సంస్కృతి ప్రేరణగా రాగా, ఆర్య సమాజం దేశీయ వేద సంస్కృతి మూల ప్రేరణగా ఏర్పడింది. ప్రాచీన దేశీయ మతసంస్కృతుల పునరుద్ధరణ కోసంకృషి చేసిన ఆర్య సమాజాన్ని భారత జాతీయ వాద తొలిపొంగుగా అభివర్ణించారు ఎ.ఆర్ దేశాయ్.

### 10.4. దయానందుని ముఖ్య బోధనలు

మతబోధనలు : 1. భగవంతుడు ఒక్కడే, 2. విగ్రహారాధన, బహుదేవతారాధన కూడదు, 3. వేదాలు విశ్వవిజ్ఞానానికి మూలం, 4. సంస్కారం, సత్ప్రవర్తనవల్ల మోక్షసాధన కలుగుతుంది. 5. వర్ణధర్మం వేద సమ్మతం కాదు, జాతిభేదాలు ఉండకూడదు. 6. విగ్రహారాధన అవసరం లేదు. 7. వితంతు వివాహాలు, స్త్రీ విద్య నిషిద్ధాలు కావు, 8. అస్పృశ్యత, బాల్య వివాహాల వంటి దురాచారాలు శాస్త్ర సమ్మతం కావు అని ప్రబోధించాడు. ఇతర ప్రముఖ సంస్కర్తలవలె దయానందుడు కూడా సంఘ సంస్కరణలకోసం కృషి చేశాడు. స్త్రీ జనోద్దరణకు నిమ్న జాతుల అభివృద్ధికై ఆర్య సమాజం ఎంతో కృషి చేసింది.



#### 10.4.1. శుద్ధి ఉద్యమం

ఆర్యసమాజ్ సూత్రాలలో ముఖ్యమైన మరొక అంశం 'శుద్ధి' సంస్కారం. ప్రలోభాలకు లోనైగానీ, ఇతర బలమైన కారణాలవల్ల ఇతర మతాల్లోకి మారినవారు 'శుద్ధి' సంస్కారం ద్వారా తిరిగి హిందూమతంలో చేరవచ్చని ఆర్యసమాజ్ ప్రతిపాదించింది.క్రైస్తవ, ముస్లిం మతాలలో చేరిన హిందువులను తిరిగి హిందూ మతంలో చేర్చుకోవడానికి ఆర్య సమాజం, 'శు ద్ధి'అనేఉద్యమాన్ని ప్రవేశపెట్టింది.ఈఉద్యమం ద్వారామతం మార్చుకొన్నవారిని తిరిగి వైదిక మతంలో చేర్చుకోవడం జరిగింది. దయానందుడువేదాలను,మతాన్ని అభిమానించాడు. వేదాలు దైవ సాక్షాత్కారం కల్పించడమే గాక, మానవ జాతి కళ్యాణానికి అవసరమైన విజ్ఞానం కలిగిన విజ్ఞానసర్వస్వాలు అన్నాడు. 'వేదాలలో లేనిది విశ్వంలో లేదు' అని ప్రబోధించాడు.ఆర్యసమాజం వైదిక మత ప్రచారానికై ఏర్పడిన సంఘం.వేదమార్గం సత్యజ్ఞానంతో కూడినది. సత్యమార్గం పై భగవంతుని దరికి చేరుస్తుంది. వేదాన్ని అన్ని కులాలవారు, స్త్రీ పురుషులు అందరు అధ్యయనం చేయవచ్చు. ప్రతి ఒక్కరు అసత్యాన్ని వదలి సత్యాన్ని, చెడును

వదిలి మంచిని, స్వీకరించాలి అన్నవి కొన్ని ఆర్య సమాజ సిద్ధాంతాలు.మానవులంతా ఒక్కటే. కులాలు కృత్రిమాలు. మానవులందరు పరమేశ్వరుని బిడ్డలు. వారందరు సర్వమానవ శ్రేయస్సుకు పాటుపడాలి. 'విగ్రహారాధన వేద సమ్మతం కాదు'అనే సూక్తులు కూడా ఆర్య సమాజ ప్రవక్తవే. 'వేదాలకు తిరిగి వెళ్లాం' (%డ్ధుఎఆ్ శ్ ష్ర్రవ ఎవఝం%) అనేది దయానందుని ముఖ్య సందేశం. వేదకాలం నాటి సంస్కృతిని భారతీయులు మళ్లీ పాటించాలనీ, ఆనాడు ఇప్పుడున్న కుల వ్యవస్థ, అస్పృశ్యత, బాల్య వివాహాలు మొదలైన దురాచారాలు లేవని దయానందుడు వాదించాడు.

## 10.4.2. గోరక్షఉద్యమం

ఆర్య సమాజం వారు 'గోరక్ష'ఉద్యమాన్ని కూడా నిర్వహించారు. ఆర్య సమాజ సిద్ధాంతాల ప్రాచుర్యానికై లాలాహంస్ రాజ్, పండితగురుదత్, లాలా లజపతిరాయ్ లు గణనీయమైన సేవలను అందించారు. లాహోర్ పట్టణంలో దయానందుని జ్ఞాపకార్థమై ఏర్పడిన పాఠశాల కాలక్రమంగా అభివృద్ధి చెంది దయానంద్ ఆంగ్లో వైదిక్ (%ణ.ూ.ఎ. జశీశ్రీశ్రీవస్త్రవ%) కళాశాలగా ఏర్పడింది.

## 10.4.3. ఆర్య సమాజంలో చీలికలు

1892లో ఆర్య సమాజంలో చీలికలు ఏర్పడ్డాయి. పండిత గురుదత్, శ్రద్ధానందస్వామి, దేవరాజ్ నాయకత్వంలో ఏర్పడిన వర్గంవారు వైదికోద్ధరణం, బ్రహ్మచర్య, గురుకుల విద్యా ప్రచారం, శాకాహారం వంటి ఆదర్శాలకు ప్రాముఖ్యం ఇచ్చారు. రెండో వర్గం వారికి లాలాశయనదాస్, లాలా లజపతిరాయ్ నాయకత్వం వహించారు. వీరు ముఖ్యంగా సంఘ సంస్కరణలను చేపట్టారు. ఆధునిక విజ్ఞానం, ఆంగ్ల విద్య ద్వారా ప్రాచీన భారతీయ వేద సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేశారు. ఆర్య సమాజం భారతదేశంలో ధార్మిక రాజకీయ నైతిక జాగృతిని కలిగించి, ప్రజల్లో జాతీయ భావాలు వికసించడానికి తోడ్పడింది. ఆర్య సమాజం, మనదేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈనాటికీ ఉంది.

హిందూ మతోద్ధరణకుప్రచారం ముఖ్యమని దయానందుడు విశ్వసించాడు. ఆర్య సమాజ శాఖలు, కార్యకర్తలు ప్రచారం వల్ల పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్తాన్, గుజరాత్ లో హిందూ మతం బలాన్ని, తేజాన్ని పుంజుకోగలిందింది.ఆర్యసామాజికులకు దయానందుడు 'దశ సూత్ర నియమావళి'ఆచరించమని నిర్దేశించాడు.వేదాల ఆధారంగా హిందూ మత ఆచరణంగానిప్రచారం గాని జరపాలి.

దయానందుని ఆర్య సమాజం సంఘసేవకు అత్యంత ప్రాధాన్యమిచ్చింది. క్షామనివారణకార్యక్రమాలలో సామాజికులు శ్రద్ధగా పాల్గొనే వారు.పురుషులతో పాటు స్త్రీలు విద్యనభ్యసించాలని, విద్యార్థనలో ఎట్లాంటి విభేధాలుండరాదని, స్త్రీ విద్య వ్యాప్తి చెందిన నాడుగానీహిందూ సంఘం పురోగమించ జాలదని ప్రబోధించాడు. దయానందుడు క్రీ.శ. 1823 ఇహలోకాన్ని వదిలాడు.

అంటరానితన నిర్మూలనంలోనూ,కులతొలగించడంలోనూ, స్త్రీ విద్యా వ్యాప్తికి, బాల్య వివాహాల రద్దుకు, వితంతు పునర్వివాహాలకుకృషి చేసింది.దయానందుడు దేశభక్తి, జాతీయతా భావాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చాడు. హిందూ జాతి సమైక్యతముఖ్యమని నమ్మి, సంఘంలోని వ్యత్యాసాలనుక్షీణించడానికి సమాజం ద్వారా కృషి చేశారు. మతం బాధ్యత, ప్రజల ధర్మక, నైతిక, ఆధ్మాత్మిక, నైతిక జాగృతిని సాధించడం అని విశ్వసించాడు. ఆధునిక భారతదేశ నిర్మాతగా, భారతదేశ ప్రజల ఆధ్యాత్మిక ఉన్నతికి కృషి కనినవాడుగానూ, ప్రజల్లో దేశం పట్లా అకుంఠత దీక్షను, దేశభక్తిని రగిల్చిన వారొలేనందుడు ప్రధానమైన వ్యక్తిగా డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ప్రశంసించారు.భారతీయ పునరుజ్జీవనోద్యమ నాయకుల్లో, ఒక ప్రత్యేకత కల్గి, ఉన్నత శిఖరాలనధిరోహించిన వ్యక్తిగా, దయానందుణ్ణి అరవింద యోగి ప్రస్తుతించాడు.

వైదిక కర్మలను పాటించడం, పురాణాల్లో వచ్చిన వ్యాఖ్యానాల వెనక ఉన్న వైదికవ్యవస్థలను నిర్మించడం సమాజము విధి అని దయానందుడు భావించాడు. జన్మ ప్రాతిపదికగావర్ణాన్ని నిర్ణయించడాన్ని దయానందుడు తిరస్కరించాడు. వేదాలను అందరూ అధ్యయనం చేయవచ్చని, బహుదేవతారాధనకు మారుగా సర్వశక్తిమంతుడైన భగవంతుడినొక్కడినే పూజించాలని ఆయన ఉపదేశం. బాల్య వివాహాల్ని తిరస్కరించిన దయానందుడు యువతియువకులకు 16-25 సంవత్సరాలు వివాహ వయస్సుగా నిర్ణయించాడు. వితంతువులు, విధురులూ (భార్య గతించినవారు) పునర్వివాహం చేసుకోవడాన్ని సమ్మతించలేదుగానీ, సంతానంనిమిత్తమై వివాహం చేసుకోవడాన్ని, వేద సమ్మతమైన 'నియోగ' పద్ధతి పాటించడాన్ని దయానందుడు సమర్థించాడు. ఆర్యసమాజ్ చేపట్టిన మరొక ముఖ్య కార్యక్రమం - దేశంలో ప్రకృతి సంబంధమైన ఉపద్రవాలు వచ్చినప్పుడుసేవా కార్యక్రమాన్ని చేపట్టడం. ఆర్యసమాజ్ ఆధునిక వ్యాప్తికోసం దయానంద ఆంగ్లో-వేదిక్ పాఠశాలల్ని నెలకొల్పింది. అయితే ఆర్య సమాజ్లోని ఒక వర్గం మాత్రం ప్రాచీన సంప్రదాయాలను అనుసరిస్తూ హరిద్వార్లో గురుకుల విద్యాలయాన్ని నెలకొల్పింది.

## 10.5. సారాంశం

బ్రహ్మసమాజం కల్గించిన ఉత్తేజంవల్ల, దేశంలో వివిధ ప్రాంతాల్లో, బహు సంస్కరణోద్యమాలు ప్రారంభమయ్యాయి. వాటిలో బహుళ ప్రజాదరణ పొంది, అధిక ప్రభావము కనబరచింది ఆర్యసమాజము.ఈ సమాజ స్థాపకుడు స్వామి దయానంద సరస్వతి. హిందూ సమాజంలోని దురాచారాలను ధైర్యంగా వ్యతిరేకించాడు. ఏకేశ్వరోపాసనను ప్రచారం చేసాడువిగ్రహారాధనను ఛాందసత్వాన్ని, వర్ణ వ్యవస్థను, అస్పృశ్యతను ఖండించాడు. సాంఘిక సంస్కరణలను సమర్ధించాడు. మహిళాభ్యుదయాన్ని సమర్థించాడు. బాల్య వివాహాలను రద్దు చెయ్యాలని కోరాడు. వితంతు పునర్వివాహాన్ని సమర్ధించాడు. దయానంద సరస్వతి రాసిన భాష్యం 'సత్యార్థం ప్రకాశిక' పంజాబ్ లో హిందూ మతానికి అవసరమైన శక్తిని పెంపొందించింది. దయానంద్ తన సందేశాన్ని సామాన్య ప్రజానీకంలో ప్రచారం చేసాడు. ఆయన సందేశం వైజ్ఞానిక వర్గానికి మాత్రమే పరిమితం కాలేదు. జాతీయ, సాంఘిక, మత రంగాల్లో భారతదేశ సమైక్యతను సాధించాలనే ఆశయాలతో 'శుద్ధి' ఉద్యమాన్ని ప్రారంభించాడు. హిందూ సమాజ ద్వారాలను క్రైస్తవులకు, ముస్లింలకు తెరిచాడు.దయానంద సరస్వతి హిందూ మతాన్ని, సంస్కృతిని గాఢాగా సమర్ధించాడు. మన దేశంలో గోసంరక్షణకు, దయానంద సరస్వతి చాలా కృషి చేసాడు.స్వామి దయానంద సరస్వతి, ఆయన సహచరుల కృషి ఫలితంగా సాంఘిక సంస్కరణలకు, జాతీయవిద్యకు చాలా ప్రచారం లభించింది.

## 10.6. ప్రశ్నలు

1. సాంఘిక, మత సంస్కర్తగా దయానంద సరస్వతి పాత్రను అంచనా వేయండి.
2. సాంఘిక, మత సంస్కరణ ఉద్యమానికి ఆర్యసమాజం చేసిన సేవలను వివరించండి.
3. దయానంద సరస్వతి బోధనలేవి?

## 10.7. ఉపయుక్త గ్రంధాలు


1. A.S.Altekar : History of Village Communities in India
2 A.R.Desai :Social Background of Indian Nationalism
3 B.R.Ambedkar : Castes in India
4. Bipan Chandra : Modern India
5. Majumdar, R.C : Advanced History of India, Vols. III IV
6. Majumdar, R.C :Three Phases of India%µ%s Struggle for Freedom
7. Percival Spear :History of India, Vol. II

8. P.Thomas : Hindu Religion, Customs and Manners
9. Sumit Sarkar : Modern India 1885-1947
10. PN.Chopra, BN Puri, MN Das :A Social, Cultural and Economic History of India
11. K.K.Datta :Renaissance, Nationalism and Social Changes in Modern India
12. W.C.Smith : Islam in Modern History
13. Kenneth W.Jones : The Cambridge History of India Vol III Social Background of Indian Nationalism
14. ఝాన్సీలక్ష్మి పాటిబండ్ల, : భారతదేశ చరిత్ర - సంస్కృతి, ద్వితీయ భాగం, వైదేహిఅల్లాడి తెలుగు అకాడమీ ప్రచురణ

Dr. B. వాణి

పాఠం 11

# రామకృష్ణ పరమహంస - రామకృష్ణ మిషన్ - దివ్యజ్ఞాన సమాజం

విషయ క్రమం


11.1. లక్ష్యాలు

11.2. ఉపోద్ఘాతము

11.3. రామకృష్ణ పరమహంస

11.4. స్వామి వివేకానంద

11.5. రామకృష్ణ మిషన్

11.6. ప్రార్థన సమాజ్

11.7. దివ్యజ్ఞాన సమాజం - అనీబిసెంట్

11.8. పార్శీలలో సంస్కరణోద్యమం

11.9. సిక్కులలో సంస్కరణోద్యమం

11.10. సారాంశం

11.11. ప్రశ్నలు

11.12. ఉపయుక్త గ్రంథాలు


## 11.1. లక్ష్యాలు

ఈపాఠం అభ్యసించిన తరువాత విద్యార్థి క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

దివ్యజ్ఞాన సమాజంసిద్ధాంతాలను,భారతదేశసమాజానికిఅనిబీసెంట్ చేసిన సేవలను తెలుసుకోగలగాలి.

సాంఘిక, మత రంగాల్లో సంస్కరణల కోసం శిక్కులు చేసిన కృషిని వివరించగలగాలి.

సాంఘిక, మత రంగాల్లో స్వామి వివేకానంద, రామకృష్ణ మిషన్ల కృషిని విశ్లేషణ చేయగలగాలి.

## 11.2. ఉపోద్ఘాతము

సాంఘిక, మత రంగాలలో దివ్యజ్ఞాన సమాజం, స్వామి వివేకానంద, రామకృష్ణ మిషన్ లు మరియు ప్రార్థనా సమాజం విశిష్ట సేవలందించాయి. అలాగే పార్శీలు, శిక్కులు తమ తమ మతాలను సంస్కరించేందుకు కృషి చేయడం జరిగింది. వాటి కృషి ఫలితంగా సమాజంలోని అనేక లోపాలను తొలగించు కొనేందుకు అవకాశము ఏర్పడింది.

## 11.3. రామకృష్ణ పరమహంస (1833-1886)

రామకృష్ణ పరమహంస క్రీ.శ. 1833లో బెంగాల్ రాష్ట్రంలోని కామర్పూర్ గ్రామంలో జన్మించాడు. ఆయన అసలు పేరు గదాధరుడు. చిన్ననాటినుంచి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండేవాడు. ఇతని సోదరుడు రామకుమార్, కలకత్తాలో దక్షిణేశ్వర కాళీ దేవాలయానికి అర్చకుడు. అన్నవద్ద విద్యాభ్యాసానికి చేరిన రామకృష్ణుడికి, విద్యాభ్యాసానికి బదులు ఆధ్యాత్మిక చింతన పెరిగింది. రామకుమార్ ఆరోగ్యం క్షీణించడంవల్ల గదాధరుడు ఆలయ అర్చకుడయ్యాడు.

అర్చకుడుగా పనిచేస్తున్న గదాధరుడికి, అద్వైత వేదాంతం, వైష్ణవ భక్తి మార్గాలు, మహమ్మదీయ మతసూత్రాలు బాగా అలవడ్డాయి. బ్రహ్మ సమాజ ఉపాసనా పద్ధతి కూడా అవలంబించాడు. వీటి ఫలితంగా ఆయనలో కొన్ని నిర్దిష్ట విశ్వాసాలు

అంకురించాయి. కాలక్రమంగా పరిణతి చెందిన గదాధరుడు లౌకిక బంధాలను వదులుకొని సన్యాసిగా మారి రామకృష్ణ పరమహంస అయ్యాడు. భగవంతుడు ఒక్కడే. ఆయన సర్వాంతర్యామి, అన్ని మతాలు భగవంతుని చేరడానికి ఏర్పడిన మార్గాలని ప్రబోధించాడు. భగవంతుడు ప్రతి వ్యక్తిలో ఉన్నాడని, మానవసేవ ద్వారా భగవంతుని సేవించాలని బోధించాడు. ఇతర సంస్కర్తలలాగా రామకృష్ణుడు విద్యావంతుడు కాడు. బెంగాలీ తప్ప అతనికి ఇతరభాషలు తెలియవు. గ్రంథాలను, సిద్ధాంతాలను పట్టించుకోలేదు. సత్ప్రవర్తన సాధనకు ప్రాముఖ్యం ఇచ్చాడు. రామకృష్ణుడు చాలా నిరాడంబరంగా జీవించాడు ఆయన బోధనలు పండితులను, పామరులను కూడా ఆకర్షించాయి. భారతదేశపు ఆధ్యాత్మిక సంపదపట్ల విశ్వాసం కలిగించడానికై, కృషి చేసిన మహనీయులలో రామకృష్ణుడు ప్రముఖుడు. తన విశ్వాసాలను ప్రపంచమంతటా వ్యాపింపజేయటానికి తన శిష్యుడైన వివేకానందునకు ఆ బాధ్యతను అప్పగించి, క్రీ.శ. 1886లో మరణించాడు.



### 11.4. స్వామివివేకానంద (1863-1902)

భారతీయ సంస్కృతి గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన వారిలో వివేకానందుడు అగ్రగణ్యుడు. ఆయన క్రీ.శ. 1863లో కలకత్తా నగరంలో జన్మించాడు. ఇతని తొలిపేరు నరేంద్రనాథ్ దత్. కలకత్తాలోని హిందూ కళాశాలలో విద్యను అభ్యసించి, 1884లో పట్టభద్రుడయ్యాడు. తండ్రి మరణానంతరం ఘోరమైన దారిద్ర్యాన్ని అనుభవించవలసి వచ్చింది. విద్యాభ్యాసం జరుగుతున్న కాలంలో బ్రహ్మ సమాజంతో పరిచయం ఏర్పడి, మత, మతేతర గ్రంథాలు చదవడంవల్ల భగవంతుని అస్తిత్వంపై సందేహం కలిగింది.

ఈదశలో రామకృష్ణ పరమహంసతో పరిచయం ఏర్పడింది. దీంతో నరేంద్రుడు గొప్ప వేదాంతిగా, ఆస్తికుడుగామారాడు. సన్యాసాశ్రమం స్వీకరించి వివేకానందుడయ్యాడు. తన జీవితమంతా రామకృష్ణ పరమహంస తత్త్వాన్ని వ్యాపింప జేయడానికై ఎనలేని కృషి చేశాడు.

1886లో రామకృష్ణుని మరణానంతరం దక్షిణేశ్వరంలోని ఆయన ఆశ్రమ నిర్వహణ బాధ్యతను స్వీకరించాడు. 1893లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన ప్రపంచ మతాల సమావేశానికి (%ఞఖతీశ్రీఋఖఎవత్ శీట =వశ్రీఅస్త్రఆశీఅం%) భారతదేశ ఆధ్యాత్మిక ప్రతినిధిగా హాజరయ్యాడు. ఇతర వక్తలలాగా స్వంత మత ప్రాశస్త్యాన్ని మాత్రమే తెలియజేయక, హిందూ మత ఔన్నత్యంతోపాటు వేదాంత తత్త్వాన్ని, సర్వమత సమానత్వాన్ని గురించి ప్రసంగించాడు. సర్వ మానవాళిని సహోదర భావంతో చూడగలిగిన, భారతీయ స్వామి వివేకానంద వేదాంత తత్త్వానికి, విశ్వమత మహాసభ పరవశించిపోయింది. వివేకానందుని విజ్ఞాన సంపత్తికి నివాళులర్పించింది. ఈ ఉపన్యాసం ప్రాక్-పశ్చిమ దేశాల ఆధ్యాత్మిక వాదులపై గొప్ప ప్రభావం చూపింది. ప్రపంచ నలుమూలలనుంచి వేదాంత సారాన్ని గురించి ఉపన్యసించాలని వచ్చిన ఆహ్వానాలను పురస్కరించుకొని అనేక

విదేశాలలో పర్యటించి వారికి భారతీయ ఆధ్యాత్మిక సందేశాన్ని అందించాడు.

1897లో భారతదేశానికి తిరిగి వచ్చి 'రామకృష్ణ మిషన్'ను స్థాపించాడు. ఆ తరవాత హిమాలయాలనుంచి కన్యాకుమారి వరకు పర్యటించి, అనేక చోట్ల రామకృష్ణ మత శాఖలను విస్తరింపజేసి వాటి ద్వారా రామకృష్ణ పరమహంస దివ్య సందేశాన్ని బహుళ వ్యాప్తం చేశాడు. రోగులకు, దరిద్రులకు, సేవలను అందిస్తూ నిరంతరం శ్రమించడంవల్ల అస్వస్థుడైన వివేకానందుడు వైద్యుల సలహాపై విదేశాలకు వెళ్ళి 1900లో తిరిగి వచ్చారు. కానీ ఆరోగ్యస్థితి మెరుగుపడలేదు. చివరకు 1902లో మరణించాడు. హిందూమతంలో, హిందూ సంస్కృతిలో మానవజాతిని ఉద్ధరించే ఆధ్యాత్మిక, నైతిక శక్తులు ఉన్నాయనివివేకానందుడు విశ్వసించాడు. మానవులందరిలో దైవత్వం ఉందని, ప్రతివ్యక్తిలోను శక్తి సామర్థ్యాలు ఉన్నాయని ఎవరిని తక్కువ చూపు చూడకూడదని, దేశంలో దారిద్ర్యంలో మునిగి తేలుతున్న వారిని పేదరికం నుంచి విముక్తి కలిగించాలని, వివేకానందుడు బోధించాడు. దేశ అభ్యున్నతికి అందరు కృషి చేయాలని వివరించాడు. 'నీవు భారతీయుడనని గర్వింపుము, ప్రతి భారతీయుడు నా సోదరుడని సగర్వముగా ప్రకటింపుము' అని వివేకానందుడు భారతీయులకు, జాతీయ భావస్ఫూర్తి కలిగించాడు.

స్వామి 'భారతదేశమే నా అత్యున్నత స్వర్గం. భారతదేశ శ్రేయమే నా శ్రేయం'అని ప్రతి భారతీయుడు,కుల మత ప్రాంత భేదాలు లేకుండా భావించాలని వివేకానందుడు భారతీయులకు దేశభక్తి విశిష్టతను ఎలుగెత్తి చాటాడు. ఆధునిక భారత జాతీయతకు వివేకానందుడు పితామహుడు అని కొందరు ఆయనను ప్రశంసించారు. భారతీయులకు, వివేకానంద బోధనలు, దేశంపట్ల తమ బాధ్యతలను గుర్తుచేస్తాయి. భారత జాతీయోద్యమంలో పాల్గొన్న బిపిన్ చంద్రపాల్, బాల గంగాధర్ తిలక్, అరవిందఘోష్ తదితర నాయకులు, సామాన్య ప్రజలు, వివేకానందుని సూక్తులవల్ల ప్రభావితులయ్యారు. ఈ విధంగా ఆధ్యాత్మికంగా, నైతికంగా, రాజకీయంగా భారతదేశంలో వివేకానందుని బోధనలు వినూత్న ఉత్తేజాన్ని కలిగించాయి.



### 11.5. రామకృష్ణ మిషన్

క్రీ.శ. 1897లో రామకృష్ణ పరమహంస పేరుతో అతని ప్రియశిష్యుడు, వివేకానందుడు దీన్ని స్థాపించాడు, భగవంతుడు ఒక్కడే. ఆయన సర్వాంతర్యామి: భగవంతుని గురించి తెలుసుకోవడమే, జ్ఞాన సంపాదన: కోరికలను అదుపు చేసుకొని, భగవంతుణ్ణి తనలో ఆవిష్కరించుకోవడం, మోక్షసాధనకు మార్గం అని రామకృష్ణ పరమహంస బోధించాడు.మతాలన్ని భగవంతుని తెలుసుకోవటానికి ఏర్పడిన మార్గాలు. అందుచేత మత విద్వేషం అజ్ఞానంవల్ల కలుగుతుంది. ప్రతివ్యక్తి భగవంతునిలో అంతర్భాగంగా ఉంటాడు. అందువల్ల మానవుణ్ణి సేవించడం భగవత్ సేవ అవుతుంది. పరమత ద్వేషం వల్ల మానవుడు భగవంతునికి దూరమవుతాడు. ప్రేమభావం, సేవానిరతి మానవులను తరింపజేయడానికి ముఖ్య సాధనాలు అని రామకృష్ణ పరమహంస ప్రవచించాడు.

రామకృష్ణుని ఆధ్యాత్మిక విశ్వాసాలు సర్వమానవ సమానత్వాన్ని ఉద్బోధించాయి. రామకృష్ణమిషన్ శాఖలు దేశ వ్యాప్తంగా విస్తరించాయి. వీటి ద్వారా రామకృష్ణ పరమహంస బోధనలను, సిద్ధాంతాలను బహుళ ప్రచారం చేశారు. మతంలో సర్వమత

సారం ఉందని అందుచేత స్వధర్మాన్ని విడవవలసిన ఆవశ్యకతలేదని బోధిస్తూ, భారతీయుల్లో హిందూ నూతన చైతన్యాన్ని కలిగించాడు. వివేకానందుడు రామకృష్ణ మిషన్ కార్యాలయాలను దేశంలో పలుచోట్ల స్థాపించి, పేదవారి స్థితిగతులను మెరుగుపరచడానికి, భారతీయ సంస్కృతిని వ్యాప్తి చేయడానికి, ప్రజలలో విద్యావ్యాప్తికి గట్టి కృషి చేశాడు. పాశ్చాత్య పద్ధతులను గుడ్డిగా అనుకరించడంవల్ల చాలా కీడు వాటిల్లుతుందని, భారతీయ సంస్కృతిలో చాలా విశిష్టత ఉందని, భారతీయుల్లో జాతీయ ప్రభావాన్ని పెంపొందించడంలో రామకృష్ణ మిషన్ గణనీయమైన పాత్ర వహించింది. మన దేశంలో అనేక ప్రాంతాల్లో విద్యాలయాలు, అనాధ శరణాలయాలు, వైద్యశాలలు నెలకొల్పి రామకృష్ణమిషన్ దేశ ప్రజలకు విశిష్టమైన సేవ చేస్తున్నది.

## 11.6. ప్రార్థన సమాజం

క్రీ.శ. 1849లో మహారాష్ట్రలో మత సంస్కరణ ఉద్యమం కోసం 'ప్రార్థన సభ' అనే సంఘం వెలసింది. కానీఇది ఎక్కువ కాలం నిలవలేదు. కేశవ చంద్రసేన్ ప్రోద్బలంపై 1867లో 'ప్రార్థన సమాజము'నేనూతన సంస్థను ఆత్మారాంపాండురంగ్ అనే ప్రముఖుడు స్థాపించాడు. ఈ సమాజ ప్రముఖుల్లో ముఖ్యులు ఆర్.జి. భండార్కర్, మహదేవ్గోవింద్ రానడే.ఆర్.డి. భండార్కర్ సుప్రసిద్ధ సంస్కృత పండితుడు, చరిత్రకారుడు. రానడే గొప్పసంఘసంస్కర్త. వీరు భక్తిమార్గం ద్వారా మత, సాంఘిక సంస్కరణ ధోరణులను ప్రచారంచేసిన తుకారాం, నామదేవ్,పండితుడు,రామదాసు వంటి భక్తుల మార్గాన్ని అనుసరించారు. మన ప్రాచీన మతంలోని ఉత్తమ లక్షణాలను సంతరించుకొని దేశంలో ఆనాడు వ్యాప్తిలో ఉన్న నూతన ధోరణులను అలవాటు చేసుకొని ఒక నూతన దృక్పథంతో పురోగమించడమే సమాజవాదుల ముఖ్య లక్ష్యం. వారు భక్తి మార్గాన్ని వదలలేదు, విగ్రహారాధనను త్యజించలేదు. ప్రార్థన సమాజం వారికి సంఘసంస్కరణలో గట్టి నమ్మకం ఉంది. కార్మికుల కోసం రాత్రి పాఠశాలలు ఏర్పాటు చేశారు. బాలికల విద్యకు ఎంతో కృషి చేశారు. అనాధలకు పండరీపురంలో అనాధ శరణాలయాన్ని స్థాపించారు. రానడే'దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ' (%ణవఎఎఝఅ జుఎబఎఝ్అశీఱశ్రీ ఎశీఎఱవ్ఎ%), వితంతు వివాహ సంఘం (%ఔ అఎశీష ఝతీతీఱఝస్త్రవ-ాంంశీ-ఎఱఝ్అశీఅ%) స్థాపించడంలో ప్రముఖ పాత్ర వహించాడు.

## 11.7. దివ్యజ్ఞాన సమాజం - అనీబిసెంట్

19వ శతాబ్దిలో ప్రజల్లో సరైన ఆత్మజ్ఞానాన్ని కల్గించడానికి, సంఘసంస్కరణ, సేవ ప్రజల కర్తవ్యంగా గ్రహింపజేయడానికి స్థాపించినమరొక సంస్థ దివ్య జ్ఞాన సమాజం. దీన్ని 1875 లో, రష్యా వనిత మాడమ్ బ్లావట్స్కీ, అమెరికాకు చెందిన కల్నల్ అల్కాట్లు, అమెరికాలోని న్యూయార్క్ నగరంలో నెలకొల్పారు. వీరి ప్రధానమైన ఉద్దేశంజ్ఞానం, విజ్ఞానాల మధ్య ఉన్న భేదాన్నిప్రజలకు వివరించి, వారిలో జ్ఞానాన్ని సత్కార్యాలకు వినియోగించి, మానవాళి శ్రేయస్సుకు పాటుపడటమే విజ్ఞానమనిపించుకోగలదని ప్రచారం చేసారు. కాని అతి త్వరలోనే వారు, 1879 లో భారత దేశాన్ని సందర్శించి, ప్రపంచానికి ఆధ్యాత్మిక కేంద్రమనదగిన భారతదేశంలో దివ్యజ్ఞాన సమాజం నెలకొల్పడం సమంజనమని భావించి, 1886 నాటికి, మద్రాస్ సమీపంలోని అడయార్ సమాజ శాఖ స్థాపించారు. ఆ తర్వాత న్యూయార్క్ నుంచి సమాజ ముఖ్య కేంద్రాన్ని, అడయారుకు మార్చడం జరిగింది.

ఐర్లండ్ వనిత అయిన అనీబిసెంట్, తన 43 వ ఏట వరకు నాస్తికురాలు. మంచి పత్రికారచయిత. ప్రసిద్ధ గ్రంధాలను గురించి, పత్రికలలో తన అభిప్రాయాలను విమర్శలను ఆమె రాసేది. మేడం బ్లవట్కీ రాసిన 'ది సీక్రెట్ డాల్టన్(గుప్త సిద్ధాంతం) అనే గ్రంధాన్ని సమీక్ష చేసే సమయంలో, అనిబీసెంట్, దివ్య జ్ఞాన ప్రభావంలో పడింది. సమాజ సభ్యురాలై, 1893 లో భారతదేశానికి వచ్చి, అడయార్ సమాజ శాఖ కార్యకలాపాలను తనపై వేసుకొనినిర్వహించింది. హిందూ మతంపై మంచి అభిప్రాయము కల్గిన అనీబిసెంట్, ఇతర పాశ్చాత్య మతాచార్యులలాగా, లోపాలను మాత్రమే చూపి విమర్శించక, సాంఘికంగా హిందువుల ఉద్ధరణకు పూనుకొన్నది. హిందూవులలో సాంఘిక, రాజకీయ చైతన్యం రావాలంటే, ముందుగా ఆ విద్యను తొలగించాలని ఆమె భావించింది. స్త్రీ విద్యకై ఆమె కాశీలో హిందూ కళాశాల ప్రారంభించింది. దివ్యజ్ఞాన సమాజ సభ్యత్వానికి

బ్రహ్మ చర్యం ప్రధాన నిబంధనగా చేయడమైంది.వివాహ వయోపరిమితులు పెంచడానికి, అంటరానితన నిర్మూలనకుసంఘంలో పెంచడానికి ఆమె కృషి చేసింది. ముఖ్యంగా అనీబిసెంట్ ప్రచారంవల్లవారి మతంపై, వారి సంస్కృతిపై గౌరవం ఇనుమడించింది. అనిబిసెంట్ సాంఘిక సంస్కరణ కార్యక్రమాలతో బాటు, భారతీయుల రాజకీయాలలో సాయపడాలని తీర్మానించుకొని, భారత స్వాతంత్ర్య సాధనకు, హోమ్ రూల్ ఉద్యమాన్ని ప్రారంభించింది. కాంగ్రెస్ అధ్యక్షురాలై, తన ఉద్యమానికి ప్రజల ఆమోదంపొందింది. లోక్ మాన్య బాలగంగాధర తిలక్, బీసెంట్ ఉద్యమంతో ఉత్తేజితుడయ్యాడు. వీరి కృషివల్లన 1919 మంటెగూ చెమ్స్ ఫర్డ్ సంస్కరణలకు ఆంగ్ల ప్రభుత్వంభారతీయులకై ప్రవేశ పెట్టింది.



## 11.8. పార్శీలలో సంఘ సంస్కరణోద్యమం

19వ శతాబ్దం మధ్యభాగంలో బొంబాయిలో పార్శీలల్లో మత సంస్కరణోద్యమం ప్రారంభమైంది. జొరాష్ట్రియన్ మతావలంబకులైన భారతదేశ పార్శీలు క్రీ.శ. 1850 నుంచి బొంబాయి నగరంలో, తమ మత సంస్కరణోధ్యమాన్ని ప్రారంభించారు.తమవ్యవస్థలో 'శుద్ధి' కోసం పార్శీ సమాజం ప్రయత్నించింది. పాశ్చాత్య విద్యాద్యయనం చేసి, విజ్ఞానవంతులైన పార్శీలు, సంఘాన్ని సంస్కరించి పురోగామిగాజేయ సంకల్పించారు. కన్నిటికంటే మిన్నగాతమ మత ప్రాచీనతను, పవిత్రతను పునరుద్ధరించాలని సంకల్పించారు. తమ సమాజంలో మౌలికమైన మార్పుల కోసం 1851లో 'రెహనుమాయ మఝుడయాన్ సభ' (%ఖుతీంఱ =వటశీతీఎ౯ాశీఓఱవ్‌ఎ- =వష్ట్రఅబఎఖుఱ మీఖుఓఖుఖుఅంఖుఅ౯ాఖుఎష్ట్రఖు%) అనే మత సంస్కరణ సంస్థను విద్యావంతులైన పార్శీలు స్థాపించుకున్నారు. ఇది జొరాష్ట్రియన్ మతంలో నిర్మలమైన శుద్ధిని కోరుకుంది. మతసంఘ సంస్కరణల ప్రచారం కోసం 1854 'రస్త్ గోఫ్తార్' (%=ఖర్ +శీట్ఖుతీ, ఎష్ట్రఅఎష్ట్ర ఎఖుఅం ఎతీబ్ష్ట్ర ఎవశ్రీశ్రీవతీ%) అనే వారపత్రికను ప్రారంభించారు. పార్శీ సంస్కర్తల్లో కె.ఆర్. కామా, బి.ఎమ్. మలబార్, దాదాభాయ్ నౌరోజి, యస్. యస్. బెంగాలీలు ప్రముఖులు.కార్యక్రమాల ప్రచారం కోసం ''రపవర్' అనే వార పత్రిక స్థాపించారు. మొత్తం మీద పార్శీల సంస్కరణల ప్రభావం వల్ల వారు పాశ్చాత్య అలవాట్లకు, నాగరికతకు సన్నిహితులయ్యారు. పార్శీ సమాజంలోనున్న మూఢ మత సాంప్రదాయాలకు వ్యతిరేకంగా స్త్రీ విద్య, వివాహం, సమాజంలో మహిళలకు ఉన్నత స్థానం వంటి సంస్కరణలను వీరు వ్యాప్తి చేశారు. పార్శీల అలవాట్లు, సాంప్రదాయాలలో ఆధునికత వంటి అంశాలను వీరు ప్రోత్సహించారు. పార్టీల సంక్షేమం, మహిళలు, పిల్లల అభివృద్ధి కోసం బి. ఎం.మలబారి అనే పార్టీ నాయకుడు 'సేవా సదన్' అనే సంస్థను స్థాపించి కృషి చేశాడు. ఈ సంస్కరణలతో తదనంతర కాలంలో పార్శీలు ఆధునిక జీవనశైలిని, పాశ్చాత్యపద్ధతులను అలవర్చుకుని భారతీయ సమాజంలో పేరుపొందారు.ఆంగ్ల ప్రభుత్వంలో పార్శీలు చాలా ఉన్నత పదవులనధిష్టించారు. కాంగ్రెస్ పితామహుడుగా పేరుపొందిన దాదాభాయ్ నౌరోజి, జాతీయవాది, ప్రముఖ రాజకీయ నాయకుడుగా, స్వాతంత్రోద్యమంలో ఎనలేని సేవ చేశాడు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, వనరులు

ధ్వంసమవడం, సంపదఇంగ్లండ్ దేశానికి తరలిపోవడాన్ని గురించి, ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను చాలా విలువైనవిగా పరిగణించడంజరిగింది.

### 11.9. శిక్కుల్లో సంస్కరణోద్యమం

19వ శతాబ్దంలో భారతదేశంలో జరుగుతున్న, మత సాంఘిక సంస్కరణోద్యమాల ప్రభావంలో శిక్కు మతం కూడా పడింది. మత రంగంలో కల్గిన చైతన్య ప్రభావంవల్ల శిక్కులు కూడా తమ వర్గాన్ని ప్రక్షాళన చెయ్యడానికి ప్రయత్నించారు.అమృత సర్ లో 1890 లో ఖాల్సా కళాశాలను స్థాపించినప్పటి నుంచి వారిలో సంస్కరణోద్యమం మొదలైంది. శిక్కులుగురుద్వారాలను నిర్వహించే అవినీతిపరులైన మహంత్లను తొలగించి, ప్రక్షాళన చేసి, సంస్కరించడానికి వారు శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీని స్థాపించారు. శిక్కులు ఈ సంస్థల స్తావని ద్వారా తమ ధ్యేయాన్ని చేరుకోడానికి ప్రయత్నించారు. ఈ ఉద్యమమే కొనసాగి అలీన ఉద్యమంగా, మత, సాంఘిక సంస్కరణలతో బాటు తమ మతాన్ని రాజకీయ శక్తిగా రూపొందించుకొన్నారు.

### 11.10. సారాంశం

19, 20 వ శతాబ్దాలలో అనేక సాంఘిక, మత సంస్కరణ ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. పాస్త్యాత్య భావాలను అలవర్చుకోవడం వల్ల వితంతు పునర్వివాహాలు, కులాంతర వివాహాలు, స్త్రీ విద్య వంటి విషయాలలో అనేక మార్పులు సంభవించాయి. దివ్యజ్ఞాన సమాజం ద్వారా అనిబీసెంట్ సంఘ సంస్కరణకు కృషి చేయడం జరిగింది. అలాగే సాంఘిక, మత రంగాల్లో స్వామి వివేకానంద, రామకృష్ణ మిషన్ల కృషి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వాటితోపాటుగా పార్శీలు, శిక్కులు తమ తమ మతాలలో సంస్కరణల కోసం కృషి చేయడం జరిగింది.

### 11.11. ప్రశ్నలు

1. దివ్యజ్ఞాన సమాజంను క్లుప్తంగా వివరిస్తూఅందులో అనిబీసెంట్ పాత్ర పై వ్యాఖ్య రాయండి.
2. సాంఘిక, మత రంగాల్లో సంస్కరణల కోసం శిక్కులు చేసిన కృషిని వివరించండి.
3. సాంఘిక, మత రంగాల్లో స్వామి వివేకానంద, రామకృష్ణ మిషన్ల కృషిని గణుతి చేయండి.

### 11.12. ఉపయుక్త గ్రంథాలు


1.A.S.Altekar : History of Village Communities in India
2 A.R.Desai :Social Background of Indian Nationalism
3 B.R.Ambedkar : Castes in India
4.Bipan Chandra : Modern India
5.Majumdar, R.C : Advanced History of India, Vols. III IV
6.Majumdar, R.C :Three Phases of India%µ%s Struggle for Freedom
7.Percival Spear :History of India, Vol. II
8. P.Thomas : Hindu Religion, Customs and Manners
9. Sumit Sarkar : Modern India 1885-1947
10. PN.Chopra, BN Puri, MN Das : A Social, Cultural and Economic History of India
11. K.K.Datta : Renaissance, Nationalism and Social Changes in Modern India
12. W.C.Smith : Islam in Modern History
13. Kenneth W.Jones : The Cambridge History of India Vol III Social Background of Indian Nationalism
14. ఝాన్సీలక్ష్మి పాటిబండ్ల, : భారతదేశ చరిత్ర - సంస్కృతి, ద్వితీయ భాగం, వైదేహిఅల్లాడి తెలుగు అకాడమీ ప్రచురణ


Dr.B. వాణి

పాఠం 12

# మహమ్మదీయుల్లో సాంస్కృతిక పునర్వికాసం

విషయ క్రమం

12.1. లక్ష్యాలు
12.2. ఉపోద్ఘాతము
12.3. సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్
12.4. ఆలీఘర్ ఉద్యమము
12.5. అహమ్మదీయ ఉద్యమం
12.6. వహాబీ ఉద్యమం
12.7. సారాంశం
12.8. ప్రశ్నలు
12.9. ఉపయుక్త గ్రంధాలు

## 12.1. లక్ష్యాలు

ఈ పాఠం అభ్యసించిన తరువాత విద్యార్థి క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్ మహమ్మదీయ సమాజానికి చేసిన సేవలు

వహాబీ ఉద్యమ లక్ష్యాలు, ఉద్యమ సేవలు

ఆలిఘర్ ఉద్యమం ప్రధాన లక్షణాలను తెలుసుకో గలగాలి.

## 12.2. ఉపోద్ఘాతము

భారతదేశంలోని ముస్లింలు, తమ స్థానంలో ఆంగ్లేయులు అధికారంలోకి రావడం కల్గించిన వేదనను చాలా కాలం వరకు మరచిపోలేదు. ఆంగ్లేయులను దురాక్రమణ దారులుగా భావించి, మతానికి, వారి భాషకు, వారి సంస్కృతులకు దూరంగా ఉండటం జరిగింది. 1857 సిపాయి తిరుగుబాటు విఫలమవడం వారికి మరింత వేదన, నిరాశలను కల్గించింది. పైగా ఈతిరుగుబాటుకు ప్రధానంగా ముస్లిమ్లే కారణమని భావించిన ఆంగ్ల ప్రభుత్వం, మహమ్మదీయ వ్యతిరేక విధానాన్ని అమలు పరచి, వారి పై అనుమానాన్ని పెంచుకొన్నది. ఆదువల్ల మహమ్మదీయులు ఆంగ్లేయులకు 19వ శతాబ్ధంలో దూరంగా ఉండిపోయారు.

1813,1833 చార్టర్ చట్టాలలో భారతదేశంలో ఆంగ్ల విద్యావ్యాప్తి కోసం నిధులు కేటాయించడం జరిగింది. దేశంలో ఆంగ్ల మాధ్యమంలో అనేక పాఠశాలలనూ, కళాశాలలనూ నేలకొల్పగాభారతీయులు కొంతమంది ఆంగ్ల విద్యాధ్యయనానికి ముందంజ వేసారు. వారిలో అధికులు హిందువులు.ఆంగ్ల విద్యాధ్యయనం చేసిన హిందువులు కంపెనీ, ఉద్యోగాల్లోనూ, తర్వాత ఆంగ్ల ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరడం జరిగింది.కానీ ఆంగ్ల అధికారాన్నిద్వేషించినముస్లింలు ఆంగ్ల విద్యనభ్యసించడానికి దూరంగా ఉండి పోయారు. పైగా ముస్లింల్లో మారుతున్న సమాజాన్ని అర్థంచేసుకొని, అభివృద్ధి పథంలో పయనిపడం జరగలేదు. మహమ్మదీయులలో రాజకీయ చైతన్యాన్ని కలిగించడానికి, ఆధునిక విద్యను ప్రచారం చేయడానికి అలీఘర్ ఉద్యమం ప్రారంభమైంది.సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఉద్యమ నాయకుడై ముస్లింల లో చైతన్యం తీసుకురావడం జరిగింది.

## 12.3. సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్

భారతదేశంలోని ముస్లింల పరిస్థితి నర్థం చేసికొన్న వారిలో ముఖ్యుడు సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ (1817-1898). సయ్యద్ముస్లీం సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ రథసారథిగా నిలిచాడు.భారతీయ ముస్లిమ్ సమాజ సంస్కరణ చరిత్రలోని ప్రముఖులలో సర్ సయ్యర్ అహమ్మద్ ఖాన్ ఒకరు. ఆయన తలిదండ్రులు మొఘల్ దర్బారులో ఉన్నత పదవులను నిర్వహించినవారు.కుటుంబ బాధ్యతలు తనపై పడటంతో సయ్యద్ అహ్మద్ ఖాన్ 1839లో ఆగ్రా కమీషనర్ కార్యాలయంలో గుమాస్తాగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి,1857లో సదర్ అమీన్ పదవి వరకు ఉన్నతి పొందాడు. ఇంగ్లండ్ లో సంవత్సరంపైగా ఉన్నాడు. 1876లో ప్రభుత్వోద్యోగం నుంచి విరమణ పొంది ఆలీఘర్ లో స్థిరపడ్డాడు.

1857 విప్లవం అణచివేత తరవాత ముస్లిమ్ సమాజంలో కల్లోల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక సందర్భంలో దేశాన్ని వదలిపోవాలన్న ఆలోచన కలిగినా, సోదర ముస్లిమ్ సమాజాన్ని ఆదుకోవడానికి భారతదేశంలోనే ఉండిపోయాడు అహ్మద్ ఖాన్. సర్ సయ్యద్ అహమ్మద్ ప్రగాఢ దేశభక్తుడు, జాతీయవాది.భారతదేశంలోని హిందువులు, ముస్లింలు ఒకే జాతివారని మొదట్లో భావించాడు. మతసహన విధానాన్ని నమ్మాడు. మత ఘర్షణలను వ్యతిరేకించాడు. సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ముస్లిం ప్రజల్లో ప్రగతిని సాధించడానికి మొదలు పెట్టిన ఉద్యమాన్ని ఆలీఘర్ ఉద్యమమన్నారు. ఆంగ్ల విద్యాధికుడైనఅహ్మద్ ఖాన్, తూర్పు ఇండియా సంఘం కొలువులో ఉన్నత పదవులనలంకరించి, విశేషమైన అనుభవం గడించాడు. తన మతం వారుమూఢత్వంతో, ఆంగ్ల విద్యను, పాశ్చాత్య భావాలను ద్వేషిస్తున్నారని గ్రహించిన అహ్మద్ ఖాన్, వాటి తొలగింపుకు, ముఖ్యంగా, ముస్లిములకు ఆంగ్ల విద్య నేర్పాలని నిశ్చయించాడు.పాశ్చాత్య సంస్కృతి, నాగరికతతోసమ్మేళనమైతే, ముస్లింలు అభివృద్ధిలోకిరాగలరని ఆయన విశ్వసించాడు. అందుకు మొదటి మెట్టుగా, ఆంగ్లేయుల సహకారంతో ఆలీఘర్ లో క్రీ.శ. 1875 లో ఆంగ్లో-ఓరియంటల్ కళాశాలను స్థాపించాడు. కళాశాలకు ప్రిన్సిపాల్గా థియోడోర్బెక్ను నియమించడమైంది. హైదరాబాద్ ప్రధానమంత్రి సాలార్ జంగ్ ప్రోత్సాహంతో ముస్లింల కేంద్ర విద్యాసంస్థగా ఈ కళాశాల రూపొందింది. అలాగేఆంగ్ల ప్రభుత్వం ఖాన్ ప్రయత్నాలను పూర్తిగా సమర్థించింది. అహ్మద్ ఖాన్క్రమక్రమంగా ఆంగ్లేయుల్లో ముస్లింలపై ఉన్న అనుమానాల్ని తొలగించాడు. అదే విధంగా తన ప్రజలలో ఆంగ్ల విద్యాధ్యయనపు ఆవశ్యకతను గుర్తింప జేశాడు. ఎన్నో ఆంగ్ల గ్రంథాలను ఉర్దూ భాషలోకి తర్జుమా చేయించాడు. 1920 నాటికిఅలీఘర్ కళాశాల విశ్వవిద్యాలయంగా రూపొందింది.అన్ని వర్గాల ప్రజలకు ఈ కళాశాలలో ప్రవేశార్హత ఉన్నప్పటికీ కళాశాల అధ్యక్షుడు థియోడర్బెక్ ప్రభావం వల్ల ఇది ప్రత్యేకత సంతరించుకుంది.

మత విషయాలలో క్రైస్తవ మిషనరీలను ఎదుర్కొని ఇస్లామ్ మతాన్ని సమర్థించడం, ఆధునిక తార్కికత ప్రాతిపదికలపై వ్యాఖ్యానించడం, కాలానుగతంగా ఇస్లామ్ లో చేరిన మూఢ విశ్వాసాలనునిర్మూలించడం, పాశ్చాత్య భావాలు, ఆధునిక విద్య మూలంగా వస్తున్న విమర్శలను ఎదుర్కొని ఇస్లామ్ మతానికి శాస్త్రీయమైన ఆధారాన్ని కల్పించడం - అనే లక్ష్యాలను అహమ్మద్ ఖాన్ గుర్తించాడు. ఈ మూడింటినీ సాధిస్తేగాని ముస్లిమ్ సంఘ పునఃప్రతిష్ట సాధ్యంకాదని గ్రహించాడు.

సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ హేతువాదం ప్రాతిపదికగా చేసుకొని ఇస్లామ్ మతాన్ని సమర్థించాడు. సాంప్రదాయికులు సయ్యద్ ను విమర్శించారు. భయ పెట్టే ప్రయత్నం చేశారు. అయినాఆయన జంకలేదు. సంపూర్ణ సాంప్రదాయక విద్యను విమర్శించాడు. నైతిక ప్రవృత్తి, శీలాలతో సమన్వయంలేని ఆధునిక విద్యావిధానాన్ని కూడా అతడువిమర్శించడం జరిగింది.

సయ్యద్ దృష్టిలో విద్యాప్రయోజనాలు : 1. మత సత్యాలు, సంప్రదాయాలను హేతువాదంతో సమన్వయించడం, 2. సచ్ఛీలాన్నీ, నైతిక ప్రవృత్తిని పెంపొందించడం. 3. ఆధునికశాస్త్ర విజ్ఞానాన్ని సమగ్రంగా బోధించడం, ఈ లక్ష్యాల సాధనకోసం తాను మూడంచెలుగా విద్యాసంస్థలను ప్రతిపాదించాడు. 1. 6-11 సంవత్సరాల వయస్సుగల విద్యార్థులకు ప్రాథమిక విద్యాలయాలు, 2. 11-18 వయస్సులోని విద్యార్థులకు ఉర్దూ బోధనా భాషగా ఉన్నత పాఠశాలలు, 3. ఆపై ఆంగ్లం, ఉర్దూ, అరబిక్ పర్షియన్ బోధించే అగ్రస్థాయి విద్యాలయాలు.

పై లక్ష్యాలతో సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్ నెలకొల్పిన ఆంగ్లో-ఓరియంటల్ విద్యాలయం 1878 నాటికి కళాశాల

స్థాయికి ఎదిగింది. ఆక్స్ఫర్డ్, కేంబ్రిడ్జ్ విద్యాలయ స్థాయికి సమంగా ఆలీఘర్ విద్యాలయాన్ని తీర్చిదిద్దాలని ఆయన ఆశయం. పాశ్చాత్య విజ్ఞాన శాస్త్రాల్ని దేశ భాషలలో సమగ్రంగా బోధించగలగాలన్నది ఆయన లక్ష్యం.

సయ్యద్ అహమ్మద్ ఖాన్ ఉదారవాది అయినప్పటికీ,థియోడర్బెక్ ప్రభావం వల్లకాంగ్రెస్ ఉద్యమాన్ని వ్యతిరేకించాడు. కాంగ్రెస్ విరోధులందరినీ సమీకరించే ప్రయత్నానికి పూనుకున్నాడు.బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెస్ కోరిన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి అంగీకరిస్తే అధికారం అధిక సంఖ్యాకులైన హిందువులకు లభిస్తుందని భావించాడు. హిందూ ప్రాబల్యం పెరిగిపోతుందనే ఆందోళన వల్ల ఒక వర్గానికి మాత్రమే నాయకుడుగా గుర్తింపు పొందాడు. సయ్యద్ అహ్మద్ ఖాన్లో వచ్చిన ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేకపోయిన సమీయుల్లాఖాన్, పబ్లినుమానీ ఆలీఘర్ కళాశాల నిర్వాహక వర్గం నుంచి నిష్క్రమించారు.సయ్యద్ అహమ్మద్ ఖాన్ మరణానంతరం భారతీయ కాంగ్రెస్ కు పోటీగా ముస్లింలీగ్ ను స్థాపించారు. ముస్లింలీగ్ భారతదేశంలో ముస్లింల ప్రయోజనాలను కాపాడడం కోసంశాసనసభలో కొన్ని ప్రత్యేక నియోజకవర్గాలను, ఉద్యోగాల్లో కేటాయింపులను కోరింది.

## 12.4. ఆలీఘర్ ఉద్యమము

19వ శతాబ్దంలో మహమ్మదీయులు రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. మొగల్ సామ్రాజ్య పతనాంతరం రాజకీయాధికారాన్ని కోల్పోవడం వల్ల వారు నిరాశ చెందారు. 1857 తిరుగుబాటుకు మహమ్మదీయులే ముఖ్యకారణమని భావించిన బ్రిటిష్ ప్రభుత్వం తిరుగుబాటును అణచివేసిన తర్వాత ముస్లిం వ్యతిరేక విధానాన్ననుసరించింది. అందువల్ల మహమ్మదీయులలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు తీవ్రంగా రగుల్కొన్నాయి. మహమ్మదీయులు తొలుత పాశ్చాత్య విద్యను వ్యతిరేకించారు. తర్వాత సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్ చేసిన కృషివలన మహమ్మదీయులలో పాశ్చాత్య భావాలు పెంపొందాయి. మహమ్మదీయులలో రాజకీయ చైతన్యాన్ని కలిగించడానికి, ఆధునిక విద్యను ప్రచారం చేయడానికి అలీఘర్ ఉద్యమం ప్రారంభమైంది. అలీఘర్ ఉద్యమం మహమ్మదీయులలో మొట్టమొదటిసారిగా చైతన్యాన్ని రేకెత్తించింది. ఈ ఉద్యమం భారతదేశంలో ముస్లిం సమైక్యతకు మొదటిమెట్టు. ఇస్లాంపట్ల తమ విధేయత బలహీన పడకుండాముస్లింలలో పాశ్చాత్య విద్యను ప్రచారం చెయ్యడమే అలీఘర్ ఉద్యమ ముఖ్య లక్ష్యం.

ఈ ఉద్యమ ప్రభావంవల్ల, భారతదేశంలో ముస్లింలకు ఉర్దూ జాతీయ భాష అయింది. ఈ విధంగా ముస్లిం విద్యావంతుల్లో ప్రత్యేక భాష, ప్రత్యేక భావాలు రూపొందాయి. కాలక్రమేణా ముస్లింలు ప్రత్యేక జాతిగా పరిగణించబడాలని కోరారు. ఈ ఉద్యమం సంస్కరణలను ప్రవేశపెట్టాలని ఆశించింది. బహు భార్యాత్వాన్ని ఘోషా పద్ధతిని, విడాకుల పద్ధతిని ఖండించింది. స్త్రీలు కూడా పాశ్చాత్య విద్యను అభ్యసించాలని కోరింది. అలీఘర్ ఉద్యమం ఖురాన్ సరళ వ్యాఖ్యానంపై ఆధారపడింది. ఆధునిక ఉదారవాద సంస్కృతిలో ఇస్లాంను సమన్వయ పరచడానికి ఈ ఉద్యమం ప్రయత్నించింది.

ఇస్లాం మతాన్ని ఆధునికీకరణ చేయడానికి ఆలీఘర్ ఉద్యమం చేపట్టిన అహమ్మద్ ఖాన్ ముస్లింల కట్టుబాట్లను ఆధునిక జీవితానికి అనుగుణంగా సంస్కరించడానికి కృషి చేశాడు. అహమ్మద్ ఖాన్ కృషివల్ల ముస్లింలు పాశ్చాత్య విద్య నేర్చుకొని ఆధునిక విజ్ఞానాన్ని అలవరచుకొని స్త్రీజనోద్ధరణకోసం పాటుపడ్డారు.ముస్లింలలో పరదా పద్ధతి పోవడానికి, స్త్రీలు విద్యాభ్యాసంచేసేటట్లు సయ్యద్ ప్రయత్నించాడు. అహ్మద్ ఖాన్ తన సంస్కరణ భావాల ప్రచారం కోసం 'తహజీబ్-ఉల్-అక్లక్' (Tahzeeb-ul-Aklakh)అనే పత్రికను స్థాపించాడు. ముస్లీంలలో మత దురహంకారం తగ్గించడానికి ప్రయత్నించాడు.

అహ్మద్ ఖాన్తర్వాత ఉద్యమాన్ని సయ్యద్ అమీర్ అలీ, మాల్వీ చిరాగ్ అలీ, సర్ షేక్ మహమ్మద్ ఇక్బాల్ లు కొనసాగించారు. ఫలితంగా దేశంలో ముస్లింల సేవకోసం అనేక అంజుమన్ అనే సంఘాలను స్థాపించడం జరిగింది.అహ్మద్ ఖాన్ ప్రభావం వల్ల పునర్వికాసమేగాక, సంస్కరణ పొందిన ముస్లిమ్ లు, ప్రగతి ప్రధాన పయనించి, రాజకీయ చైతన్యాన్ని పొంది, హిందువులతో సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం జరిగింది.కావున సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్,భారతీయ ముస్లింలకు చేసిన సేవ అపూర్వమైంది అని భావించవచ్చు.

## 12.5. అహమ్మదీయ ఉద్యమం

అహ్మద్ ఖాన్ సంస్కరణోద్యమానికి ప్రతిగా సనాతనపరులనుంచిఅహ్మదీయ ఉద్యమంవెలిసింది. ఉద్యమ స్థాపకుడు మీర్జా గులాం అహ్మద్(1839-1906). మీర్జా గులాం అహమ్మద్ ఇస్లాం మత రక్షకునిగా పేర్కొంటూ, ఆర్యసమాజం, క్రైస్తవ మత ప్రచారకుల దాడుల నుంచి ఇస్లాం మతాన్ని రక్షించేందుకు ఈ ఉద్యమాన్ని ప్రారంభించాడు.అతడు పరదాతొలగింపుకు వ్యతిరేకం. విడాకుల పద్ధతిని, బహుభార్యత్వాన్ని సమర్థించాడు. 1889లో తనను తానే మత ప్రవక్తగా ప్రకటించుకోవడమేగాక, తాను హిందువులకు ఆరాధ్యుడైన కృష్ణుడు,క్రైస్తవులు దేవుని బిడ్డగా ఆరాధించే ఏసుక్రీస్తు మరో అవతారంగా ప్రకటించుకొన్నారు. బ్రహ్మసమాజం మాదిరిగానే అహమ్మదీయ మతం కూడా మానవాళికి చెందిన విశ్వమానవ సూత్రాలపై ఆధారపడి వుంది. గులాం అహమ్మద్ పాశ్చాత్యుల ఉదార భావాలు, హిందూ మత సంస్కరణోద్యమాలవల్ల ప్రభావితుడయ్యాడు. ఆయన ముస్లిమేతరులపై జిహాద్ను వ్యతిరేకిస్తూ, అన్నిమతాలవారితో స్నేహ సంబంధాలు కాంక్షించారు. ఈ ఉద్యమ ఫలితంగా భారతీయ ముస్లింలలో పాశ్చాత్య ఉదార విద్య వ్యాప్తి చెందడమేగాక, వారి కోసం అనేక పాఠశాలలు, కళాశాలలను ప్రారంభించారు. కానీ ఉద్యమంలో 1914 నాటికి రెండు వర్గాలు ఏర్పడ్డాయి. వాటిలో ఖాదియాని వర్గంమహమ్మద్ ను ప్రవక్తగా సమ్మగా,లాహోర్ వర్గంమహమ్మద్ ను ఒక సంస్కర్త అనగా కేవలం ఒక ముజాహిద్ గా భావించింది.

## 12.6. వహాబీ ఉద్యమం

వహాబీ ఉద్యమాన్ని'వల్లీఉల్లా ఉద్యమం'అని కూడా పిలువడం జరుగుతుంది.ఇది పాశ్చాత్య ప్రభావాలకు ప్రతిస్పందనగా ప్రారంభమైన ముస్లిం సాంఘిక, మత సంస్కరణ ఉద్యమం. వహాబీ ఉద్యమం 1820 ప్రారంభంలో భారతదేశంలోని రాయ్ బరేలీకి చెందిన సయ్యద్ అహ్మద్ చేత ప్రారంభించబడింది. అతనుమొదటి భారతీయ ముస్లిం నాయకుడిగా పరిగణించబడే ఢిల్లీ సెయింట్ షావలీవుల్లా,అతడి కుమారుడు అబ్దుల్ అజీజ్ బోధనలచే బాగా ప్రభావితమయ్యాడు. అరేబియాకు చెందిన అబ్దుల్ వహాబ్బోధనల వల్లకూడా సయ్యద్ ప్రభావితమయ్యాడు.ఇస్లాం మీద పెరుగుతున్న పాశ్చాత్యీకరణ ప్రభావానికి వ్యతిరేకంగా అహ్మద్ వహాబీఉద్యమాన్ని ప్రారంభించాడు.పంజాబ్ లోని సిక్కులు మరియు బెంగాల్లోని బ్రిటిష్ వారి ప్రభావం నుండిరక్షించడం ద్వారా అరేబియాలో ప్రవక్త కాలంలో ఉనికిలో ఉన్న నిజమైన ఇస్లామిక్ నాగరికతను భారతదేశంలో తిరిగి తీసుకురావడం వహాబీ ఉద్యమం యొక్క లక్ష్యం.అయితే 18వ శతాబ్దం చివరలో ఉద్భవించిన ఇతర సంస్కరణవాద ఉద్యమాల ద్వారా ఉద్యమం యొక్క ప్రభావం సవాలు చేయబడింది.అయినప్పటికీభారతీయ ముస్లింలలో వహాబీ ఉద్యమంప్రజాదరణ పొందింది.వహాబీ ఉద్యమం యొక్క లక్ష్యం ఇస్లాంను శుభ్రపరచడం మరియు దాని ప్రాథమిక మరియు సరళమైన రూపాన్ని పునరుద్ధరించడం.

వహాబీ ఉద్యమం బీహార్లోని పాట్నా చుట్టూ కేంద్రీకృతమైన ఇస్లామిక్ పునరుజ్జీవన ఉద్యమం.ఇది ఇస్లాం యొక్క ప్రాథమిక బోధనల నుండి ఏదైనా విచలనాన్ని తిరస్కరించడం మరియు దాని నిజమైన స్ఫూర్తికి తిరిగి రావడంపైదృష్టి పెట్టింది.వహాబీ ఉద్యమం దేవుని ఏకత్వం, ఖురాన్ మరియు హదీథ్లకు, అనగా ముహమ్మద్ ప్రవక్త యొక్క సూక్తులు మరియుచర్యలకుఖచ్చితంగా కట్టుబడి ఉండటం మరియు ఈ మూలాల నుండి ఆవిష్కరణలు లేదా విచలనాలుగా భావించే ఏవైనా అభ్యాసాలను తిరస్కరించడం గురించి నొక్కి చెబుతుంది.మత విద్యకు వహాబీ విధానం ఖురాన్ మరియు హదీసుల అధ్యయనాన్ని, అలాగే ప్రముఖ ఇస్లామిక్ పండితుల రచనలను నొక్కి చెబుతుంది. విద్యార్థులు ఖురాన్ యొక్క పెద్ద భాగాలను కంఠస్థం చేయాలని ఇస్లామిక్ చట్టం మరియు సిద్ధాంతంపై లోతైన అవగాహనను పెంపొందించుకోవాలని ఉద్బోధించింది. వహాబీ ఉద్యమం ఇస్లామిక్ మతం యొక్క సరళతను తిరిగి తీసుకురావడం ద్వారా ఇస్లాం మీద ఆధునికీకరణ ప్రభావానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు ఉద్యమం. ఈ ఉద్యమం ఖురాన్ మరియు హదీస్ యొక్క ఇస్లామిక్ వారసత్వం చుట్టూ తిరుగుతుంది. ఇది ఇండో-ఇస్లామిక్ సమాజంలోసాంఘిక, మతపరమైన సంస్కరణల కోసం ఒక శక్తివంతమైన ఉద్యమం.

1857 తిరుగుబాటు సమయంలో ముస్లింలలో తిరుగుబాటును ప్రారంభించడం ద్వారా వహాబీ ఉద్యమం బ్రిటిష్ ప్రభుత్వానికి ముప్పుగా మారింది. ప్రమాదాన్ని గమనించినబ్రిటిష్ ప్రభుత్వం వహాబీ ఉద్యమాన్ని అణచివేయడం ప్రారంభించింది. 1870 నాటికిఉద్యమాన్ని పూర్తిగా అణిచివేయడం జరిగింది.

## 12.7. సారాంశం

మొదట్లో ఆంగ్లేయుల పాలనవల్ల వచ్చిన మార్పులను ముస్లింలు జీర్ణించుకోలేక పోయారు. ఈ మార్పుల వల్ల వారి జీవనం ప్రభావితం కాలేదు. ముస్లింల దృక్పథంలో మార్పు తీసుకొని రావాలని సర్ సయ్యద్ అహమద్ ఖాన్ ఎంతగానో కృషి చేశాడు. ఇతడు ముస్లింలలో ప్రముఖ సంస్కర్త. ముస్లింలలో ఆధునిక, విజ్ఞానం, ఆంగ్ల విద్యాభ్యాసం పెంపొందించడానికి ఎనలేని కృషి చేశాడు. క్రీ.శ. 1875లో ఆంగ్లో - ఓరియంటల్ కళాశాలను అలీగర్లో స్థాపించాడు. ఇది 1920 నాటి అలీగర్ ముస్లిం విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందింది. సర్ సయ్యద్ ఎన్నో ఆంగ్ల కావ్యాలను, శాస్త్ర గ్రంథాలను ఉర్దూ భాషలోకి అనువదింపజేశాడు. 'తహజీబ్-ఉల్-అక్ లక్' (%ఝష్ట్ఓవవఎ-బశ్రీ=ూౌఎశ్రీఖఎష్ట్ర%) అనే పత్రిక ద్వారా తన అభిప్రాయాలను ప్రచారం చేశాడు. పరదా పద్ధతి పోవాలని, స్త్రీలకు కూడా విద్యార్జన అవసరమని వాదించాడు. అతని కృషి మూలంగా మహమ్మదీయ సేవా సంఘాలు వెలిశాయి.

వహాబీ ఉద్యమం 1820 ప్రారంభంలో భారతదేశంలోని రాయ్ బరేలీకి చెందిన సయ్యద్ అహ్మద్ చేత ప్రారంభించబడిన ఒక సామాజిక, మతపరమైన ఉద్యమం. సిక్కుల ప్రభావం నుండి రక్షించడం ద్వారా ఇస్లాం యొక్క అసలు స్ఫూర్తిని పునరుద్ధరించడానికి ఉద్దేశించిన ప్రసిద్ధ సున్నీ ఇస్లామిక్ పునరుజ్జీవన ఉద్యమాలలో వహాబీ ఉద్యమం ఒకటి. పంజాబ్లో మరియు బెంగాల్లో బ్రిటిష్ వారు భారతదేశంలో, ముఖ్యంగా 19వ మరియు 20వ శతాబ్దాలలో వహాబీ ఉద్యమం సామాజిక మరియు రాజకీయ రంగంపై గణనీయమైన ప్రభావాన్ని చూపింది. బ్రిటిష్ వ్యతిరేక భావాలను వ్యాప్తి చేయడంలో 1857 తిరుగుబాటులో వహాబీ ముఖ్యమైన పాత్ర పోషించాడు.

వహాబీ ఉద్యమం అనేది ఇస్లాం వ్యతిరేక పద్ధతులన్నింటినీ తొలగించడం ద్వారా ఇస్లాంను శుద్ధి పరచడానికిప్రయత్నించిన పునరుజ్జీవన ఉద్యమం.ముస్లిం సంస్కృతికి ఆటంకం కలిగించే ఇస్లామిక్ ఆచారాలను తొలగించడం ద్వారా ఇస్లాం యొక్క నిజమైన ఆత్మపై పాశ్చాత్యీకరణ యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని వ్యతిరేకించే వహాబీ ఉద్యమం పునరుజ్జీవన ఉద్యమం. అరేబియాలో ప్రవక్త కాలంలో ఉన్న నిజమైన ఇస్లామిక్ నాగరికతను తిరిగితీసుకురావడమే వహాబీ ఉద్యమం లక్ష్యం.ఇస్లాంకు విరుద్ధంగా పరిగణించబడే పద్ధతుల నుండి ఇస్లాంను ప్రక్షాళన చేయడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం. ఉద్యమం మొత్తం ఇస్లాం వారసత్వం, ఖురాన్ మరియు హదీస్చుట్టూ తిరుగుతుంది.

## 12.8. ప్రశ్నలు

1. ముస్లిం సమాజానికి సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్ ఒనరించిన సేవలను వివరించండి.
2. వహాబీ ఉద్యమం గురించి వివరించండి.
3. ఆలీఘర్ ఉద్యమ ప్రధాన లక్షణాలను వివరించి, ఉద్యమంలోసర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ పాత్రను పరిశీలించండి.
4. అహ్మదీయ ఉద్యమం ఎందుకు ప్రారంభం అయ్యింది? దాని సిద్ధాంతాలేవి?

**12.9. ఉపయుక్త గ్రంథాలు**


1.A.S.Altekar : History of Village Communities in India

2. A.R.Desai :Social Background of Indian Nationalism

3. B.R.Ambedkar : Castes in India

4.Bipan Chandra : Modern India

5.Majumdar, R.C : Advanced History of India, Vols. III IV

6.Majumdar, R.C :Three Phases of Indias Struggle for Freedom

7.Percival Spear :History of India, Vol. II

8. P.Thomas : Hindu Religion, Customs and Manners

9. Sumit Sarkar : Modern India 1885-1947

10. PN.Chopra, BN Puri, MN Das :A Social, Cultural and Economic History of India

11. K.K.Datta :Renaissance, Nationalism and Social Changes in Modern India

12. W.C.Smith : Islam in Modern History

13. Kenneth W.Jones : The Cambridge History of India Vol III Social Background of Indian Nationalism

14. ఝాన్సీలక్ష్మి పాటిబండ్ల, : భారతదేశ చరిత్ర - సంస్కృతి, ద్వితీయ భాగం, వైదేహిఅల్లాడి తెలుగు అకాడమీ ప్రచురణ


Dr. B. వాణి

పాఠం 13

# సాంఘిక, మత సంస్కరణోద్యమాల ఫలితాలు

విషయ క్రమం

13.1. లక్ష్యాలు
13.2. ఉపోద్ఘాతము
13.3. సాంఘిక, మత సంస్కరణోద్యమ ముఖ్య లక్షణాలు
13.4. సాంఘిక, మత సంస్కరణోద్యమాల ఫలితాలు
13.4.1. హేతువాద దృక్పథం
13.4.2. మానవ శ్రేయస్సే లక్ష్యం
13.4.3. మానవతావాదానికి ప్రాముఖ్యం
13.4.4. స్త్రీ విద్యకుప్రోత్సాహం
13.4.5. పాశ్చాత్య విద్య, శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించటానికిప్రయత్నాలు
13.4.6. దేశీయ భాషల అభివృద్ధి
13.4.7. ప్రాచీన వైభవాన్ని పునరుద్ధరణ
13.4.8. సాంఘిక సంస్కరణలు
13.4.8.1. సతీ సహగమన నిషేధం
13.4.8.2. ఆడశిశువులహత్య
13.4.8.3. బాల్య వివాహాల నిషేధం
13.4.8.4. వితంతు పునర్వివాహం
13.4.8.5. అణగారిన తరగతుల ఉద్ధరణ
13.5. ఉద్యమ ప్రభావ ఫలితాలు
13.6. సారాంశం
13.7. ప్రశ్నలు
13.8. ఉపయుక్త గ్రంథాలు

## 13.1. లక్ష్యాలు

ఈ పాఠం అభ్యసించిన తరువాత విద్యార్థి క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

సాంఘిక, మత సంస్కరణోద్యమాలవల్ల భారతదేశంలో సాంఘిక, మత, సాంస్కృతిక రంగాల్లో సంభవించిన గొప్ప మార్పులు తెలుసుకో గలగాలి.

ఉద్యమాలు ఆధునిక పరిస్థితులు నెలకొనడానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి, భారత స్వాతంత్రోద్యమానికి ఏవిధంగాతోడ్పడ్డాయో అధ్యనం చేయగలగాలి.

సతీ సహగమనం అనే సాంఘిక దురాచారంపై అవగాహన కలిగిఉండాలి.

### 13.2. ఉపోద్ఘాతము

19వ శతాబ్దిలో భారతదేశంలో అనేక సాంఘిక, మత సంస్కరణోద్యమాలు జరిగాయి. వాటివల్ల భారతదేశంలోసాంఘిక, మత, సాంస్కృతిక రంగాల్లో గొప్ప మార్పులు వచ్చాయి. ఆ ఉద్యమాలు ఆధునిక పరిస్థితులు నెలకొనడానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి, భారత స్వాతంత్రోద్యమానికి కూడా తోడ్పడ్డాయి. బ్రిటిష్ వారి పరిపాలన, క్రైస్తవ మిషనరీల మత ప్రచారం, ఆంగ్ల విద్య ఈ ఉద్యమాలకు ముఖ్యకారణాలు.

ఏకేశ్వరోపాసనను బోధించిన రాజారాంమోహన్ రాయ్బ్రహ్మసమాజ స్థాపకులు.సతి వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించి సమాజంలో ఐక్యత కోసం పాటుపడినాడు. వేదాలకు తరలండినినాదంతో ఆర్యసమాజ్, సామాజిక సమానత్వం కోసం పనిచేసింది. థియోసాఫికల్ సొసైటీ, రామకృష్ణ మిషన్ వంటివి సర్వమత సారాన్ని గ్రహించినిజమైన మానవత్వం కోసం, ఐక్యత కోసం కృషిచేయాలని బోధించాయి. అలీఘర్ కళాశాల వ్యవస్థాపకులు సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ విద్య ద్వారా ముస్లిం సమాజ అభివృద్ధికి యత్నించారు. జ్యోతిబా పూలే, రామస్వామి నాయకర్, నారాయణగురువంటి సంస్కర్తలు అంటరానితనం, కులాధిక్యతలకు వ్యతిరేకంగా పనిచేశారు. కందుకూరి వీరేశలింగం సాంఘిక దురాచారాలను నిరసిస్తూ వాటికి వ్యతిరేకంగా ఉద్యమించారు. పార్శీలు, శిక్కులు కూడా తమ మత రంగంలో మార్పుల కోసం ప్రయత్నించారు. హిందూమతంలోని లోపాలను, మూఢాచారాలను తొలగించుకోవడానికి, శుద్ధి చేసుకోవడానికి ఈ సంఘసంస్కరణలు తోడ్పడ్డాయి. ఇవన్నీ కూడా అంతిమంగా భారతీయులలో జాతీయ స్పృహను, స్వాతంత్ర్యం కోసం చైతన్యాన్ని కలిగించి జాతీయోద్యమంలో భాగస్తులను చేయడం జరిగింది.

### 13.3. సాంఘిక, మత సంస్కరణోద్యమ ముఖ్య లక్షణాలు

1. కొన్ని ఉద్యమాలు పాశ్చాత్యుల ప్రభావం వల్ల ప్రారంభమయ్యాయి. 2. కొన్ని భారతదేశ ప్రాచీన సంస్కృతి ఆధారంగా ప్రారంభమయ్యాయి. 3. అన్ని ఉద్యమాలు మతంలో ఆధునికతను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించాయి.4.అన్ని ఉద్యమాలు ఆధునిక ప్రచార పద్ధతులను ప్రవేశ పెట్టాయి. 5 ఉద్యమ నాయకులుమతాన్ని, అందులోని బోధనలను, ప్రజలకు అర్థమయ్యే విధంగఅందించి, మతాన్ని ప్రజలకు సన్నిహితంగా తెచ్చారు.6. అన్ని ఉద్యమాలు మానవతా వాదానికి అత్యధిక ప్రాధాన్యనిచ్చాయి.

### 13.4. సాంఘిక, మత సంస్కరణోద్యమాల ఫలితాలు

సాంఘిక, మత సంస్కరణోద్యమాలు సమాజంలోఅనేకముఖ్యమైన మార్పులకు కారణమైయ్యాయి. తద్వారా ఆ ఉ ద్యమాలవల్ల సమాజంలో అనేక ఫలితాలు సంభవించాయి.

#### 13.4.1. హేతువాద దృక్పథం

సనాతన సంప్రదాయాలు, మూఢ నమ్మకాలు కొంతవరకు తగ్గిపోయాయి. మతం పేరిట జరిగే అక్రమాలను విద్యావంతులైన ప్రజలు తెలుసుకోగలిగారు. పాశ్చాత్య విద్య, శాస్త్రీయ విజ్ఞానం వ్యాప్తి చెందాయి. దీనివలన హేతు వాద దృక్పథం ఏర్పడింది. అర్థం లేని క్రతువులు, కర్మకాండలు, మూఢ నమ్మకాలను విమర్శించడం ఆరంభమయింది.

#### 13.4.2. మానవ శ్రేయస్సే లక్ష్యం

మత సంస్కర్తలందరు మానవ శ్రేయస్సును లక్ష్యంగా పెట్టుకొన్నారు. అన్ని మతాలు, మానవుడికి మేలు కలిగించే దిశగా పనిచేయాలని ప్రబోధించారు. మతం పేరిట మానవులను హింసించడం సరియైనది కాదనీ, మానవసేవే మాధవ సేవలనీ, మతం మానవుడు సృష్టించిందేనని సంఘసంస్కర్తలు ఉద్బోధించారు.

### 13.4.3. మానవతావాదానికి ప్రాముఖ్యం

సంస్కరణ ఉద్యమాల ఫలితంగా మానవతావాదానికి ప్రాముఖ్యం లభించి, సంఘంలో దురాచారాలను చట్టాల ద్వారా తొలగించడానికి కృషి జరిగింది. బాల్య వివాహాలు, దేవదాసీ వ్యవస్థ, బహుభార్యాత్వం, వితంతువుల దుస్థితిని తొలగించడానికి తీవ్రమైన కృషి జరిగింది.

### 13.4.4. స్త్రీ విద్యకుప్రోత్సాహం

స్త్రీ విద్యను ప్రోత్సహించడంద్వారా, సామాజిక దురాచారాలను తొలగించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. స్త్రీలకు ముఖ్యంగా వితంతువుల పునర్వివాహం వంటి సంస్కరణలు ప్రవేశపెట్టారు.

### 13.4.5. పాశ్చాత్య విద్య, శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించటానికిప్రయత్నాలు

సాంఘిక, మత సంస్కరణల వల్ల విద్యా రంగం చాలా ప్రభావితమైంది. పాశ్చాత్య విద్య, శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించటానికిప్రయత్నాలు జరిగాయి. అనేక పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలు స్థాపించారు.

### 13.4.6. దేశీయ భాషల అభివృద్ధి

తమ సంస్కరణలు ప్రజలందరికితెలిసేటట్లుగా ఉండాలని భావించడంవల్ల, దేశీయ భాషలను అభివృద్ధిపరిచారు. అనేక రచనలు, గేయాలు,నాటకాలు దేశీయ భాషల్లో రాయడం జరిగింది. దేశీయ భాషలకు ప్రాధాన్యం పెరిగింది.

### 13.4.7. ప్రాచీన వైభవాన్ని పునరుద్ధరణ

ఈ సంస్కరణలలో చాలా వరకు సంస్కర్తలు ప్రాచీన భారతీయ వైభవాన్ని ప్రశంసిస్తూ భారతీయ సంస్కృతి గొప్పదనాన్ని తెలియపరిచారు. ప్రాచీన సంస్కృతి విశిష్టతను మరచినందువల్లనే సమాజందుస్థితికి చేరిందని ప్రాచీన వైభవాన్నిపునరుద్ధరించడం ద్వారా భారతదేశం అభివృద్ధి చెందగలదని ఉద్బోధించారు. ఫలితంగా భారతీయుల్లో ఆత్మగౌరవం, దేశభక్తి పెంపొందింది.

### 13.4.8. సాంఘిక సంస్కరణలు

19 వ శతాబ్ది ప్రారంభంలో భారతదేశ సమాజంలో అనేక సాంఘిక దురాచారాలుండేవి. వాటిలో ముఖ్యమైనవి సతీసహగమనం, బాల్య వివాహాలు, వర్ణ విభేధాలు, భ్రూణ హత్య, ఆడ శిశువులను చంపి వేయడం, ప్రథమ సంతానాన్ని గంగానదిపాలుజేయడం.అట్లాంటి దురాచారాలు కొనసాగడానికి కారణం నాటి ప్రజలకు పాత ఆచార వ్యవహారాలు, పద్ధతుల పట్లగల గౌరవభావం. వాటి తొలగింపుకు అత్యవసర మైన ఉత్సాహ ప్రోత్సాహాలు లభించక పోవడం. మరొక విశేషమేమంటే, నాటి సాంఘిక దురాచారాలన్నీ, ప్రధానంగా స్త్రీకి సంబంధించినవే కావడం. 19వ శతాబ్ది చివరిదశలో మొదలైభారత జాతీయోధ్యమ నాయకులకు కూడాసాంఘికదురాచారాలసమస్యలను, తొలగిస్తేగానీ, భారతీయులు సంఘటితంగా ఉద్యమంసాగించలేరని ఆలోచన ఏర్పడి జాతీయోద్యమంతోబాటు, మత సాంఘిక సంస్కరణోద్యమాలుప్రచారం సాగించాయి.కనుక 19 వ శతాబ్ది ప్రధాన ఉద్యమాలైన, జాతీయోద్యమం, మత సంస్కరణోద్యమం, సాంఘిక సంస్కరణోద్యమాలు, కొంత వరకు కలిసి, కొంత విడిగానూ, తమ ఉద్యను సాఫల్యతకు కృషి చేశాయి. భారతీయుల్లో మత సంస్కరణావశ్యకత, సంఘ సంస్కరణల పట్ల ఉత్సాహం, కలగడానికి కొంత కారణంగా, పాశ్చాత్య విద్యా ప్రభావాన్ని, క్రైస్తవ మత ప్రచారకుల కార్యకలాపాలను పేర్కొనవచ్చు. నాటి ఆంగ్ల ప్రభుత్వం, తమ పరిపాలనా మొదటి దశలో, సాంఘిక దురాచారాల తొలగింపుకు, గట్టిగా ప్రయత్నించడమేగాక, తమ శాసనాధికారాన్ని కూడా అందుకు ఉపయోగించింది. కానీ కొన్ని సందర్భాల్లో కట్టిన ప్రతికూలతవల్ల, ఆంగ్లేయులు, విషయంలోని సున్నితత్వాన్ని గ్రహించి జోక్యాన్ని కల్గించుకోక, తటస్థ విధానాన్ని పాటించారు. సంఘం అలవాట్లనీ, ఆచారాలుగానీ,

దుష్టమైనవని, ఎప్పటికైనా గుర్తింపు రాగలదనీ, అప్పుడు వాటి సంస్కరణకుగానీ, తొలగింపుకుగానీ, ఆ సంఘమే వాటిని చేపట్టగలదని ఆంగ్లేయాధికారులు గ్రహించారు. కానీ తప్పనిసరైన సందర్భాల్లో ప్రభుత్వం, ముందుకు వచ్చి సాంఘిక, మత సంస్కర్తలకు తమ సహకారాన్ని అందించింది.

### 13.4.8.1. సతీ సహగమన నిషేధం

సతీ సహగమన విధానం, నాటి హిందూ సమాజాల్లోని ఉన్నత కులాలవారిలో ఉండేది.భర్త మరణించగానే, అతడి భార్యఅదే చితిపై భర్త మృతదేహంతోబాటు ప్రాణత్యాగం చేయడాన్నిసతి అనేవారు. ఈ పద్ధతి హిందూ సంఘంలో వేదాల కాలం నాటినుంచి అమలులో ఉన్నట్లు వస్తుంది. కానీ 'సతి' అనేది నిబంధన, ఐచ్ఛికమో తెలియదు. మొత్తం మీద సతి అనే పవిత్రమైందని, అందువల్ల భార్యకు, భర్తపై గల గౌరవం, ప్రేమ స్థిరీకరిస్తుందని విశ్వసించేవారు.అయితేరాను రాను సతి అనేది ఒక మత విధిగా రూపొంది, దాని ఆచరణకు కొన్ని శ్లోకాలు, మంత్రాలు కూడా రూపొందించారు. బెంగాల్, రాజపుతానా, విజయనగర లలో సతీ సహగమనం ఎక్కువగా అమలులో ఉండేది.

ఆంగ్లేయులు రాక పూర్వమేక్రీ.శ. 1510లో పోర్చుగీసు రాజప్రతినిధి అల్బూకర్క్ సతిని వర్ణించాడు. మొఘల్ పాదుషా అక్బర్ నిషేధానికి ప్రయత్నించి విఫలుడయ్యాడు. మరాఠా చివరి పీష్వా రెండో బాజీరావు సతీసహగమనాన్ని, తన రాజ్యంలో నిషేధించాడు. డచ్చివారు, ఫ్రెంచివారు దీన్ని నిషేధించారు. కానీ భారతదేశ హిందూ, ముస్లింల మత విశ్వాసాలను గౌరవించగలనని ప్రకటించిన కంపెనీ ప్రభుత్వానికి, ఈ నిషేధం విధించడానికి పై ఇబ్బంది ఏర్పడటం వల్ల, జాప్యం జరిగిందని వారన్ హేస్టింగ్స్, కారన్ వాలీస్, వెల్లస్లీ, హారెస్ట్ ప్రభువులు, వాంఛించినా, ప్రత్యక్షంగా నిషేధించడానికి ఇష్టపడలేదు.చివరికి, 1829 నాటికి, అప్పటి గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ పాలనా కాలంలో, భారత జాతీయ పునరుజ్జీవనోద్యమ పితామహుడు,బ్రహ్మసమాజ స్థాపకుడైన, రాజు రాం మోహనరాయ్ సహకారంతో, ఒక చట్టం ద్వారా సతీసహగమనాన్ని నిషేధించడమైంది.

రాయ్, తన అన్నగారి భార్య, తన కళ్లెదుట సతీసహగమనమాచరించి, దగ్ధమైపోవడం చూసి, బాధపడి, నిషేధం కోసం, తెగించి కృషిచేశాడు. నాటి సనాతన పరుల కోపాన్ని సైతం లక్ష్యపెట్టక, వినతి పత్రాలద్వారా, కంపెనీ ప్రభుత్వాన్ని కదలించి, సతీ సహగమన నిషేధం చట్టబద్ధం చేయించాడు. కంపెనీ పాలిత రాష్ట్రాలలోనేగాక, స్వదేశ సంస్థానాల్లో కూడా, నిషేధం అమలు పరచాలని నిబంధన విధించడమైంది. అమలు చేయని స్వదేశీ రాజ్యాలను ఆక్రమించి, నిషేధంఅమలు చేయడమైంది.

### 13.4.8.2.ఆడశిశువులహత్య

పసిపిల్లలను, అందులో ముఖ్యంగా ఆడశిశువులను చంపివేసే ఆచారం, కతియవార్ లోని రాజపుత్ర కుటుంబంలో ఎక్కువగా ఉండేది. ఆడశిశువు జననం పావహేతువని, వారికి వివాహం కావడంకష్టసాధ్యమని, వివాహం వ్యయ ప్రయాసలతో కూడుకొని, తమ శక్తికి మించితుందనిభావించే మధ్యతరగతి, బీదవారిలో ఈ దురాచారం ఎక్కువగా ఉండేది. శిశువులకు నల్లమందుతినిపించడం, ఊపిరాడనీయకుండా చేయడం, తల్లి శిశువుకు ఆహారమీయకచంపడం జరిగేది. జాన్ షోర్, విలియం బెంటింక్ ప్రభువులనిబంధనలు, శాసనాలవల్ల, శిశుహత్యలను నిషేధించడం జరిగింది.

### 13.4.8.3. బాల్య వివాహాల నిషేధం

బాల్య వివాహాలవల్ల జరుగుతున్న అనేక అనర్థాలను గ్రహించిన, భారతీయ పునరుజ్జీవన సంస్కర్తలైన రాజారామ మోహన్ రాయ్, కేశవచంద్ర సేన్, ఆర్య సమాజ్ సంస్కర్తలు,పార్సీ సంస్కర్త మలబారీల కృషి ఫలితంగా, ఆంగ్ల ప్రభుత్వం 1891 చట్టంద్వారా బాలికల వివాహయోగం వయస్సును 10 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు పెంచింది. 1930 లో మరొక చట్టం (శారదా చట్టం) వల్ల, బాలురకు వివాహ యోగ్య వయస్సును 18 సంవత్సరాలుగానూ, బాలికలకు 14 సంవత్సరాలుగానూ

నిర్దేశించడమైంది. 1872 లో కేశవ చంద్రసేన్ కృషి వల్ల జారీ చేసిన చట్టం బహు భార్యత్వాన్ని నిషేధించింది. వితంతు పునర్వివాహాలను, కులాంతర వివాహాలను అనుమతించింది. బాల్య వివాహాలను నిషేధించింది.

### 13.4.8.4. వితంతు పునర్వివాహం

సతీ సహగమన నిషేధ ఉద్యమం ప్రారంభమైన రోజుల్లోనే, వితంతు పునర్వివాహాలుచట్టబద్ధం చేయించే ఉద్యమం ప్రారంభమైంది. నాటి హిందూ సమాజంలో ఉన్నత కులాలకు చెందిన వితంతువులు పునర్వివాహం చేసుకొనేవారుకాదు. కానీ ఇతర కులాలవారి విషయంలో సడలించడమైంది. బాల్య వివాహాల ఫలితంగా, భర్తలు మరణించగా, బాలికలెంతో మంది వితంతువులయ్యేవారు. ధర్మ శాస్త్రాల్లో ఎక్కడా ఆంక్ష విధించకపోయినా, వారు పునర్వివాహ మాడరాదనే ఆచారం అమలులో ఉండేది. వితంతు పునర్వివాహాలను చట్టబద్ధం చేయడానికి కలకత్తా సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ అనే సంస్కర్త విశేషంగా కృషి చేశాడు. అనేక శాస్త్ర చర్చలు చేసి, ఆయన ఛాందసుల అవరోధాలను అధిగమించాడు. చివరికి 1856 వ సంవత్సరంలో నాటి గవర్నర్ జనరల్ డల్హౌసీ ప్రభువు ఒక చట్టం ద్వారా వితంతు పునర్వివాహాలను చట్టబద్ధం చేయించాడు. ఈ రంగంలో కృషి చేసిన వాటిలో బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం, ప్రార్థనా సమాజం పేర్కొన దగినవి. మహా రాష్ట్రలో పండిత విష్ణు శాస్త్రి, మహాసేవ గోవింద రనాడేలు వితంతు సమస్య పరిష్కారానికి కృషి చేశారు. వారితోబాటు భండార్కర్, అగార్కర్, డి.కె. కార్వే పండితులు సహకరించారు. కార్వే తానే ఒక వితంతువును వివాహమాడాడు. హిందూ వితంతువుల కోసం పూనాలో ఒక సదనాన్ని స్థాపించాడు. స్త్రీ విద్యకై సమావేశాలు ఏర్పరచడం జరిగింది. స్త్రీలకోసం వైద్య కళాశాలలను స్థాపించి,డాక్టర్లకు, నర్సులకు శిక్షణ ఇవ్వడమైంది. ఈ కార్యక్రమాలలో భారత జాతీయ కాంగ్రెస్ నాయకులుగాంధీ, నెహ్రూలు ఎంతో తోడ్పడ్డారు.

ఆంధ్ర ప్రాంతంలో స్త్రీ విద్య, వితంతు పునర్వవాహాల విషయంలో కృషి చేసిన వారిలో గణనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులు.రాజమండ్రిలో వితంతు సేవాసదనాన్ని స్థాపించి, మొదటి వితంతు పునర్వివాహాన్ని 1881 లోనే స్వగృహంలో జరిపించాడు. తర్వాత మద్రాస్, బళ్ళారి, బెంగుళూరు, గుంటూరులో దాదాపు 40 వితంతు పునర్వివాహాలు జరిపించాడు. స్త్రీ విద్య కోసంవిరేశలింగం విశిష్టమైన కృషి జరిపి, బాలికా పాఠశాలలను కూడా స్థాపించాడు.

### 13.4.8.5.అణగారిన తరగతుల ఉద్ధరణ

హిందూ సమాజంలోని కుల వ్యవస్థ ఫలితంగా, అణగారిన తరగతుల ఉద్ధరణకూ, అంటరానితనం నిర్మూలనకు ఉ ద్యమం జరిపిన వారిలో రామకృష్ణ మఠం, పూలె, మహాత్మాగాంధీ, అంబేద్కర్వంటి మహనీయుల కృషి పేర్కొనదగినవి. అణగారిన వర్గాలలో నాడు, సుహార్లు, చంబర్లు, నామ్ శూద్రులుండేవారు. హరిజనులుగా గాంధీ పిలిచిన, వారిని, అప్పటిఅంటరానివారుగా పరిగణించే వారు. సంఘ సంస్కర్తలు కృషివల్ల దళిత వర్గాల ఉన్నతికోసం 1906 స్త్రీ ఒక సంఘాన్ని ఏర్పర్చారు. ఆ విధమైన బహుముఖ కృషి వల్ల, హిందూ సంఘం, చీలిపోకుండా సంఘటితంగా ఉండటమేగాక, చైతన్యవంతమైన మహాశక్తిగా రూపొంది, భారత జాతీయోద్యమంలో గణనీయమైన పాత్రను నిర్వహించింది. ఈ అంశాన్ని గురించి ముందు అధ్యాయాలలో చర్చించడం జరిగింది.

### 13.5. ఉద్యమ ప్రభావ ఫలితాలు

1. ఉద్యమాలు మధ్యతరగతి విద్యావంతులను ప్రభావితం చేశాయి. కానీ వాటి ప్రభావం ఎక్కువగా విద్యావంతులకే పరిమితమైంది. 2. ఉద్యమాల ప్రభావం వల్ల దేశంలో చైతన్యం ఏర్పడి, జాతీయోద్యమానికి దోహదం చేసింది. 3. ప్రజలలో ఏర్పడ్డ జాతీయతా భావం దేశభక్తిగా పరిణమించింది. కొన్ని సాంఘిక దురాచారాలను రూపు మాపడానికి, ఉద్యమాలు ఉపయోగ పడ్డాయి.4.మతం,

సమాజంలో కొన్ని మార్పులను సంతరించుకొన్నాయి.

## 13.6. సారాంశం

భారతదేశ పై మత, సంఘసంస్కరణోద్యమాల ప్రభావం చాలా ఉంది. ఇవి భారతదేశంలో ఆంగ్ల విద్యను ప్రోత్సహించాయి. సంస్కరణలు దేశ ఆధునికీకరణకు, సంఘంలో కరుడుకట్టుకొని ఉన్న సాంఘిక దురాచారాల నిర్మూలనకు, మత ప్రక్షాళనకు కృషి చేసి, భారతదేశ పునురుజ్జీవనానికి నాంది పలికాయి. ఈ సంస్కరణోద్యమాలు భారతీయుల్లో జాతీయతా భావాలను మేల్కొల్పి భారత జాతీయోద్యమానికి నాంది పలికాయి. అంతేగాక ఈ ఉద్యమాలు దేశ ప్రాచీన ఔన్నత్యాన్ని గుర్తు చేసుకొని గర్వపడేటట్లు భారతీయుల్ని ప్రేరేపించి, వారిని భారత జాతీయోద్యమానికి సన్నద్ధుల్ని చేశాయి.

## 13.7. ప్రశ్నలు

1. సాంఘిక, మత సంస్కరణోద్యమాల ఫలితాలు ఎట్టివి ?
2. సతి సహగమన నిషేధం పై ఒక వ్యాఖ్య రాయండి.

## 13.8. ఉపయుక్త గ్రంధాలు


| | |
|---|---|
| 1.A.S.Altekar | : History of Village Communities in India |
| 2. A.R.Desai | :Social Background of Indian Nationalism |
| 3. B.R.Ambedkar | : Castes in India |
| 4.Bipan Chandra | : Modern India |
| 5.Majumdar, R.C | : Advanced History of India, Vols. III IV |
| 6.Majumdar, R.C | :Three Phases of India%µ%s Struggle for Freedom |
| 7.Percival Spear | :History of India, Vol. II |
| 8. P.Thomas | : Hindu Religion, Customs and Manners |
| 9. Sumit Sarkar | : Modern India 1885-1947 |
| 10. PN.Chopra, BN Puri, MN Das | :A Social, Cultural and Economic History of India |
| 11. K.K.Datta | :Renaissance, Nationalism and Social Changes in Modern India |
| 12. W.C.Smith | : Islam in Modern History |
| 13. Kenneth W.Jones | : The Cambridge History of India Vol III Social Background of Indian Nationalism |
| 14. ఝాన్సీలక్ష్మి పాటిబండ్ల, | : భారతదేశ చరిత్ర - సంస్కృతి, ద్వితీయ భాగం, వైదేహిఅల్లాడి తెలుగు అకాడమీ ప్రచురణ |


డా. B. వాణి

పాఠం-14

# ఆత్మగౌరవ ఉద్యమాలు


14.0 కోర్సు లక్ష్యాలు

14.1 పరిచయం

14.2 ఇ. వి. రామస్వామి నాయకర్ (పెరియార్)

14.3 ఆత్మగౌరవ ఉద్యమానికి గల ప్రధాన కారణాలు మరియు ఉద్యమ గమనం

14.4 ఆత్మగౌరవ ఉద్యమము పై బ్రిటీష్ వారి పాలనా ప్రభావం

14.5 ఆత్మగౌరవ ఉద్యమ ఫలితాలు

14.6 సంగ్రహంగా

14.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

14.8 ఉపయుక్త గ్రంథాలు.


## 14.0 కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వల్ల విద్యార్థులు క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

భారతదేశంలో కుల వ్యవస్థ, కుల వ్యవస్థ యొక్క స్వరూపము.

ఇ. వి. రామస్వామి నాయకర్ (పెరియార్) జీవిత విశేషాలు

ఆత్మగౌరవ ఉద్యమం ఆవిర్భవించడానికి గల కారణాలు.

ఆత్మగౌరవ ఉద్యమములో బ్రహ్మణేతర కులాల నాయకుల పాత్ర.

ఆత్మగౌరవ ఉద్యమం పై బ్రిటిష్ పాలనా ప్రభావం

ఆధునిక విజ్ఞానాన్ని ఆత్మగౌరవ ఉద్యమాలు ఎలా పెంపొందిపజేసాయో తెలుసుకొనడం.

## 14.1: పరిచయం

భారత దేశం కులాల సమాజం అని కొందరు, వర్గ సమాజం అని ఇంకొందరు, మతాల కూడలి సమాజం అని మరికొందరు, హిందూ సమాజం అని అందరూ అటుంటారు. హిందూ మతానికి కుల వ్యవస్థ ఒక ఉక్కు చట్రం లాంటిది. కులాలన్నీ అంతస్తుల దొంతరగా పేర్చబడ్డాయి. క్రమానుగణ శ్రేణి (%ష్ట్ర అవతీఖితీఎష్ట్ర అఖ్రిశ్రీ శీతీఎవతీ%) విధానంలో ప్రతి మనిషి అంతస్తు, హోదా, అతను పుట్టిన కుల వర్గీకరణ బట్టి ఉండేది. ప్రతి మనిషి యొక్క హోదా, అతని పుట్టుక ఆధారంగా ముందే నిర్ణయించబడేది. సమాజంలో వ్యక్తికి ఇచ్చే గౌరవం కూడా అతని కులపుట్టుక ఆధారంగా లభించేది. పుట్టుక అనే ప్రాతిపదికగా నిర్ణయింపబడ్డ వ్యక్తి హోదా ఎట్టి పరిస్థితులలోనూ అతని తెలివితేటల ఆధారంగా గానీ, అతను సంపాదించిన ఆస్తిపాస్తుల వలన గానీ, అతను సమాజం పట్ల చూపే సేవాగుణం మరియు అతని కార్యక్రమాల వలనగాని మార్చడానికి ఎవరికీ సాధ్యపడేది కాదు. వ్యక్తి ఏకులంలో జన్మిస్తే ఆ కులమునకు నిర్దేశించిన వృత్తిని మాత్రమే స్వీకరించాలనే నియమం వుండేది. అతను వేరేకుల సాంప్రదాయాలు, వృత్తులను ఎంచుకొనే అర్హత లేదు. ఆనాటి ధర్మ సిద్ధాంతాలు కుల ధర్మాలను పటిష్టంగా, క్రూరంగా అమలు జరిపాయి. కుల వ్యవస్థ వలన సాంఘిక, న్యాయపరమైన అసమానతలు ఏర్పడ్డాయి. ఈ నిచ్చెన మెట్ల వ్యవస్థలో అట్టఅడుగున వున్న వారిని అంటరానివారిగా పరిగణించి వారికి నిమ్నమైన వృత్తులను కేటాయించారు. వీరి కొరకై ప్రత్యేక నివాస ప్రాంతాలను ఊరికి దూరంగా కేటాయించారు. కుల నియమాలను ఉల్లంఘించిన వారు సంఘ

బహిష్కరణకు, సాంఘిక హింసకు గురయ్యేవారు. ఆయా కుల కట్టుబాట్లను, కుల నియమాలను తప్పక పాటించాలి. అయితే భారత దేశంలో పరాయి వారి పాలన అనగా బ్రిటిష్ వారి పాలన ప్రారంభమైన తర్వాత సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వచ్చిన మార్పుల కారణంగా కుల వ్యవస్థకు పూర్వం వున్న ప్రాముఖ్యత తగ్గుముఖం పట్టింది. క్రైస్తవ మిషనరీల ద్వారా విధ్యను అభ్యసించిన విధ్యా వంతులైన కొందరు భారతీయులు చైతన్యవంతులై అణగారినవర్గాల హక్కుల కొరకు, వారికి సమాజంలో ఆత్మ గౌరవం కొరకు నినదించారు. విజ్ఞానం ద్వారా వాస్తవిక విషయాలను ప్రజలకు చేరవేయడం వంటి ఎన్నో సామాజిక అంశాలు ఈ ఆత్మగౌరవ ఉద్యమములో కలవు. దేశంలో రాజకీయ, సాంఘిక చైతన్యం వ్యాప్తి చెందడంతో అట్టడుగు వర్గాల వారు ముందుకు వచ్చి, ప్రాథమిక హక్కుల కొరకు, ఆత్మ గౌరవం కొరకు, పోరాటం సాగించారు. ముఖ్యంగా వరాతా ప్రాంతానికి చెందిన జ్యోతిబాపూలే 19వ శతాబ్దపు సంస్కర్తల్లో భిన్నమైనవాడు. కులవ్యవస్థను తీవ్రంగా విమర్శిస్తూ రచనలు చేశాడు. ప్రప్రథమంగా బ్రహ్మణేతర వర్గాల హక్కుల గురించి గళమెత్తినవాడు జ్యోతిబా పూలే. తర్వాత కాలంలో డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్, రామస్వామి నాయకర్, నారాయణ గురులు కఠిన కుల నిబంధనలకు, అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమాలను సాగించారు. ఈ ఉద్యమాలే ఆత్మ గౌరవ ఉద్యమాలుగా భారతదేశ చరిత్రలో ప్రసిద్ది చెందాయి. ఈ ఆత్మ గౌరవ ఉద్యమం సామాజిక వ్యవస్థను తలకిందులుగా చేసి సమాజములో కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజల్లో స్వాభిమానం,సంఘీభావంను నెలకొల్పడానికి ప్రయత్నించింది.

## 14.2. బ్రాహ్మణేతర ఉద్యమం - ఇ. వి. రామస్వామి నాయకర్ (పెరియార్):

మత, మతేతర రంగాల్లో బ్రాహ్మణులకుగల ఆధిపత్యాన్ని వ్యతిరేకించటమే బ్రాహ్మణేతర ఉద్యమము యొక్క ప్రధాన లక్ష్యం. క్రతువులపైన, వేద సాహిత్యంపైనా, పౌరోహిత్యం పైనా బ్రాహ్మణులకు గల ప్రత్యేకమైన హక్కులను ప్రశ్నించి, ఎదురించడం ఈ ఉద్యమ విధానం. దీనిని పెరియార్ రామస్వామి నాయకర్ నాయకత్వంలోని ద్రవిడ కజగం ఉచ్ఛస్థితికి తీసుకొని వెళ్ళింది. పెరియార్ గా ప్రసిద్ది చెందిన ఇ. వి రామస్వామి నాయకర్ స్వేచ్ఛాలోచనాపరుడు, స్వాతంత్ర్యసమరయోధుడు, కులాలకీ, మతాలకీ అతీతంగా ఉన్నత మానవ సమాజం కోసం జీవితాంతం పోరాడిన ధీరుడు. ఆత్మగౌరవ ఉద్యమ స్థాపకుడిగా, మతోన్మాదానికి వ్యతిరకంగా యుద్ధం చేసిన యోధుడిగా అణగారిన ప్రజల, మహిళల హక్కుల కోసం అవిరామంగా కృషి చేసిన సమానత శీలిగా ఆయన నిర్వహించిన పాత్రలు అనేకం. అనితర సాధ్యమైన రీతిలో ఆత్మగౌరవ ఉద్యమాన్ని నిర్మించి ముందుకు నడిపిన పెరియార్ దేవుడిని తద్వారా మతాన్ని నిర్మూలించాలి, బ్రహ్మణిజాన్ని బద్ధలు కొట్టాలి, ఆనాటి కాంగ్రెస్ పార్టీని అలాగే గాంధీ సిద్ధాంతాలను వ్యతిరేకించాలి అనే అంశాలను ఉద్యమ ప్రధాన ఉద్దేశాలుగా ప్రకటించి ప్రకంపనలు సృష్టించాడు. ఇ. వి. రామస్వామి నాయకర్ తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్ కు చెందిన బలిజ కులస్తుడు. చిన్నతనంలోనే తమిళం, కన్నడం, తెలుగు భాషలను అనర్గళంగా మాట్లాడేవాడు. తన 25వ ఏట బనారస్ ను సందర్శించి అక్కడ పురోహితులు మాంసాహారాన్ని భుజించడం, మధ్యపానం సేవించడం, నైతిక విలువలు లేక వ్యభిచరించడం గమనించాడు. అప్పుడే అతనిలో బ్రాహ్మణుల పట్ల వ్యతిరేక భావం కలిగింది. క్రీ. శ. 1919 లో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ సంస్థ అభ్యున్నతి కోసం క్రీ. శ. 1925 వరకు కృషిచేశాడు. క్రీ. శ. 1924 లో కేరళ లోని వైక్కమ్ లో ఒక దేవాలయం ఉన్న వీధిలో దళితులు నడవరాదని అగ్రవర్ణాలు నిషేధించాయి. అంటరానితనంను పాటించడంను బహిరంగంగా విమర్శిస్తూ వైక్కమ్ గ్రామంలోని యువకులలో చైతన్యంను నింపి వారికి ఆత్మగౌరవ ప్రాధాన్యతను వివరించాడు. వర్ణాశ్రమ ధర్మాన్ని అనుసరించడం పవిత్రమైన బాధ్యత అన్న గాంధీగారి అభిప్రాయంతో గాంధీ గారిని, గాంధీ గారి సిద్దాంతాలను వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీతో, గాంధీ గారితో తెగతెంపులుచేసుకొన్నాడు. క్రీ. శ. 1925 లో 'కుడిఅరసు' అనే పత్రికను ప్రారంభించి, తన సందేశాన్ని ఈ పత్రికలో ప్రచురించిన సంపాదకీయాలు, వ్యాసాలు, ప్రసంగ పాఠాలు ద్వారా ప్రజలకు రామస్వామి చేరవేశారు. తన రచనలలో ప్రధానంగా బ్రహ్మణులనుమహాభారతాన్ని, పురాణాలను, రామాయణాన్ని నిశితంగా విమర్శించాడు. బ్రాహ్మణులు తమ స్వార్థ ప్రయోజనాలకొరకు పౌరాణిక సాహిత్యాన్ని

సృష్టించారని, ఇదంతా కల్పితం అనీ, దీన్ని నమ్మరాదని తెలిపాడు. క్రీ. శ. 1927 ఆగస్టులో కాంగ్రెస్ ను, హిందూమతాన్ని, బ్రాహ్మణుల గుత్తాధిపత్యాన్ని నాశనం చేయాలని 'కుడిఅరసు' లో ఒక ప్రధానమైన వ్యాసం రాశాడు. క్రీ. శ.1932 లో పెరియార్ సోవియట్ యూనియన్ ను సందర్శించి, అక్కడ అమలవుచున్న సామ్యవాద భావాలకు ఆకర్షితుడైనాడు. దక్షిణ భారతదేశంలోనే మొదటి కమ్యూనిస్ట్ వ్యక్తిగా పేరుతెచ్చుకొన్న సింగరవేలు పెరియార్ యొక్క సామ్యవాద భావాలతో ఏకీభవించి కుడిఅరసు పత్రికలో అనేక వ్యాసాలు ప్రచురించి, 'సమధర్మ పార్టీని' నెలకొల్పాడు. క్రీ. శ. 1936 కొందరు కమ్యూనిస్టు నాయకులు సింగరవేలు గారు పెరియార్ తో జతకట్టడం ఇష్టపడక, సింగరవేలు గారిని కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీలో చేరమనిదిగా ఆజ్ఞాపించారు. దీనితో వీరు ఇరువురు విడిపోవాల్సివచ్చింది. దీనితో పెరియార్ గారికి కమ్యూనిస్టులన్నా వారి సిద్ధాంతాల పట్ల వ్యతిరేక భావం నెలకొన్నది. క్రీ. శ. 1938 డిసెంబర్ లో జస్టిస్ పార్టీకి అధ్యక్షుడైనాడు. జస్టిస్ పార్టీ నాయకుడిగా 'తమిళనాడు తమిళ ప్రజలదే' అని ప్రచారం చేశాడు. వర్ణవ్యవస్థపై పోరాటం జరిపి గొప్ప సంస్కరణవాదిగా ప్రసిద్ధి చెందిన పెరియార్ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కొరకై పాటుబడ్డాడు. క్రీ. శ. 1944 లో 'ద్రావిడ కజగం' అను పార్టీని స్థాపించెను. దీని ఉద్దేశ్యం బ్రహ్మణేతరులకు రాజకీయ ప్రవేశం కల్పించి వారిని బ్రహ్మణులతో సమానంగా ఎదుగుదలకు అవకాశం కల్పించడం.

## 14.3. ఆత్మ గౌరవ ఉద్యమానికి గల ప్రధాన కారణాలు మరియు ఉద్యమ గమనం:

అనాది నుండి భారత దేశంలో బ్రహ్మణాధిక్యతను ఎదుర్కొనలేక, శూద్రులు పట్ల వారి వైఖరిని ఎదురించే సాహసం చేయలేని బ్రహ్మణేతరులు బ్రిటీష్ వారి పాలనలో కొన్ని రక్షణలు పొందారు. కుల నిర్మూలనకు సాంప్రదాయ భారతీయులు ఎవరూ ముందుకు రాకపోవడంతో అణగారిన వర్గాలలో హిందూమతం పట్ల, సనాతన భారతీయతత్వం పట్ల అసహనం పెరిగింది. ఆత్మగౌరవ ఉద్యమాలు మొదలవుచున్న కాలంలోనే ప్రజలలో సాంస్కృతిక విప్లవం మొదలైనది. దీనికి తోడు మహిళలలో చైతన్యం పెరిగి సాంఘిక కట్టుబాట్లును, అసమానతను ఎదుర్కొనే స్వభావం మహిళలలో ప్రారంభదశలో వుండేది. అప్పటికే భారతీయ ప్రజలు వివిధ రంగాలలో తమ ప్రతిభను కనబరుస్తూ తమలో చైతన్యాన్ని నింపుకొంటూ వున్నారు. సామాజిక అన్యాయం, అసమానతలను వ్యతిరేకించి, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని కల్పించి కులం, వర్గం లేని సమ సమాజ నిర్మాణం కోసం ఈ ఆత్మ గౌరవ ఉద్యమం తీవ్రంగా కృషి చేసింది. బ్రహ్మణేతరులు క్రీ. శ. 1916 నవంబర్ లో మద్రాస్ పట్టణం నందు సమావేశమై "సౌత్ ఇండియన్ పీపుల్స్ అసోషియోషన్" గా ఏర్పడ్డారు. ఇంగ్లీష్, తమిళ, తెలుగు భాషలలో ఒక పత్రికను నడపాలని నిర్ణయించుకొని "జస్టిస్" అనే పత్రికను ప్రారంబించి , "జస్టిస్ పార్టీ" అనే రాజకీయ పార్టీని స్థాపించుకొన్నారు.

ఆత్మగౌరవ ఉద్యమాన్ని కొందరు 'ద్రవిడ ఉద్యమం' అని కూడా పేర్కొన్నారు. వెనుకబడిన అణగారిన వర్గాల వారి హక్కుల కొరకు, స్త్రీ సమానత్వం కొరకు ఈ ఆత్మగౌరవ ఉద్యమము దక్షిణ భారతదేశంలో మొదలైంది. ఈఉద్యమ నాయకులు అట్టడగు వర్గాల్లో ఆత్మగౌరవం యొక్క ఆవశ్యకతను ప్రజల్లో కల్పించారు. ఆత్మగౌరవ ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యం హిందూ మతం లోని అసమానతను, కుల, మత ఆచారాలలోని వివక్షను, బ్రాహ్మణ ఆధిక్యతను వ్యతిరేకించి మూఢ నమ్మకాలను తొలగించుటకు కృషి చేయడం వంటి మత, సాంఘిక కార్యకలాపాలను చేపట్టి ప్రజలలో చైతన్యంను తీసుకురావడం. ఈ ఆత్మగౌరవ ఉద్యమం తీవ్ర మలుపు తిరిగి అనేక సందర్భాలలో మనుస్మృతి ప్రతులను కాల్చివేసి, బ్రహ్మణుల ఆధిక్యతను వ్యతిరేకిస్తూ తమ నిరసనను తెలియజేశారు. రావణుడిని ద్రావిడ నాయకుడిగా, రాముణ్ణి అధర్మ పరుడైన వ్యక్తిగా చిత్రీకరించారు. హిందీ భాషను వ్యతిరేకించి, ఈ భాషను దక్షిణ భారతదేశంలో ప్రవేశపెట్టి అమలు పరచటాన్ని ఆత్మగౌరవ ఉద్యమ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించి, మద్రాస్ నందు వేలాది మంది ప్రజలతో నిరసన ప్రదర్శనను గొప్పగా నిర్వహించారు.

ఆనాటి సాంఘిక వ్యవస్థలో గల ప్రధానమైన అమానవీయమైన అసమానతలను రూపుమాపి, సమసమాజ నిర్మాణానికి సంఘ సంస్కర్తలు పూనుకొన్నారు. శతాబ్దాల నుండి వర్ణవ్యవస్థ వలన సామాజికంగా అనేక వివక్షతలకు గురైన కులాల్లో పుట్టిన జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.అర్. అంబేడ్కర్, శ్రీ నారాయణ గురు, రామస్వామి నాయకర్ వంటి ప్రముఖులు వర్ణ వ్యవస్థ పై పోరాటం సల్పి, గొప్ప సమాజ సంస్కరణ వాదులుగా ప్రసిద్ధి చెందారు. వీరందరి అంతిమ లక్ష్యం అట్టడుగు వర్గాలు అభ్యున్నతి

చెంది భారతీయ సమాజంలో ఎటువంటి వివక్షలేని జీవితంను కొనసాగించడమే. మహారాష్ట్రలో జ్యోతీబా పూలే, కేరళలో నారాయణ గురు, తమిళనాడులో పెరియార్ రామస్వామి నాయకర్ బ్రాహ్మణేతర ఉద్యమాన్ని ముందుండి నిర్వహించారు.

## 14.4. ఆత్మగౌరవ ఉద్యమము పై బ్రిటీష్ వారి పాలనా ప్రభావం:

భారతదేశంలో బ్రిటీష్ వారి ఆగమనమునకు పూర్వం భారతీయ సమాజంలో అతిశూద్రులైన అంటరానివారిపై అనేక రకాల కఠినమైన ఆంక్షలు వుండేవి. వీరికి దేవాలయాల్లోకి ప్రవేశం లేదు, వేదాలను చదవరాదు, వినరాదు. హిందూ సమాజం వీరిని పాకీపనికి, పారిశుద్ధ్యం, పశువుల మృత కాళేబరాలను తొలగించడం మొదలగు పనులకు వినియోగించింది. ఫలితంగా వీరు సమాజానికి అంటరానివారుగా, అస్పృశ్యులుగా పరిగణించబడ్డారు. తినడానికి తిండి, వుండడానికి ఇల్లు, కట్టుకోవడానికి గుడ్డ కరువై కడు దుర్భర జీవితాన్ని కొనసాగించేవారు. సమాజంలో వారికి న్యాయమైన గుర్తింపు, స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. అనేక రకాలుగా తర తరాలనుండి అణిచివేతకు, హింసలకు గురైనారు. భారతదేశంలో బ్రిటీష్ వారి పరిపాలన ఆరంభమైన తర్వాత సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వచ్చిన మార్పుల వలన కొంతవరకు పాతకాలపు ఛాందస విలువలు, కట్టుబాట్లు బలహీనబడ్డాయి. క్రైస్తవ మిషనరీల నిర్వహణలోని విద్యాలయాల్లోనూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ విద్యను అభ్యసించిన వారందరికీ సమాన అవకాశాలు లభించాయి. అభివృద్ధి చెందిన ప్రయాణ సౌకర్యాలు, పారిశ్రామిక విప్లవం, పట్టణ వాతావరణం ఫలితంగా కులనియమాలను పాటించడం సాధ్యపడలేదు. బ్రిటీష్ ప్రభుత్వ చట్టబద్ధ పాలన అట్టడుగు వర్గాల వారి పరిస్థితి మెరుగు పడటానికి దోహదపడింది. చట్ట పరంగా అసమానతలు పోయినప్పటికీ సాంఘిక అసమానతలు ఏదో ఒక రూపంలో కొనసాగాయి. దీనితో అట్టడుగు వర్గాలలో ఆత్మగౌరవ నినాదం ఊపందుకొన్నది. మత సంస్కరణోద్యమ సంస్కర్తలంతాపురోహిత వర్గం అనగా బ్రాహ్మణ వర్గంపై విమర్శలతో దాడి చేశారు. దేవుళ్ళకు, ప్రజలకు మధ్య అనుసంధానంగా వున్నామనే భ్రాంతి కలిగించే మాటలు చెప్పుకొనే పూజారి వర్గం ఇక అనవసరమనే భావం ప్రజల్లో క్రమక్రమంగా బలపడింది. పూజారి వ్యవస్థను వ్యతిరేకించి హేతువాదం, శాస్త్రీయ దృక్పథం, ఉదారవాద సిద్ధాంతాలు ప్రచారంలోకి వచ్చాయి. దక్షిణ భారతదేశాన ఉన్నత సాంఘిక హోదా కొరకు అట్టడుగు వర్గాల వారు ఆత్మ గౌరవ పోరాటాన్ని కొనసాగించారు.

## 14.5. ఆత్మగౌరవ ఉద్యమ ఫలితాలు:

దళిత పితామహులైన, మేధావులైన జ్యోతిరావ్ పూలే, నారాయణ గురు, డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్, పెరియార్ రామస్వామి లాంటి మహనీయులు జరిపిన కుల నిర్మూలన, ఆత్మగౌరవ ఉద్యమాలు దేశంలోని ప్రజలలో అనేక మార్పులను కలుగ జేశాయి. వీరి రచనల వలన, ఆలోచనావిధానం వలన, పోరాట పటిమ వలన హిందూ సమాజంలోని అణగారిన వర్గాలలో ఐక్యత, చైతన్యం, విజ్ఞానం, కులవ్యవస్థపై తిరుగుబాటు స్వభావం గణనీయంగా పెరిగింది. చాతుర్వర్ణ్య సిద్ధాంత దృక్పథంతో వుంటూ అంటరానితనాన్ని రెచ్చగొడుతూ, పూజారి సంస్కృతికి జీవం పోస్తూ, ఆధ్యాత్మిక కర్మ సిద్ధాంతాలను ప్రోత్సహిస్తూ, అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శిస్తూ, సమాజాన్ని విషపూరితం చేస్తున్న బ్రహ్మణీయ భావజాలాన్ని బట్టబయలు చేసారు. తరతరాలుగా ఆకలితో, పేదరికంతో, అంటరానితనంతో, అజ్ఞానంతో వుంటూ ఎలాంటి హక్కులకు అధికారాలకు నోచుకోకుండా అణచివేసి, వెలివేయబడిన ప్రజలకు చేయూతనిచ్చి చైతన్య పరిచి స్ఫూర్తిని నింపారు. ఈ ఆత్మగౌరవ ఉద్యమము మొదట్లో సాంఘిక సంస్కరణ ఉద్యమంగా ప్రారంభమైనప్పటికీ చివరకు రాజకీయ ఉద్యమంగా మారింది. తమిళనాడులో ప్రారంభమైన ఈ ఆత్మగౌరవ ఉద్యమము పూర్తిగా దక్షిణభారత దేశం, పాక్షికంగా ఉత్తరభారత దేశానికివ్యాపించింది. ఆత్మగౌరవ ఉద్యమ నాయకులు అంటరాని వారితో సహా అట్టడుగు వర్గాల వారిపై దృష్టి కేంద్రీకరించారు. ఈ వర్గాల వారు అధికంగా ఉన్న గ్రామాలలోని యువకులను, స్త్రీలను చైతన్య పరచడానికి ఎక్కువగా కృషిచేశారు. నిరాడంబరమైన ఆత్మగౌరవ ఉద్యమ నాయకుల ప్రచార విధానము, వారు జాతి కోసం పడే తపన గ్రామాలలోని ఎందరినో యువకులను అలాగే పట్టణ ప్రాంతాలలోని అణగారిన

వర్గాలవారిని ఆకర్షించింది. ఆత్మగౌరవ ఉద్యమము పట్ల ఈ వర్గాల వారు ప్రత్యేక శ్రద్ధ కనబరచి సుశిక్షితులైన కార్యకర్తలుగా, ఎంతో అవగాహనగల ఉద్యమమూర్తులుగా వెలుగొందారు. ఆత్మగౌరవ ఉద్యమానికి ప్రచార సాధనాలుగా తమిళ పత్రికలైన 'కుడి అరసు', 'రివోల్ట్', 'విదుతలై', 'పగతరివు', మొదలైన పత్రికలను నడిపారు. ఆత్మగౌరవ ఉద్యమనాయకుల ఉపన్యాసాలు, ఉపదేశాలు ముఖ్యంగా పట్టణ నిరక్షరాస్యులను చైతన్యవంతులగా చేశాయి. పురోహితుడు, మంత్రాలు, ఎటువంటిఆడంబరాలు లేని స్వాభిమాన పెళ్లిళ్ల ను ప్రోత్సహించి, దేవుడు, కులం మతప్రసక్తి లేని కులరహిత వివాహాలను పరిచయం చేశారు.

ఆత్మగౌరవ ఉద్యమం కూడా ఎన్నో విమర్శలకులోను అయ్యింది. ఇది కేవలం హిందూమతాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకొని విమర్శిస్తున్నదని, బ్రాహ్మణవర్గానికి వ్యతిరేకమని, ఈ ఉద్యమ విధానాలు కేవలం ఒక వర్గాన్ని విమర్శించాడానికే సరిపోతాయని, సనాతన వాదులు పేర్కొన్నారు. హిందూ దేవతలను, వారి ఆచారాలను, చివరికి వారి పండుగలను కూడా విమర్శించడం ఆత్మగౌరవ ఉద్యమ విధానమా? అని అనేకులు ప్రశ్నించారు.

### 14.6. సంగ్రహంగా

ఆత్మగౌరవ ఉద్యమాన్ని ద్రావిడ ఉద్యమం అని కూడా కొందరు పేర్కొన్నారు. వెనుకబడిన అణగారిన వర్గాల వారి హక్కుల కొరకు, స్త్రీ సమానత్వం కొరకు ఈ ఆత్మ గౌరవ ఉద్యమము దక్షిణ భారతదేశం లో మొదలైంది. ఆత్మగౌరవ ఉద్యమం లక్ష్యం హిందూ మతం లోని అసమానత్వం, కుల, మత ఆచారాలలోని వివక్ష, బ్రాహ్మణ ఆధిక్యతను వ్యతిరేకించి, శాస్త్ర విజ్ఞానం పట్ల అభిరుచిని పెంచుకొని, వాస్తవికతను అభివృద్ధి చేస్తూ సమాజంలో ప్రబలంగా విస్తరించిన మూఢ నమ్మకాలను తొలగించుటకు కృషి చేయడం వంటి మత, సాంఘిక కార్యకలాపాలను చేపట్టి ప్రజలలో సానుకూల ఆలోచనను, వారిలో చైతన్యంను తీసుకురావడం. దళిత పితామహులైన, మేధావులైన జ్యోతిరావ్ పూలే, నారాయణ గురు, డాక్టర్‌బి. ఆర్. అంబేడ్కర్, పెరియార్ రామస్వామి లాంటి మహనీయులు జరిపిన కుల నిర్మూలన, ఆత్మగౌరవ ఉద్యమాలు దేశంలోని ప్రజలలో అనేక మార్పులను కలుగ జేశాయి. వీరి రచనల వలన, ఆలోచనావిధానం వలన భారతీయ సమాజంలోని అణగారిన వర్గాలలో ఐక్యత, చైతన్యం, విజ్ఞానం, కులవ్యవస్థపై తిరుగుబాటు స్వబావం గణనీయంగా పెరిగింది.

### 14.7. పరీక్ష నమూనా ప్రశ్నలు

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. ఆత్మగౌరవ ఉద్యమ ఆవిర్భావానికి గల కారణాలను, ఫలితాలను వివరించండి?
2. ఆత్మగౌరవ ఉద్యమమునకు పునాది వేసిన పెరియార్ రామస్వామి నాయకర్ గురించి ఒక వ్యాసం రాయండి?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. బ్రాహ్మణేతర ఉద్యమము లేదా ఆత్మగౌరవ ఉద్యమము యొక్క లక్ష్యాలను గురించి రాయండి.
2. ఆత్మగౌరవ ఉద్యమానికి తోడ్పడిన పత్రికల గురించి రాయండి.

### 14.8. ఉపయుక్త గ్రంథాలు.

1. Datta K. K., A Social History of Modern India, 1975.
2. Farquhar, J.N., Modern Religious Movements in India, 1977.
3. Natarajan, S., A century of Social Reform in India, 1959.
4. Sharma, Satish Kumar., Social Movements and Social Change, 1985.
5. Veeramani, K., Religion and Society (Selections from Periyars speeche) and writings, 1994.
6. Ramachandra Guha, Makers of Modern India, 2012.

**డాక్టర్ గోవిందు సురేంద్ర**

పాఠం- 15

# మహాత్మా జ్యోతిరావు పూలే

15.0 కోర్సు లక్ష్యాలు

15.1 పరిచయం

15.2 జ్యోతిరావు పూలే జీవిత విశేషాలు

15.3 పూలే గారి రచనలు-ప్రచురణలు

15.4 బ్రిటీష్ సామ్రాజ్య విధానాల పట్ల పూలే వైఖరి

15.5 సమాజ సమానత్వం కొరకు కృషి

15.6 సంగ్రహంగా

15.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

15.8 ఉపయుక్త గ్రంధాలు.

## 15.0 కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వల్ల క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

జ్యోతిబా పూలే గారి జీవిత విశేషాలు, సామాజిక పరిస్థితుల పై ఆయన అభిప్రాయాలు.

అట్టడుగు వర్గాల వారికి ఆధునిక భారతదేశంలో జ్యోతీబాపూలే గారి సేవలు

స్త్రీల లలో అభ్యుదయం సాధించుటకు విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించిన పూలే గారి విధానాలు.

పూలే గారు ఏర్పాటు చేసిన వివిధ సాంఘిక సేవా సంస్థలు, ఆయన రచనల ప్రాముఖ్యత.

జ్యోతీబా పూలే గారి ఆలోచనావిధానం వారి సాధారణా పరిపక్వత విధానం.

## 15.1: పరిచయం

పురాణాలలోని సంఘటనలను, వాటి పూర్వాపరాలను తార్కికంగా పరిశీలించిన మహాత్మా జ్యోతీరావ్ పూలే గారు అసుర చక్రవర్తులను, స్థానికులుగా, ధర్మ ప్రవర్తకులుగా, ప్రజలకు సమాన్యాయం అందించిన మానవతామూర్తులగా భావించి పురాణాల పేరిట, ధర్మశాస్త్రాల పేరిట, ప్రజలను ముఖ్యంగా, నిమ్న వర్గాలు, అట్టడగువర్గాల వారిని, స్త్రీలను దోచుకొంటున్న పురోహిత వ్యవస్థను తన రచనలద్వారా ప్రశ్నించారు. విద్య ద్వారానే ప్రజలను జాగృతం చేయవచ్చునని రాత్రి పాఠశాలలను, స్త్రీల కొరకు ప్రత్యేక విద్యాలయాలను నెలకొల్పి దృశ్య కళారూపాల ద్వారా ప్రజలలో ప్రచారం చేస్తూ విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసేవారు.

## 15.2: జ్యోతిరావు పూలే జీవిత విశేషాలు

మహారాష్ట్ర ప్రాంతంలో అంటరానివారి కోసం కృషి చేసిన వారిలో అగ్రశ్రేణి నాయకుడు జ్యోతీబా పూలే. మాలే అనగా తోట మాలి అని అర్థం. మహాత్మా జ్యోతీ రావ్ గోవింద్ పూలే క్రీ.శ. 1827 ఏప్రియల్ 11 న సతారా గ్రామం లోని ఒక మాలి కుటుంబంలో గోవిందరావు, చిన్నూభాయి లకు జన్మించాడు. వీరి వృత్తి పీష్వా కుటుంబమునకు పువ్వులు సరఫరా చేయడం. ఇతనిది శూద్ర జాతి కి చెందిన మరాఠా-కుంబికులము. ఇతనికి 12వ ఏటనే సావిత్రీ బాయితో వివాహము జరిగినది. బాల్యంలో అతని విద్యాభ్యాసము అంతా క్రైస్తవ మిషనరీలలోనే కొనసాగింది. ఇతనికి చిన్నతనంలోనే ఒక బ్రాహ్మణ మిత్రుడి ద్వారా జరిగిన అవమానమునకు కారణం సమాజములోని ఈ అసమానతలు మరియు కులం కారణమని గ్రహించి, వీటిని

రూపుమాపాలంటే 'విధ్య' అవసరమనీ, విధ్య, విజ్ఞానం ద్వారా మాత్రమే సమాజంలో ఈ అసమానతలను తొలగించవచ్చునని భావించాడు. ఇతను కులాల మధ్య గల అంతరాలను బాగా గమనించి, మరియు స్త్రీ వెనుక బాటుతనానికి అవిద్య ప్రధాన కారణం అని గ్రహించి స్త్రీ విద్య కొరకు కృషి చేసెను. క్రీ .శ. 1848 లో సామాజిక సంస్కరణలకు శ్రీకారం చుట్టెను. మొదటగా బాల, బాలికలకు విద్యాలయాన్ని ప్రారంభించెను. అయితే బాలికలకు విద్యను నేర్పడానికి ఎవరూ లేరు అని తన అర్ధాంగి అయిన సావిత్రీ బాయిని ఎన్నుకొని, ఆమెకు అక్షర జ్ఞానాన్ని అందించెను. ఆమె ఇతనికి అన్ని కార్యక్రమాలలో చేదోడు వాదోడుగా వుండెను. క్రీ. శ. 1852 లో అంటరానివారి కొరకు రాత్రి పాఠశాలలను ప్రారంబించెను. ఇతను వితంతు పునర్వివాహము ను సమర్ధించి శరణాలయాలను స్థాపించెను. పూలే గారి దంపతులకు సంతానం లేకపోవడంతో అనాధ శరణాలయం లోని ఒక శిశువును దత్తత తీసుకొని పెంచుకొనిరి. బాల్య వివాహాలను నిరసించి, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించెను. అప్పటి ప్రభుత్వం పూలే గారిని పూనా మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యుడిగా నియమించింది. అణగారిన వర్గాల హక్కులకొరకు ఈ పదవిలో క్రీ. శ. 1882 వరకకు వుండి అణగారిన వర్గాల వారికి సేవ చేశారు. క్రీ.శ. 1888 లో ముంబాయికి చెందిన సామాజిక సంస్కర్త రావ్ బహదూర్ విఠల్ రావు కృష్ణాజీ వాండేకార్ మరియు కొంతమంది ప్రజలు కలసి "మహాత్మా" అను బిరుదును ప్రదానం చేశారు. ఈయన రైతుల సమస్యలపై కూడా అవిశ్రాంతంగా పోరాడారు. కార్మిక నాయకుడు లోఖండేతోకలసి కార్మికుల సమస్యలపై గళమెత్తాడు. క్రీ. శ. 19 వ శతాబ్దంలో జ్యోతిబా పూలే ప్రారంభించిన "అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం" అనే మహోన్నత ఆశయాన్ని క్రీ.శ. 20 వ శతాబ్దం లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొనసాగించాడు. భారతీయ సమాజంలో తరతరాలు నుండి అణచివేయబడిన మరొక వర్గం స్త్రీ. పూలే దృష్టిలో స్త్రీ పురుషుని తో సమానము. ఆశాజనకమైన సమాజ నిర్మాణము జరగాలంటే ప్రతి వ్యక్తికి స్వేక్ష, స్వాతంత్ర్యంను కల్పించాలి అని చాటారు. బాల్యవివాహాలను రద్దుపరచాలని అలుపెరగని పోరాటం సాగించారు. బాలికలుకు చిన్న వయసులోనే ముసలివారితో వివాహం జరిపించడం వలన వారు గర్భం దాల్చిన పిమ్మట వారి భర్త చనిపోతే అలాంటి గర్భిణీ బాలికలకు 1864 లో 'బాలహత్య ప్రతిబంధక్ గృహ' ను స్థాపించి వారికి అండగా నిలిచాడు. అటువంటి గర్భిణీలకు జన్మించిన పిల్లల కోసం ఒక సేవా సదనం ను ప్రారంభించారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ ప్రజలలో చైతన్యమును తీసుకు రావడానికి తీవ్రంగా కృషి చేశాడు. తన జీవితాన్నే ప్రజా సేవకై అర్పించిన యోధుడు అయిన మహాత్మా జ్యోతీబా పూలే క్రీ.శ. 1890 నవంబర్ 28 న పూణే లో మరణించెను.



### 15.3: పూలే గారి రచనలు-ప్రచురణలు

శూద్ర దృక్పథంతో, తత్వ జ్ఞానంతో జ్యోతిబాపూలే చరిత్ర రచనను క్రీ. శ. 1860 లో ప్రారంభించెను. పూలేమహాశయుడు గులాంగిరి, సేద్యగాడి పై ఛర్నాకోలా వంటి గ్రంధాలు వెలువరించారు. హిందూ మతము లోని ఈ వర్ణ సిద్ధాంతమును ఎదుర్కొనటకు గానూ ఇతని అనుచరల సహాయంతో క్రీ. శ. 1873 లో "సత్యశోధక్ సమాజాన్ని" స్థాపించెను. హిందూ సమాజంలోని నిచ్చెనమెట్ల వంటి కుల వ్యవస్థ మరియు వర్ణ వ్యవస్థ విధానాన్ని విమర్శించెను. ఇతను రచించిన "గులాంగిరి" అను గ్రంధం ద్వారా భారదేశ పురాణాలు, ఆగమాలలో విషయ నిరూపణ లేని సాంకేతిక విజ్ఞానం లేని విషయాలు వున్నాయని, అణగారిన వర్గాల బానిసత్వంను చారిత్రక క్రమానుగతంగా పొందుపరిచాడు. క్రీ. శ. 1877 లో ఇతని అనుచరులలోని ఒకరు "దీన్ బంధు" అనే ఒక వార్తా పత్రికను మొదలుపెట్టారు. క్రీ. శ. 1885 లో బ్రహ్మ సమాజమును, ప్రార్థన సమాజమును విమర్శిస్తూ 'సత్సార' (సత్యము యొక్క సారము) అనే గ్రంధమును ప్రచురించెను. క్రీ. శ. 1891 లో తత్వ ఆలోచనలతో "సార్వజనీక సత్యధర్మ పుస్తక్" అనే రచన "అందరికొరకు నిజమైన మతము" అనే సూత్రాలతో ప్రసిద్ది చెందినది. పూలే గారు తన రచనలన్నీ క్రైస్తవ మత ప్రభావంతో, థామస్ పెయిన్ గారి ఆలోచనా విధానంను అనుసరించి సామాజిక రాజకీయ దృక్కోణంతో రచించారు. తన రచనలను స్థానిక ప్రజల భాష అయిన మరాఠా భాషలోనే రచించాడు.

మహాత్మా జ్యోతిబా పూలే గారి అభిప్రాయంలో భారతదేశ సమాజంలో బ్రాహ్మణుల ఆధిక్యత కొరకు మానవుల మధ్య అసమానతలను సృష్టించారు. అమెరికా కు చెందిన థామస్ పైన్ రచించిన " ద రైట్స్ ఆఫ్ మ్యాన్" అను గ్రంథము ద్వారా పూలే ప్రభావితుడై, ప్రపంచాన్ని మార్చగల సాధనం విద్య ఒక్కటే అని, సమాజంలోని రుగ్మతలను తొలగించుటకు ప్రజలజ్ఞానవంతులు కావలెను అని ప్రగాఢంగా నమ్మెను. భారతీయ సమాజము వర్ణ వ్యవస్థ ద్వారా నిర్మితమైనది, హిందూ మత గ్రంధములు బ్రాహ్మణుల కల్పిత గాథలు మాత్రమే. ధనుంజయ్ కీర్ రచించిన పూలే జీవితచరిత్ర అను రచనలో "సామాజిక విప్లవాల పితామహుడిగా" మహాత్మా జ్యోతీ రావ్ పూలే ను అభివర్ణించెను. సామాజికంగానూ, ఆర్థికంగా గానూ శూద్రులు ఎదుర్కొంటున్న కష్టాలను పూలే సవివరంగా బహిర్గతం చేశాడు. పూలే ప్రజాస్వామిక వ్యవస్థను అభిలషించాడు. మూఢవిశ్వాసాలను వ్యతిరేకించాడు. వైదిక హిందూ ఆధిక్యతావాదాన్ని విమర్శించాడు. పూలేయిజం లోని ప్రాథమిక అంశం మానవతావాదం అని కొందరుపేర్కొన్నారు. పూలే ప్రపంచ పౌరహక్కుల, మానవ హక్కుల ఉద్యమ నిర్మాతల్లో, సిద్దాంత కర్తల్లో ఒకరు. అమెరికా స్వాతంత్ర్య పోరాటం, ఫ్రెంచ్ విప్లవం, జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్ర వంటి గ్రంధాలను పూలే అధ్యయనం చేసి సామాజిక పోరాటాలకు ప్రాణం పోసాడు.

### 15.4: బ్రిటీష్ సామ్రాజ్య విధానాల పట్ల పూలే వైఖరి

బ్రిటీష్ ప్రభుత్వ పాలన మహారాష్ట్ర లోని చివరి పీష్వాల దౌర్జన్య పాలనను మరియు గందరగోళ పాలనను అంతమొందించిది. సామ్రాజ్య వాద పాలన వలన న్యాయం, చట్టం అమలులోకి రావడమే గాకుండా చట్టం ముందు అందరూ సమానులే అనే ప్రాథమిక అంశం ప్రజలను బాగా ప్రభావితం చేసింది. మహారాష్ట్ర ను పరిపాలించిన బ్రహ్మణ పీష్వాలు విద్య, వృత్తులపై అనేక ఆంక్షలను అమలుచేసి అణగారిన ప్రజలకు అవి అందకుండా చేశారు. కొత్త పాలకులు విద్యను, వృత్తులను ఎంచుకొని ఆచరించే స్వేచ్చను అందరికీ సమానంగా అందించారు. క్రైస్తవ మిషనరీలు, ప్రభుత్వ బడులు కుల, మతప్రాతిపదికగా కాకుండా విద్య పై ఆసక్తి వున్న ప్రజలందరికీ తరతమ భేధాలు లేకుండా ప్రవేశాలను కల్పించడం వలన ప్రజలు జ్ఞానవంతులయ్యారు. పూలే కూడా ఈ విధానాలద్వారా లబ్ది పొందినవారిలో ఒకడు. ఉన్నత వర్గాల సంస్కరణ వాదులు కూడా వలసవాద ప్రభుత్వం అమలుచేసిన ఈ సాంఘిక మార్పులను ఆహ్వానించారు. బ్రిటీష్ వారు తమ పరిపాలనలో ఉద్యోగులుగా భారతీయులకు అవకాశాలను కల్పించారు. అణగారిన వర్గాల వారికి సేవచేసే అవకాశంను చాలా మంది భారతీయ విద్యావేత్తలు చక్కగా ఉపయోగించుకొన్నారు. గ్రామాలను పరిపాలించే లేదా పర్యవేక్షించే కులకర్ణి, పటేల్ లాంటి ఉద్యోగాలను వంశపారం పర్యంగా గాకుండా, సమర్థత ఆధారంగా నియమించాలని జ్యోతీబా పూలే గారు బ్రిటీష్ ప్రభుత్వం ను కోరారు. బ్రాహ్మణుల

కొరకు కేటాయించిన అన్ని ఉద్యోగాలలో బ్రాహ్మణేతరలు తో కోడా అవకాశం కల్పించాలని కూడా అభ్యర్ధించారు. వివిధ రాజకీయ పార్టీలు నిమ్న వర్గాల వారి, అట్టడగు కులాల వారి హక్కులను గుర్తించవు అనీ, అవి కేవలం ఉన్నత కులాల వారి సమస్యలను, హక్కుల గురించి మాత్రమే కేంద్రీకరిస్తాయని, కావున రాజకీయ పార్టీల కార్యకలాపాలలో పాల్గొనరాదని ఆకాక్షించాడు. తాను స్థాపించిన సత్య శోధక్ సమాజ్ లో కూడా రాజకీయాల గురించి చర్చించడానికి వీలులేదని తెలిపాడు. క్రీ.శ. 19 వ శతాబ్ధం లో అట్టడగువర్గాల వారికి, నిమ్న కులాల వారికి ప్రధానంగా కావలసింది సామాజిక మార్పు గానీ, రాజకీయ మార్పు కాదు అని పూలే గారి అభిప్రాయం. అట్టడగు వర్గాల వారు విద్యావంతులుగా , జ్ఞానవంతులు గా తయారైతే సామాజిక మార్పు వలన రాజకీయ అవకాశాలు వాటంతట అవే వస్తాయని ఆశించాడు.

బ్రిటీష్ పాలనలో అయినా సామాజిక, ఆర్థిక, మరియు రాజకీయ రంగాలలో బ్రాహ్మణుల ఆధిపత్యం, తగ్గుతుందని ఆశించాడు. కానీ సమకాలీన పాలకులు బ్రాహ్మణ ఆధిపత్యానికి అనుగుణంగా నడుచుకొంటున్నారని తన అసంతృప్తిని వ్యక్తం చేసేవాడు. భారతదేశంలో విద్యా సంస్కరణలకు కొరకు నియమంచిన హంటర్ కమీషన్ పనితీరు లోని లోపాలనుబహిరంగంగానే పూలే విమర్శించాడు. ఈ కమీషన్ సంపన్న వర్గాలను, క్రైస్తవ మిషనరీలను మాత్రమే సంప్రదించిందని, శూద్రుల, రైతుల, అట్టడగు వర్గాల స్త్రీల అభిప్రాయము తీసుకోలేదని ఆరోపించారు. బ్రిటీష్ ప్రభుత్వం విద్య కొరకు ఖర్చు చేసే నిధులను విద్య లేని అట్టడగు వర్గాల ప్రజలకొరకు ఖర్చు చేయాలి గానీ ఉన్నత విద్యావంతులైన ఉన్నత వర్గాల వారికి ఖర్చు చేయడం, బడుగు బలహీన వర్గాల వారికి విద్యను అందివ్వకుండా ప్రణాళికలు రూపొందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. పూనా మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడుగా వున్న సమయములో మీటింగ్ లకు సాధారణ గ్రామీణ రైతు ధరించే వస్త్రధారణను ధరించి హాజరు అయ్యి ప్రసంగించే వాడు, తద్వారా గ్రామీణ రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళేవాడు.

### 15.5: సమాజ సమానత్వం కొరకు కృషి:

మహాత్మా జ్యోతీరావ్ పూలే పురాణాలను నిశితంగా అధ్యయనం చేశాడు. ఆయన తన విమర్శను, సంభాషణాత్మకంగా తనకు, దోంఢిబా (నామ్ దేవ్ కుంబర్) కు మధ్య జరిగినట్లు స్లేవరీ అనే గ్రంథంలో తెలిపాడు. భారతదేశంలోకి ఆర్యుల రాకను గురించి, పురాణాలు చెప్పిన అవతారాల కథలకు ఆయన కొత్త రీతిలో అర్థం చెప్పారు. పీష్వాల కాలంలో మహారాష్ట్ర శూద్ర, అతి శూద్ర వ్యవసాయదారుల, శ్రామికుల దుర్భర స్థితిని పూలే వివరించారు. మితిమీరిన బ్రహ్మణ పాలన వ్యవసాయ అభివృద్ధికి ఎటువంటి ప్రాధాన్యతను కల్పించలేదు, పైగా పన్నుల దోపిడీకి వీరి పాలన తోడ్పడింది అని పూలే వివరించారు. ఆనాటి సమాజంలో అసమానతలు తొలిగిపోవాలంటే విజ్ఞానం పొందాలని, అది కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుందని గ్రహించి విద్యా వ్యాప్తికి అవిరాళంగా కృషి చేశాడు. విద్యా వ్యాప్తికి హంటర్ కమీషన్ కు ఒక సమగ్రమైన నివేదికను సమర్పించాడు. భారతదేశంలో కులం గురించి, దాని వికృత పోకడల గురించిన సిద్దాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు పూలే.

### 15.6: సంగ్రహంగా

వెనుకబడిన కులాలకు, నిమ్న జాతులకు, స్త్రీలకు, విద్యవలనే ఆత్మ గౌరవం లభిస్తుందని బోధించి పెత్తందారీ వర్గాలతో పోరాడిన మహాత్మా జ్యోతీరావ్ పూలే చిరస్మరణీయుడు. చిన్ననాటి నుంచి సామాజిక, రాజకీయ ఆర్థిక అంశాల పట్ల అవగాహన పెంపుదించుకొన్న పునర్నిర్మాణ వేత్త. స్వశక్తిని, స్వయం కృషిని పక్కకు నెట్టి, దేవుళ్ళను నమ్ముకొని, వారిమీద ఆధారపడటం నేటి సమాజంలో ఎక్కువగా వున్నది, కావున మహాశయులైన పూలే లాంటి జీవితాన్ని అవగతం చేసుకోవాలి. మనిషిని మనిషిగా కూడా చూడని కొందరి బ్రహ్మణులపై, వారి భావజాలంపై సమర శంఖాన్ని పూరించాడు. జ్యోతీరావ్ పూలే గారు ఈ దేశ చరిత్రను, సామాజిక పరిస్థితుల్ని అవగాహన చేసుకోవడం లోనూ విశ్లేషణా పద్దతులను వాడటం లోనూ కార్ల్ మార్క్స్

సమకాలీనుడుగా తన శైలి ని కనబరిచారు. పూలే గారు రూపొందించిన భావజాలంను, ఆలోచనా విధానాల ఆధారంగా డాక్టర్ అంబేడ్కర్ గారు కులనిర్మూలన వాదంను వృద్ధిచేశాడు. విద్యావేత్తగా, తత్వ వేత్తగా, కవిగా, రచయితగా, పత్రికాసంపాదకునిగా, స్త్రీ జాతి ఉద్ధోరకుడిగా, శూద్ర, అతిశూద్ర కులాల విమోచకుడిగా, తన జీవితాన్ని సంఘ సంస్కరణకు అంకితమిచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి మహాత్మా జ్యోతీ రావ్ పూలే.

### 15.7: పరీక్ష నమూనా ప్రశ్నలు

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1.మహాత్మా జ్యోతీబా పూలే గారి జీవితమును ఆయన సిద్ధాంతాలను వివరింపుము?

2. మహాత్మా జ్యోతీబా పూలే గారి సాంఘిక సంస్కరణలను, మరియు ఆయన రచనలను పేర్కొనుము?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. జ్యోతిబా పూలే గారి సాహిత్యం ను పేర్కొనుము?

2. జ్యోతిబా పూలే గారు స్త్రీ విధ్యకు ఇచ్చిన ప్రోత్సహమును వివరింపుము ?

### 15.8: ఉపయుక్త గ్రంధాలు.


1. Keer, Dhananjay: Mahatma Jyoti Rao Phule: Father of Social Revolution, Popular Prakashan, Bombay.

2. Ramachandra Guha: Makers of Modern India, Penguin Boks, 2012

3. Chanchreek, Kanhaiyalal, ed. social reform movement and Jyothiba Phule, Shree Publishers & Dis tributors, 2006.

4. Bhole, Laxman Bhaskar, Mahatma Jyotirao Phule, New Delhi, 1996.


Dr.G.Surendra

పాఠం-16

# శ్రీ నారాయణ గురు

16.0 కోర్సు లక్ష్యాలు
16.1 పరిచయం
16.2 శ్రీ నారాయణ గురు జీవిత విశేషాలు
16.3 శ్రీ నారాయణ గురు ఎజువ కుల ఉద్ధరణ
16.4 కుల నిర్మూలనకు జరిపిన కృషి
16.5 సమ సమాజ స్థాపన కొరకు జరిపిన కృషి
16.6 సంగ్రహంగా
16.7 పరీక్ష నమూనా ప్రశ్నలు
16.8 ఉపయుక్త గ్రంధాలు.

## 16.0 కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వలన క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

శ్రీ నారాయణ గురు గారి జీవితవిశేషాలు మరియు అతని ఆధ్యాత్మిక జీవితం.

తన స్వీయ ఎజువ కులస్తుల ఉద్ధరణకు జరిపిన కృషిని అవగాహన చేసుకోవాలి.

సమాజంలో కుల నిర్మూలనకు ఏవిధంగా పాటుబడ్డారో తెలుసుకోగలగాలి.

సమ సమాజ స్థాపనకు భక్తి మార్గంలో జరిపిన పోరాటంను, అతని సాహిత్య రచనలను అవగాహన చేసుకోవాలి.


## 16.1: పరిచయం

శ్రీ నారాయణ గురు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన తత్వవేత్త, ఆధ్యాత్మిక నాయకుడు, మరియు సాంఘిక సంస్కర్త. ఆధ్యాత్మిక జ్ఞానం ద్వారా సామాజిక అసమానతలను తొలగించవచ్చు అని నమ్మిన సంస్కర్త, హిందూ మతమునకు చెందిన యోగిగా, తన శిష్యులచే మరియు భక్తుల చేత 'గురు' గా పరిగణింపబడిన శ్రీ నారాయణ గురు హైందవ తాత్విక సిద్ధాంతాలకే విప్లవాత్మకమైన అర్థం చెప్పి, ఎంతో అభినవేశంతో, దీక్షతో సంఘ సంస్కరణకు పూనుకొన్నాడు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్వహించారు. నారాయణ గురు సిద్ధాంతాలు విశ్వ జనీనమైనవి. సర్వ మానవులు ఒకే కులానికి చెందిన వారని నొక్కి వక్కాణించారు. కేరళలో సాంఘిక స్తరంలో ఆయా వర్ణం స్థాయిని బట్టి నిమ్న జాతులు వారు వారితో వ్యవహరించ వలసి వచ్చినప్పుడు నిర్ణీతమైన దూరాన్ని పాటించవలసి వుండేది. అందువల్లనే స్వామి వివేకానంద గారు కేరళను 'భారత దేశ ఉన్మాద ప్రదర్శనశాల' గా వర్ణించారు. జాతీయోద్యమ కాలంలో సాగిన సంస్కరణోధ్యమాలు లో శ్రీ నారాయణ గురు అసమానతలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ భావజాలంతో సంఘర్షణ జరిపారు. శ్రీ నారాయణ గురు చేసిన కృషికి మూలం శ్రీ ఆది శంకరుల భగవత్పాదుల కరుణ కటాక్షం అని చెప్పుకోగలిగినారు. భక్తి భావజాలం ద్వారా సమ సమాజ నిర్మాణానికి అహర్నిశలు శ్రమించిన శ్రీ నారాయణ గురు అట్టడుగు వర్గాలకు 'గురువు' గా అండగా నిలిచి వారిలో ఆధ్యాత్మిక చింతనను, సామాజిక పరివర్తనను పెంపొందింపజేశాడు.

## 16.2 శ్రీ నారాయణ గురు జీవిత విశేషాలు

శ్రీ నారాయణ గురు కేరళ రాష్ట్రంలో తిరువనంతపురంకు సమీపంలోని 'చంపజ హంతి' అను గ్రామములో క్రీ.శ. 1856 ఆగష్టు 22 న జన్మించాడు. ఇతని తండ్రి మదన్ హసన్, తల్లి కుట్టియమ్మ, హసన్ అనగా ఉపాధ్యాయుడు. తండ్రి మదన్ కు సంస్కృతం, జ్యోతిష్యం, మరియు ఆయుర్వేదం నందు విషయ పరిజ్ఞానం కలదు. తల్లి కుట్టియమ్మ మంచి పాండిత్యం గల్గిన దయార్ధ హృదయం గల గృహిణి. ఇతనికి ముగ్గురు సోదరీమణులు కూడా కలరు. వీరిది 'వ్యాలవరఅని వ్యవహరింపబడే ఒక సాదారణ గ్రామీణ రైతు కుటుంబం, వీరి పూర్వీకులు ఆర్ధికంగా బాగా స్థిరబడిన వారు. ఇతను కేరళ లో అణగారిన కులముగా పరిగణించే 'ఎజువ' కులంలో జన్మించాడు. కేరళ ప్రాంతంను బ్రిటీష్ పరిపాలనకు పూర్వం ట్రావెన్కోర్ రాష్ట్రంగా వ్యవహరించేవారు. ఇతని ప్రాథమిక విద్యాభ్యాసం అంతా గురుకుల విధానంలో కొనసాగింది. తల్లి దండ్రుల నుండి అలాగే కృష్ణన్ వైద్యన్ అన బడే తన సొంత మేనమామ ద్వారా చిన్నతనంలోనే తమిళ, సంస్కృత పరిజ్ఞానం మరియు సాంప్రదాయ శాస్త్రాలైన 'సిద్దరూపం', 'బాల ప్రబోధం', మరియు 'అమరకోశం' నందు గల విషయాలను అభ్యసించాడు. నారాయణ గురు చిన్నతనం నుండే ఆధ్యాత్మిక విషయాల పట్ల, సామాజిక విషయాల పట్ల శ్రద్ద కనబర్చే వాడు. ఇతను 15 సంవత్సరములో వయసులో వుండగా తన తల్లి మరణించింది. దీనితో తన తండ్రి, మేనమామల సాంగత్యం వలన ఆధ్యాత్మికత వైపు ఆసక్తి కనబర్చాడు. ఇతను 21 సంవత్సరాల వయస్సులో మధ్య ట్రావెన్కోర్ ప్రాంతమునకు వెళ్ళి రామన్ పిళ్ళె హాసన్ అనే సంస్కృత పండితుని దగ్గర శిష్యరికం పొంది సంస్కృత, సాహిత్య విమర్శనం, వేదాలు, మరియు ఉపనిషత్ లలో మరింత ప్రావీణ్యం పొందాడు. క్రీ. శ. 1881 లో విధ్యాభ్యాసం ముగించుకొని తిరిగి తన గ్రామమునకు చేరుకొనెను. తన తండ్రి తీవ్రఅనారోగ్యమునకు గురై పాఠశాలను నిర్వహించలేక పోవడం వలన, తన తండ్రి బాధ్యతలను స్వీకరించి ఆచార్యునిగా గ్రామమలోని పిల్లలకు విధ్యా బుద్దులు నేర్పించెను. దానితో గ్రామస్తులు అందరూ ఇతనిని 'నానూ హాసన్' అని ఆప్యాయంగా పిలిచేవారు.

క్రీ.శ. 1882 లో తన సొంత గ్రామమైన 'చంపజ హంతి' లో ఒక సాంప్రదాయ వైద్యుని కుమార్తె అయిన కాళియమ్మ ను వివాహం చేసుకున్న కొన్ని సంవత్సరాలకు, ఆమె అనారోగ్యంతో మరణించెను. దీనితో గృహస్థ జీవితం మీద వైరాగ్యం చెంది తదుపరి సన్యాసం స్వీకరించాడు. ఇతను వేదాలలో, ఉపనిషత్తులలో, సాహిత్యం మరియు 'హఠ యోగం' నందు మంచి ప్రావీణ్యం సంపాదించినందున 'ఛత్తంపి స్వామికల్' అనే సామాజిక, మత సంస్కర్త ను కలుసుకొనెను. అతను నారాయణ గురును ధ్యానం మరియు యోగా గురువు అయిన 'అయ్యవు స్వామికల్' కు పరిచయం చేశాడు. తర్వాత నారాయణ గురు 'త్యాకట్టు అయ్యవు' అనే హఠ యోగి దగ్గర 'హఠ యోగం' నందు మరింత శిక్షణ పొందాడు. క్రీ. శ. 1888 లో నారాయణ గురు కేరళ నందు గల దక్షిణ తిరువనంతపురంకు సమీపంలోని 'అర్విప్పురం' అనే గ్రామములో ఆధ్యాత్మికగురువుగా జీవనం కొనసాగించెను. సమీప గ్రామాలలోని ప్రజలకు ఆధ్యాత్మిక గురువుగా, వారి బాధలు తెలుసుకొంటూ వారిని బాధలనుండి విముక్తి చేయు ఉపాయ నివారణ మార్గాలను భోధించు చుండెను. గ్రామస్తుల కోరిక మేరకు ఒక శివాలయమునునిర్మించవలెననే ఆలోచనతో ఆలయ నిర్మాణమునకు పూనుకొని సమీపంలోని నెయ్యార్ నది లో నుండి ఒక రాయిని తెచ్చి శివునిగా మలచి పూజించెను. ఈ వార్త విన్న గ్రామస్తులు ప్రతినిత్యం శ్రీ నారాయణ గురు ఆధ్వర్యంలో ఆ ఆలయంలోని శివునికి పూజలు జరపడంతో, రోజు రోజుకు ఈ ఆలయానికి భక్తుల రాక అధికమవడం, ఈ ఆదరణను తట్టుకోలేని పూజారి వర్గమైనబ్రాహ్మణులు శ్రీ నారాయణ గురుతో వాగ్వాదం చేసి నారాయణ గురు చర్యలు సనాతన సాంప్రదాయానికి వ్యతిరేకమని ఆక్షేపించారు. దీనితో బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని, అహంకారాన్ని అణుచుటకు కేరళలోని అనేక ప్రాంతాలలో శివాలయములు నిర్మించి వాటిలో శివలింగాలను ప్రతిష్టాపన గావించెను. ఆకాలంలో దేవుని ప్రతిష్ట మరియు పూజాధి కార్యక్రమాలు కేవలం బ్రాహ్మణులు మాత్రమే చేసే ఆచారం, సాంప్రదాయం వుండేది.



## 16.3 శ్రీ నారాయణ గురు ఎజువ కుల ఉద్ధరణకు జరిపిన కృషి

కేరళలో సమాజం ఎజువా కులం వారిని అవర్ణులు గా పరిగణించి దేవాలయాలలోకి రానివ్వకుండా సవర్ణులు నిషేదం విధించారు. కేరళలో హిందూ సవర్ణుల జనాభా కంటే వెలివేయబడ్డ ఎజువ కులం వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అయితే నారాయణ గురు దేవాలయ ప్రవేశహక్కు కొరకై పోరాడకుండా, తన కులం వారు స్వయంగా దేవాలయాలునిర్మించుకోవాలని ఉద్బోదించారు. క్రీ.శ. 20 వ శతాబ్దపు తొలి దశాబ్దంలో శ్రీ నారాయణ గురు, సుప్రసిద్ధ కవి కుమారన్ ఆసన్ నాయకత్వంలో ఎజవ కులస్థులు తమ ఆత్మగౌరవం కొరకు గొప్ప ఉద్యమాన్ని నిర్వహించారు. ఒక ఎజువా యువకునికి, ఒక జర్మన్ క్రైస్తవ యువతికి నారాయణ గురు స్వయంగా వివాహం జరిపించాడు. ఇది కేరళలో జరిగిన తొలి మతాంతర వివాహం గా పేర్కొనవచ్చును. ఎజువ కులస్థులు ఆర్థికంగా ఎదగాలంటే, సామాజికంగా బలపడాలంటే పరిశ్రమలు, వర్తక, వాణిజ్యాలు, వ్యవసాయరేచట్టాలని సూచించాడు. అనేక శతాబ్దాలుగా అంటరానివారుగా, అట్టడుగు వర్గంగా ముద్రపడిన ఎజువాలను కార్యాచరణ లో దింపి, వారిలో చైతన్యం ను పెంపొందించాడు. ఎజువా కులస్తులు కష్టపడి పనిచేయాలని, ఆరోగ్యవంతులుగా రూపొందాలని ప్రబోదించాడు. ఈయన కృషి ఫలితంగానే కేరళ హిందూ సమాజంలో గణనీయమైన సంఖ్యలో వున్న 'ఎజువ' కులస్తులు ఒక ప్రబల శక్తి గా రూపొంద గలిగారు. 'విద్యా వంతులై విమోచనం పొందండి, సంఘటితమై బలవంతులు కండి' అన్నదే ఎజువాలకు ఆయన ఉపదేశించిన తారక మంత్రం.

## 16.4: కుల నిర్మూలన కొరకై జరిపిన కృషి

ఆనాటి కేరళ సమాజంలో ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో తీవ్రమవుచున్న ఈ అంటరానితనం, వివక్ష వంటి నేపథ్యంలో శ్రీ నారాయణ గురు అంటరాని వారు అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా మొదట వారి దృక్పథంలో మార్పు కలగాలని భావించాడు. సాంఘికంగా అట్టడగు వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే వారిలో అంతర్గత మార్పు రావాలని అభిప్రాయ పడ్డాడు. తక్కువ కులాల వారు వివిధ శాస్త్రాల్లో ప్రావీణ్యతను సంపాదించడానికి అవసరమైన శిక్షణ ఇచ్చాడు, అలాగే వేద విజ్ఞానాన్ని వారికి బోధించాడు. నారాయణ గురు చేపట్టిన సంస్కరణల ఫలితంగా, ప్రభోదాల వలన అంటరాని వారు సవర్ణుల అనగాబ్రాహ్మణుల ఆలయాలకు వెళ్ళడం మానివేశారు. స్వయంగా వారి వీధులలోనే, హిందూ ఆలయాలును నిర్మించుకొని పూజాధి కార్యక్రమాలు నిర్వహించుకొన్నారు. తద్వారా బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నడపబడుచున్న దేవాలయాల ఆదాయం, రాబడి గణనీయంగా

పడిపోయింది. దేవుని పేరుతో జరిపే దోపిడీకి అడ్డుకట్ట వేసి ఆధ్యాత్మికత జీవనంలో వివక్ష కూడదని ప్రభోదించాడు. ఇటువంటి విప్లవాత్మకమైన మార్పు దక్షిణ భారత దేశంలో ప్రప్రథమంగా కేరళ లో వచ్చింది. కులవ్యవస్థకు, అస్పృశ్యతకు వ్యతిరేకంగా నారాయణ గురు చేసిన పోరాటం అభ్యుదయ సమాజ ఆవిర్భావానికి నాంది పలికింది. కుల భేదాలు తప్పు అనీ, తనుచరులను కుల భేదాలు పాటించవద్దని, ఉపన్యాసాలలో కుల ప్రస్తావన వుండకూడదు అని, కులం అనేది మనిషిని అధోగతి పాలు చేస్తుంది అని బోధించాడు. 'మానవులందరికీ ఒకే దేవుడు, ఒకే మతం, ఒకే కులం' అనే నినాదాన్ని ప్రచారం చేశాడు. దీని ద్వారా విశ్వ మానవ సౌభ్రాతృత్వం కలుగుతుందని విశ్వసించాడు. భిన్న కులల మధ్య, వర్గాల మధ్య మతాంతర వివాహాలను, సహపంక్తి సమూహ భోజనాలను ప్రోత్సహించాడు.

### 16.5: సమ సమాజ స్థాపన కొరకు జరిపిన కృషి

సంఘ సంస్కరణ కొరకు ఉద్దేశించి స్థాపించబడిన "శ్రీ నారాయణ ధర్మ పరిపాలనాయోగం" అను సంస్థను శ్రీనారాయణ గురు క్రీ. శ. 1903 లో కేరళ నందు అట్టడగు శూద్రుల కొరకు ప్రత్యేకంగా స్థాపించి, దీనిని ఒక కుల సంఘం గా అభివృద్ధి చేశారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో అణగారిన వర్గాల కొరకు సంస్కృత పాఠశాలలు నెలకొల్పి, పేద విధ్యార్థులకు,అనాథ బాలురకు వారి కులముతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత విధ్యను అందించెను. ఈ సంస్థ రాజా రామ మోహన్ రాయ్ స్థాపించిన బ్రహ్మ సమాజం లోని కొన్ని అంశాలను, స్వామి వివేకానంద బోధించిన ఆధ్యాత్మిక వాదాన్ని, మహాత్మా జ్యోతీబా పూలే సామాజిక ఉద్యమ లక్షణాలను మిశ్రమంగా తన సంఘ లక్ష్యాలుగా ఏర్పరుచుకొని, కేరళ ప్రజలలో అత్యంత శక్తివంతమైన సంఘంగా నిర్విరామంగా కృషి చేసింది. సమాజం లోని విభిన్న వర్గాల వారి ఆశలను, ఆశయాలను గౌరవించి ఆదరించిన సంస్థ గా పరిగణించవచ్చును. ఆధునిక కేరళలో వచ్చిన ఆధ్యాత్మిక, మత పునరుజ్జీవనం శ్రీ నారాయణ గురు కృషి ఫలితమే. శ్రీ నారాయణ గురు యొక్క నినాదం 'సమాజం లోని అందరికీ ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు'.

ఉన్మాద యోగిగా పేరు పొందిన శ్రీ చత్తంపి స్వామికల్ తో మొదట్లో నారాయణ గురు సన్నిహితంగా వుండేవారు. ఈ ఛత్తంపి యోగి 'క్రీస్తు ఘాత ఫిచ్చదం' అనే పేరుతో ఒక గ్రంథమును రచించాడు. నారాయణ గురు ఏమతాన్ని విమర్శించకుండా మతం పేరుతో విభజన వాదంనకు పోకుండా 'సౌభ్రాతృత్వ మహాసభను' అలాగే 'సర్వమత మహాసభ' ను ఏర్పాటు చేశారు. ఈ మహాసభల లక్ష్యం 'వాదించి గెలవడానికి కాదు, మనం నేర్చుకొంటూనే మరొకరికి నేర్చుకొనే అవకాశం ఇవ్వడం' అని ముఖద్వారం వద్ద వ్రాయించాడు. ఇతను నిర్మించిన అనేక మందిరములు, ఆలయములలో అద్దములను ఏర్పాటు చేసి, భక్తులు అందరూ తమను తాము మొదటిగా దర్శించుకోవాలని సూచించాడు. అన్ని దర్శనముల కంటే ఆత్మ దర్శనము, మరియు స్వదర్శనము గొప్పదని చాటాడు. నారాయణ గురు దృక్పథంలో నిర్మాణాత్మకత ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

శ్రీ నారాయణ ధర్మ పరిపాలన యోగం గాంధీజీ నాయకత్వం లోని జాతీయ పోరాటం ను సమర్థించింది. వైకం సత్యాగ్రహ ఉద్యమం వలన, దేవాలయ ప్రవేశం, తదితర ఆంక్షలు అన్నీ తొలగిపోయి అంటరానివారు కూడా హిందూమతాభివృద్ధికి పాటుబడ్డారు. మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, మొదలగు వారు అందరూ కేరళ వచ్చినప్పుడల్లా శ్రీ నారాయణ గురును సందర్శించే వారు. ఇతనికి శిష్యులుగా బోధానంద, విద్యానంద, అచ్యుతానంద, ఆత్మానంద మొదలగు వారు ప్రసిద్ధి చెందారు. శివ చింతనతో గల అనేక ఆధ్యాత్మిక పద్యాలను, గీతాలను రచించాడు. ఆధ్యాత్మిక తత్వ వేత్తగా 'దర్శన మాల', 'ఆత్మోప దేశ శతకం', 'బ్రహ్మ విద్యా పాంచకం', 'హోమ మంత్రం', 'ఆశ్రమం', మొదలగు గ్రంధాలను మరియు ఎన్నో శ్లోకాలను సంస్కృతంలో రచించారు. 'స్వానుభవ గీతి', 'అద్వైత దీపిక', 'దైవ దశకం', 'ఆత్మ విలాసం', మొదలగు గ్రంధాలను మలయాళీ భాషలో, 'శివ శతకం' మొదలగు గ్రంథములను తమిళంలో కూడా రచించారు. క్రీ.శ. 1928 సెప్టెంబర్ 20 న డెబ్బై రెండు సంవత్సరాల వయసులో శ్రీ నారాయణ గురు కేరళలోని శివగిరి నందు సమాధి అయ్యారు.

## 16.6 : సంగ్రహంగా

శ్రీ నారాయణ గురు గొప్ప జ్ఞాని మరియు సంఘ సంస్కర్థ. ఈ విప్లవ యోగి బోధనలను నేటి సమాజంలో జాతీయ స్థాయిలో ప్రచారం చేయవలసిన అవసరం ఎంతో వుంది. శ్రీ నారాయణ గురు త్రికరణ శుద్ధిగల హైందవ యోగి. మత సాంప్రదాయాలను ప్రక్కన పెట్టకుండానే ఆయన నవజీవన తత్వాన్ని, కార్యాచరణ పథకాన్ని ప్రవచించారు. ఆయన ప్రవచనం సమాజంలో గుణాత్మకమైన మార్పును తీసుకురాగలిగింది. తద్వారా అన్ని మతాలవారిని సమైక్యం చేయగలిగిన శక్తి ఈయన ప్రవచనాలకు వుండేది. ఈయన ఆస్తికుడే అయినా, ఆయన శిష్యులలో నాస్తికులు, హేతువాదులు కూడా గలరు 'తాత్వికంగా శ్రీ నారాయణ గురును మించిన వ్యక్తిని ఎవరినీ నేను ఇంతవరకూ చూడలేదు' అని రవీంద్రనాథ్ఠాగూర్ ప్రశంసించారు'. నారాయణ గురుకి, ఇతరులకు ఒక మౌలికమైన తేడా ఒకటి వున్నది, అది ఆయన చాందసుడు కాదు, సముద్దరణ వాదీ కాడు. మానవ పునరుజ్జీవనం ఆయన ధ్యేయం, అదే ఆయనకు విశిష్టతను సంతరించి పెట్టింది.

## 16.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. శ్రీ నారాయణ గురు ఆధ్యాత్మిక జీవితమును గురించి ఒక వ్యాసం వ్రాయుము?

2. శ్రీ నారాయణ గురు కేరళ నందు గల 'ఎజువ' కులంనకు అలాగే సమాజ హితానికి చేసిన సేవను గురించి వర్ణింపుము?

II. కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. ''శ్రీ నారాయణ ధర్మ పరిపాలనాయోగం'' అను సంస్థను గురించి వ్రాయుము?

2. శ్రీ నారాయణ గురు రచించిన రచనలను, గ్రంధములను పేర్కొనుము?

## 16.8 : ఉపయుక్త గ్రంధాలు.


1. విశ్వ గురు (శ్రీ నారాయణ గురు జీవిత చరిత్ర), ద్రావిడ విశ్వ విద్యాలయము.

2 . R. Raman Nair, L. Sulochana Devi (2010), Chattampi Swami: An Intellectual Biography, South Indian Studies.

3 . Das, Sisir Kumar (1991), A History of Indian Literature 1911-1956, Sahitya Akademi, New Delhi.

4. T. Bhaskaran Brahmarshi Sree Narayan Guru Sahitya Akademi, New Delhi.

5. P.K. Balakrishna (2000), Narayanaguru Kerala Sahitya Akademi, Trichur, Kerala.


**డాక్టర్ గోవిందు సురేంద్ర**

పాఠం-17

# డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్

17.1 పరిచయం

17.2 డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ గారి జీవిత విశేషాలు

17.3 బి. ఆర్. అంబేడ్కర్ గారి సిద్ధాంతాలు - పోరాటాలు

17.4 డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ గారి రచనలు-ప్రచురణలు

17.5 వివిధ వర్గాల హక్కుల సాధన కొరకు అంబేడ్కర్ కృషి

17.6 సంగ్రహంగా

17.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

17.8 ఉపయుక్త గ్రంధాలు.

## 17.0 కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వలన క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

అంబేడ్కర్ గారి జీవిత విశేషాలు

కుల వ్యవస్థ వలన అంబేడ్కర్ ఎదుర్కొన్న అనుభావాలు

సామాజిక అసమానతల పై అంబేడ్కర్ గారి పోరాటాలు

అంబేడ్కర్ గారి రచనలు-ప్రచురణల పట్ల అవగాహన కలిగి వుండడం.

సమాజంలోని వివిధ వర్గాల హక్కుల కొరకై చేసిన ఉద్యమాలు మరియు పోరాటాలు.

## 17.1: పరిచయం

నవ భారత నిర్మాత ప్రముఖుల్లో డాక్టర్ అంబేడ్కర్ మహాశయుడొకరు. సమాజాభ్యుదయానికి మానవాభ్యుదయానికి ఆయన మహత్తర త్యాగాలు చేశాడు. కనుకనే భారతీయ చరిత్రలో విశిష్ట స్థానాన్ని పొందగలిగాడు. భారతరత్నగా గుర్తింపబడ్డాడు. స్వేచ్ఛ-సమానత-సౌభ్రాతృత్వాలను సాధించుటకై తన మేధా సంపత్తిని, తన యుక్తిశక్తులను ధారపోసాడు డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్. వర్ణ వ్యవస్థ వేళ్ళు అత్యంత లోతుగా పాతుకుపోయిన ఆ రోజుల్లో అంబేడ్కర్ బాల్యం దుర్భరంగా గడిచింది. అట్టడగు వర్గాల ఆశాజ్యోతి, అప్పటి వరకు మూగబోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు డాక్టర్ బి.అర్.అంబేడ్కర్. ప్రపంచ మహా మేధావుల్లో డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ ఒకరు. భారతీయ సమాజాన్ని సమూలంగా మార్చడానికి కృషి చేస్తూ, ఆక్రమంలో అర్ధశాస్త్రాన్ని అన్వయించి సామాజిక సాంస్కృతిక, రాజకీయ, నైతిక, ధార్మిక విషయాల ను చర్చించారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, మావో, గాంధీ, నెహ్రూ ల ఆర్థిక, సామాజిక, రాజకీయ సిద్ధాంతాలతో అంబేడ్కర్ రచనలను, సిద్ధాంతాలను తులనాత్మకంగా అధ్యయనం చేసినప్పుడు, భారతీయ సమాజాన్ని లోతుగా, కూలంకుశంగా అధ్యయనం చేసి గ్రంధస్థం చేసినది ఒక్క అంబేడ్కర్ మాత్రమే అనే విషయంను గ్రహించవచ్చు. అంబేడ్కర్ భారతీయ సామాజిక వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపి వాటిని మార్చడం కోసం జీవితాంతం కృషి చేశారు.

## 17.2: డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ గారి జీవిత విశేషాలు

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావులలో అగ్రగణ్యుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన డాక్టర్ బి.ఆర్.

అంబేడ్కర్ గారు క్రీ.శ. 1891 వ సంవత్సరం ఏప్రియల్ 14 వ తేదీన రాంజీ మాలోజీ సక్పాల్, భీమా బాయి అనే దంపతులకు 14 వ మరియు చివరి సంతానంగా ప్రస్తుత మధ్య ప్రదేశ్ లోని మావ్ అనే గ్రామంలో మహర్ కులం లో జన్మించారు. వీరి పూర్వీకులు బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ యొక్క సైన్యం లో పనిచేసేవారు. మహర్ కులంను అంటరాని కులం గా పరిగణించేవారు. ఈయన పూర్తి పేరు భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్. భీమ్ రావ్ ఎల్ఫిన్ స్టన్ హైస్కూల్ లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. సంస్కృతం చదవాలని కోరిక వున్నా అట్టడుగు కులంలో జన్మించిన కారణంగా గురువులు ఎవరూ బోధించడానికి ముందుకు రాలేదు. దానికి బదులుగా పర్షియన్ భాషను నేర్చుకొన్నాడు. చిన్న తనంలోనే తన ప్రయాణంలో రైల్వే స్టేషన్ నుండి మామ గారి గ్రామానికి వెళ్ళడానికి కుదుర్చుకొన్న ఎడ్ల బండియజమానికి ఇతను మహార్ కులస్తుడు అని తెలిసి మార్గ మధ్యం లో బండి నుండి దించివేసిన సంధర్భం అంటరానితన అమానుష్యానికి నిలువటద్దం. ఇతనికి 15 సంవత్సరాల వున్నప్పుడు 9 సంవత్సరాల రమా బాయిని వివాహం చేసుకున్నాడు. బాల్యం నుంచి అనేక అవమానాలు, వివక్షను ఎదుర్కొంటూ తన విధ్యను అంచెలంచలుగా పూర్తి చేసుకొంటూ బరోడా మహారాజ్ సాయాజీ గైక్వాడ్ నుండి ఆర్థిక సహాయంతో బి. ఏ. డిగ్రీ పట్టా పొందడం భారత నిమ్నజాతుల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది.

బరోడా సంస్థానం లో ఉద్యోగం లభించినా ఇంకా ఉన్నత చదువులు చదవాలనే ఆయన కోరికను గమనించిన మహారాజ్ గైక్వాడ్ షరతులతో ఆర్థిక సహాయానికి ముందుకివచ్చాడు. దానితో కొలంబియా యూనివర్సిటీ లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ని పూర్తి చేసి, తర్వాత లండన్ లో స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో కూడ మరోక పరిశోధన ను పూర్తి చేశాడు. ఇతని పరిశోధన వ్యాసమే పదేళ్ళ తర్వాత "ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రావినషియల్ ఫైనాన్స్ ఇన్ ఇండియా" అను పేరుతో ప్రచురించబడినది. తిరిగి భారతదేశం కు వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానం లో ఉద్యోగం లో చేరాడు. విదేశాలలో చదువుచున్నప్పుడు లేని వివక్ష మన దేశంలో ఉద్యోగం చేసేటప్పుడు కూడా బాల్యం లో ఎదుర్కొన్న వివక్షనే మళ్లీ ఎదుర్కొన్నాడు. కులం పేరుతో జరుగుచున్న ఈ అసమానతలను తీవ్రంగా వ్యతిరేకించాడు. చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి బరోడా మహారాజు సహకారంతో అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరాడు. అక్కడ అమెరికా ప్రజల స్వాతంత్ర్య పోరాటం, ఫ్రెంచ్ విప్లవ స్ఫూర్తితోపాటూ, వాల్టేర్, రూసో, బెర్నార్డ్ షా వంటి మేధావుల రచనలు అంబేడ్కర్ లో విప్లవ భావాలను నాటాయి.1916 మే నెలలో అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో జరిగిన మానవ శాస్త్ర వేత్తల సదస్సులో భారత దేశంలో కులాలు, వాటి తీరు, పుట్టుక, అభివృద్ధి అనే పరిశోధనాపత్రాన్నిపత్ర సమర్పణ చేశాడు.

తిరిగి మాతృ దేశానికి వచ్చిన అంబేడ్కర్ తప్పని పరిస్థితిలో బరోడా మహారాజు ఆస్థానంలో రెండవసారి ఉద్యోగంలో చేరాడు. కానీ అక్కడ అగ్రకులానికి చెందిన బంట్రోతులు కూడా అంబేడ్కర్ ను హీనంగా చూడడం బాధ కలిగించినా, ఆర్థిక పరిస్థితులు ప్రభావం, వలన ప్రతిరోజూ అవమాన భారాన్ని ఓర్పుతో సహిస్తూ, ఉద్యోగ భాద్యతలను నిర్వర్తించేవాడు. తరువాత తన రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేస్తూ ప్రజా పోరాటాలలో మునిగిపోయాడు. క్రీ.శ. 1935 లో అంబేడ్కర్ గారి సతీమణి రమా బాయి అనారోగ్యంతో చనిపోయింది. ఈమె మరణానంతరం తన 56 వ ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్లి చేసుకొన్నాడు.

## 17.3: బి. ఆర్. అంబేడ్కర్ గారి సిద్ధాంతాలు - పోరాటాలు

క్రీ.శ. 1927 న మహద్ లో దళితుల మహా సభ ను నిర్వహించాడు. మహద్ చెరువు లో దళితులు నీటిని వాడుకోకూడదు అనే అగ్రవర్ణాల ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొని మహద్ చెరువు పోరాటాన్ని విజయవంతం చేశాడు. కొల్హాపూర్ మహారాజ్ అస్పృశ్యత, అంటరాని తనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారని తెలుసుకొని ఆయన సహకారం తో మూక్ నాయక్, బహిష్కృత భారత్, జనతా, ప్రభుద్ధ భారత్ అనే పత్రికలను నడిపాడు. దళితులను, బడి లోనికి, గుడిలోనికి అనుమతించాలని అనేక పోరాటాలు చేశాడు. 1927 లో అంబేడ్కర్ గారు 'బహిష్కృత భారత్' అనే మారాఠా పక్ష పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ ఇలా అన్నాడు, "తిలక్

గారు గనుక అంటరానివాడిగా జన్మించి వుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అని అని వుండడు, 'అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, మరియు నా జన్మ హక్కు' అని ప్రకటించి వుండే వాడు". ఈ వ్యాఖ్యను బట్టి ఆనాటి సమాజంలో అంబేడ్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో అర్థం చేసుకోవచ్చు. మహారాష్ట్ర లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాల సభల్లో పీష్వా ల సామ్రాజ్య పతనానికి ముఖ్య కారణం వీరు అస్పృశ్యతను పాటించడమే అని పేర్కొన్నారు. క్రీ. శ. 1927 డిసెంబర్ 25 న మనుస్మృతి ని బహిరంగంగా కాల్చడం మరో సంచలనం కలిగించింది. చేస్తున్న బారిష్టర్ పనిని, మరిన్ని ఉన్నతోద్యోగాల అవకాశాలను వద్దనుకొని ప్రజలకు సేవ చేయాలనే విశాల దృక్పథం తో రాజకీయాల వైపు మొగ్గు చూపాడు. "ఇండిపెండెంట్ లేబర్ పార్టీ", "షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్" అనే రాజకీయ పార్టీలను స్థాపించాడు. "బోధించు, సమీకరించు, పోరాడు" అనే నినాదాలతో బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం, కులమత తార తమ్యాలులేని సమాజం కొరకు అహర్నిశలు కృషి చేశాడు. ప్రస్తుతం నిమ్న కులాలు చేయవలసిన పని తమ సంతానాన్ని శ్రద్ధా భక్తులతో చదివించడమేమేలని, విద్యావంతమైన జాతి తనంతట తానే అభివృద్ధి చెందుతుంది అని విశ్వసించాడు. డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ 'శూద్రులు ఎవరు', 'అస్పృశ్యులు ఎవరు', 'కుల నిర్మూలన', 'గాంధీ, కాంగ్రేస్ అస్పృశ్యలకేమి చేశారు','హిందూయిజం మూలాలు' మొదలగు అనేక గ్రంధాలు రాశారు. అలాగే డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ గారు 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రావిన్సియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ ' భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఏర్పడిన మొదటి ప్రభుత్వం లో న్యాయ శాఖా మంత్రి గా కేంద్ర మంత్రి మండలి లో బాధ్యతలు చేపట్టాడు. 1951 లో హిందూ కోడ్ బిల్లు కు వ్యతిరేకంగా తన మంత్రి పదవికి రాజీనామా చేశాడు. భారత రాజ్యాంగ రచనా కమిటీలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా భారత రాజ్యాంగ రచనను చేసి, భారత దేశానికి అవసరమగు ఒక గొప్ప రాజ్యాంగాన్ని భారతీయులకు అందించాడు.

హిందూ మతాన్ని కూలంకుషంగా పరిశీలించి, సాటి మనిషిని మనిషిగా గుర్తించని హిందూ మతంను వదలి, భారతీయ సంస్కృతిలో భాగమైన బౌద్ధ మతంను స్వీకరించుటకు లక్షమంది ప్రజలతో డాక్టర్ బి.అర్. అంబేడ్కర్ క్రీ.శ. 1956 అక్టోబర్ 14 ననాగపూర్ లో బౌద్ధ మతాన్ని స్వీకరించాడు. బౌద్ధ మహాసభలలో పాల్గొంటూ బౌద్ధ ధ్యానంతో గడుపుతూ వున్న కొద్ది రోజులకే అనారోగ్యం తో డిసెంబర్ 6 వ తేదీన మరణించాడు. హిందువుగా పుట్టిన అంబేడ్కర్ హిందువుగా మాత్రం మరణించలేదు. దళిత జాతి వైతాళికుడు, అస్పృశ్యుల ఆశాజ్యోతి మహా పరినిర్యాణ అంతిమ యాత్రకు లక్షలాది మంది ప్రజానీకం హాజరుఅయ్యి వీడ్కోలు పలికారు. భారతదేశ చరిత్రలో డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం క్రీ.శ. 1990 లో భారత దేశ అత్యున్నత, విశిష్ట మైన "భారత రత్న" పురస్కారాన్ని ఇచ్చి అంబేడ్కర్ ను సత్కరించుకొన్నది.



### 17. 5: వివిధ వర్గాల హక్కుల సాధన కొరకు అంబేడ్కర్ కృషి

డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ హక్కుల పోరాట యోధుడు. సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక అసమానతలు భారతీయ సమాజము నుండి తొలిగిపోవాలని ఎన్నో కలలుగన్నాడు.సమాజంలో అణగద్రొక్కబడిన వారి ఉన్నతికి, వారి హక్కులసాధన కొరకు జీవితాంతం కృషి చేశారు. ప్రజాస్వామిక దేశాలకు సమానత్వం, నైతికత ఎంతో ముఖ్యమని భావించి వాటి సాధన కొరకు పరితపించాడు. అణగారిన వర్గాల వారికి సమానత్వం, రాజ్యాధికారం ముఖ్యమని దానిని వారికి అందివ్వడమే భారత దేశానికి ముందున్న సవాలు అని పేర్కొన్నాడు. తరతరాలుగా హిందూ సమాజము అట్టడగు వర్గాలకు చెందిన శూద్రులను అణచి వేసిందని వారికి ప్రత్యేకమైన హక్కులు, ప్రత్యేక రాజకీయ వెసులుబాటు కావాలని బ్రిటీష్ వారితో జరిగిన మూడు రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని తన వాణిని గట్టిగా వినిపించాడు.మహిళా సాధికారకత కు అంబేడ్కర్ ఎంతో ముందుచూపుతో మహిళలలో పోరాట పటిమను పెంపొందింపజేశాడు. క్రీ. శ. 1930 లో నాసిక్ లోని 'కలరాం దేవాలయ ప్రవేశ సత్యాగ్రహ' పోరాటంలో సుమారు 500 మంది స్త్రీలు పాల్గొని పురుషులతో బాటు అరెస్టు కావడం వెనుక అంబేడ్కర్ గారు మహిళలలో పోరాట పటిమను పెంపొందింపచేయుటకు ఒక చక్కటి ఉదాహరణ. స్త్రీజన హితైషిగా, కార్మిక లోక బాంధవుడిగా, ప్రజాస్వామ్య వాదిగా, మానవతా వాదిగా యావత్ ప్రపంచమే గుర్తించింది.

క్రీ. శ. 1932 లో బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనల్ అవార్డును ప్రకటించింది. దాని ప్రకారం అస్పృశ్యులకు ప్రత్యేక నియోజక వర్గాలు లభించాయి. ఎరవాడ జైలులో వున్న గాంధీజీ ఈ కమ్యూనల్ అవార్డుకు వ్యతిరేకంగా నిరాహారదీక్షను ప్రారంభించాడు. అందుకు గాంధీని ఉద్దేశించి "మహాత్ములు వస్తుంటారు, పోతూవుంటారు, కానీ అంటరానివారు మాత్రం అంటరానివారుగానే వుంటారు" అని పేర్కొన్నాడు. ఆమరణ నిరాహార దీక్ష వలనగాంధీ గారి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని జాతీయ నాయకుల అభ్యర్థనమేరకు సంయుక్త నియోజకవర్గాలకు అంగీకరిస్తూ పూనా ఒడంబడిక మీద సంతకం చేసి గాంధీ గారికి ప్రాణన్ని కాపాడిన మహోన్నత మానవతా మూర్తిగా అంబేడ్కర్ చరిత్రలో వినుతికెక్కాడు.

### 17.6 సంగ్రహంగా

తర తరాలుగా హిందూ దేశంలో అనామకులుగా, ఉపేక్షితులుగా నికృష్టమైన జీవితాన్ని గడుపుతూ సాటివారితోసుఖమైన జీవనానికి నోచుకోని అభాగ్యులయిన శూద్రులలో అట్టడుగు వర్గానికి చెందిన లేదా పంచములు, దళితులుగా పేర్కొన్న వారికి అన్ని రంగాలలో అన్యాయం జరుగుతోంది అనీ, వీరికి అండగా నిలిచినడాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ ధర్మ శాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయనాయకుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, తత్వవేత్త, రచయిత, భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేడ్కర్ బాల్యంలోనే అడుగడుగునా అనేక బాధలకు, అవమానాలకు గురై స్వీయ ప్రతిభతో అనేక పదవులను అలకరించి భారత దేశానికి నిస్వార్థ సేవ చేసిన మహనీయుడు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరి పోసింది. సహాయ నిరాకరణోద్యమము నాటి నుండి స్వరాజ్య సముపార్జన వరకు కాంగ్రేస్ రాజకీయాలలో అంబేడ్కర్ ది ప్రముఖపాత్ర. బలహీనవర్గాల ప్రతినిధిగా కాంగ్రేస్ తో, అలాగే ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వముతో రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొని ఆనాటి రాజకీయాలకు దిక్సూచిగా నిలిచాడు.

దేశంలో దళితులు, పంచములు, అణగారిన వర్గాలు తర తరాలుగా అంటరానివారుగా, అస్తిత్వం లేకుండా దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్నారు అంటే అది హైందవ సమాజంలో క్షమించరాని దోషమని అంబేడ్కర్ ఉద్ఘాటించారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఆయన బౌద్దుడి గా మారిపోయాడు. బౌద్దుల సామాజిక వ్యవస్థను భారతదేశంలో ప్రతిష్టించాలనికలలుకన్నారు. నవ భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ గణనీయమైన పాత్రను వహించాడు. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన రాజ్యాంగ రచనా సమితికి ఛైర్మన్. అంబేడ్కర్ న్యాయ శాస్త్ర ప్రావీణ్యం, ఆచంచలమైన దేశభక్తి, పీడిత ప్రజల పట్ల

సానుభూతి, సంఘ సంస్కరణాభిలాష, వలన స్వతంత్ర భారత రాజ్యాంగానికి ప్రాణం పోశాడు. రాజ్యాంగ రచనలో అబేద్కర్ నవయుగ స్మృతికర్త గా భావిభారత చరిత్రలో నిలిచిపోయాడు. ప్రసిద్ధ రచయిత బెవెర్లీ నికోలస్ డాక్టర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. అంబేడ్కర్ ఈ దేశంలోని అసంఖ్యాకులైన 'దళిత వర్గ ప్రజల ఆశాజ్యోతిగా' ఈ సృష్టి కొనసాగినంత కాలం వుంటాడు అని అనుటలో అతిశయోక్తి లేదు.డాక్టర్ బి. ఆర్. అబేద్కర్ గారికి క్రీ. శ. 1990ఏప్రియల్ 4 న భారత అత్యున్నత పురస్కారమైన 'భారత రత్న' ను ప్రకటించి దేశం తనను తాను గౌరవించుకొన్నది.

## 17.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ యొక్క జీవిత విశేషాలను తెలుపుము?
2. అంబేడ్కర్ యొక్క ఉద్యమాలు, పోరాటాల మీద ఒక వ్యాసం వ్రాయుము?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. అంటరానితనం ను నిర్మూలించుటకు అంబేడ్కర్ రచించిన రచనలు గురించి వ్రాయుము?
2. అంబేడ్కర్ యొక్క గొప్పతనాన్ని పేర్కొనుము?

## 17.8 ఉపయుక్త గ్రంథాలు.

1. మలయ శ్రీ , (1990), బాబా సాహెబ్ డా, బి. ఆర్. అంబేడ్కర్ (1891-1956), నవరత్న బుక్ సెంటర్, విజయవాడ.

2. అమూల్య శ్రీ, (1992), భారతాజాతి రత్న డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ , విజయవాడ

3 . ఆచార్య పేర్వారం జగన్నాథం , (1994 , డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ రచనలు-ప్రసంగాలు , ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం.

4. Dhananjay Keer,Dr. Baba Saheb Ambedkar life and Mission

5. Arvind Prakash, B. R. Ambedkar: Man, andhisVision

డాక్టర్ గోవిందు సురేంద్ర

పాఠం-18

# స్త్రీ అభ్యుదయము

18.0 కోర్సు లక్ష్యాలు
18.1 పరిచయం
18.2 మాతృస్వామ్య వ్యవస్థ
18.3 స్త్రీ సంస్కరణోధ్యమము
18.4 సాంస్కృతిక పునరుజ్జీవనోధ్యమం-స్త్రీ
18.5 స్త్రీ అభ్యుదయమునకు మార్గములు
18.6 సంగ్రహంగా
18.7 పరీక్ష నమూనా ప్రశ్నలు
18.8 ఉపయుక్త గ్రంథాలు

18.0 కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వలన క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

స్త్రీ అభ్యుదయం యొక్క పూర్వా పరాలు తెలుసుకోగలగాలి.

చారిత్రకంగా స్త్రీ హెూదాను,మార్పులను అవగాహన చేసుకోగలగాలి

స్త్రీ విధ్య యొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలి.

స్వాతంత్ర్యమునకు పూర్వం సామాజిక స్థితిగతులపట్ల అవగహన, తర్వాత కాలంలో సామాజిక మార్పులను బేరీజు వేసుకొనుటకు ప్రయత్నించాలి.

**18.1: పరిచయం**

స్త్రీ పురుషులు సమానులని విశ్వ మానవ హక్కుల పత్రంలో, భారత రాజ్యాంగంలో పేర్కొనడం జరిగినది. భారతీయ సంస్కృతిగా చెప్పబడుతున్న వైదిక హిందూ బ్రహ్మణ సంస్కృతులలో స్త్రీ ఏవిధంగా అణచి వేయబడింది, ఆర్యులురాకముందు భారత ఉపఖండంలో స్త్రీ ఏవిధంగా మాతృస్వామిక సంస్కృతి లో విలసిల్లింది, ఆ తరువాత యుగాల్లో స్త్రీల అణచివేత, ఆ తరువాత కాలాల్లో స్త్రీల సంస్కరణ తిరుగుబాటు ఉద్యమాల చారిత్రక అవగాహన మనకు స్త్రీల చరిత్రలో నూతన దృక్పథాన్నిరూపొందిస్తుంది. స్త్రీల హెూదా అంటే సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో స్త్రీలు ప్రముఖ పాత్ర వహించడమే. ప్రపంచ జనాభాలో సుమారు యాభై శాతం వాటా కలిగిన స్త్రీ ఏదో ఒక రూపంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ నైతిక సమస్యల్ని ఎదుర్కొంటూ వున్నది. సమస్యల యొక్క స్వరూపాలు భిన్నమైన, ప్రతి సమస్యపై పురుషాధిక్యత యొక్క ముద్ర స్పష్టంగా కనిపించి తీరుతుంది. అంతర్జాతీయంగా కూడా స్త్రీలు పురుషులతో పాటు మానవహక్కుల కోసం, ఓటు హక్కు కోసం, వేతన క్రమమలో సమానత్వం కోసం పోరాటాలు చేశారు, చేస్తూ వున్నారు. సాంఘికంగా ప్రపంచ వ్యాప్తంగా స్త్రీ ప్రతి చోటా వంచింపబడుచూనే వున్నది. ప్రాచీన కాలం నుండి చట్టాలు చేసేది, మత గ్రంధాలు వ్రాసేది ఎక్కువ పురుషులే కనుక స్త్రీ ని చాలా నీచంగా చిత్రించారు. వివాహం, కుటుంబం, మాతృత్వం, ఆర్థిక అవసరాలు, సాంఘిక సంబంధాలు ఎక్కడ వుంటాయో అక్కడ స్త్రీ కి సమస్యలు ఉత్పన్నమౌతాయి. సమస్యల యొక్క పరిపక్వత పరాకాష్టదశను సూచించే చైతన్యం, ప్రతిఘటన, ఈ రెండు ఎక్కడ వుంటాయో అక్కడే ఉద్యమాలు ఊపిరిపోసుకొంటాయి. స్త్రీ అభ్యుదయము అంటేమొత్తము

సమాజఅభ్యుదయము గా భావించాలి. సమాజంలో సమూలమైన మార్పులు వస్తే అన్ని రుగ్మతలు తొలగి పోయి సరిక్రొత్త సమాజ ఆవిర్భావము జరుగుతుంది.

## 18.2 మాతృస్వామ్య వ్యవస్థ

స్త్రీ వ్యక్తిత్వం పునాదిగా నడచిన వ్యవస్థను మాతృస్వామ్య వ్యవస్థ అని పిలిచారు. సామాజిక భావాన్ని సహజంగానే కలిగిన స్త్రీ, సమాజ రూపాలను అనేక యుగాల్లో నిర్ణయించి, వాటి పరిణామాలకు మూల శక్తిగా నిలిచింది. మానవులందరూ ఉమ్మడి శ్రమ ద్వారా ఉమ్మడి సంపదను సృష్టించి సమాజాన్ని ముందుకు తీసుకు పోయారు. ఈ శ్రమైక శక్తిలో స్త్రీ తన వంతు పాత్రను అధికంగా నిర్వహించింది. మానవ శ్రమ సమాజాన్ని ముందుకు నడిపిన అన్ని దశల్లో స్త్రీయే కీలక పాత్ర వహించింది. మానవ అభివృద్ధి చరిత్రలో స్త్రీ ప్రధాన నిర్మాత. ఆమె కృషి, ఆలోచన, విశాలత, సమిష్టి భావం మానవ సమాజంలో వ్యవస్థా నిర్మాణానికి దోహదం చేసింది. ప్రపంచంలోని అన్ని తెగలలోనూ 'స్త్రీ' ని దేవతలుగా పరిగణించి కొలిచేవారు. ప్రసిద్ధ చరిత్రకారుడు డి. డి. కోశంబి అన్నట్లు ఈ దేవతల ఆరాధనలో కూడా స్త్రీ కే ప్రధానమైన స్థానం ఉండేది. స్త్రీలే మొట్టమొదట వ్యవసాయాన్ని కనిపెట్టారు. వ్యవసాయానికి మూలవవడం వలన స్త్రీ నే ప్రకృతి గా భావించారు.

భారత దేశానికి ఆర్యగణాలు రాకకు పూర్వం మాతృస్వామిక వ్యవస్థే అమలులో వుండేది. సింధూ నాగరికత కాలంలో కూడా మాతృ స్వామిక నాగరికత అమలులో వున్నట్లు చరిత్ర నిరూపిస్తూవుంది. వేదకాలం నాటి స్త్రీలు ముఖ్యంగా గార్గి, మైత్రేయి, శాస్త్ర చర్చల్లో పాల్గొన్నట్లుగా తెలుస్తున్నది. వేదాకాలంనాటి స్త్రీలు యుద్ధాలలో పాల్గొనేవారని, సారథ్యం వహించేవారని, విల్లంబులు వేసే వారని తెలుస్తున్నది. ఇక మధ్యయుగ కాలానికి వస్తే భారత దేశ చరిత్రలోనే గాక ప్రపంచ చరిత్రలోనే సింహాసనం అధిరోహించిన ఢిల్లీ సుల్తానాగా రజియా సుల్తాన్ తరువాత ముఖ్యంగా ఆంధ్రదేశ చరిత్రలో గర్వించదగ్గ ప్రథమ మహిళా రాణిగా రుద్రమ దేవి, ఆమె యుద్ధ వ్యూహాలు, ఆమె పరాక్రమ శక్తులు, రాజ్యాలను హస్తగతం చేసుకొనే రాజనీతి నేర్పు, మొదలగునవి గర్వించదగ్గవి. భారత దేశంలో తర్వాత మొదలైన పితృస్వామ్య వ్యవస్థ అన్ని పార్శ్వాలలోనూ స్త్రీని అణచి పెట్టిందని, స్త్రీకి స్వేచ్ఛ లేకుండా చేసిందనీ, విధ్యను నిషేధించిందనీ, స్త్రీ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోలేదనీ, ఇలా పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ అభ్యుదయము మందగించిందని చెప్పవచ్చును.

## 18.3 స్త్రీ సంస్కరణోధ్యమము:

స్త్రీల సంస్కరణ కు వీర శైవ మతం సమాజాన్ని ఎంతో ప్రభావితం చేసింది. వీర శైవం స్త్రీలకు ప్రాతినిధ్యం ఇచ్చింది. స్త్రీలకు సమాన స్థాయిని ఇచ్చి సాంఘిక సంస్కరణలకు పూనుకొన్నారు. బసవేశ్వరుడను సంస్కర్త పురుషులు స్త్రీలకంటే ఏవిధంగానూ అధికులు గారని వాదించాడు. స్త్రీలను గౌరవంతో, దయతో చూడాలని ఉద్బోధించాడు. భారతదేశం లోని మత సంస్కరణోధ్యమాలలో వీర శైవానికి ఒక ప్రాధాన్యత వున్నది. అందులో స్త్రీల పాత్ర గణనీయమైనది. 19 వ శతాబ్దం చివరి నాటికి స్త్రీ చైతన్యం రూపుదాల్చి, స్త్రీలు తాము ఎదుర్కొంటున్న సామాజిక రుగ్మతలను ఉద్యమాల ద్వారా నిర్మూలించడం, రచనలు చేయడం, సాంఘిక సంస్కరణోద్యమాలలో చూసాము. జాతీయోద్యమ కాలం నాటికి స్త్రీల జాతీయ భావాలు ప్రత్యేకతను సంతరించుకొన్నాయి. కాలం, పరిస్థితులు, నాగరికత, శాస్త్ర జ్ఞానం పెరిగింది. భావ వికాసం, శాస్త్రీయ దృక్పథం, ఆలోచనాశక్తి స్త్రీలలో కలగాలి. స్త్రీలు సమాజ పరిజ్ఞానాన్నిసంతరించుకొనుటకు ముందుగా స్త్రీలు విద్యావంతులు కావాలి. లక్ష్య సాధనలో స్త్రీలు తమ శక్తిని తాము గుర్తించగలగాలి అప్పుడే మహిళా చైతన్యం వికశిస్తుంది.

భారతదేశంలో స్త్రీ వికాసం బ్రిటీష్ వారి రాకతో కాస్త మెరుగుపడిందని భావించవచ్చు. భారతీయులకు పరిపాలనా అనుభవం లేదని విశ్వసించిన బ్రిటీష్ వారికి చెంపపెట్టుగా సాంఘిక, విధ్యా రంగాలలో పలు సంస్కరణలు జరిగాయి. క్రీ. శ. 1874 లో కందుకూరి వీరేశలింగం, బాలికా పాఠశాలలను స్థాపించాడు. దేశాభ్యుదయానికి, స్త్రీ విద్యకు వున్న సంబంధం పై

అవగాహన ఏర్పడి, స్త్రీ విద్యా ప్రచారంలో సంఘసంస్కర్తలైన స్త్రీలు, పురుషులు భాగస్వామ్యమయ్యారు. మహాత్మా జ్యోతీబా పూలే ఆయన సతీమణి సావిత్రీ బాయి పూలే స్త్రీ విద్య కొరకు ఎంతో పాటుబడ్డారు. క్రీ. శ. 1890 లో తిలక్ మహాశయుడు కూడా బాహుభార్యత్వం ఉండకూడదని, స్త్రీకి విద్య ఎంతో అవసరమనీ, బాల్య వివాహాలు ఆచారణయోగ్యం కాదని, ఈవిషయాలు బ్రిటీష్ వారి చేత చెప్పించుకోవడం భారతీయుల ఆత్మగౌరవానికి భంగకరమని, స్వీయసంస్కరణలు భారత సమాజానికి అవసరం అనీ, భావించాడు. రాజా రామమోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, రనడె వంటి సంస్కర్తలు స్త్రీ సంస్కరణోద్యమానికి కృషి చేశారు.

## 18.4 పునరుజ్జీవనోధ్యమం-స్త్రీ

మానవ దేహానికి శిరస్సు, మొండెం రెండూ ఎంత ప్రాముఖ్యమో సమాజ ప్రగతికి, దేశాభ్యున్నతికి పురుషులతో బాటు స్త్రీలు కూడా తోడ్పడే విధంగా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వగలిగితే అది స్త్రీ అభ్యుదయానికి బాటలు వేస్తుంది. భారతదేశంలో మహిళాభ్యుదయానికి జరిపిన కృషిని గురించి తెలుసుకొందాం. క్రీస్తు శకారంభం నుండి ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం వరకు ఎందరో మహిళలు గృహిణులుగా, వీర వనితలుగా, పరిపాలకులుగా, విద్యావేత్తలుగా, వృత్తి నైపుణ్య రమణులుగా, నాట్యకత్తెలుగా, దార్శనికులుగా, యోగినులుగా, రచయిత్రులుగా, భిన్న ప్రాంతాలలో వికసించారు. దేశ స్వాతంత్రానికి పూర్వం స్త్రీల నిస్సహాయ స్థితిని, అవమాన పరిస్థితిని గుర్తించిన అభ్యుదయవాదులు, స్త్రీ అభ్యున్నతికి ఆర్థిక తోడ్పాటు, రాజకీయ అభినవేశానికి, సామాజికాభివృద్దికి పాటుబడినారు. స్త్రీలకు విద్యా అవకాశాలు కల్పించడం, ఆస్థి హక్కు, వివాహ వయస్సు పెంపుదల, స్త్రీ జనోద్దరణ లాంటి సంస్కరణలు కొద్దిగా జరిగాయి. రాజా రామమోహన్ రాయ్, మాహాత్మా జ్యోతీరావ్ పూలే, గురుజాడ, కందుకూరి వీరేశలింగం, విధ్యాసాగర్, ఎం. ఎన్. రాయ్ లాంటి మేధావులు కొంత కృషి చేసి మహిళా ఆలోచనలో కొన్ని మార్పులు తెచ్చారు. దేశంలో ఏర్పడిన పెద్ద పెద్ద రాజకీయ పార్టీలు, మహిళా సంఘాలు, అనుబంధ సంస్థలు స్త్రీ స్వేచ్ఛ సమానత్వాలకై ఏక కంఠంతో, ఐక్యతగా లక్ష్యం కొరకు పోరాటమనేది మన దేశ చరిత్రలో చాలా అరుదు. 1971 సంవత్సరంలో భారత ప్రభుత్వం దేశంలోని స్త్రీల హెూదాను పరిశోధించమని 'ఫూల్ రేణు గుహ' ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీకి మూడు సంవత్సరాల సమయం తీసుకొని, "దేశ స్వాతంత్ర్యము తరువాత భారత స్త్రీలకు చట్ట రూపంలో కొన్ని హక్కులు వచ్చాయి. వాటికి భారత రాజ్యాంగం హామీ ఇచ్చింది. అయినా స్త్రీలు ఆ హక్కులను అనుభవించలేదనిమా సర్వే లో తేలిన ముఖ్య విషయం" అని ఒక రిపోర్టును సమర్పించింది. వారు సమర్పించిన నివేదికలో స్త్రీల హెూదాను పెంచటానికి అనువయిన సూచనలు ఎన్నో సూచించింది. వీటిలో ప్రధానమైనది స్త్రీలలో అక్షరాస్యత ను పెంపొందింప జేయడం ప్రభుత్వ బాధ్యత అని, స్త్రీ పురుషల మధ్య అఖాతాన్ని తొలగించాల్సిన భాద్యత ప్రభుత్వానిదే అని ఈ విషయాలను విస్మరించ వద్దని హెచ్చరించారు. అయినా వారి సిఫార్సులను ప్రభుత్వాలు సంపూర్ణంగా అమలు జరపలేదు.

స్త్రీ. పురుష వివక్షతను కేవలం చట్టాల ద్వారా, ఆర్డినెన్సుల ద్వారా తొలగించలేము. స్త్రీ ల పట్ల సమాజంలో అభ్యుదయ మార్పు రావాలి. పురుషుల ప్రవర్తనలో, మార్పు అనివార్యం కావాలి. విద్యలో, ఉపాధిలో, పారిశ్రామిక రంగాలలో, రాజకీయ భావాలలో సమానత్వం రావాలి. మహిళాభ్యుదయం గురించి సభలు, సమావేశాలు, చర్చలు, సెమీనార్లు, ప్రభుత్వం, ప్రజాసంఘాలు జరుపుతూనే వున్నా ప్రగతిలో మాత్రం మార్పు ఆశించినంతగా కనబడలేదు. ప్రభుత్వం కేవలం శాసనాలు తయారు జేయడం, వాటిని సరిగా అమలు చేయని అధికారుల పట్ల ఉదాసీనతగా వ్యవహరించడం, ప్రజల మానసిక ప్రవర్తన లో మార్పు తీసుకురాలేకపోవడం, వంటి చర్యలు వలన అభ్యుదయాన్ని సాధించలేము. ముందుగా స్త్రీలలో నిరక్షరాస్యత నిర్మూలన జరగాలి. అన్ని రంగాలలో సమానత్వాన్ని, సాధికారతను పెంపొందించాలి. స్వాతంత్ర్యనంతరం భారతీయ స్త్రీల స్తితిగతులలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. మహిళలపై జరుగుతున్న దోపిడీ చాలావరకు తగ్గింది. వివిధ రంగాలలో సమాన అవకాశాలు లభించాయి. నేడు భారతీయ స్త్రీలు జయించని రంగమేదీ లేదు. మహిళా శిశుహత్య, లింగ వివక్ష, మహిళల ఆరోగ్యం, మహిళల భద్రత , మహిళ అక్షరాస్యత వంటి సమస్యలపై మహిళలు రాజీలేని పోరాటాలు చేసి సమాజంలో గణనీయమైన మార్పును తీసుకొచ్చారు.

క్రీ. శ. 1966లో ఇందిరాగాంధీ భారతదేశపు మొదటి మహిళా ప్రధానమంత్రి అయ్యారు. సుదీర్ఘకాలం ప్రధాని గా పనిచేసిన శ్రీమతి ఇందిరాగాంధీ గారు అలాగే జయలలిత, మాయావతి, వసుంధర రాజే, ఉమాభారతి, షీలాదీక్షిత్, మమతా బెనర్జీ, మొదలైన మహిళలు తమను తాము నిరూపించుకొని భారతీయ మహిళలలు గర్వపడేలా నిలిచారు.

### 18.5 స్త్రీ అభ్యుదయమునకు మార్గములు:

ఇటీవలి కాలంలో భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులకు, వారి సాధికారికతకు పెద్ద పీట వేస్తున్నాయనే చెప్పవచ్చును. గత రెండు మూడు దశాబ్దాలతో పోల్చితే స్త్రీ విధ్య కొరకు తమ ప్రభుత్వ బడ్జెట్ నందు విరివిగా నిధులు కేటాయిస్తూ స్త్రీ విద్యకు, స్త్రీ సమగ్ర సంరక్షణకు, అనేక కోణాలలో చర్యలు తీసుకొంటూ ప్రగతిపథంలో నడుస్తున్నాయి. రాజకీయ సామాజిక ప్రాతినిధ్యంలో గణనీయమైన మార్పులను తీసుకొచ్చారు. ఇటీవలే మన దేశ పార్లమెంట్లో మహిళా బిల్లును ఆమోదించడం దీనికి ఉదాహరణగా పేర్కొనవచ్చును. ఆడపిల్లల సంరక్షణకొరకు అనేక కేంద్ర, రాష్ట్ర పథకాలు అమలులో వున్నవి. స్త్రీ ని ఒక ఆట బొమ్మగా, విలాస వస్తువు గా చూసే దృక్పథం నుండి స్త్రీ అన్నింటా సగ భాగం అనే దృక్పథానికి భారతావని రావడం మంచి పరిణామమం గా చెప్పుకొనవచ్చును. ఇంకా అక్కడక్కడా సమాజంలో సమూలమార్పులను తీసుకొచ్చి, అత్యుత్సాహంతో, పట్టుదలతో, స్వచ్ఛందంగా , సేవా దృక్పథం తో అన్ని వర్గాల ప్రజలు కలసి పనిచేస్తే స్త్రీ అభ్యుదయము ను ఇంకా మెరుగైన రీతిలో సాధించగలగుతాం. భారతదేశంలో నేటి ఆధునిక మహిళల స్థితి మెరుగ్గా ఉన్నప్పటికీ, అన్ని రంగాల్లో సంతృప్తికరంగా లేదు. ప్రతి పురుషుడు స్త్రీల పట్ల తన దృక్పథంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకొని రావాలని, దేశ ప్రగతిలో స్త్రీలను సమాన భాగస్వాములుగా అంగీకరికంచాలని ఆలోచనాత్మకంగా నిర్ణయించుకోవాలి. అప్పుడే భారతీయ మహిళ త్వరితగతిన సమానస్థితిలో నిలుస్తుంది.

### 18.6 సంగ్రహంగా

బాల్య వివాహాలను ఎదురించి వితంతు వివాహాలను ఆదరించి విద్యాసంపత్తి పెంపొందించుకొని మూఢాచారాల దుష్ట సంకెళ్లను ఒక్కోక్కటిగా త్రెంచు కొని నానాటికీ ముందుకు పోతున్న స్త్రీ లోకం ఇంకా ఉద్యమాలు నడిపి సామాజిక సమానత్వం వైపు అడుగు వేయవలసిన అవసరం ఉన్నది. స్త్రీల ప్రగతి కేవలం వారి వేష భాషల్లో కాదు, " వారి వ్యక్తిత్వం లో, సంస్కృతిలో, శారీరక, మానసిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛలలో కనబడాలి". కుటుంబ స్థాయిలో నిర్ణయాధికారంలో స్త్రీ భాగస్వామ్యమే సమాజంలో సాధికారతకు బాటలు వేయగలదు. అప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ తరుణంలో కొన్ని రంగాలకు మాత్రమే స్త్రీలు పరిమితం గాకుండా అన్ని రంగాలలోనూ పురుషులతో పాటు అవసరమైతే పురుషులకన్నా అధికంగా అవకాశాలు పొందాల్సిన ఆవశ్యకత కలదు. ఆధునిక యుగంలో పెరుగుతున్న విజ్ఞానానికి అనుగుణంగా స్త్రీల శక్తి యుక్తులు దేశాభివృద్ధికి ఆవశ్యకమవుచున్నాయి. ప్రతి స్త్రీ ఆత్మ శక్తితో సమాజానికి ఊపిరిపోస్తే దేశాభివృద్ధి తథ్యం. భారతదేశంలో ప్రజా ప్రభుత్వాలు అమలు చేస్తున్న బాలికా సంరక్షణ పథకాలు, మహిళా శిశు సంక్షేమ పథకాలు, వివిధ స్త్రీ సంఘాలకు ఆర్థిక, నైతిక ప్రోత్సాహం వంటి వాటిని అమలుచేస్తూనే, మరో వైపు స్త్రీ శక్తిని వినియోగంలోకి తెచ్చుకొనుట వలన స్త్రీ అభ్యుదయం తో బాటూ దేశ పురోభివృద్ధి జరుగుతుందని భావించవలెను.

### 18.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. భారత దేశంలో స్త్రీ అభ్యుదయము స్వాంతంత్ర్యమునకు పూర్వం ఎలా వుండేదో వివరింపుము?
2. స్త్రీ పునరుజ్జీవనోద్యమము గురించి వ్రాయుము?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. మాతృస్వామ్య వ్యవస్థ గురించి వ్రాయుము?
2. స్త్రీ అభ్యుదయమునకు గల మార్గములు రాయండి?

## 18.8 ఉపయుక్త గ్రంథాలు


1. D.D. kosambi- History and Society: Problems of Interpretation.
2. Sangeetha Purushothaman, The Empowerment of women in India
3. మల్లాది సుబ్బమ్మ -- మహిళా అభ్యుదయము.
4. భారతీయ సంస్కృతిలో స్త్రీ -- డాక్టర్ కత్తి పద్మారావు
5. డాక్టర్ అల్లాడి వైదేహి, ఆంధ్రదేశము-స్త్రీలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ


Dr.G.Surendra

పాఠం-19

# సామాజిక చట్టాలు

19.0 కోర్సు లక్ష్యాలు

19.1 పరిచయం

19.2 సాంఘిక సంస్కరణలు - ఆవశ్యకత

19.3 మహిళా చట్టాల ప్రాధాన్యత

19.4 బ్రిటీష్ ప్రభుత్వానికి పూర్వం అమలులోకి వచ్చిన సామాజిక చట్టాలు

19.5 బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో వచ్చిన సామాజిక చట్టాలు

19.6 సంగ్రహంగా

19.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

19.8 ఉపయుక్త గ్రంధాలు.

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వలన మీరు క్రింది విషయాలను తెలుసుకోగలగాలి.

## 19.1: పరిచయం

సామాజిక రుగ్మతలు మతం ఆధారంగా ఏర్పడినవే. సామాజిక సంస్కరణను తప్పనిసరిగా ముందుకు తీసుకెళ్లాలంటే చట్టపరమైన మద్దతు ఎంతో అవసరం. చట్టం మద్దతు లేకుండా సామాజిక రుగ్మత దేనినీ నిర్మూలించలేము. మరి అలాంటి రుగ్మత మతంతో ముడిపడినదైతే చట్టం అవసరం మరింత ఎక్కువవుతుంది. భారతదేశంలో మతానికి, సామాజిక వ్యవస్థకున్న సాన్నిహిత్యం ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. ఇక్కడ అనాదిగా అమలులోవున్న వర్ణవ్యవస్థ అంత బలంగా వేళ్లూనుకొని వున్నది. ఈ సామాజిక వర్ణవ్యవస్థ ఆర్థిక, విద్య, తదితర విషయాలపై గాకుండా కేవలం పుట్టుక ప్రాతిపదికన ఆధారపడటం మరో విలక్షణం. భారతీయ సమాజంలోని ప్రజలు కులపరంగా, వర్ణం ఆధారంగా స్థూలంగా మూడు సాంఘిక వర్గాలుగా విభజింపబడ్డారు.

1. స్వాధీకార వర్గము: బ్రహ్మణ, క్షత్రియులు, వైశ్యులు.
2. ఆస్వాధీకార వర్గముబీ శూద్రులు
3. అంటరానివారు: శూద్రులలో అట్టడుగు వర్గంనకు చెందిన అస్పృశ్యులు.

హిందూ మతంలో వర్ణవ్యవస్థ కేవలం ఒక సామాజిక విభజనయే కాదు, ఇది ఆయా వర్గాలలోని వ్యక్తులలో నాటుకొన్న బలమైన ఒక రుగ్మత. వర్ణ వ్యవస్థను స్థూలంగా నాలుగు అని చెప్పినా కొన్ని వందల సంఖ్యలో కులాలు, వాటిలో మరలా శాఖోపశాఖలుగా వచ్చిన ఉపకులాలెన్నో ఉన్నాయి. సామాజిక వ్యవస్థలో కులం పలుకుబడిని, హోదాను కల్పించింది. కులవ్యవస్థపరంగా ఏర్పడిన వర్గాలలో అగ్ర కులాల వారు ఎన్నో స్వాధికారాలను, రాయితీలను కలిగి వుండేవారు. అంటరాని పీడిత వర్గాలకు పౌరహక్కులు లేవు. 19 వ శతాబ్దం ప్రారంభం నాటికి, సామాజిక వ్యవస్థలో సాంప్రదాయం పేరున, నిర్లక్ష్యం మూలంగా అనేక దురాచారాలు కొనసాగాయి.

## 19.2 సాంఘిక సంస్కరణలు ఆవశ్యకత

ఆనాటి బొంబాయి రాష్ట్రంలోని 'ప్రార్థన సమాజం' స్థాపకుడు మహాదేవ గోవింద రెనడే సంస్కర్తల్లో అగ్రగణ్యుడు, ఆలోచనాపరుడు. ప్రాచీన భారతదేశంలో ఆదర్శప్రాయమైన హిందూ వ్యవస్థ వుండేది. రాను రాను దుష్ట సాంప్రదాయాలన్నిఈ

హిందూ వ్యవస్థలో చేరి అనేక రకాలైన దురాచారాలు కొనసాగాయని రెనడే వాదించాడు. ప్రాచీనతను పునరుద్ధరించటం అసాధ్యం అనీ, సామాజిక పరివర్తన రావాలని, రెనడే అభిప్రాయం. రెనడే 1887 లో 'భారత జాతీయ సాంఘిక సమావేశం' నుస్థాపించాడు. సతీ సహగమన నిషేదం, బాల్య వివాహాల నిషేదం, వితంతు వివాహం, పరదా పద్ధతి రద్దు, బాల్యంలోనే ఆడ పిల్లలను చంపివేసే దురాగతం రద్దు మొదలైన సాంఘిక సంస్కరణలు ప్రముఖంగా చర్చింపబడ్డాయి. ఇవే గాక దేవదాసీ పద్ధతి, స్త్రీ విద్య, బాహుభార్యత్వం, బానిసత్వం, మొదలైన విషయాలపై సంస్కర్తలు మార్పులు కోరారు. ఈ సంస్కరణలన్నింటినీ చదువు, జ్ఞానం, లేని అగ్రవర్ణాల సాంప్రదాయ వాదులు, కొద్దిమంది ధనిక, పలుకుబడి కలిగిన వర్గం వారు వ్యతిరేకించినా కొంతమంది సంస్కరణ వాదులు అభినందనీయులు. 1855 బర్ద్వాన్ మహారాజు శాసన మండలిలో బహుభార్యత్వాన్ని రద్దుచేయాలనికోరుతూ ఒక ప్రతిపాదన చేశారు. సంస్కరణ వాదుల్లోనే ఈ బహుభార్యత్వం మీద ఏకాభిప్రాయం లేక ఈ బిల్లును ప్రవేశపెట్టలేదు. సంఘ సంస్కరణలో బెంగాల్ లోని సంస్కరణ వాదులు, స్త్రీల పట్ల సానుభూతితో వారిస్థితిని మెరుగు పరచాలని సంస్కరణలు అవసరమని భావించారు.

## 19.3 మహిళా చట్టాల ప్రాధాన్యత

క్రీ. శ. 19 వ శతాబ్ధపు సామాజిక సంస్కరణలన్నింటికి స్త్రీ కేంద్ర బిందువు, అని అనడంలో అతిశయోక్తి లేదు.సమాజంలో స్త్రీ గౌరవం, దిగువ కులాల వారిని ముఖ్యంగా అంటరానివారిని హీనంగా చూడటం, హైందవ సామాజిక పతనానికి ప్రముఖ లక్షణాలుగా చెప్పవచ్చును. ఈ సామాజిక రుగ్మతలు సామాజిక వ్యవస్థను, రాజకీయ వ్యవస్థను కొంతవరకు దుర్భలం చేశాయి. సంస్కరణవాదులు పాశ్చాత్య ప్రభావంతో సమాజంలో స్త్రీ స్థానం, మరియు అస్పృశ్యతపై సంస్కరణవాదులు ఆసక్తి చూపారు. అయితే 19వ శతాబ్ధంలో సంస్కరణలు చాలా వరకు స్త్రీ సమస్యల పైనే కేంద్రీకరింపబడింది. ఈ కాలంలో స్త్రీ స్థితిగతులు అతిదారుణంగా వుండేవి. పుట్టుక నుండి చావు వరకు ఎన్నో అవమానాలు, వివక్షతలతో జీవనం వుండేది. కావున ఇటువంటి బాధల నుండి స్త్రీని సత్వరం విముక్తి చేయాలని సంస్కరణవాదులు అందరూ ప్రయత్నించారు. చదువుకొనే అవకాశాలు కలిగిన, చదువుకొన్న స్త్రీలు తమ రచనలద్వారా, తమపై జరుగుతున్న వివక్షను, స్త్రీ విద్యప్రాముఖ్యతను పత్రికల ద్వారా తెలియజేసి ప్రజాభిప్రాయాన్ని కొంతవరకు ప్రభావితం చేయగలిగారు. బెంగాల్ లో, మహారాష్ట్ర లో 18, 19వ శతాబ్ధాలలోనే సంస్కరణలు వివిధ సమాజాల స్థాపన ద్వారా, పత్రికా రచనల ద్వారా ప్రారంభంఅయ్యాయి. ఉదాహరణకు మహాదేవ గోవింద రనడె స్థాపించిన 'ప్రార్థనా సమాజం', జ్యోతిబా పూలే స్థాపించిన 'సత్యశోధక సమాజ్' మరియు వివిధ సమాజాలు. స్త్రీల పరిస్థితి మెరుగు పర్చడానికి, బాల్య వివాహాలను రద్దు పరచాలని, వితంతు వివాహాలను ప్రోత్సహించడం వంటి సంస్కరణలను ఆంధ్రదేశంలో వీరేశలింగం 'వివేక వర్ధిని' పత్రికను స్థాపించి ఆ పత్రిక ద్వారా స్త్రీల పరిస్థితి మెరుగుపర్చడానికి, స్త్రీలలో చైతన్యం నింపడానికి తన వ్యాసాల ద్వారా విశేష కృషి చేశాడు. రఘుపతి వెంకటరత్నం నాయుడు గారుసామాజిక సంస్కరణలతో బాటూ దేవదాసీ పద్ధతి పై జరిపిన పోరాటం చిరస్మరణీయం. 'కన్యాశుల్కం' నాటకం ద్వారా అజరామర కీర్తిని పొందినగురుజాడ అప్పారావు సాంఘిక సంస్కరణ, హేతువాదం, మానవతావాదం ను ప్రబోధించిన యుగకర్త. వీరు గాకుండా ఎంతోమంది మహానుభావులు ఆంధ్రదేశంలో స్త్రీ సంస్కరణోధ్యమాన్ని నడిపారు.

## 19.4 బ్రిటీష్ ప్రభుత్వానికి పూర్వం అమలులోకి వచ్చిన సామాజిక చట్టాలు

### (a) సతీ సహగమనము:

ఆనాటి భారతదేశ సమాజంలో 'సతీ సహగమన' నిషేదం ప్రముఖమైన రాజ్య శాసనంగా చెప్పవచ్చును. మరణించిన భర్త చితిపైనే సజీవమైన భార్యను కూడా అగ్నికి ఆహుతినిచ్చే ఈ దుష్ట సాంప్రదాయం వేద కాలం నుండే ప్రారభమై వుండవచ్చును. ఈ చర్యకు ప్రాతివ్రత్యమనే మతం ముసుగు వేసి స్త్రీని ఆచారానికి బలిచేసేవారు. భారతదేశంను ముస్లింలు పరిపాలిస్తున్న

కాలంలోనే ఈ క్రూర సాంప్రదాయం పట్ల వారు వ్యతిరేకత చూపినా సనాతన వాదులు దీనిని సమర్థించడంతో వార మిన్నకుండి పోయారు. అయినా క్రీ. శ. 15 వ శతాబ్దంలో కాశ్మీర్ పాలకుడైన సికిందర్ సతీ సహగమనాన్ని నిషేదించినట్లు ఫెరిష్టా (Ferishta) రాశాడు. తరువాత పరిపాలనకు వచ్చిన అతని కుమారుడు ఈ హిందూ ఆచారాన్ని తిరిగి పునరుద్దరించాడు. క్రీ. శ. 1510 లో పోర్చుగీస్ గవర్నర్ 'అల్బుకార్క్' (Albuqerque) గోవా నందు సతీ సహగమనాన్ని నిషేదించాడు. భారత దేశాన్ని పరిపాలించిన మొఘల్ చక్రవర్తులైన అక్బర్, జహంగీర్ లు కూడా 'సతీ సహగమనము'ను నిషేదించారు. అయితే వారి సంస్కరణ ఢిల్లీ పరిసరాలకే పరిమితమైనది. మరాఠా పీష్వా బాజీరావు ఈ దురాచారాన్ని విమర్శించాడే గానీ నిషేదం సాధ్యంకాలేదు.

### (b) వితంతు వివాహాలు:

హిందూ ధర్మశాస్త్రాలలో కొన్ని షరతులకు లోబడి వితంతు పునర్వివాహం జరపడానికి, ఆమె ద్వారా కలిగిన సంతానం అన్ని హక్కులు పొందడానికి కొన్ని రక్షణలు కల్పించబడ్డాయి. అయితే ఈ వాస్తవాలను పూర్తిగా విస్మరించి వితంతు పునర్వివాహం శాస్త్ర ఆమోదం కాదు అనికొందరు సనాతన మత పెద్దలు సమాజాన్ని ప్రక్కదోవ పట్టించారు. ఢాకాకు చెందిన (ప్రస్తుతం బంగ్లాదేశ్) సిరాజ్ఉద్దీన్ పాలనాకాలంలో 'రాజరాజ వల్లబ్' అనే ప్రముఖుడైన కుమార్తె వితంతువు. ఆమెకు పునర్వివాహం చేయుటకు ఆమె తండ్రి దేశంలోని పండితుల ఆమోదం కోరాడు. కొన్ని అనివార్య కారణాల వలన భర్తను కోల్పోయిన స్త్రీ మరొకరిని వివాహమాడుటకు అర్హురాలని, అలాంటి వివాహం శాస్త్ర సమ్మతమేనని పండితులు అభిప్రాయాన్ని తెలిపారు. అయితే కొందరు మత ఛాందస పండితుల వ్యతిరేకత వలన తన కుమార్తెకు వివాహం జరిపించుకోలేక పోయాడు.

### (c) బానిసత్వ నిర్మూలన:

అనాది నుండీ బానిసత్వం భారతదేశంలో సాంప్రదాయకమైన వ్యవస్థ. కానీ ఇక్కడ వున్న బానిసల పట్ల అనుసరించే విధానానికి వేరే దేశాలైన గ్రీక్, రోమ్, అరేబియా దేశాలలో అనుసరించే విధానానికి తేడా వున్నది. చంద్ర గుప్త మౌర్యుని కాలంలో వచ్చిన గ్రీక్ రాయబారి మెగస్తనీస్ బానిసత్వ వ్యవస్థ హిందూ దేశంలో లేదని రాశాడు. మధ్యయుగంలో అవసరాల కొరకు వ్యక్తులను కొనుగోలు చేసిన వారిని బానిసలుగా పరిగణించి వారిద్వారా పాలన చేసినట్లు కూడా మనం చరిత్రలో గమనించాము. బానిసలు కూడా భారతీయ సమాజంలో ఒక ప్రత్యేకమైన గౌరవం పొందినట్లు వివిధ రాజ్య చారిత్రలలోని ఆధారాలను చూసాము.

## 19.5 బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో వచ్చిన సామాజిక చట్టాలు

బ్రిటీష్ ప్రభుత్వపు పరిపాలనాకాలంలో భారతదేశంలో తరతరాలుగా అమలులో వున్న కొన్ని సాంఘిక దురాచారాలను రూపు మాపుటకు భారతీయ సంస్కరణ వాదుల సహాయంతో, వారి సూచనలకు అనుగుణంగా బ్రిటీష్ ప్రభుత్వం కొన్ని సామాజిక చట్టాలను రూపొందించి అమలు పరచింది. భారత దేశంలో పరిపాలనను చేపట్టిన తొలి సంవత్సరాలలో భారతీయుల మత ఆచారాల్లో, శాసనాలలో జోక్యం చేసుకోమని స్పష్టంగా చెప్పింది. అందువల్ల బెంగాల్ ప్రభుత్వం 'సతీ సహగమన' నిషేదానికి అధికారులు సూచనలు చేసినా చాలా రోజులు జోక్యం చేసుకోలేదు. అలాగే మద్రాస్, బొంబాయిలలో కూడా ఈ దూరాచారాన్ని బ్రిటీష్ ప్రభుత్వం వ్యతిరేకించలేదు. 1789 లో బ్రిటీష్ అధికారులు కొందరు సతీసహగమనమనే క్రూర విధానాన్ని అరికట్టడానికి అనుమతి ఇవ్వమని సుప్రీంకోర్టును అభ్యర్థించినా మత విషయంలో తటస్థంగా వుండటం ప్రభుత్వ విధానమని ఎటువంటి నిషేద చర్యలను తీసుకోలేదు. అయితే ఈ దురాచారానికి విరుద్ధంగా ప్రచారం మాత్రమే చేయాలని అధికారులను ఆదేశించారు. 1805 లో వెల్లస్లీ ఈ సతీసహగమన విధానం వలన ఎంతమంది బలి అవుచున్నారో ఒక నివేదిక నిజాం అదాలత్ కు సమర్పించి దీనిపై చర్యలకు ఆదేశించమని కోరాడు. దీనిపై పండితులు సతీసహగమనము ఒక పవిత్ర కార్యమని, అయితే బలవంతపు సహగమనము విరుద్దమని సిఫార్సు చేశారు. దీనితో అదాలత్ సతీ సహగమనం అమలు లేని ప్రాంతాల్లో నిషేదాన్ని విధిస్తూ, అమలులోవున్న ప్రాంతాలలో క్రమబద్దం చేయాలని, పూర్తిగా నిషేదిస్తే హిందూ సమాజ మనోభావాలు దెబ్బతింటాయని

సూచించారు. 1812 లో మత్తుమందు ఇచ్చి వితంతువును సహగమనం చేయించడంను నిషేదిస్తూ, నిజాం అదాలత్ ద్వారా ప్రభుత్వ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాల వలన పెద్దగా మార్పు రాలేదు. మత ఛాంధసవాదులు ప్రభుత్వ చర్యలను నిలిపివేయమని వినతి పత్రాలు ఇచ్చారు. దీనికి వ్యతిరేకంగా రాజా రామమోహన్ రాయ్ మరియు అతని అనుచరవర్గం సతీ సహగమనము ఎంత క్రూరమైనదో, దాని వలన ఎన్ని ప్రతికూల పరిస్థితులు సమాజంలో ఏర్పడగలవో పేర్కొంటూ, సతీసహగమనమును నిషేదించాలని మరో వినతి పత్రం ఇచ్చారు.

ఈ పరిస్థితుల్లో లార్డ్ విలియం బెంటిక్ భారత దేశానికి గవర్నర్ జనరల్ గా వచ్చారు. లార్డ్ బెంటింగ్ స్వతహాగా సంస్కరణాభిలాషి. సతీ సహగమన నిషేదాన్ని పరిశీలించమని డైరెక్టర్లకు ఆదేశాలిచ్చాడు. విద్య, విజ్ఞానాభివృద్ధి సతీసహగమనము తగ్గుముఖం పట్టినా అది కేవలం ఉన్నత వర్గాల సమాజాలకే పరిమితమైనది. లార్డ్ బెంటింగ్ 1829 నవంబర్ 8న మండలిలో చర్చకు లేవనెత్తాడు. మెట్ కాఫ్ మరియు ఇతర అధికారులు తీవ్రంగా చర్చలు జరిపి సతీసహగమన చట్టాన్ని 1829 డిసెంబర్ 4వ తేదీన 17 నిబంధనలతో ప్రకటించారు. రాజారామమోహన్ రాయ్ ఈ చట్టాన్ని బలపరుస్తూ, మత ఛాందస వాదుల కుట్రలను, వారు ఇంగ్లాండ్ రాజుకు అప్పీలు చేసుకోవడాన్ని తప్పుపడుతూ తన వాదనను లండన్లోని 'హౌస్ ఆఫ్ కామన్స్' లో బలంగా వినిపించాడు. తర్వాత కాలంలో అక్కడక్కడా సతీ సహగమన ఉదంతాలు జరిగినా క్రమేణా, ఆ దురాచారానికి భారతీయులు స్వస్తి చెప్పారు. ఇది బ్రిటీష్ ప్రభుత్వం, హేతు వాదులు, మానవతావాదులు, సంస్కరణాభిలాషులు ఒక సాంఘిక దురాచారం పై సమన్వయంగా సాధించిన ప్రథమ విజయం.

ఆనాడు ఆచరణలో వున్నమరో దురాచారం శిశు హత్య, వాస్తవానికి సతీ సహగమన దురాచారం కన్నా ఎక్కువమంది చనిపోయే సంఘటన ఇది. దీనివలన ఎంతోమంది ఆడ శిశువులు రహస్యంగా చంపబడ్డారు. ఇది ఆనాడు వున్న కొన్ని తెగల, కొన్ని వర్గాలలోని సాంఘిక దురాచారం. ఈ దురాచారానికి మత పరమైన ఆమోదం లేదు. రాజపుత్ర తెగల్లో అంతర్గత వివాహాలు నిషేదం. వివాహాలు చాలావరకు ఆడంబరంగా, విపరీతమైన ఖర్చుతో కూడుకొన్నవి. అందువలన ఆడపిల్లల పెళ్ళిళు ్ళ చాలా తంతుతో, ఖర్చుతో కూడుకొన్న సామూహిక ఆడంబరవేడుక. అలా పెళ్ళిళ్ళు చేయలేని వారిని స్థోమత లేనివారిగా భావించి వారిని సమాజం హీనంగా చూస్తుందనే అపోహతో, మతపరమైన శిక్షలనుండి తప్పించకొనే కారణంతో ఈ దుస్థితి నుండి తమను తాము కాపాడుకోవడానికి పుట్టిన ఆడపిల్లలను పురిట్లోనే రహస్యంగా హత్య చేసేవారు. ఈ విధంగా మూఢనమ్మకాలకు, మతక్రియలకు బాల బాలికలను హత్య చేయడం ఆనాటి కొన్ని తెగలకు మాత్రమే పరిమితమై వుండేది.

ఈ శిశు హత్య దురాచారం 1789 లోనే రాజకుమార్, రాజబస్సీ, అనే రాజపుత్ర తెగల్లో వారణాసి రాష్ట్రంలో ప్రారంభమైనది. దీనిని బెంగాల్ బ్రిటీష్ ప్రభుత్వం 1802 సంవత్సరంలో 6 వ నిబంధన క్రింద నిషేదించింది. 1795 బెంగాల్ నిబంధన 21 ద్వారా 1804 నిబంధన 3 ద్వారా శిశు హత్య, హత్యా నేరం క్రింద పరిగణింపబడుతుందని ప్రకటించినా ఈ దురాచారం నిరాటంకంగా కొనసాగింది. గుజరాత్, జైపూర్ లోని జరీజా, జైపూర్, జోద్ పూర్, రథోర్, జాట్లు, మెవాతీలు, ఈ దురాచారాన్ని కొనసాగిస్తున్నారని బ్రిటీష్ అధికారులైన డంకన్, వాకర్ లాంటి వాళ్ళు ఈ దూరాచారాన్ని రూపుమాపడానికి అనేక విధాలా నచ్చచెప్పే ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. లార్డ్ హార్డింజ్ దీనిని రూపుమాపడానికి కఠిన చర్యలు తీసుకొన్నాడు. 1870 లో పుట్టిన ప్రతి శిశువును గూర్చి నమోదు చేయవలెనని చట్టం చేయడమే కాకుండా ప్రతి శిశువు గూర్చి పర్యవేక్షణ చేసేవారు.

పాశ్చాత్య విద్యా ప్రభావం, హేతువాదం, ప్రభావంతో వితంతు పునర్వివాహాల సమస్య చర్చనీయాంశమైనది. 1829 లో చేసిన సతీసహగమన నిషేద చట్టం వలన సంస్కరణ వాదులకు కొంత బలం చేకూరింది. ఛాందసుల కుట్రలను భగ్నం చేసి బ్రహ్మసమాజం లోని కొన్ని వర్గాలు వితంతు వివాహాలను జరిపించారు. 1837 కు ముందు బెంగాల్ అంతటా సభలు జరిపి స్త్రీ విద్య, వితంతు పునర్వివాహ ఆవశ్యకతను తెలియజేశారు. హిందూ పునర్వివాహోద్యమంలో ఈశ్వర చంద్ర విద్యాసాగర్ గారు ప్రముఖ సంస్కర్త. రాజా రాధాకాంత నాయకత్వంలో ఛాందసులు ఎంతో వ్యతిరేకతను ప్రకటించినా, ఎన్నో అడ్డంకులు సృష్టించినా,

విద్యాసాగర్ గారు పట్టుదలతో తన ఉపన్యాసాల ద్వారా, వ్యాసాల ద్వారా, వితంతు వివాహాలు ధర్మబద్ధమని, ఆవశ్యకమని, మానవతాదర్శనమని ప్రభోదించాడు. అంతేకాక, సుమారు వేయి సంతకాలతో వితంతు వివాహాలు చట్టబద్ధం చేయమని ప్రభుత్వాన్ని కోరాడు. ఈ నిరంతర కృషి వలన 1856 జూలై 26 వతేదీన (1856 XV చట్టం) వితంతు పునర్వివాహ చట్టం చేయబడింది. ఈ వివాహాలు చట్ట సమ్మతమని, వారి సంతానానికి సర్వహక్కులు వుంటాయని చెప్పబడింది. అయినా సమాజంలోని విభిన్న వర్గాలలో వున్న కొన్ని అపోహలను తొలిగించడానికి సంఘ సంస్కర్తలు తీవ్రంగా కృషిచేశారు.

అనాది కాలం నుండే భారతదేశంలో సాంప్రదాయ బానిసత్వం అమలులో వుండేది, అయితే ఇది పాశ్చాత్య దేశాల వలె నిర్బంధ బానిసత్వంకాదు. భారతదేశంలో బానిసత్వం బాహురూపాలలో వుండేది. ప్రధానంగా సమాజంలో 'వెట్టి' అను రకం బానిసత్వం వుండేది. ఈ విధానంలో శ్రమకు ఎటువంటి ప్రతిఫలం ఇచ్చేవారు కాదు, ఇలా ఒక అణగారిన వర్గం వారు తర తరాలుగా ఉన్నత వర్గానికి ఊడిగం చేసే విధానం అమలులో వుండేది. 1823 జనవరి 18 వతేదీ 'స్టాన్ హాఫ్', 'గ్లోస్టర్' అను బ్రిటీష్ అధికారులు ప్రభువులకొక నివేదిక పంపుతూ భారతదేశంలో వెంటనే బానిసత్వం నిర్మూలన శాసనం చేయవలెనని కోరారు. ఉత్తర భారతదేశంలో ఇంట్లో పనివారుగా, ఉంపుడుగత్తెలుగా, దక్షిణ భారతదేశంలో వ్యవసాయ రంగాలలో మనుషులను ప్రతిఫలం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా వాడుకొంటున్నారు అని తెలిపారు. 1789 లో వ్యక్తులను బానిసలుగా అమ్మేందుకు ఒకచోట చేర్చడం నేరమని ప్రకటించారు. 1807 లో బానిస వ్యాపారాన్ని బ్రిటీష్ సామ్రాజ్యం అంతటా నిషేదించారు. 1811 లో భారతదేశలోనికి బానిసల దిగుమతి నిషేధం అని ప్రకటించారు. 1833 లో బ్రిటీష్ పార్లమెంటు బానిసత్వాన్ని ఇంగ్లాండ్ లో రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మనదేశంలో 1843 లో బానిసత్వ వ్యవస్థ రద్దు చేస్తూ '1843 ఆక్ట్ V' శాసనం వచ్చింది.

భారతదేశ జనాభాలో అధిక శాతం వున్న దళిత వర్గాల ప్రజలకు ఈ సమాజంలో వర్ణవ్యవస్థ వలన వారి సామాజిక జీవనం దయనీయంగా మారింది. దేశంలోని సంస్కరణ వాదులు వీరి హక్కులకొరకు, సమాజంలో వీరిని అణచివేతకు, నిర్లక్ష్యానికి గురికాకుండా సమాన గౌరవం కల్పించాలని ఆశించారు. దీని కొరకై బ్రహ్మసమాజం, రామకృష్ణమిషన్,ప్రార్థనాసమాజం, మరియు క్రైస్తవ మిషనరీలు ఆర్థికంగా, విద్యాపరంగా దళితులను అభివృద్ధి చేయాలని కృషి చేశారు. అయితే దళితవర్గాల కొరకు విశేషంగా కృషి చేసి చరిత్రలో దళిత జాతి గుర్తించుకొనే వ్యక్తులు, మహాత్మా జ్యోతీబా పూలే, పెరియార్, నారాయణ గురు, డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ వంటి మహనీయుల పోరాట ఫలితంగా దళితుల రక్షణ కొరకు అనేక చట్టాలు అమలులోనికి వచ్చాయి. వీటిలో ముఖ్యంగా కుల ప్రాతిపదికపై దళిత వర్గాలను వేరుపర్చి, హీన పర్చడం గమనించిన బ్రిటీష్ ప్రభుత్వం కులం పేరుతో ఎటువంటి అనర్హతలను సృష్టించరాదని 1850 లోనే 'క్యాస్ట్ డిసెబిలిటిస్ రిమూవల్ ఆక్ట్' అను ఒక శాసనం ను చేసింది. ఈ చట్టం ప్రకారం కులం మార్పిడివల్ల హిందూ మత బహిష్కరణకు గురైన వారు అన్ని హక్కులను కలిగి వుంటారు. భారత స్వాతంత్ర్యం తరువాత దళిత వర్గాలకు రక్షణలు కల్పిస్తూ అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి.

## 19.6 సంగ్రహంగా

భారత దేశ సాంస్కృతిక పునరుజ్జీవనంలో సాంఘికపరమైన సంస్కరణలు, వాటికి అనుబంధంగా వచ్చిన సామాజిక చట్టాలు, శాసనాలు, చాలా ప్రముఖమైనవి. కొన్ని శతాబ్దాలుగా ఉన్న ఆచారాలను, నమ్మకాలను, తొలగించి విద్య ద్వారా, విజ్ఞానం ద్వారా మానవతా వాదంను నింపుకొని సామాజిక చట్టాలను అమలులోకి రావడానికి కృషి చేసిన సంఘ సంస్కర్తల, ప్రభుత్వాల, అభ్యుదయ వాదుల కృషి అమోఘం. సమకాలీన సందర్భాలలో అవసరాలను బట్టి మార్పు చెందడం, హిందూ జీవన ఉదారతకు నిదర్శనంగా చెప్పుకొనవచ్చును. ఇటువంటి మార్పులు ఇతర దేశాలలో రావడానికి ఎక్కువకాలం పడుతుంది. సామాజిక చట్టాల అమలు భారతదేశ ఆధునికతకు ఎక్కువ తోడ్పడుతాయని చెప్పటంలో ఎట్టి సందేహం లేదు. ఈ సామాజిక చట్టాలు సాంఘిక సంస్కరణల ద్వారా ఏర్పడి మహిళాభ్యుదాయానికి తదితర పీడిత వర్గాల పునరుద్ధరణకు నిర్దేశింపబడటం అభ్యుదయకరమైన విషయంగా అర్థం చేసుకోగలం.

**19.7 పరీక్ష నమూనా ప్రశ్నలు**

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. భారతదేశ సమాజంలో సామాజిక చట్టాల ఆవశ్యకతను, వాటి స్వరూపమును వివరింపుము?
2. బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో భారతదేశం లో వచ్చిన సామాజిక చట్టాలను గురించి ఒక వ్యాసం రాయండి?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. మహిళా చట్టాల ప్రాధాన్యతను వివరింపుము?
2. సతీ సహగమనము గురించి రాయండి?

**19.8 ఉపయుక్త గ్రంథాలు.**


1. బిపిన్ చంద్ర ఆధునిక భారతదేశం
2.Baratiya Vidya Bhavan -- British Paramountcy and Indian Renaissance
3. Datta -- Dawn of Renaissance in India
4. Raghuvamsi -- Indian Society during the 19th century
5. Srinivas -- Social change in Modern India


డాక్టర్ గోవిందు సురేంద్ర

పాఠం -20

# కుల వ్యవస్థ

20.0 కోర్సు లక్ష్యాలు
20.1 పరిచయం
20.2 ప్రాచీన భారతదేశంలో కుల వ్యవస్థ దాని స్వభావం
20.3 మధ్యయుగ భారతదేశంలో కులవ్యవస్థ దాని స్వభావం
20.4 ఆధునిక కాలంలో కులవ్యవస్థ దాని స్వభావం
20.5 కులవ్యవస్థ పై తిరుగుబాటు ధోరణులు
20.6 సంగ్రహంగా
20.7 పరీక్ష నమూనా ప్రశ్నలు
20.8 ఉపయుక్త గ్రంధాలు.

## 20.0: కోర్సు లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదవడం వల్ల క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.
కులవ్యవస్థ ఆవిర్భావం ను తెలుసుకోవాలి.
భారత దేశ చరిత్రలో వివధ కాలాల్లో గల కులవ్యవస్థ స్వరూపంను అర్థం చేసుకోవాలి.
కుల వ్యవస్థ కు వ్యతిరకంగా జరిగిన వివిధ పోరాటాలను తెలుసుకోగలగాలి.

## 20.1: పరిచయం

కులం పుట్టుకను గూర్చి చరిత్రకారులు పలు రకాలుగా భావించి సిద్ధాంతరీకరించారు. మొదట్లో భారతీయ సమాజం ఆర్యులు-అనార్యులు అనే రెండు భాగాలుగా విభజించబడి వుండేది. డాక్టర్ గోఖలే ప్రకారం కుల వ్యవస్థను వర్ణించుటకు ప్రయోగింపబడిన పదజాలం వర్ణం, జాతి అలాగే శరీర రంగు, పుట్టుక. మొదటి రెండు పదాలు జాతిభేదాన్ని సూచిస్తాయి. తర్వాతి రెండు పదాలు పుట్టుక, వంశం గూర్చి పేర్కొంటాయి. ఆర్య, అనార్యుల మధ్య జాతి భేదాన్ని స్పష్టపర్చడానికే 'ఆర్యవర్ణం' 'దస్య వర్ణం' అనే పదాలు మొదట ప్రయోగంలోకి వచ్చాయి.వి. ఎ. స్మిత్ అభిప్రాయం ప్రకారం ''ఆచార పరిశుద్ధత, ప్రత్యేకించి ఆహార వివాహ విషయంలో పాటింపుకు, విలక్షణ నియమాలచే అంతరంగికంగా ఒకటిగా చేయబడిన కుటుంబాల సముదాయము కులమని'' నిర్వచింపవచ్చు.

హిందువుల సామాజిక జీవనంలో కులం ప్రధానమైన అంశం. ధర్మశాస్త్రాల్లో చెప్పబడ్డ నాలుగు కులాలే కాకుండా హిందూ ప్రజలు అసంఖ్యాక ఉపకులాలుగా చీలి పోయారు. వీటి స్వభావం ప్రాంతాన్ని బట్టి మారిపోయేది. వర్ణ వ్యవస్థ ప్రజల్ని నిక్కచ్చిగా చీల్చి, సాంఘిక వర్గీకరణలో వేర్వేరు కులాల స్థానాన్ని శాశ్వతంగా నిర్ణయించింది. బ్రాహ్మణుల నాయకత్వంలో అగ్రవర్ణాలు సమస్త సాంఘిక గౌరవ ప్రతిష్టల్ని, ప్రత్యేక హక్కుల్ని పొందాయి. కులాచారాలు అతి కఠోరంగాఅమలు చేయబడ్డాయి. వర్ణాంతర వివాహాలకు వీలు లేదు. కులాలను బట్టి వృత్తులు నిర్ణయమయ్యాయి.ఆనాటి భారత దేశాన్ని చీల్చిన ప్రధాన శక్తి కులం. దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేసిన ప్రధాన శక్తి కూడా కులమే కావడం విశేషం. భారతసమాజం లోని అన్ని కులాల్లో తమ కులాధిక్యతను ప్రకటించుకొని ఇతర కులాలను తక్కువగా చూసే విధానం ప్రాచీనమైనది.

## 20.2: ప్రాచీన భారతదేశంలో కుల వ్యవస్థ దాని స్వభావం

ప్రాచీనకాలం నుండి భారతీయ సమాజం కులవ్యవస్థ మీద ఆధారపడి వుందనీ, ఇటీవల కాలంలో అది నూతన మరియు ఆధునిక పోకడలను సంతరించుకొని మారడం మొదలయ్యిందని కొందరు భావిస్తున్నారు. మనుషులలో కొందరు ఆదేశించడానికీ, మరికొందరు ఆ ఆదేశాలను పాటించడానికి పుడతారని అరిస్టాటిల్ పేర్కొన్నాడు. కుల వ్యవస్థ శుద్ధత, అశు ద్ధత అనే భావనల మీద ఆధారపడి వుంది. బ్రాహ్మణులు శుద్ధత విషయంలో ప్రథమస్థానంలోను, క్షత్రియులు ద్వితీయ స్థానంలోనూ, ఇతరులు తర్వాత స్థానంలోనూ వుంటారు. కర్మకాండలలో ఆయా వర్ణాలు, కులాల హెూదా లేక స్థాయి వాటి వాటి సాపేక్ష శుద్ధతను బట్టి వుంటుందని కొన్ని సిద్ధాంతాలు ప్రతిపాదించాయి. వేద కాలంలో తోలు పని చేయడాన్ని అశుద్ధ పనిగా భావించలేదు. తోలు పనివారితో సహా ఇతర వృత్తులను చేసే వారిని "విశ్" అని సంభోదించే వారు. వేదానంతర కాలంలో తలెత్తిన పూజారి క్షత్రియ వర్ణాలు శారీరక శ్రమను, వృత్తుల శ్రమను నీచమైనవిగా, ఆ పనులు చేసేవారిని ద్వేషించాయి. కులం ఒక సామాజిక శ్రేణీకరణ (దొంతరల ఏర్పాటు) రూపమనే అంశాన్ని దృష్టిలో ఉంచుకొంటే కులవ్యవస్థ పుట్టుక, పెరుగుదలను అర్థం చేసుకోగలము. మౌర్యులకాలం నాటి కౌటిల్యుని అర్ధశాస్త్రంలో హిందూమతానికి ఊపిరైన కుల వ్యవస్థను గూర్చిన ప్రస్తావనలు అధికంగా వున్నాయి.

కులాలు తొలి వేద సమాజంలోని వర్ణాలలో అంతర్గత విభజనల నుండి గాక, పూర్తిగా బాహ్యమైన క్రమం నుండి పుట్టుకొచ్చాయనిడి. డి. కోశాంబి తన యాన్ ఇంట్రడక్షన్ టు ది స్టడీ ఆఫ్ ఇండియన్ హిస్టరీ (An Introductionto the study of Indian History) అనే పుస్తకంలో అభిప్రాయపడ్డాడు. భారతదేశంలో కులవ్యవస్థ ను సార్వత్రికం చేయడంలో బ్రాహ్మణులు కీలకమైన పాత్ర వహించారని, కుల సిద్ధాంతాన్ని ధర్మంతో మేళవించడం ద్వారా కులవ్యవస్థని, బ్రహ్మణిజాన్ని విడదీయరాని విధంగా మలిచారని భావిస్తారు. వర్ణ వ్యవస్థ గురించి నొక్కి చెప్పిన కౌటిల్యుని అర్ధశాస్త్రంను, అసలు వర్ణ వ్యవస్థ గురించి ప్రస్తావనే లేని అశోకుని శాసనాలను పోల్చి చూస్తే, హిందూ మతానికి, బౌద్ధ మతానికి వర్ణ వ్యవస్థ లో గల పోలికలు స్పష్టమవుతాయి.గుప్తుల కాలం నాటి ప్రతి వృత్తి కులంగా మారింది. కులధర్మాలకు ప్రాధాన్యత పెరిగి, కుల ధర్మాలను పాటించని వారిని అధికారికంగా వెలివేసి శిక్షించడం జరిగింది. ఈ కాలంలో అస్పృశ్యత చాలా తీవ్రంగా ఆచరించబడింది. అంటరానివారిని చాలా హీనంగా పరిగణించేవారు. అంటరాని వారిని చూసినా, తాకినా, వారిమాటలు విన్నా మహా పాతకంగా భావించేవారు. ఈ కాలం నుండే మనుస్మృతి బాగా ఆచరణలోకి రావడం జరిగింది.

## 20.3: మధ్యయుగ భారతదేశంలో కులవ్యవస్థ దాని స్వభావం

భారతదేశ చరిత్రలో మధ్యయుగ కాలం ఇస్లాం ప్రవేశంతో ప్రారంభమైనదని, గ్రామీణ భారతీయ భూస్వామ్య వ్యవస్థ స్థానంలో ప్రాచ్య నిరంకుశ విధానం మొదలైంది. గ్రామాలలోనూ, పట్టణాలలోనూ కుల వ్యవస్థ మౌళికంగా మునుపటిరీతిలోనూ కొనసాగింది. కుల వ్యవస్థ కొన్ని సర్దుబాట్లకి, మార్పులకి గురికావలసి వచ్చింది. వంశ పారంపర్య కులవృత్తులు కొనసాగాయి. కులవ్యవస్థ పట్ల ముస్లింల దృక్పథం కొనసాగినా, కులం ఇస్లాం న్యాయానికి భిన్నంగా కనిపిస్తుంది. మధ్యాయుగాలంతటా హిందూయిజంపై ముస్లిం విమర్శలు విగ్రహారాధన, బహుదేవతారాధన చుట్టూ తిరిగాయే తప్ప కుల అసమానతలగురించిఏనాడూ ప్రస్తావించలేదు.అయితే ఇస్లాం మతం లోకి మారిన హిందువులు తమ కులాన్ని కూడా కొత్త మతంలోకి తీసుకెళ్లారు. సుల్తానుల దగ్గర బానిసలు ఎక్కువగా వుండేవారు. ఈ బానిసలకి కులం లేకుండా చేయబడింది. వీరిని ఇస్లాం లోకి మార్చి ఎటువంటి పనినైనా అప్పగించి, ఎటువంటి వృత్తి నైనా నేర్పడం చేసేవారు. కొన్ని వృత్తులు అనగా కటిక వాళ్ళు, మంగలి వారు, మొదలయిన అణగారిన వృత్తులు వారిని కమీన్ అనే కులాలుగా పరిగణించేవారు. వీరు ముస్లింలలో అంటరానివారు కాకున్నా వీరిని వేరుగా చూడబడుతూ చిన్నచూపుకు గురయ్యేవారు.కులీనులు, పండితులు, పురోహితులు, సైనికాధికారులు, మొదలయిన షరీఫ్ ముస్లిం పెద్దలు క్రింది వర్గాలకు చెందిన 'అజ్లఫ్' ముస్లింలను అగ్రవర్ణ హిందువులు అధమ వర్ణ హిందువులను చూసినట్లుగానే చూసేవారు.

కులవ్యవస్థ మధ్యయుగాలలో భారతదేశంలో వర్గ దోపిడీకి గురైంది. దీని వలన ప్రధానంగా ప్రయోజనం పొందిందిపాలకవర్గాలే కావడం విశేషం.

ఈ కాలం నాటి జమీందార్లు ఆధిపత్య కులానికి చెందినవారు కావడం వలన వీరు తమ స్థానాన్ని బలప్రయోగం ద్వారా నిలుపుకోగలిగారు. కులానికి, అధికారానికి మధ్య సన్నిహిత సంబంధం వున్నట్లు అర్థం. మధ్యయుగ కాలంలోఈ కులవ్యవస్థను నిరసిస్తూ ఎంతో మంది అభ్యుదయవాదులు, సంస్కర్తలు తమ రచనల ద్వారా, తమ ఉపన్యాసాలద్వారా సమాజం యోర్పునకు విశ్వ ప్రయత్నం చేశారు. వీరిలో ప్రజాకవి వేమన, పోతులూరి వీరబ్రహ్మేంద్ర, మొదలగు వారు ముఖ్యులు.

## 20.4: ఆధునిక కాలంలో కులవ్యవస్థ దాని స్వభావం

ఆధునిక కాలంనాటి కులవ్యవస్థ ఆర్థిక పునాదులను బాగా కదిలించాయి. పారిశ్రామిక ఉత్పత్తి అనేక చేతి వృత్తుల కులాలను నాశనం చేసిందని పేర్కొనవచ్చును. పారిశ్రామికీకరణ, వ్యాపారీకరణ అనేక మందిని భూమిలేని కూలీలుగా మార్చి ఉన్నత కులాలను, హీన కులాలను సమానంగా చేసింది. ఆధునిక కాలంలో భూమి కల్గిన వారు, భూమిలేని వారు అను వర్గ వైషమ్యాలు పెరిగి, భూమి లేని అంటరాని వారిని దూరంగా నెట్టేసి, భూమికలిగిన ఉన్నత కులాల వారు సంఘటితు అయ్యారు. 1901 జనాభా లెక్కల సేకరణ నుండి ప్రతీ పది సంవత్సరాలకు స్థానిక ప్రజాభిప్రాయాన్ని అనుసరించి కులాన్ని వర్గీకరించే పద్ధతి చేపట్టారు. ఇది కులాల ఆధిపత్యానికి దారితీసి ఎక్కువ జనాభా కల్గిన కులము నకు ఎక్కువ గుర్తింపు, తమ కులం ఇతర కులాలకంటే గొప్పదనే భావన ఏర్పడింది. కులాల ఆధిక్యతకు పురాణ ఇతిహాసాల నుండి ఆధారాల సేకరణకు నడుంబిగించారు.కుల నాయకులు వారి స్వప్రయోజనాల కొరకు రాజకీయ అవకాశాలకొరకు తమ కులం మద్దతుకుకూడగట్టడం వలన కుల ఐక్యత ఏర్పడింది. అస్తవ్యస్తంగా ఉన్న సమాజంలో దిగువస్థాయి పేదలు మనుగడ సాగించేందుకు అప్పటికే పైస్థాయికి ఎదిగిన కుల నాయకుల అండదండలు, ప్రోత్సాహం, అవసరమయ్యాయి.

కుల చైతన్యానికి సంబంధించిన ఒక రకమైన తప్పుడు చైతన్యం ద్వారా, కుల వైషమ్యంద్వారా, సంస్కృతీకరణ ఉద్యమాలద్వారా సామాజిక ఆర్థిక ఉద్రిక్తతలు వ్యక్తమయ్యాయి. బ్రాహ్మణులకు దిగువన, అస్పృశ్యలకు పైన వుండే మధ్యస్థ కులాలు సంఘటితమవడం ప్రారంభమైంది. మహారాష్ట్రకు చెందిన జ్యోతీబాఫూలే బ్రాహ్మణుల కపటతనం నుండి దిగువ కులాల్ని రక్షించుకోవాల్సిన అవసరాన్ని చాటి చెప్పాడు. ఈ కులాధిక్య భావం సమాజమం నుండి తొలగించుటకు గాంధీమహాత్ముడు హరిజనోద్యమము ను ప్రారంభించి ఆనాటి దేశరాజకీయ నాయకుల, ప్రముఖులకు ఒక దిశా నిర్దేశము చేసి అంటరానితనంను రూపుమాపుటకు ప్రయత్నించెను. డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ మహాశయుని ఆధ్వర్యములో రాజ్యాంగ కమిటీరచించిన భారతరాజ్యాంగములో అంటరానితనమును నిషేదించి ప్రజలందరికీ సమాన ప్రతిపత్తిని, గౌరవమును, అభివృద్ధి అవకాశమలను పొందుటకు మార్గం సుగమం చేసిరి.

## 20.5: కులవ్యవస్థ పై తిరుగుబాటు ధోరణులు

అనాది నుండి భారత దేశంలో బ్రహ్మణాధిక్యతను ఎదుర్కొనలేక, శూద్రులు పట్ల వారి వైఖరి ని ఎదురించే సాహసం చేయలేని బ్రహ్మణేతరులు బ్రిటీష్ వారి పాలనలో కొన్ని రక్షణలు పొందారు. కుల నిర్మూలన కు సాంప్రదాయ భారతీయులు ఎవరూ ముందుకు రాకపోవడంతో అణగారిన వర్గాలలో హిందూమతం పట్ల, సనాతన భారతీయతత్వం పట్ల అసహన పెరిగింది. ఆత్మ గౌరవ ఉద్యమాలు మొదలవుచున్న కాలంలోనే ప్రజలలో సాంస్కృతిక విప్లవం మొదలైనది.దేశంలో రాజకీయ, సాంఘిక చైతన్యం వ్యాప్తి చెందడంతో అట్టడుగు వర్గాల వారు ముందుకు వచ్చి, ప్రాథమిక హక్కుల కొరకు, ఆత్మ గౌరవం కొరకు, పోరాటం సాగించారు. ముఖ్యంగా మరాఠా ప్రాంతానికి చెందిన జ్యోతిబాఫూలే 19వ శతాబ్దపు సంస్కర్తల్లో భిన్నమైనవాడు. కులవ్యవస్థను తీవ్రంగా విమర్శిస్తూ రచనలు చేశాడు. ప్రప్రథమంగా బ్రహ్మణేతర వర్గాల హక్కుల గురించి గళమెత్తినవాడు జ్యోతిబా ఫూలే.క్రీ. శ. 19 వ శతాబ్దంలో జ్యోతిబా ఫూలే ప్రారంభించిన ''అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం'' అనే

మహోన్నత ఆశయాన్ని క్రీ.శ. 20 వ శతాబ్దం లో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కొనసాగించాడు. తర్వాత కాలంలో రామస్వామి నాయకర్, నారాయణ గురులు కఠిన కుల నిబంధనలకు, అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమాలను సాగించారు. ఈ ఉద్యమాలే ఆత్మ గౌరవ ఉద్యమాలగా ప్రసిద్ధి చెందాయి.

**20.6: సంగ్రహంగా**

ఈ దేశంలో కులం జాతీయ జీవనంలో అంతర్భాగంగా కలసిపోయింది, అలాగే మానసిక రుగ్మతగా మిగిలిపోయింది. కుల వ్యవస్థ ఈ దేశంలోని అన్ని అనర్థాలకు మూల కారణమని అనేకమంది విశ్వసించారు. పంచములు అవర్ణులుగా హిందూ సమాజంలో చివరి అంచులో లేదా రేఖ అవతల ఉంటారు. సమాజంలో ఈ కుల దాష్టీకాన్ని తొలగించాలంటే సామాజిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుంది.కుల వ్యవస్థ వలన సాంఘిక, న్యాయపరమైన అసమానతలు ఏర్పడ్డాయి. ఈ నిచ్చెన మెట్ల వ్యవస్థలో అట్టఅడుగున వున్న వారిని అంటరానివారిగా పరిగణించి వారికి నిమ్నమైన వృత్తులను కేటాయించారు. వీరి కొరకై ప్రత్యేక నివాస ప్రాంతాలను ఊరికి దూరంగా కేటాయించారు. కుల నియమాలను ఉల్లంఘించిన వారు సంఘ బహిష్కరణకు,సాంఘిక హింసకు గురయ్యేవారు. ఆయా కుల కట్టుబాట్లను, కుల నియమాలను తప్పక పాటించాలి. అయితే భారత దేశంలో బ్రిటిష్ వారి పాలన ప్రారంభమైన తర్వాత సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వచ్చిన మార్పుల కారణంగా కుల వ్యవస్థకు పూర్వం వున్న ప్రాముఖ్యత తగ్గుముఖం పట్టింది. క్రైస్తవ మిషనరీల ద్వారా విధ్యను అభ్యసించిన విధ్యా వంతులు చైతన్యులై అణగారిన వర్గాల వారి హక్కుల కొరకు, వారికి సమాజంలో గౌరవం కొరకు నినదించారు.

**20.7: పరీక్ష నమూనా ప్రశ్నలు**

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. కులవ్యవస్థ ఆవిర్భావానికి గల కారణాలను, వివరించండి?
2. భారతదేశ చరిత్రలో కుల వ్యవస్థ లోని వివిధ దశలను గురించి ఒక వ్యాసం రాయండి?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1.కుల వ్యవస్థ గురించి వివిధ చరిత్రకకారుల నిర్వచనాలను పేర్కొనుము?

2. కుల వ్యవస్థ పై జరిగిన తిరుగుబాటు ధోరణులను వ్రాయండి?

**20.8: ఉపయుక్త గ్రంధాలు.**

1. జె. హెచ్. హటన్ ‘‘క్యాస్ట్ ఇన్ ఇండియా’’, 1969.
2. డి. డి. కోశాంబి ‘‘An Introduction to the study of Indian History.
3. R. S. Sharma Sudras in Ancient India1958.
4. డుమాంట్, ‘‘హెూమో హైరార్కికస్’’
5. కార్ల్ మార్క్స్, ‘‘క్యాపిటల్’’, వాల్యూమ్
6. సుమిత్ సర్కార్, ‘‘ఆధునిక భారతదేశం’’, ప్రజాశక్తి బుక్ హౌస్.

డాక్టర్ గోవిందు సురేంద్ర

పాఠం -21

# అంటరానితనము మరియు స్త్రీ యొక్క స్వేచ్ఛ

21.0 కోర్సు లక్ష్యాలు
21.1 పరిచయం
21.2 అంటరానితనము-ఆవిర్భావము
21.3 పీడిత వర్గాలు -సాంఘిక అనర్హతలు
21.4 భారతీయ సమాజంలో స్త్రీ యొక్క స్థానం.
21.5 స్త్రీ స్వేచ్ఛ-పరిణామ క్రమము
21.6 సంగ్రహంగా
21.7 పరీక్ష నమూనా ప్రశ్నలు
21.8 ఉపయుక్త గ్రంధాలు.

## 21.0: కోర్సు లక్ష్యాలు

భారతదేశంలో అంటరానితనము ఎలా ఆవిర్భావము చెందిందో తెలుసుకోగలగాలి

అంటరానితనము యొక్క స్వరూపము వివిధ కాలాల్లో దాని విధానము, దాని నిర్మూలనకు జరిగిన కృషి గురించి తెలుసుకోవాలి.

భారతీయ సమాజంలో స్త్రీ యొక్క స్థానం, స్త్రీకి గల స్వేచ్ఛ దాని పరిణామక్రమమును, స్వేచ్ఛ ద్వారా జరిగిన మహిళాభ్యుదయమును వివరించగలగాలి.

## 21.1: పరిచయం

ప్రపంచ దేశాల నాగరికతలలో సాటి మానవున్ని దోపిడీ చేసే విధానాలు వుండేవి. ప్రాచీన సమాజంలో రోమ్, గ్రీక్ నాగరికతలలో బానిస విధానం (Slavery) అతి దారుణంగా వుండేది. ఈ బానిస విధానం కంటే కొంచెం మెరుగ్గా ఐరోపా దేశాలలో మధ్య యుగాలలో సేద్య బానిసత్వం (Serfdom) అమలులో వుండేది. భారతదేశంలో కులవ్యవస్థ తో బాటూ ప్రపంచంలో ఎక్కడా లేని దురాచారం అంటరానితనం లేదా అస్పృశ్యత ప్రాచీనకాలం నుండి నేటి వరకు ఏదో ఒక రూపంలో అమలులో వుంటున్నది. ఇది మానవ జాతికే కళంకప్రాయమైంది మరియు భారతదేశానికి ఇది మాయని మచ్చ. అంటరానితనం ఒకవైపు ఒక రుగ్మతగా సమాజంలో వుంటే స్త్రీల పట్ల పురుషునికి గల అభిప్రాయం దాదాపు అన్ని మతాలలో, అన్ని కులాలలో సమానమేనని, అనేకమంది స్త్రీ విమోచనా ఉద్యమకారులు పురుషాధిక్యత గల భారతసమాజంలో స్త్రీ కి స్వేచ్ఛ అవసరము అనే భావనకు చాలామంది మద్దతు తెలిపారు.స్వేచ్ఛ అనగా స్వంతకోరిక అనేది అన్నిరంగాలకు వర్తిస్తుంది. ఈ స్వేచ్ఛ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, నైతిక, మానసిక రంగాలలో కనిపిస్తుంది. స్వేచ్ఛ అనగానే నిర్బంధమైన స్వేచ్ఛ అని ఎవరూ భావించరాదు. ఒకని స్వేచ్ఛ మరొకరి స్వేచ్ఛను అదుపులో పెడుతుంది. స్త్రీ పలు రకాల సామాజిక సంబంధాలను కలిగి వుంటుంది. సామాజిక శ్రమతో, ఇంటిపనితో, పిల్లల పోషణతో, కుటుంబంతో, లైంగిక సంబంధంతో గల స్త్రీని అణచివేస్తున్నది పితృస్వామ్య వ్యవస్థ. ప్రాచీన కాలం నుండే స్త్రీలపై ఎన్నో ఆంక్షలు, మరెన్నో విధి నిషేధాలు అమల్లో వుండేవి. పురుషులకు వుండే హక్కులన్నీ స్త్రీలకు వున్నాయని తెలుసు, అయినా స్త్రీ రెండవ తరగతి పౌరురాలుగానే భావింపబడుచున్నది.

## 21.2: అంటరానితనము-ఆవిర్భావము

అంటరానితనం భారతదేశంలో ఎలా ఆవిర్భావం చెందింది అని, దీని పుట్టుక గురించి వివేకానంద్ ఝూ వ్రాస్తూ అది వేదకాలంలో లేనట్లు తెలియజేశాడు. వేద కాలం తర్వాత ఛండాలురు గా భావించే ఈ అస్పృశ్యులు వేద కాలంలో ఒక ఆటవిక జాతిగా పేర్కొనబడటం జరిగింది. వేద కాలానికి చెందిన వాజపనేయి సంహితలో పురుష మేధం కావింపబడిన నూటా ఎనభై నాలుగు (184)జాబితాలో ఛండాలురు, నిషాదులు, పౌర్ణిక, కిరాట, పవుర్కాస, వంటి జాతులు పేర్కొనబడ్డాయి. అయితే ఉ పనిషత్తుల కాలానికి వీరి స్థితి మరింత దిగజారినట్లు తెలుస్తున్నది. ఛాందోగ్యపనిషత్ లో అంటరానివారి పుట్టుక మలినమైనదిగా చెప్పబడుతోంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యలది రమణీయమైన పుట్టుక అంటే రమణీయమైన గర్భం నుండి జన్మించిన విధానం అనీ, శూద్రులు కనీసం విశ్వ పురుషుని పాదాల నుండి అయినా జన్మించారని, అయితే ఛండాలురు ''కపూయామ్' అనగా మలినమైన గర్భం నుండి జన్మించారని పేర్కొన్నారు. అంటరానివారి స్థితి, సంస్కారపరం (internal) గా, సంస్కృతీ పరంగా, సామాజికంగా దైన్య స్థితిలో, చాలా అధమ స్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది. ధర్మ సూత్రాలలో అంటరానివారి ఆవిర్భావం గురించి ఇలా పేర్కొన్నారు. ''బ్రహ్మణుని చంపినా, లేదా బంగారాన్ని దొంగలించినా, తర్వాత జన్మలో బ్రహ్మణుడైనా చండాలురుగా పుడతారని'' పేర్కొన్నారు. అంతేగాక ఈ ధర్మ సూత్రాల ప్రకారం బ్రహ్మణ స్త్రీకి, శూద్ర పురుషునికి జన్మించిన అక్రమ సంతానమే ఈ ఛండాలురు లేదా అంటరానివారని, వీరు కుక్కలతో, కాకులతో సమానమని కూడా పేర్కొనడం జరిగింది. ఆర్. ఎస్. శర్మ గారి అభిప్రాయంలో అస్పృశ్యత మౌర్య యుగానికి ముందు పుట్టింది. 'అస్పృశ్య' అనే పదం అంటరానితనాన్ని తెలియజేసే పదంగా విష్ణు ధర్మ శాస్త్రంలో ప్రథమంగా పేర్కొనబడటం జరిగింది. అంటరానితనము భారతదేశంలో ప్రతి ప్రాంతములో పాటించబడేది. అంటరాని వారిని పంచములని, దళితులని, హరిజనులని, అంత్యజులు అని పలురకాల పేర్లతో పిలిచేవారు. ఆర్థికంగా నిరుపేదలు అయిన వీరిపై మత సాంఘిక అసమానతలు బలవంతంగా వీరిపై రుద్దబడ్డాయి.అస్పృశ్యుల దుస్థితికి మతపరమైన అనుమతి లభించింది. అందువల్ల వారి బాధల తీవ్రత మరింత ఎక్కువైంది. ఈ అంటరానితనం దేశంలోని ఒక్కో ప్రాంతములో ఒక్కో రకంగా వున్నప్పటికి, వారు అనుభవించే బాధలు అన్ని ప్రాంతాల్లో ఒకే రకంగా ఉన్నాయి. మొత్తం దేశ జనాభాలో అంటరాని వర్గాల వారు ఐదోవంతు ఉన్నారు. వారి సంఖ్యా బలం వలనే వారి విముక్తి సమస్య భారతదేశ స్వాతంత్ర్యం, సామాజిక పునర్నిర్మాణ కార్యక్రమంలో ప్రధానాంశమైనది. అస్పృశ్యత వంటి అతి పాశవిక సాంఘిక దురాచార నిర్మూలన దేశ సాంఘిక సంస్కరణ ఉద్యమాల భూమికలో ప్రధాన అంశం అయింది. వారు అనుభవిస్తున్న దారుణమైన జీవితాలను చూసి చలించి వివిధ ప్రయోజనాలు, ఆలోచనలు పురిగొల్పగా అభ్యుదయ భావాలు గల సంఘ సంస్కర్తలు అస్పృశ్యతకు వ్యతిరకంగా ప్రచారం చేశారు. దళితుల పౌర అనర్హతల్ని, అంటరానితనాన్ని తొలగించడానికి వారు చేసిన ప్రయత్నాలకు అధిక సంఖ్యలో గల సనాతన వాదుల నుండి గట్టి వ్యతిరేకత ఎదురైంది. అయితే ప్రజల ధోరణి మాత్రం అంటరాని తనాన్ని నిర్మూలించడానికి అనుకూలంగా వుంది.

## 21.3: పీడిత వర్గాలు -సాంఘిక అనర్హతలు

కుల వ్యవస్థలో అత్యంత దారుణమైన,అసమర్థమైన లక్షణం, నాటి అస్పృశ్యతా విధానం. అబుడుబాయస్ (Abbe duBois) లెక్కల ప్రకారం దక్షిణ భారతదేశ సమాజంలో ఈ అంటరానివారి జనాభా సుమారు నాలుగో వంతు వుండేది. అన్ని సామాజిక వ్యవస్థ ల్లో బడుగు బలహీన వర్గాలవారు ఎన్నో సామాజిక అనర్హతలకు గురికావడం సహజమే. కానీ భారతదేశంలో కుల వ్యవస్థ బడుగు బలహీన వర్గాల వారిని పైకి ఎదగడానికి అడ్డుగా నిలిచింది. ధర్మ శాస్త్రాల పేరుతో పుట్టుక పైననే ఒక సాంఘిక దుష్ప్రచారం కొనసాగింది. ఆ కళంకం వారిని బలంగా పీడించింది. కులం న్యాయ సూత్రాలు, కుల ఆచారాలు వీరిని అంటరాని బానిసలుగా మలిచాయి. సాంఘిక వ్యవస్థలో అంటరాని పట్ల జరిగిన అన్యాయం, పీడన, అత్యాచారం, అత్యంత దయనీయం. దాని నుండి విముక్తి పొందటానికి కూడా వీలు లేకుండా పోయింది. ఈ అంటరాని అట్టడుగు కులాల వారు లేదా

తెగల అస్థిర నివాసులు మానవ సమాజంలో అశుభ్రమైన, కళంకమైన పనులన్నీ చేయాలి. వీధులు శుభ్రపరచడం, దొడ్లు శుభ్రపరచడం, చనిపోయిన జంతు కళేబరాళను తొలగించడం, తోళ్ళు శుభ్రపరచడం, పాదరక్షలు తయారుచేయడం, వాటికి అవసరమైనప్పుడల్లా మెరుగు పట్టడం, మొదలగు పనులు చేసుకొంటూ వారి జీవితాన్ని కొనసాగించాలి. వీరి పరిస్థితి దాదాపు భారతదేశం అంతటా నికృష్టంగా వుండేది. వీరు ఊరికి దూరంగా నివసించాలి. అయితే కొన్ని భారతదేశ ప్రాంతాలలో అంటరానివారిపై దయనీయమైన ఆంక్షలు అంతగా వుండేవి కావు. ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్, బీహార్ మరియు మధ్యభారత దేశం. సంఘ బహిష్కరణ దక్షిణ భారతం అంతటా మొరటుగా, నికృష్టంగా వుండేది.

మలబార్ ప్రాంతంలో పులియా అనే అంటరాని కులముండేది. వారు పశువులతో సమానం. పులియా కులం వారు పొరబాటున నాయర్ అనే అగ్రవర్ణ కులం వారికి ఎక్కడైనా తారసపడితే అంటరాని వారిని అక్కడికక్కడే పొడిచి చంపవచ్చు. అందువలన ఈ అంటరాని వారు బహిరంగ ప్రదేశాలలో సంచరించే వారు కాదు. ఈ దుర్మార్గమైన ఈ కుల విభజన మలబార్ ప్రాంతంలో పతాకస్థాయికి చేరిందని ముఖ్యంగా కులవ్యవస్థ మనిషికి, మనిషికి మధ్య దూరం పెంచి మానవతా భావాన్ని, కనికరాన్ని దూరం చేసిందని ఫోర్బ్స్ (Forbes) వ్యాఖ్యానించారు. ఈ అస్పృశ్యులకు సమాజంలో సాంఘిక హోదా, సరైన గుర్తింపు, సామాజిక హక్కులు లేవు. మనుష్యులు అందరూ ఒక్కటే కాదని, భగవంతుడు వారిని అందరికన్నా తక్కువగా సృష్టించాడని, వారి కర్మను మార్చడానికి ఏమాత్రం వీలు లేదనే మెట్ట వేదాంతమును బ్రాహ్మణులు సమాజం లోని ఇతర వర్ణాల వారికి బాగా నూరి పోశారు. బెంగాల్ లోని హలాచరులు, ఛండాలురు, మలబార్ ప్రాంతం లోని పులియాలు, నాయడీలు, దక్షిణభారతంలోని పరియాలు, ఛండాలురు, చెప్పులు కుట్టే వారు, తదితర అంటరాని వర్గాల జీవితం నరకప్రాయం.

ఈ అంటరాని పీడిత వర్గాలకు అప్పట్లో పౌర హక్కులు లేవు. వీరి పరిస్థితి రోమన్ లోని బానిసలకన్నా హీనంగా వుండేది. ఒక రోమన్ బానిస స్వేచ్ఛా జీవిగా మారడానికి రోమన్ న్యాయసూత్రాలు అభ్యంతరం తెలుపలేదు. కానీ భారతదేశంలోని కులవ్యవస్థ అంటరాని వారికి అవరోధాలు సృష్టించి, వారి స్వేచ్ఛా గమనాన్ని, పౌర సత్వాన్ని నిరోధించింది. వారికి స్వంత ఆస్తి కలిగి వుండరాదు. ఇతర కులాల వారి కార్యక్రమాలలో పాల్గొనరాదు, వారి పాద ఛాయలు బ్రాహ్మణుల నివాస ప్రాంతాలను కళంకం చేస్తాయి అనే భావన వుండేది. అంటరాని వారు దేవాలయ పరిసర ప్రాంతాల్లోకి ప్రవేశింపరాదు. వీరు ప్రజా బావుల, చెరువులలోని నీటిని వాడుకోరాదు. ఇలాంటి ఎన్నో సామాజిక రుగ్మతలు అమలులో వుండేవి. ఈ రకంగా హిందూ సమాజం నుండి వెలివేయబడ్డ వారిని భారతదేశంలోకి వ్యాపార నిమిత్తం ప్రవేశించిన ఐరోపా వారు దగ్గరకు తీసి ఆదరించారు. తమ వ్యక్తిగతమైన పనులకు వీరిని ఉపయోగించుకొనే వారు. వీరిని వర్గీకరణ చేయడం కష్టమైన పని, భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వీరి సామాజిక పరిస్థితి ఒక్కోరకంగా వుండేది.

## 21.4: భారతీయ సమాజంలో స్త్రీ యొక్క స్థానం.

సామాజిక భావాన్ని సహజంగానే కలిగిన స్త్రీ, సమాజ రూపాలను అనేక యుగాల్లో నిర్ణయించి, వాటి పరిణామాలకు మూల శక్తిగా నిలిచింది. మానవులందరూ ఉమ్మడి శ్రమ ద్వారా ఉమ్మడి సంపదను సృష్టించి సమాజాన్ని ముందుకు తీసుకు పోయారు. ఈ శ్రమైక శక్తిలో స్త్రీ తన వంతు పాత్రను అధికంగా నిర్వహించింది. మానవ శ్రమ సమాజాన్ని ముందుకు నడిపిన అన్ని దశల్లో స్త్రీయే కీలక పాత్ర వహించింది. మానవ అభివృద్ధి చరిత్రలో స్త్రీ ప్రధాన నిర్మాత. ఆమె కృషి, ఆలోచన, విశాలత, సమిష్టి భావం మానవ సమాజంలో వ్యవస్థా నిర్మాణానికి దోహదం చేసింది. ప్రపంచంలోని అన్ని తెగలలోనూ 'స్త్రీ' ని దేవతలుగా పరిగణించి కొలిచేవారు. ప్రసిద్ధ చరిత్రకారుడు డి. డి. కోశంబి అన్నట్లు ఈ దేవతల ఆరాధనలో కూడా స్త్రీ కే ప్రధానమైన స్థానం ఉండేది. స్త్రీలే మొట్టమొదట వ్యవసాయాన్ని కనిపెట్టారు. వ్యవసాయానికి మూలం అవడం వలన స్త్రీ నే ప్రకృతి గా భావించారు. భారత దేశానికి ఆర్యగణాలు రాకకు పూర్వం మాతృస్వామిక వ్యవస్థే అమలులో వుండేది.

సింధూ నాగరికత కాలంలో కూడా మాతృ స్వామిక నాగరికత అమలులో వున్నట్లు చరిత్ర నిరూపిస్తూవుంది. వేదకాలం నాటి స్త్రీలు ముఖ్యంగా గార్గి, మైత్రేయి, శాస్త్ర చర్చల్లో పాల్గొన్నట్లుగా తెలుస్తున్నది. వేదాకాలంనాటి స్త్రీలయుద్ధాలలో పాల్గొనేవారని,

సారథ్యం వహించేవారని, విల్లంబులు వేసే వారని తెలుస్తున్నది. ఇక మధ్యయుగ కాలానికి వస్తే భారత దేశ చరిత్రలోనే గాక ప్రపంచ చరిత్రలోనే సింహాసనం అధిరోహించిన ఢిల్లీ సుల్తానాగా రజియా సుల్తాన్ తరువాత ముఖ్యంగా ఆంధ్రదేశ చరిత్రలో గర్వించదగ్గ ప్రథమ మహిళా రాణిగా రుద్రమ దేవి, ఆమె యుద్ధ వ్యూహాలు, ఆమె పరాక్రమ శక్తులు, రాజ్యాలను హస్తగతం చేసుకొనే రాజనీతి నేర్పు, మొదలగునవి గర్వించదగ్గవి.

## 21.5:స్త్రీ స్వేచ్ఛ-పరిణామ క్రమము

ప్రాచీన కాలంలో సతీ సహగమన ఆచారాలు, దేవదాసీ విధానాలు, శిశు హత్యలు, పడుపు వృత్తి వంటివి స్త్రీ యొక్క పరిస్థితిని కొంతవరకు అణచివేశాయి.మధ్యయుగ కాలంలో స్త్రీకి విడాకుల ప్రస్తావనే వుండేది కాదు. ఈ కాలంలో ముస్లీం స్త్రీ పరిస్థితి క్షీణించింది.ఆధునిక కాలంలో స్త్రీ జీవన విధానంలో అనేక మార్పులు వచ్చాయి. జాతీయోధ్యమ కాలంలో స్త్రీలు చూపించిన ధైర్యం, వారి త్యాగం పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా మహిళలు స్వాంతంత్రోద్యమంలో పాల్గొన్నారు.ఈ పోరాట పటిమ వారిలో ఎంతో స్ఫూర్తిని నింపింది. ఉదాహరణకు స్వాతంత్రోద్యమ కాలంలో త్యాగాలు చేసిన మహిళల్లో మాగంటి అన్నపూర్ణమ్మ గారికి పేరు ప్రఖ్యాతులు లభించాయి. గాంధీజీ ఉపన్యాసాన్ని విని తన ఆభరణాలన్నీ స్వాతంత్ర్య సముపార్జన నిధికి ఇచ్చివేసి, ఖద్దరు వస్త్రధారణ కు పూనుకొన్నది. స్త్రీలలో చైతన్యం, జాగృతి పెల్లుబికి అనేక స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యయానంతరం స్త్రీల అభివృద్ధి, వారి స్వేచ్ఛ విస్తరించిందని సాంఘిక, ఆర్థిక, రాజకీయ మొదలగు రంగాలలో స్త్రీ యొక్క హెూదా, స్థాయి పెరిగాయని భావించవచ్చును. ఈనాటి స్త్రీ పురుషులతో బాటు స్వేచ్ఛ, సమానత్వంను భారత రాజ్యాంగము ద్వారా పొందుచున్నారు అని అనడంలో అతిశయోక్తి లేదు.

స్వరాజ్యం వచ్చిన తరువాత హిందూ, ముస్లీం, క్రైస్తవ మత విధానాలలో స్త్రీల శాసనాల పట్ల ఎంతో మార్పు వచ్చినది. హిందువులలో బాహుభార్యత్వం, పోయినది. కులాంతర వివాహాలు ప్రస్తుతం సర్వ సాధారణమైనాయి. విడాకుల విషయాలలో అనేక సరళీకృత విధానాలు ప్రస్తుతం అమల్లో వున్నాయి.స్త్రీ జాతికి ఆర్థిక స్వాతంత్ర్యం తగిన విద్య వీనితో బాటు స్వతంత్ర వ్యక్తిత్వం పెరిగే కొద్దీ వరకట్నాలు, గృహహింస మొదలగు బాధలు తొలగిపోవుచున్నవి. కొన్ని దుర్భర పరిస్థితులలో స్త్రీ శారీరక స్వభావాన్ని బట్టి పురుషుడు బలాత్కారం చేయడం వలన స్త్రీ గర్భం దాల్చుతుంది. అలాంటి స్త్రీలు తమకు ఇష్టం లేని గర్భాన్ని తీసి వేయించుకోవడానికి పూర్తి స్వేచ్ఛ కలిగి వుండాలి. స్త్రీకి వివాహబంధం బయట సంతానం కలిగినా దానిని తీవ్ర నేరంగా పరిగణించి సమాజంలో చులకన భావంతో చూస్తారు. స్త్రీలు ఈనాడు సమాజాన్ని ప్రశ్నించే స్వేచ్ఛను పొందారు. అన్ని రంగాల్లో స్త్రీలు పురుషులతో బాటూ సమానత్వాన్ని పొందుతూ వున్నారు. స్త్రీల అక్షరాశ్యత పురుషులకన్నా నేడు అధికంగా వున్నది. ఎన్నో ప్రభుత్వ పథకాలు పొందుతూ మహిళలలో చైతన్యం పెరిగి అనేక రంగాలలో పురుషులకన్నా ఎక్కువగా ముందంజలో వున్నారు. మహిళా హక్కులకొరకు, మహిళా స్వేచ్ఛ కొరకు దేశ, రాష్ట్రాలలో 'మహిళా కమీషన్' లు ఏర్పడాయి.

## 21.6: సంగ్రహంగా

నేడు అంటరానితనం ఒక నేరం. పట్టణ, మరియు నగర ప్రాంతాల్లో అస్పృశ్యత పూర్తిగా తొలగిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల అక్కడక్కడ దీని మూలాలు, దీని చిహ్నాలు కనిపిస్తున్నా చాలావరకు ఈ దురాచారం భూస్థాపితమైంది. భారతీయ సమాజములో మాతపరంగా, కుల పరంగా తాము అందరికన్నా అధికులం అనే తరతమ భేద భావాలు పోయి, అందరూ ఒక్కటే అనే భావనకు వచ్చారు. భారత రాజ్యంగము సమాజములో అసమానతలను నిషేధించింది. అస్పృశ్యత నిర్మూలించబడింది. ఏరూపంలో దీనిని ఆచరించినా, అది భారత రాజ్యాంగం లోని 17 వ అధికరణ ప్రకారం శిక్షార్హమైన నేరంగా పరిగణించబడుతున్నది.స్త్రీ పురుషులు పరస్పర గౌరవంతో ఆదరాభిమానాలతో ఒకరినొకరు తోడు నీడగా జీవించినప్పుడే తమ వైవాహిక జీవితంలో, తమ కుటుంబ జీవితంలో తమ యొక్క సంతానాన్ని సరైన రీతిలో సరిదిద్ది శిక్షణ ఇవ్వడంలో తమ

పాత్రను నిర్వహించడంలో జయప్రదమవుతారు. స్త్రీకి ఆర్థిక స్వేచ్ఛ చాలా ముఖ్యము. భారత రాజ్యాంగము స్త్రీకి పురుషులతో బాటూ  స్వేచ్ఛ, సమానత్వం ను అందిస్తున్నది. అయినా స్త్రీకి లభించే స్వేచ్ఛ కేవలం కాగితాలకే పరిమితమవుచున్నది. స్త్రీ విముక్తి, స్త్రీ స్వేచ్ఛా పోరాటాలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. స్త్రీలకు వివాహం, కుటుంబం విషయంలో స్వేచ్ఛను, విడాకుల విషయంలో, మత తత్వానికి గల స్వేచ్ఛ, గర్భస్రావపు స్వేచ్ఛ, వారసత్వ స్వేచ్ఛ, నివాస, రాజకీయ స్వేచ్ఛ మొదలగునవి స్త్రీకి సంపూర్ణంగా లభించే స్వేచ్ఛగా పరిగణించవచ్చు.

### 21.7: పరీక్ష నమూనా ప్రశ్నలు

I కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. భారత దేశంలో అంతరానితనము స్వాంతంత్ర్యమునకు పూర్వం ఎలా వుండేదో వివరింపుము?
2. స్త్రీ యొక్క స్వేచ్ఛ గురించి వ్రాయుము?

II కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలు రాయండి.

1. అంటరానితనము యొక్క ఆవిర్భావము గురించి వ్రాయుము?
2. స్త్రీ స్వేచ్ఛ యొక్క పరిణామ క్రమమును రాయండి?

### 21.8: ఉపయుక్త గ్రంధాలు.

1. Vivekanand Jha Chandala and the origin of untouchability IHR Vol. XIII Nos 1-2, p. 1-36.
2. R.S. Sharma Sudras in Ancient India Delhi, 1990.
3. B.R. Ambedkar The Untouchables Delhi, 1948.
4. S.V. Ketkar The History of Caste in India New York, 1909
5. Sangeetha Purushothaman, The Empowerment of women in India
6. డాక్టర్ అల్లాడి వైదేహి, ఆంధ్రదేశము-స్త్రీలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

డాక్టర్ గోవిందు సురేంద్ర

**ACHARYA NAGARJUNA UNIVERSITY**
**CENTRE FOR DISTANCE EDUCATION**
**M.A DEGREE EXAMINATION**
**Fourth Semester - History**

**Paper II- SOCIAL HISTORY OF MODERN INDIA (1700 AD to 1950 AD)**

**ఆధునిక భారతదేశ సాంఘిక చరిత్ర (క్రీ.శ 1700 నుండి 1950 వరకు)**

Time: Three Hours Maximum : 70 marks

Answer any 5 questions
క్రింది ప్రశ్నలలో ఏవేని 5 కు సమాధానాలు రాయండి.

Attempt one question from each group
ప్రతి విభాగము నుండి ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయవలెను.

1. (a) Explain the Social Organization of India before advent of the British.
ఆంగ్లేయులకు ముందు భారతదేశ సామాజిక వ్యవస్థను వివరించండి.

Or

(b) Examine the Hindu - Muslim relations during the British India.
ఆంగ్లేయుల కాలంలోని హిందు-ముస్లిం సంబంధాలను పరిశీలించండి.

2. (a) Discuss the Role of Christian Missionaries in social changes in Modern Indian Society.
ఆధునిక భారతదేశ సామాజిక మార్పులలో క్రైస్తవ మిషినరీల పాత్రను చర్చించండి.

Or

(b) Examine the emergence of New Middle class during the British period.
బ్రిటిష్ కాలంలో ఆవిర్భవించిన నూతన మధ్యతరగతిని పరీక్షించండి.

3. (a) Explain the role of Raja Ram Mohan Roy in Social Reform Movement.
సంఘ సంస్కరణ ఉద్యమంలో రాజా రామ్ మోహన్ రాయ్ పాత్రను వివరించండి.

Or

(b) Describe the main features of Aligarh Movement and examine the role of Sir Sayyad Ahmad Khan.
ఆలీఘర్ ఉద్యమం ప్రధాన లక్షణాలను వివరించి, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ పాత్రను పరీక్షించండి.

4. (a) Evaluate the importance of Self - Respect Movement.
ఆత్మగౌరవ ఉద్యమం ఆవశ్యకతను గణుతి చేయండి.

Or

(b) Describe the caste system prevailed in India.
భారతదేశం లోని కుల వ్యవస్తను వివరించండి.

5. (a) Explain the efforts for the eradication of Untouchability.
అంటరానితనాన్ని నిర్మూలించేందుకు జరిగిన కృషిని వివరించండి.

Or

(b) Critically examine the efforts made by the British for the eradication of social evils of Modern Indian Society.
ఆధునిక భారతదేశ సామాజిక రుగ్మతలు నిర్మూలనకై ఆంగ్లేయులు చేసిన కృషిని విమర్శనాత్మకంగా పరీక్షించండి.